తినేవస్తువవిషరోగములవల్ల వాయువజలం కుష్టువు విరూపంసోబపుండ్లు దేహమంటలు దాహం వణుకువాయువు ధాతునష్టంయీగుణములు దేశంవిడచిపోరును. *



(చిత్రనదిజలగుణము.)

దేహమందుగల అతివ్యాపకవుష్ణములును అంటుపుండ్లువాతిశూలగున్మం మూత్రపోటు సందులుమూయబద్ధవాయువు మాంసవృద్ధి వాపు యివియల్లయుమానును॥ *

(కావేరిజలగుణము.)

వుబ్బసం స్వాశకాశం పోగ గొంతుకట్టడం బడలిక నీరెక్కడం నెత్తురుగడ్డలు నోరెండడం దేహకాంతి యివియంనిగుణములనిచ్చును॥ *

(తాంబ్రపర్ణిజలగుణము.)

అత్యుష్ణముచేకలుగుజ్వరములు పిత్తం కండ్లపోగ లోజ్వరంస్వాసం కక్కుదగ్గు శల్యశోషణం చేతులుకాళ్లుమంటలు పిదాహములున్ను గుణముకలుగును॥ *

(పచ్చయేటిజలగుణము.)

ఈయేటిజలమునుచూచివచ్చినవారికి పొడిదగ్గు గోళ కపంఆసనమందు నెత్తురుపడడం జ్వరమున్నుకలుగజేయును॥ *

(కోనేరుగుంటజలగుణము.)

దుగుణమగువాయువునువృద్ధిపొందించి నిరుయందుతీపుకలుగజేయును నిండాచల్లదనమునుపుట్టించును యివియన్నియుకలుగజేయును॥ *

(తామరగుంటజలగుణము)

వాతపిత్తములవృద్ధిజేయును పక్కనొప్పితీరదు దహింపజేయును యీగుణములపుట్టించును॥ *

(అల్లిగుంటజలగుణము,)

అగ్నిమందబేది సొరిగజ్జి అత్యుష్ణమున్ను నాలుకయందు అక్షరము ధాతునష్టం యివియన్నియుకలుగజేయును॥ *

(అతికజిల్లుఆకులలుములునానినజలగుణము,)

అతిశీతళమగునుగుంటజలము దేహమువృద్ధి వాతకపంవాతి చలిదగ్గు గుల్మరోగములుకలుగును॥ *

(చెరువుజొన్నవిట్లయొక్క-గుణము)

చెరువునీళ్ళకు వాయువచేరదు వగరుగనుండును॥జొన్ననీళ్లకు॥వాయువు పిత్తం పిత్తవాయువు కలుగజేయును॥ వకదినముతాళి పదపవుపయోగించిశేని వుష్ణముగలదియగును యిదిభుజించుటయుక్తమగును॥ *

(కాలువజలగుణము,)

అతిదాహమునుకలుగజేయును భుజబలముకలుగజేయును వగరుగానుండును అతిరుచిగానుండును॥ *

(కూపజలగుణము,)

ఆచారముగానుండుకూపజలంఅతిదాహం వుష్ణంఆకలి దేహామెండడం శూలదేహామందునొప్పి కీళ్లనొప్పి మైకం సోగ పిత్తం యివికలుగును గోళతెగును

(వూటజలగుణము,)

పిత్తహరం రుచి దాహామునుతక్షణమేపోగొట్టును మిగుణము వినహా సుగుణములేకలుగజేయును॥ *

(ఎర్రదారణగుజలము,)

కాశపిత్తములచాతకలిగెడుదుస్స్వభావకాంతిచెడును వుష్ణం లో జ్వరము యుండడంచెడిపోయినధాతువు యివియన్నియుసుఖపరచును॥*

(నల్లదారయగుజలగుణము,)

వాతి కరపాణి వేంద్రం యుండడం గొంతుకట్టివుండడం దగ్గు కఫం జ్వరం గొంతులోమంటలు దాహం చలి వుష్ణము యివికలుగజేయును॥

(బయలులోపడివచ్చుజలగుణము,)

మోహము దాహం వెట్టి జ్వరము దేహంచల్లగాను శోకమును న్నునేత్రరుకక్కడం రొమ్మునొప్పి యివియన్నియుగుణమగును॥ *

(స్నానమునకుఅయోగ్యజలము.)

సూర్య చంద్రాదులకుఅగుపడని అనగా వారిరస్మితగలని జలం ఆకులురాలి నానినజలం రుచిలేనిజలం యిట్టిజలములయందు స్నానముచేయకూడదు॥ *



(చల్దిఅంనజలముగుణము.)

వాయువు పిత్తం శ్లేష్మం నవనుపోగొట్టును ధాతుపుష్టికలుగజేయును దాహముతీరును ఆహారముయిూడ్చును మహామధురముగానుండును యింకాఅనేకగుణములుకలుగజేయును॥ *

(వుల్లజలగుణము,)

పిత్తమైకమును పోగొట్టును అవుషధవేగములనడచును విరుచును వ్యాధులందుగలదోషములపోగొట్టును అజీర్నములు బేదులు యివియన్నియుమాన్పును॥

(ఉప్పుజలగుణము,)

వాయువులఖండించునులోపలపొడుచువాయువులనున్నుఖండించును పిత్తముజేయును నోటనుండువుమిజలంకొంతచవురగును పేగులవాయువులనున్ను పోగొట్టును॥ *

(సముద్రజలగుణము,)

కడుపునందుండుగడ్డలు పెద్దనొప్పి దేహామందునొప్పి రక్తశూలకష్టం వాయువగుల్మం వాయువమహొదరం పీలికము గుల్మవాయువు వాకవిధమగుపేగులనొప్పి మలజలబద్ధకంయిట్టివ్యాధులన్నియుమానును॥

(అరటిగడ్డనీరుగుణము)

చలవచేయును బలముకలుగజేయును కడుపుకుట్టువదిలించును రక్తకిరిచరమనువ్యాధిని మంటగాదీగునీరును గుణముచేయునువ్రణములుమానును సోమరోగములనున్ను పాండువులు శల్యరోగములు గుణమగును॥

ఎళనిరుగుణము,)

వాత పిత్తం తొలగను మనసుకు ఆనందముకలుగజేయును విశాలదృష్టి ప్రకాశం చల్లదనం కాకచల్లారును కఫహరం శీతలమనిచెప్పుదురు పిత్తహరం వాంతినిపోగొట్టును బేదిగట్టును బేదియగునుయిట్టిగుణములుకలుగజేయును॥ *

(ఎర్రయళనీరుగుణము,)

పిత్తం దాహం దారినడచు ఆయాసంకయరోగమువానును

(పచ్చయళనీరుగుణము,)

మేహం పురాతనజ్వరములు కపహారం కడుపులోను క్రిములు పోరి యివియన్నియు మానును॥ *

(భోజనానంతరంయెళనీరుత్రాగుగుణము,)

వాతపిత్తం హెచ్చదుపయిత్యగుణముతీరును మలంజారును దీపనం కలుగును వ్యాధులుఅతిక్రమించదు దేహకాంతియునుకలుగజేయును, *

(భోజనమునకుముందుయళనీరుత్రాగుగుణము)

ఆకలినణగజేయునుగుల్మరోగముకలుగజేయును సాయింత్రమందుభుజించగాకడుపులోనుండుపురుగులుచచ్చును ఈగుణములుకలుగును

(కాగిఆరినయళనీరుగుణము,)

కాశముతీరును కపహారమగును దాహజ్వరముపోనడచును యిత్రయళనీరు పిత్తమును హరించును గెవులియళనీరు తాపములనంతా పోగొట్టును॥ *

(కాగినజలగుణము,)

గొంతుమంట నెత్తినొచ్చుట పుల్లనితేపు కడుపునొప్పిఆమమువుష్ణదగ్గు అలాకువేడినీళ్లుత్రాగగామానును, *

(కాగిచల్లారినగుణము,)

నిర్బంధములగునొప్పి వెక్కిళ్లు అతిచారం పిత్తం మూర్ఛ విషం మైకం మేహశాంతి త్రిదోషహరం కండ్లు చెవులు శూల గున్మం జ్వరవేగం వాయువయొక్కవుగ్రం యివిమానును॥ *

(కొంతక్రాగిక్రాగనిజలగుణము)

కాలుభాగం కాగిననీళ్లు పిత్తహారం అరభాగం కాగిననీళ్ళకువాయువు పిత్తం శాంతమగును వొకదినంతాళివుపయోగించగా విశేషగుణమునిచ్చును॥ *

(ముప్పాతికభాగలకాగినజలగుణము,)

వాయువు చలి వణుకుట దేహమునుశూద్చునటులకాశే జ్వరం వాయువు పిత్తం శీతలం యింకాకొంతవుపద్రవములగుణపరచును, *



(భోజనమునకుముందువెనుక మధ్యయీకాలములయందు)

(త్రాగువేడిజలగుణము.)

భోజనమునకుముందుత్రాగగా ఆకలిచేడును భోజనమునకువెనుకత్రాగడం లాభముగానేవుండును మధ్యకాలమందుత్రాగగా అర్ధఆకలిచెడిపోవును వాతజ్వరమునుపోగొట్టును॥ *

(పాత్రభేదవుష్ణజలగుణము.)

(బంగారిపాత్రలోకాచినజలగుణం.)

వాతకపం అరుచి కాక వుష్ణం యింద్రియబలం బుద్ధిబలం మంచియోచనయు కలుగజేయును॥ *

(సరిగెవెండిపాత్రలోకాచినజలగుణము.)

అష్టభాగముగాకాచినజలమునుత్రాగగా వేంద్రం దాహంగున్మం పిత్తం పిత్తజ్వరం బలహీనం మేహహారం యివియన్నియుగుణమగును॥ *

(తాంబ్రం వెండి పంచలోహములు.

(కంచువీట్లయందుకాచినజలగుణము.)

తాంబ్రపాత్రమందుకాచినజలముచే ధూంమ్రరక్తపిత్తమును హరించును రజితపాత్రలోకాచినజలం కయమేహమనువ్యాధినితీర్చును మిశ్రమపాత్రములందు కాచినజలము త్రిదోషములున్ను నీరుదోషంతీరును కంచుపాత్రయందుకాచినజలముచే ధాతువులకురక్తముకలుగజేయును॥ *

(ఇనపపాత్రలోకాగినజలగుణము.)

పాండురోగముల హరించును ధాతుపుష్టియగును దేహమందుండునరములకుబిగువున్ను బలమున్ను కలుగజేయును దేహమును సుఖపరచును. *

*(క్షీరములయొక్క-గుణములు.)*

(చనుపాలమొత్తగుణము.)

చనుపాలుయేడువిధములగు దోషములపోగొట్టును వేడిమి సన్నిపాతములు వాయువులు పిత్తం కపజ్వరం త్రిదోషములు నాలుకయండ

షం యిట్టిదుర్గుణములపోగొట్టి సుఖముకలుగజేయును ఔషధములకు వుపయోగించును॥ *

(నలుపు మెరుపువర్ణములుగల స్త్రీలచనుపాలగుణము.)

నలుపుగనుండు స్త్రీలచనుపాలు కంటివైద్యమునకేగాని తక్కినవాటికివుపయోగపడవు వ్యాధిలాకశుద్ధమగు స్త్రీలయొక్కచనుబాలు వాతాది త్రిదోషములహరించును॥ *

(వారకాంతలయొక్కచనుపాలు.)

వేశ్యాస్త్రీలయొక్కచనుబాలు త్రిదోషములు వాతరోగం రక్తమందుతీట గ్రంథి వ్రణం మరియొకవిధమగువాతరోగము వీట్లనంతయు వృద్ధిబొందించును॥ *

(ఆవుపాలుయొక్కముఖ్యగుణము.)

ఆవుపాలు బిడ్డలకున్ను వృద్ధులకున్ను పురాణజ్వరముగలవారికిన్ని శూలరోగులకున్ను ప్రమేహస్థులకున్ను దుర్బలస్థులకున్ను కామముగలవారికిన్ని యిట్టివార్లకువుపయోగముచేయగా సుగుణముకలుగజేయును॥ (తెల్లఆవుపాలుగుణము.) *

పిత్తకృశానములున్న యెర్రావుపాలు వాయువదోషమును నల్లావుపాలు కఫరోగమును కపిలవర్ణముగల ఆవుపాలు త్రిదోషములహరించును॥ (కర్రావుపాలు.) *

కండ్లనొప్పి క్షయం తక్కినక్షీరములయొక్కదోషములున్ను రక్తపిత్తరోగమువీట్లహరించును రాజవశ్యమగును॥ *

(పగటియందుఆవుపాలగుణము)

బిడ్డలకు ఉపయోగమవునని యోచించగా అనేకవిధములగు కఫరోగములకు ఆదరువుగావున్నది తాంబూలం పులుపు మొదలుగాగలవస్తువులుచేరునెడ చెడ్డగుణములుకలుగజేయును అంతర్గతకాకలున్ను వుష్ణములున్ను పోగొట్టును యెట్లనగా పాలుపిండిన వాకముహూర్తకాలమునకులోగాత్రాగవలెను॥ *



(రాత్రిపాలుగుణము.)

పగటియందుచేపి రాత్రియందుపిండినపాలును యుక్తప్రకారముగాకాచిత్రాగునెడ దేహకాక కఫరోగం శ్వాసంపిత్తోష్ణం నేత్రదోషం యింద్రియదోషముచేతకలిగిన కొంతరోగములపోగొట్టును దేహకాంతి శుక్లవృద్ధిస్త్రీలయందువ్యాపకం యిట్టిగుణములు కలుగును పథ్యమునకువుపయోగమగును॥ *

(యూనానిదేశపుఆవుపాలు.)

స్వా॥ కాకయున్ను సత్తున్నుఅగును శైత్యమగును యివిమూడున్ను సమమగును॥ ప్ర॥ అతికరుచియగును॥ సా॥ బలమునిచ్చును దేహపుష్టి మెరుగుకల్గును మెదడుకుబలముకలుగును మలవిసర్జనమగును పాలును చెడగొట్టిజలము నెత్తి వ్యాధిగ్రస్తులకుయివ్వగా దాహముతీరును ॥ వ్యా ॥ నీరుచ్వారమునందును గుండెకాయనందును రాళ్ళుకలుగును మట్టిగుండెనుబలహీనపరచును పరిహారము॥ తేనెచక్కెర॥ *

(ఎనపపాలుగుణము.)

స్వా॥ చలవ శైత్యము అల్పపిత్తమగును ॥ ప్ర ॥ అతికరుచిగానుండును॥ సా॥ బలమిచ్చును దేహపుష్టి యీపాలునుపాత్రయందుంచి త్రాచునపుడు తుత్తికొయ్యచేకలియబెట్టిచూడగా పిండివలెయగును మధ్యతరముగానుండుసమయమందుంచ క్కెరచేర్చిత్రాగగా మూలరోగములనుపోగొట్టును ॥వ్యా॥ మందమగునుకడుపునమడ్డికట్టును॥ ప॥ తేనెచక్కెర॥

(తెల్లమేకపాలుగుణము.)

స్వా॥ చలవ శైత్యం అల్పవుష్ణమగును ॥ ప్ర ॥ అతిరుచిగానుండును ॥ సా ॥ పురాతనజ్వరములు శల్యరోగము రొంమువ్రణములఆర్చును దేహకాకను ఆచిర్ణశాంతముజేయుటకున్ను అతికవుపయోగమగును యెల్లప్పుడుదీనినిపుక్కిళించుటచాత గొంతుకమ్మడం చిరునాలుకవాపు నాలుకననుసరించినరోగములు తొలగిపోవును యిందుకుసమమగుపాలుయెవియున్నలేదు ॥ వ్యాధి ॥ గర్భస్త్రీలకున్ను గుండెకాయబలహీన

ముగలవారికిన్ని కాకిమూర్ఛగలవారికిన్ని ఉపయోగపడదు ॥ప్ర॥ తేనె చక్కెర॥ *

(గొర్రెపాలుగుణము.)

స్వ॥వుష్ణము చలవ యివిసమం॥ప్ర॥అతికరుచియగును॥సో॥ మెదడుకుబలమిచ్చును రొమ్మునందుండు వ్రణములఆర్చును వుష్ణదగ్గులపోనడచును పేగులబలపరచును॥ వ్యా॥ శిరస్సునందుండునరములకు సరిపడదు॥పరిహారం॥ తేనె చక్కెర॥ *

(గాడిదెపాలుగుణము.)

స్వ॥ అల్పబలమును అతికి చలవయునగును ॥ప్ర॥శుద్ధరుచియగును॥సో॥వుష్ణముల వెలిదోయును దేహమునువృద్ధిబొందించును కపం దగ్గు వుష్ణదగ్గు శల్యజాడ్యము జ్వరమునకు మూత్రమంటలకు తెలుపుకు పేగులందుండువుష్ణములకుపీట్లకు అతికవుపయోగమగును॥వ్యాధి॥ చలువననుసరించిన దేహమునకు తలనొప్పికలుగును॥పరిహారం॥చక్కెర మంచుజలం॥ *

(గుఱ్ఱము పాలు,)

స్వ॥వుష్ణము చలవయునగును॥ప్ర॥అతికరుచియగును ॥ సో॥ దేహబలం దేహపుష్టి ధాతువృద్ధిఅధికరించును వాయువుపోగొట్టును వన్నెకలుగజేయును దీపనమగును మలముదిగును నీరుదారను అనుసరించినపుండ్లనుపోగొట్టును॥వ్యా॥బలహీనులకువుపయోగపడదు॥ప ॥అంబర్ కస్తూరి॥

(ఒంటెపాలు.)

స్వ॥ వుష్ణము గ్రాహ్యమగును॥ప్ర॥అతికరుచియగును॥సో॥ దేహపుష్టి బలముకలుగును వాపు మహోదరముపోవును మలవృద్ధియగును వుపశాంతిజేయును॥వ్యా॥వుష్ణశరీరమునకుపనికిరాదు॥ని॥సోపు అతిమధురం॥

(ఏనుగపాలు.)

స్వ॥ వుష్ణమును గ్రాహ్యమగును॥ప్ర॥ అతిరుచియిచ్చును॥సో॥వాయువులఖండించును ధాతువృద్ధియగును॥వ్యా॥పిత్తమగును॥ని॥ఆవుపాలు॥

(వులిపాలు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును ॥ప్ర॥ అరుచిగానుండును ॥సో॥



బలముకలుగును ధాతువృద్ధిఅధికరించును॥ వ్యా॥అత్యుష్ణముకలుగును॥ని॥మేకపాలు॥

(పందిపాలు.)

స్వ॥ చలవయు శైత్యమగును॥ప్ర॥మంచిరుచియగును॥ సో॥ శల్యములకరగదీయునుజ్వరములనున్ను కపం దగ్గులపోగొట్టును॥వ్యా॥రక్తమందుండుజలమునుపోగొట్టి రక్తమునుసుద్ధకట్టించిమురిగిపోవునటుల జేయును కుష్టుపెద్దవ్యాధులకలుగజేయును॥ని॥కస్తూరిగోరోజనం॥ *

*(ఆవునెయ్యి.)*

స్వ॥ కాకయుసత్తునుకలుగజేయును॥ప్ర॥ మంచిరుచియగును॥సో॥వుష్ణములనడచును మెరుగిచ్చును కండ్లచల్లన శోషణలమాన్పును ప్రకాశముకలుగజేయును వస్తువులరుచి అధికముగజేయును ఆకలికలుగును॥వ్యా॥వుష్ణదేహులకురొమ్మునొక్కరక్తమునుపేరజేయును పదార్థములతోచేర్చివుపయోగించవలెను లేకకరిగించిచేర్చవలెను॥ *

(ఆవువెన్న.)

స్వ॥ వుష్ణముచలవయగును॥ప్ర॥మంచిరుచియగును॥ సో॥ శరీరవుష్ణములపోగొట్టును కాంతికల్గును దేహపుష్టి రొమ్మునొండడం మాన్పును వెక్కిళ్ళపోగొట్టును కండ్లచల్లన కండ్లనుగురించి సకలరోగములకు వుపయోగించును మలంజారును॥వ్యా॥మందించును॥ని॥చక్కెర కలకండ॥ *

(ఆవుపాలుమీగడ.)

స్వ॥ వుష్ణము చలవయగును॥ప్ర॥మంచిరుచియగును॥సో॥శరీరమునుసుఖపరచును బలమిచ్చును దేహమువృద్ధిపొందును వుష్ణాధిక్యములవల్ల కలిగినదగ్గువణచును వెక్కిళ్లనుపోగొట్టును॥వ్యా॥మందమగును ॥ని ॥ తేనె అల్లంమొరబా॥ *

ఆవుజున్ను-

స్వ॥చలవయు శైత్యమగును॥ప్ర॥అతికరుచిగానుండును॥సో॥ దేహమునకుఅధికబలముకలుగజేయునుదృఢముజేయును॥వ్యా॥మందమగును నీరుదారలో రాళ్ళుకలుగజేయును॥ని॥చక్కెర॥ *

(ఆవుపెరుగు.)

స్వ॥ చలవ శైత్యమగును॥ప్ర॥అతికరుచియగును॥సో॥ఆహారసంచి

యందుండువుష్ణములశాంతిపరచును దేహమునుదృఢపరచును మూత్రవృద్ధియగును తాపమునడచును॥వ్యా॥గాలికలగజేయును వెన్నెముకనొచ్చు అల్లం పుదీనా॥ *

(ఆవుపుల్ల పెరుగు.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ప్ర॥ విశేషరుచిగనుండును॥సో॥ కాకనుపోగొట్టును దేహముదృఢమగును అన్నమునుజీర్ణింప జేయును తాపము నడచును॥ వ్యా॥ పండ్లచిగుళ్ళకువాపు పుట్టించును॥ని॥ తేనె కలశినజలం॥ *

(ఆవుపుల్లనిమజ్జిగ.)

స్వ॥ చలవ శైత్యమగును॥ప్ర॥అతిరుచియగును॥సో॥కాకనుపోగొట్టును దేహముదృఢపరచును అన్నమునుజీర్ణింపజేయుచు దీపనమునడచును॥వ్యా॥పండ్లచిగుళ్ళకువాపుకలుగజేయును॥ని॥ తేనెకలశినజలం॥ *

(ఆవుమజ్జిగ.)

స్వ॥చలవ శైత్యమగును॥ప్ర॥అతికరుచియగును॥సో॥వుష్ణశరీరములకువుపయోగముశెగనుపోగొట్టును తపనములమాన్పును దేహగ్రాహ్యములమాన్పును॥వ్యా॥తలచుట్టును॥ని అల్లపుమురబాయెనపపాలుమొదలగువాటికిన్ని దీనికిన్ని స్వల్పవిరోధముచేయును॥ *

## *(పండ్లవర్గములు.)*

(తీపుపచ్చిద్రాక్షపండు.)

స్వ॥చలవయు గ్రాహ్యమగును॥ప్ర॥అతికరుచియగును॥సో॥ వుష్ణమునుచల్లార్చును అరోచకములుతీరును దేహపుష్టిపిత్తకాకలనుపోగొట్టును నీరుదారాళముగాదిగును మెరుగుగల్గును యెండినపండ్లను భోజనపదార్థములయందును అనేకఅవుషధములతోనున్ను చేర్చియివ్వగాశరీరధర్మమునకుబలముకలుగును యీపండ్లనువొకవిధబావనచేశి ౧౦ ౨౦ దినములుభుజించగా వొకవిధపిత్తగుల్మములనున్ను యెదయందుగల్గువొకవిధమంటనొప్పిమానును వ్యా॥ నల్లగుండెకాయనొరదబ్బలో ఆమమునుకల్పించును వకవేళజీర్ణముకాకనేయుండును॥ని॥జిలకర అడవిజిలకర॥ *



(పుల్లపచ్చిద్రాక్ష.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ప్ర॥అరుచిగనుండును॥సో॥దీపనమగును రక్తవేంద్రములపోగొట్టును॥వ్యా॥రక్తములపేరజేసును దురదకలుగజేయును మందమగును జ్వరమునుకలుగజేయును॥ని॥ తేనె అల్లం॥ *

(సీమఅత్తిపండు,)

స్వ॥కాక చలవయగును॥ప్ర॥శుద్ధరుచిగనుండును॥సో॥ రక్తమును అధికముగకలుగజేయును మలము తగ్గిరసమునువృద్ధిజేయునుకాకనుపోనడచును దేహమునుపుష్టిచేయును దేహబలముఅతికమగును గుండెలకుగొంతు ధాతువులకు హృదయమునకు బలమిచ్చును అజీర్ణముకపమువికారమునుపోగొట్టును మేహశాంతెను ఆరోగ్యము మనోవుత్సాహముకలుగజేయును వకఫలముభుజించి తక్షణం గోక్షీరమును త్రాగగావిశేషరక్తవృద్ధికలుగును యెండినపండు అన్నమునుజీర్ణముకావించును గుండెనంటినరోగములపోగొట్టును కంఠమునకు తెల్లనొరదబ్బకుమేలుకలుగజేయునువ్యాధిలేదు॥ *

(ద్రాక్షపండు.)

స్వ॥వుష్ణము చలవయగును॥ప్ర॥ అతికరుచిలేనిది॥సో॥ దేహపుష్టి మలముజారును మూలం దగ్గు గొంతుకమ్మడం వీట్లకువుపయోగం॥వ్యా॥ రక్తమును పేరజేయును॥ని॥ చింతపండు॥ *

(ఖర్జూరపండు.)

స్వ॥కాక చలవయగును॥ప్ర॥ అతిరుచిగానుండును॥సో॥ దేహబలంజీర్ణకారి మలంజారును బాదాంపప్పుతోచేర్చిభక్షించగా దేహవృద్ధికల్గును అరోచకం జ్వరం తాపంపిత్తము మొదలగువాటినిపోగొట్టును॥ వ్యా॥కాక అతిక్రమించును॥ని॥కీరకాయపిందెలు॥ *

(ఖర్జూరకాయ.)

స్వ॥ కాకగ్రాహ్యమగును॥ప్ర॥అతికరుచియగును॥ సో॥శరీరమునకుబలమిచ్చునువృద్ధిగలదురొమ్ముబలముదగ్గుశ్వాశదగ్గు వీట్లకువుపయోగపడును పాలులోనుంచికాచిత్రాగగా ధాతువృద్ధియగును॥వ్యా॥కండ్లకు పండ్లకుకారాదు॥ని ॥గసగసా నెయ్యి॥ *

(వెలగపండు.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ రుచిగనుండును॥ సా॥ పొట్ట కలిజా గుండె వీట్లకుబలమిచ్చును నోటిపుండు గొంతునొప్పి సొరి గజ్జి వీట్లకువు పయోగమగును పిత్తకాకపోగొట్టును॥ వ్యా॥ మలబద్ధకమై రొమ్ముకుకాదు గొంతుకట్టును॥ ని॥ బీజములతీశిచక్కెరచేర్చిభుజింపవలెను॥ *

(తీపురేగుపండు.)

స్వా॥ కాకచలవసమగుణమగును సత్తుకల్గును॥ ప్ర॥ అతికరుచిగయుండును॥ సా॥ సత్తులనుపతపరచి పక్వపరచును రొమ్మున పేగులయందుండుమైలలపోనడచును స్వల్పముగానుండుమస్వభావసత్తులనుమలమూత్రాదులద్వారాపోగొట్టును గొంతుయందును రొమ్మియందును వెండెడుగుణములపోగొట్టును॥ వ్యా॥ మందము గాలికలగజేయును॥ ని॥ ద్రాక్షపండు చక్కెర

(పుల్లరేగుపండు.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ తకుృవరుచియగును॥ సా॥ కాకచల్లానునుఆకలికలుగజేయును॥ వ్యా॥ గడుపునందుసత్తువకలుగజేయును॥ ని॥ తేనెచక్కెరయగును॥ *

(కదళీఫలం.)

స్వా॥ కాకయు చలవయగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ దేహావృద్ధి పేగులుపెద్దదగునుబలముకలుగును యిందుఅనేకజాతులుగలవు॥ వ్యా॥ రక్తరోగమున్ను మందము ఆమంకలుగును॥ ని॥ తేనె చక్కెర॥ *

(పనసపండు.)

స్వా॥ కాక చలవయగును కొంతగ్రాహ్యమగును ॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ కపాలమునుబట్టిన నరములకుబలమునుకలుగజేయును॥ వ్యా॥ మందము గాలికలుగజేయును॥ ని॥ ఆవునెయ్యిలేక దానివిత్తులు. *

(రుచిగలమామిడిపండు.)

స్వా॥ వుష్ణము గ్రాహ్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ దేహావృద్ధి హృదయమునకు మెదడుకు బలమిచ్చును వకవిధమగువ్యాధికివుపయోగమగును ॥ వ్యా॥ దీనినారచేతకడుపుబ్బును నొప్పికలుగును ఆకలినడచును కొండ్లకుపనికిరాదు గజ్జికలుగును॥ ని॥ జిలకరమేలంకలు ద్రాక్షపండు॥ *



(చింతపండు.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధమగురుచియగును॥ సా॥ పిత్తజ్వరముల పోగొట్టును హృదయకమలమునకును మెదడుకున్ను బలమిచ్చును దాహం వాతి వొకవిధమగురోగం వీట్లపోగొట్టును మలముజారచేయును॥ వ్యా॥ దగ్గుకనిపించును॥ ని॥ గసగసాలు॥ *

(నేరేడుపండు)

స్వా॥ చలవగ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సా॥ పొట్టకుబలమిచ్చును హృదయమును అనుసరించినకాకను పోగొట్టును యీపండ్లసారమునుషర్బత్తుచేశివాడగా శరీరమునకుంను వకవిధవ్యాధికిన్ని విశేషసుఖమిచ్చును॥ వ్యా॥ మందించును మలబద్ధకముజేయును ॥ ని॥ వుప్పు॥ *

(గొయ్యాపండు.)

స్వా॥ కాక చలవయగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ కమలమునకునొప్పికల్గునుసంతోషమిచ్చునుపొట్టకుబలమిచ్చును వెక్కిళ్ళనడచునుదీపనమగునుకొందరికి మలబద్ధకమునుపోగొట్టును॥ వ్యా॥ దీనివిత్తులు పేగులయందు చిక్కబడి బేదులుకలుగునుచలవదేహామునకు వుపయోగపడవుగాలికలగజేయును॥ ని॥ సోపు అనపపప్పు॥ *

(నిమ్మపండు.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును యిందుపులుపు తీపు కొంతపులుపుగల మూడువిధములగును మధురమగుసువాసనగలదు॥ ప్ర॥ శుద్ధరుచియగును॥ సా॥ నాల్గువిధములవుష్ణముల పోనడచును మడ్డిగనుండువాటిని తేటపరచును వుష్ణముచేకలిగినతలనొప్పి తలచుట్టడం వీట్లనుపోగొట్టును జ్వరము మొదలగురోగములందు కనుపరచునాలుకయెండడం పైపండ్లరసమునివ్వగా దాహమునణచును దీనిషర్బత్తుచేశియివ్వవచ్చును పొట్టకు బలమిచ్చును దీపనముకలుగును పిత్తరోగములనణచును కాడి తురింజికాయ వీట్లరసమునకు బదులుగా యీరసముచేచ్చదగును దీనివిత్తులు పామువిషమును పోగొట్టును॥ వ్యా॥ రొమ్మునరములకున్ను శిరోనరములకున్ను పక్వపడదు॥ ని॥ తేనె చక్కెర॥ *

(తీపునారదబ్బకాయ.)

స్వా॥ కాక శైత్యమగును॥ ప్ర॥రుచియగును॥ సౌ॥ పొట్టకుబలమిచ్చును నీరుదిగును వుష్ణదగ్గుకున్ను పిత్తరోగములకున్ను ప్రయోజనమగును ఆత్మకు బలమిచ్చును చిలుము అతిక్రమించును రోగములతాపములశాంతపరచును జలమువలె కడుపునింపక తాపమునడచును॥ వ్యా॥ చలవశరీరమునకు దగ్గుకనిపించును రొమ్ముకుపనికిరాదు॥ ని॥ చక్కెర॥*

(పుల్లనారదపకాయ.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును దీనిరసముతీపు తక్కినవన్నియు పైస్వభావమిచ్చును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సౌ॥ దీనిరసమందుచక్కెర చేర్చి త్రాగగా వుష్ణములపోనడచును పిత్తముచేత కలుగుబేదులనడచును కట్టును సకలరోగములపోగొట్టును దీనివిత్తుపప్పు గగ తినగా సాము మొదలగు సకలవిషములనున్ను పోగొట్టును॥ వ్యా॥ దీన్ని అధికముగా భుజించగా కలేజాను దుర్బలపరచును॥ ని॥ చక్కెర॥ *

(పొంపరమాసుపండు.)

స్వా॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ రుచియగును॥ సౌ॥ పిత్తోష్ణములపోగొట్టును పొట్టకుబలమిచ్చును దీనితోలుఅతిసులభముగా జీర్ణమునకు రాదు॥ వ్యా॥ శిరస్సునందు చలవ ననుసరించిన నీరును ఉత్పత్తిజేయును॥ ని॥ కీరకాయమురబ్బా॥ *

(తీగదాళిమ్మపండు.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సౌ॥హృదయమునకు ఆత్మకు బలమిచ్చును దీపనముకలుగజేయును బేదికట్టును శోకవిధమగు వ్యాధికివుపయోగమగును॥ వ్యా॥ రొమ్మునకు తలనరములకు పనికిరాదు॥ ని॥ గసగసాపానము॥ *

(శీతాఫలం.)

స్వా॥ వుష్ణము శైత్యమగును॥ ప్ర॥ అరుచిగలది॥సౌ॥ దేహమును పుష్టిజేయును హృదయమునకు బలమిచ్చును॥ వ్యా॥ దాగియుండురోగ



ములవెలుపలికితెచ్చును పిత్తము కలుగజేయును॥ ని॥ సత్తుల పక్వపరచి వాతియు బేదియున్ను కలుగజేయావలెను॥ *

(చిన్నయీతపండు.)

స్వా॥ వుష్ణము గ్రాహ్యమగును॥ ప్ర॥ అరుచిగలదియగును॥ సౌ॥ లేదు॥ వ్యా॥ నోటియందుజలము సదావచ్చురోగము కల్పించును గజ్జి సొరి సకలవ్యాధులుకలగజేయును బుద్ధిమందము కలుగజేయును మందమగును॥ని॥ పుల్లకాడి జిలకర॥ *

(అనాసపండు.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ కొంతరుచియగును॥ సౌ॥హృదయం యెండిపోవుటమాన్పును మెదడుకుబలమిచ్చును పిత్తకాకలపోగొట్టును నీరుజాస్తిదిగును జలమహోదరముల విశేషగుణపరచును॥ వ్యా॥ గొంతుకట్టును దీనిపిప్పిత్వరలోజీర్ణముకాదు॥ ని॥ చక్కెర కలకండ॥ *

(తీపుదాళిమ్మపండు.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ కొంతరుచియగును॥ సౌ॥ హృదయం యెండిపోవడం మానును మెదడుకుబలమిచ్చును పిత్తకాకలనణచును నీరుదారాళముగదిగును॥ వ్యా॥గొంతుకట్టును॥ని॥చక్కెర కలకండ*

(పుల్లదాళిమ్మపండు.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచికానిది॥ సౌ॥ విశేషకాకలపోగొట్టును పుల్లదాళింమపిందెలకు బేది శీతబేది నెత్తురుబంకలు వీట్లబందించును॥ వ్యా॥ మందించును కలీజా బలహీనపరచును చలవదేహమునకు వుపయోగపడదు॥ని॥ అల్లంమురబా॥ *

(ఆమలకఫలం.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచిగలది వగరు పులుసుగలది॥ సౌ॥ కడుపునందును పేగులందును మైల చేరకుండ కాపాడును కాకతగ్గును పిత్తమైకం దాహం అణుగును మలబద్ధకమగును హృదయబలముకలుగునుదీపనముకలుగును వాతులడగును త్రిదోషశాంతమగును

ఘుంద్రియములకు చల్లదనముచేయును మూలవ్యాధి గుండెబలపరచును జీర్ణశక్తి కడుపులోనిమంటలు పిత్తకడుపునొప్పి దాహమునణచును రక్తవృద్ధిజేయును రక్తమును బలపఱచును దీనివడను పూరబిండిచేశిభుజించవ్యాధిగ్రస్థులకు అరోచకములుత్రీరి అన్నముపైతువు పుట్టించునుహాయము నిదోషముగా శింధూరింప జేయును యిదిదేవా మృతమువలె యోచించదగినది ॥ వ్యా ॥ గాలికలుగజేయును నురుగుదబ్బకు కారాదు॥ ని॥ తేనె॥

(పుల్ల మామిడిపండు.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ రుచిలేనిది॥ సౌ॥ దీపనమగును, పొట్టకుబలమిచ్చును అన్నము గ్రహించును॥ వ్యా ॥ పండ్లకుపుపయోగపడదు దగ్గుకలుగజేయును॥ ని॥ గసాలు॥

(పొగడపండు.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును కొంతవుష్ణమగును॥ ప్ర॥ వికటరుచియగును॥ సౌ॥ పిత్తరోగము రససంబంధమగు రోగములను ఖండించును, పల్లునొప్పికి వుపయోగమగును॥ వ్యా॥ మందమగును, మలబద్ధకంగాలికలుగజేయును॥ని॥జిలకర వోమం బెల్లం॥

(మొలాంపండు.)

స్వా॥ చలవ శ్లేష్మముస్వల్పకాకయగును॥ప్ర॥ మంచిరుచియగును, సౌ॥ దేహమునుపుష్టిజేసును జలమునున్ను చనుపాలనున్న వృద్ధిచేయును॥ వ్యా॥ మందగించును, త్వరలోజీర్ణము కానేరదు॥ ని॥ చక్కెర॥ దాళింమపండుషర్బత్తు॥

(రామశీతాఫలం.)

స్వా॥ వుష్ణము శీతమగును॥ ప్ర॥ స్వల్పరుచియగును॥ సౌ॥ లేదు ॥ వ్యా॥ కడుపుబ్బును జీర్ణముకాదు శిరోనొప్పికలుగును॥ ని॥ గుల్కందు, కరకాయ మొరబా॥

(కమలాఫలం.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ శుద్ధరుచియగును॥ సౌ॥ హృదయముకకుబలమిచ్చును దేహపుష్టియగును దాహమునువాంతిని గుణపఱచును



సంతోషముకలుగజేయును చల్లగానుండును మేహకాకలశాంతిపరచును గుండెకుబలమిచ్చును అయితేకొంతపిత్తమగును॥ వ్యా॥ చలవననుసరించి నదగ్గులకలుగజేయును॥ ని॥ చక్కెర॥

(కళాపండు.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ తకుటువరుచియగును॥ సౌ॥పొట్టకుబలమిచ్చును ఆకలికలుగజేయును కాక దేహమునకునొప్పును॥ వ్యా ॥ గాలికలుగజేయును॥ ని॥సోపు॥

(దొండపండు.)

స్వా॥ చలవ శైత్యమగును ॥ ప్ర॥ శుద్ధరుచియగును ॥ సౌ ॥ పిత్తకాకలనున్న రక్తవేడిమలున్న పోగొట్టును॥ వ్యా॥ మందమగును కడుపులోగాలినికలుగజేయును॥ ని॥ గుల్కందు॥

(అత్తిపండు.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ రుచిగానుండును॥ సౌ॥ పిత్తకాకనుపోగొట్టును మలశుద్ధియగును కండ్లకుప్రకాశము కలుగును భేదికట్టును॥వ్యా॥త్వరలోజీర్ణముకాదు॥ని॥జిలకర పుదీనా॥

## (బియ్యముల గుణం.)

(పచ్చిబియ్యం.)

స్వా॥ కాక బలమగును॥ ప్ర॥ మంచిరక్తమును కలుగజేయును అతిరుచియగును॥ సౌ॥ దేహపుష్టి కాంతికలుగును జీర్ణమగును ధాతువృద్ధియిచ్చును వుష్ణమగును మంటగలపిత్తములపోగొట్టును పత్యకాలములకుపనికిరాదు అధికబలముకలుగజేసును॥ వ్యా॥ పేగులబంధపరచును చలవదేహములకువాప్పదు వాయువకలుగును॥ ని ॥ దీన్నితవుడుల్యాకనీళ్ళయందు నానబెట్టిచకక్కగా కడగడమున్ను॥ నెయ్యి పాలు మజ్జిగవిశేషించిచేర్చగా అతికసుఖముకలుగును॥

(ఉప్పిడిబియ్యం,)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ స్వల్పరక్తవృద్ధియు స్వల్పరుచి

యగును॥ సౌ॥ బలహీనులకున్ను పేగుబలములేనివారికిని రోగులకున్ను బిడ్డలకు చిన్నవయసుగలపిల్లలకు వుపయోగము వాయువకున్న బలము కలుగదు॥ వ్యా॥ దేహపుష్టితక్కువగును॥ ని॥ ఆవునెయ్యి పాలు మాంసముల చేర్చగా సుఖముకలుగును॥ *

(కారుపచ్చిబియ్యం.)

స్వ॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరక్తమును కలగచాయదు అతిరుచియగును॥ సౌ॥ దేహపుష్టికలుగును రుచిగానుండును కొంత దేహమునకుసౌరికల్గును॥ వ్యా॥ కడుపు పెద్దదగును మందగించును వాయువచేసును॥ ని॥ మిరియాలు జిలకర॥ *

(నల్లవారి మణకత తోకవడ్లబియ్యం.)

స్వ॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ స్వల్పరుచియగును॥ సౌ॥ మణకత తోకవడ్లబియ్యం యీమూటికిన్ని కుష్టువులనున్ను కొంతవిషములున్ను పచనపరచిభుజించగా శాంతమగును వుండ్లు తీటలు మానును॥ వ్యా॥ కొంతమందమగును॥ ని ॥జిలకర మిరియాలు॥ *

(గుండుసంబాబియ్యం.)

స్వ॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ రుచియగును॥ సౌ॥ దాహమణుగును బలమిచ్చును॥ వ్యా ॥ మందరోగములవృద్ధిబొందించును సౌరికల్గును ని॥ మిరియాలు జిలకర హెచ్చుగా చేర్చుకొనవలయును॥ *

(మల్లేపూలసంభా.)

స్వ॥ చలవయగును॥ ప్ర॥ రుచిగానుండును॥ సౌ ॥ మనోహరమగును దేహమును ఆరోగ్యపఱచును వుండ్లపోగొట్టును మేహాహారం కండ్లమంటపోగొట్టును బలముకలుగును॥ వ్యాధిలేదు పరిహారములేదు॥ *

(ఇప్పపూలసంభా.)

స్వ॥ వుష్ణం పిత్తమగును॥ ప్ర॥ పరిమళముగానుండును॥సౌ॥ లేదు॥ వ్యా॥ పిత్తాధికమగును తలనొప్పికలుగును తాపమగును వ్యాధియేకలుగును యిదిభుజించుటమానవలయును॥ *



(మిరియాలసంభా)

స్వ॥ చలవ సమతాకయగును॥ ప్ర ॥ సుఖముగానుండునురుచిగానుండును॥ సౌ॥ సకలవ్యాధులపోగొట్టును దీపనముకలుగజేయును వాయువులపోగొట్టును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥ *

(జిలకరసంభా.)

స్వ॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ రుచిగానుండును॥సౌ॥ వాయువనొప్పులపోగొట్టునుభుజించినతత్షణం ఆకలికలుగును కడుపుయందుదాగియుండువాయువులపోగొట్టును॥ వ్యా॥ పిత్తమగును॥ని॥నిమ్మపండుచక్కెర

(అన్నగుణములు.)

(కిచ్చిడిఅన్నము.)

స్వ॥ కాక సత్తువయగును॥ ప్ర॥ రక్తవృద్ధి అతికరుచియగును॥ సౌ॥ దేహశక్తి దేహపుష్టి ధాతువృద్ధిఅధికమగును కష్టపడువారికిన్ని గుఱ్ఱపుసవారిచేయువారికిన్ని మిక్కిలియోగ్యమగును యిందుమాంసముచేర్చిపక్వపఱచి భుజించగా దేహపుష్టిబలముకలుగును॥ వ్యా॥ బలహీనులకుమందమగును॥ ని॥ పుదీనావ్రాకుపిండి జిలకఱ్ఱ॥ *

(పొలావుభోజనం)

స్వ॥ వుష్ణముసత్తువయగును॥ ప్ర॥ శుద్ధరక్తవృద్ధికలుగజేయును అతికరుచియగును॥ సౌ॥ పేగులబలపఱచును దేహపుష్టిధాతువృద్ధియుస్త్రీసంచారపరులకున్ను ధాతువృద్ధిలేనివారికిన్ని అనుకూలముగానుండును గుండెకాయలకు హృదయకమలమునకు బలము కలిగిధైర్యము కలుగజేయును॥వ్యా ॥తలనొప్పి మైకము దాహం యివికలుగజేయును॥ ని॥ నిమ్మపండ్లరసముతేనెసీళ్ళలో చక్కెరచేర్చి త్రాగవలయును॥ *

(ఆవుపాలుఅన్నము.)

స్వ॥ ఉష్ణము బలమగును॥ ప్ర॥ శుద్ధరక్తమును కలుగజేయును రుచిగానుండును॥ సౌ॥ రొమ్మునకు నురుగుదబ్బకున్ను బలముకలుగజేయును రొమ్ముయందుండు గ్రంథులమాన్పును దగ్గులపోగొట్టును॥

వ్యా॥ శీతలదేహమునకు నీరెక్కించును॥ ని॥ చక్కెర అధికముగా చేర్చుకోవలెను॥

### (ఆవుపెరుగుఅన్నము.)

స్వా॥ చలవ నీరెక్కించును॥ ప్ర॥ రక్తమందునీరెక్కించివేగము తగ్గించడముగాక వెంట్రుకలమూలములనణచి దేహమందుగల్గు వుష్ణముల పోనాడక అడ్డపరచి కొంతరుచియగును॥ సా॥ తాపమునడచును కాకలను పోగొట్టును దేహమంటలపోగొట్టును పుల్ల పెరుగాయనేని శీఘ్రముగజీర్ణమగును॥ వ్యా॥ శీతజ్వరం కడుపునందుచిలుము కలుగజేయును తలనొప్పికలుగజేయును॥ని॥ వుల్లిగడ్డలు॥ ❋

### (ఆవుమజ్జిగఅన్నము.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ రక్తమునందుపిత్తముయొక్క వేగముల చల్లజేసి దేహమంటలపోగొట్టును॥ సా॥ దేహపుష్టి కండ్లు కమ్మడం పిత్తమైకముపోగొట్టును దాహమణుగును బడలికతీరునువుష్ణదేహములకు అనుకూలమగును రక్తజ్వరం రక్తం అతిశయించిన తలనొప్పికనుపరచడం వీట్లనుపోనాడును॥ వ్యా॥ నీరువ్యాధి కనుపరచును గర్భిణులకున్ను బిడ్డలకున్ను రోగాస్పదమగును॥ ని॥ యినుమును యెర్రగకాచి మజ్జిగయందు అద్దివిరచవలయును యెనపమజ్జిగ మేకమజ్జిగ లొటిపిటల మజ్జిగ వీట్లయందును కలిగినగుణమగును॥ ❋

## (రొట్టెలయొక్క గుణం.)

### (గోదుమపిండిరొట్టె.)

స్వా॥ కాకయు బలముకలుగజేయును॥ ప్ర॥ మంచిరక్తమున్ను రుచిన్ని కలుగును॥ సా॥ శరీరవృద్ధియు జీర్ణమగును ధాతువృద్ధియగును వ్యా॥ గుండెలందు రాళ్ళుకలుగజేయును వాయువతికరించును॥ ని॥ కాడి తేనె॥ ❋

### (గోదుమకుడుములు.)

స్వా॥ చలవ పుష్టియగును॥ ప్ర॥ రుచిగానుండును॥ సా॥ నిప్పుమీదకాల్చినగోదుమకుడుములు భుజించుటకు మనోహరమగును వాతపైత్యముల హరించి సమస్తధాతువులకుపుష్టియిచ్చి బలముకలుగజేయును॥ వ్యా॥ వుష్ణమగును జీర్ణముకాదు॥ని॥ తేనె నెయ్యి॥ ❋



### (పాతరొట్టె.)

స్వా॥ వుష్ణము గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తముకలుగజేయును మధ్యమరుచియగును॥ సా॥ జీర్ణమగును పత్యమునకునిప్పులమీదవాడ్చియివ్వవచ్చును॥ వ్యా॥ రక్తములయందుండుబలము పోగొట్టును కాకఅతిశయించును కడుపునొప్పికలుగును॥ ని॥ నెయ్యి చక్కెర చేర్చేది॥ ❋

### (గోదుమపొట్టురొట్టెగుణం.)

స్వా॥ వుష్ణము గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ నల్లనెత్తురుకలుగజేయును బలుపైనపనులు జేయువారికి వొప్పతగినది జీర్ణమగును॥ వ్యా॥ వుష్ణాధికమగును దేహమందుగలనీరుగ్రహించునునిరాటంకముగా మలముజారును సత్తుతగ్గును దురదకలుగజేయును కడుపునొప్పికలుగును॥ ని॥ నెయ్యి చక్కెర॥ ❋

### (గోదుమపులిచినరొట్టె.)

స్వా॥ వుష్ణము సత్తగును॥ ప్ర॥ రుచిగానుండును మంచిరక్తముకలుగజేయును॥ సా॥ దేహపుష్టికలుగజేయును బలముఅతికరించును సత్తువవృద్ధియగును మలముతగ్గును త్వరలోజీర్ణమగును॥ వ్యా॥ వుష్ణదేహమునకు అతికవుష్ణమగును॥ ని॥ వెన్న పాయసం॥ ❋

### (గోదుమనెయ్యిరొట్టె.)

స్వా॥ వుష్ణము సత్తగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ మంచిరక్తము దేహపుష్టి అకలికలుగును॥ వ్యా॥ స్వల్పకాకజేయును॥ ని॥ బాదంపప్పు పాలుచేర్చిన పాయసం॥ ❋

### (నాటుగోదుములరొట్టె.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ స్వల్పరుచిగానుండును॥ సా॥ కష్టపడువారికివిశేషఅనుకూలముగా నుండును॥ వ్యా॥ కడుపుబ్బడం తిమురుకలుగును గొంతుమందును మందమగును కడుపునొప్పికలుగును పాచిపేరును వాయువుఅతికమగును॥ ని॥ పుదీనా జిలకర॥ ❋

(బియ్యపుపిండిరొట్టె.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అరుచిగానుండును॥ సౌ॥ కష్టపడువారికి అతికగుణమై మాంసముతోచేర్చి భుజించగా అతికరుచిగానుండును॥ వ్యా॥ కడుపుబ్బసం తిమురుగాను వాయువ అతికమగును॥ ని॥ పుదీనా జిలకర॥ *

(శనగపిండిరొట్టె.)

స్వా॥ కాకయు సత్తగును॥ ప్ర॥ అతిరుచిగానుండును॥ సౌ॥ దేహపుష్టియు బలముకలుగును ధాతువృద్ధియు దేహబలముగలవారికిఅనుకూలముగానుండును॥ వ్యా॥ మందగించును పేగులయందు గాలి అతిశయించును గుండెకాయకు బలము కలిగి మలముజారును॥ ని॥ క్రొవ్వుచేర్చి పచనించవలెను॥ *

(వుద్దుపిండిరొట్టె.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సౌ॥ దేహపుష్టియు బలముకలుగజేయును ధాతువృద్ధి అధికమగును గుండెకాయకుబలముకలుగును॥ వ్యా॥ మందించును కడుపుబ్బును గాలికలుగును॥ ని॥ పుదీనా జిలకర అల్లం॥

(జొన్నపిండిరొట్టె.)

స్వా॥ స్వల్పకాక అతికపీడితమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సౌ॥ బలముకలుగును ధాతువృద్ధియు చలవదేహమునకు అనుకూలముగాను గుండెకు బలమిచ్చును॥ వ్యా॥ తీటకలుగును మందమగును॥ ని॥ పాలు వెన్న॥

(సజ్జపిండిరొట్టె.)

స్వా॥ చలవ పీడితమగును॥ ప్ర॥ తగ్గినరుచియగును॥ సౌ॥ చలవయు లోపలనుండు వుష్ణముల వెలుపలికి దెచ్చును॥ వ్యా॥ దేహసత్తువతగ్గించి మలవృద్ధిచేయును మందమై తిమురు నైకముకలుగజేయును తలబళువిచ్చి నీరుఅతికముగదిగును అశక్తిగలుగును॥ ని॥ పుదీనాతోకుర॥ *

(రాగిరొట్టె,)

స్వా॥ వుష్ణము గ్రాహ్యమగును॥ ప్ర॥ రుచిగానుండును॥ సౌ॥ బలముఆకలికలుగును కొంతనీరువ్యాధి కలిగినవారికి రొట్టె సంకటిజేసి భుజించవగాతగ్గును యిదేరాత్రిపగులు పుచ్చుకొనగా గుణముకలుగజేసును॥ వ్యా॥ దేహమందు దురదకలుగును కాకయు మూలజ్వరముల వృద్ధిజేయును॥ ని॥ నెయ్యి వెన్న॥ *



(ధాన్యదినుసులు.)

(గోధుములగుణం.)

స్వా॥ వుష్ణము సత్తువగును॥ ప్ర॥ మంచిరుచిగా నుండును॥ సౌ॥ బలముకలుగును ధాతువృద్ధికలుగజేశి ఆత్మశాఖలతిక్రమించజేయును దీపనముజేశి కాంతికలగజేయును రక్తమునననుసరించిన రోగములపోనాడి దేహవృద్ధికలుగును॥ వ్యా॥ కడుపులోగండుకట్టును కడుపునొప్పికలిగి గర్భసంచిని శుష్కింపజేయును అట్లుచేసినామందప్రసవమును కలుగజేశి ప్రసవవేదనకలిగియుండు స్త్రీలకుయిచ్చినా కొంచెముగా యుండు నొప్పిని అతికపరచి శిశువును శీఘ్రముగా బయలువెడలజేయును స్త్రీలు ప్రసవవేదనబడు సమయమందు యిదియివ్వవలశినది గర్భసంచినిశుష్కింపజేశి రక్తప్రవాహమును నిలుపుటకు దీన్నియివ్వవలశినది॥ ని॥ వుప్పు కాడి॥ *

(నాటుగోదుమలు.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ తకువరుచియగును॥ సౌ॥ కాకనుపోగొట్టి దేహపుష్టికలగజేశి పేగులబలపరచి బేదికట్టును॥ వ్యా॥ వాయువు దేహమునకు మలవిరోధముకలుగును నీరుదారబలమును తగ్గించును॥ ని॥ ఆవునెయ్యి వెన్న॥ *

(సంబావండ్లు.)

స్వా॥ వుష్ణము సత్తగును గ్రాహ్యమగును యివిమాడున్న సమముగానుండును॥ ప్ర॥ అతిరుచిగానుండును॥ సౌ॥ దేహమందు మంచిసత్తులకలిగించి దేహపుష్టికలుగును బలమిచ్చి కాంతికలిగించి దీపనముకలుగును పొట్టుతో కషాయము కాచిత్రాగగా కడుపులోమదించిన పిండమును బైలువెళ్ళజేయును పొట్టయందు విషగుణంవుండును॥ వ్యా॥ కడుపునొప్పికలిగి పేగులయందు ఆమముకలుగజేయును॥ ని॥ పొట్టుతవుడు పోను చక్కగాదంచి భుజించవలెను॥ *

(కారువడ్లు.)

స్వా॥ చలవయు గ్రాహ్యామగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ దేహవృద్ధికలిగి పేగులు పెద్దవగును॥ వ్యా॥ మందము కడుపునొప్పియగును కడుపునందు గాలికలగ జేయును॥ ని॥ మిరియాలుజిలకరపుదీనావుారపిండి॥

(ఆరికెబియ్యం.)

స్వా॥ కాక పీల్చడమగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ లేదు. వ్యా॥ దేహమందురక్తమును సుండబెట్టి తీటకలగజేసి దేహమెండగొట్టి సొరిగజ్జికలగజేయును॥ ని॥ పాలు పెరుగు నెయ్యి మజ్జిగ॥ *

(జొన్నలు.)

స్వా॥ కాక గ్రాహ్యామగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ రక్తమును వృద్ధిజేయును॥ వ్యా॥ నవ సొరి గజ్జి అతికమై మందమగును రసముల వల్లకలుగు ఆవురులనడచి కాకకలుగును కడుపుకుట్టుకలుగును॥ ని॥ నెయ్యి పాలు మజ్జిగ॥ *

(ముత్యాలజొన్నలు.)

స్వా॥ కాక గ్రాహ్యామగును॥ ప్ర॥ శుద్ధరక్తమును కలగజేయును. తక్కువరుచియగును॥ సా॥ కపమును పేరినరక్తగును నివర్తిజేయునుదీనివుడకబెట్టి కాడిలోకలిపి పూయగా వ్రణములు సొరిగజ్జి వీట్లపోగొట్టును కండ్లవుపద్రవమునుపోనాడి దగ్గుకు బేదికిన్ని వుపయోగపడును॥ వ్యా॥ మాందగించి కడుపుకూతకలుగును వుబ్బును॥ ని॥ పాలు నెయ్యి॥ *

(సజ్జలు.)

స్వా॥ చలవ గ్రాహ్యామగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ శరీరముచల్లనగును॥ వ్యా॥ రక్తమును పేరజేసి అశుద్ధమగు తెల్లనీరును కలగజేయును సత్తులుతగ్గి మలమును వృద్ధిజేశి మైకంతిమురు సోమరితనంకలగజేయును॥ ని॥ అల్లం మిరియాలు పుదీనా॥ *

(రాగులు.)

స్వా॥ కాకగ్రాహ్యామగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ పుష్టికలిగి



బలముకలుగును కడుపుబ్బుటమాన్పును నీరువ్యాధిగ్రస్థులకు శిశువులకు వుపయోగమగును॥ వ్యా॥ కాకదురదయుమూల వుపద్రవముకలుగును కొందరికి పోగొట్టును॥ని॥ ఆవుపాలు వెన్న నెయ్యి మజ్జిగ॥ *

(సామబియ్యము.)

స్వా॥ కాక గ్రాహ్యామగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ బలముకలుగును జీర్ణకారి పత్యమునకు వుపయోగమగును రోమములయందు బలముగలకపములగోళలయున్న వీట్లనుమెండునటులజేయును॥ వ్యా॥ గండుగండుగాయేర్పడును॥ని॥ నెయ్యి పాలు చక్కెర॥ *

(కొఱ్ఱబియ్యము.)

స్వా॥ కాక గ్రాహ్యామగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ జన్నిచలవ మొదలగు రసములననుసరించిన రోగముల చక్కగాఖండించును బలముకలుగును జీర్ణమగును జ్వరరోగమునకు వుపయోగపడును నడుమునొప్పి మానును వాపులకు వుపయోగపడును॥ వ్యా॥ కాకకలిగి మందమగును పిత్తమతిక్రమించి కాకననుసరించినగాలిని ప్రేరింపజేయును॥ని॥ నెయ్యి పాలు చక్కెర॥ *

(మాంసభేదములగుణం.)

(మేకమాంసము.)

స్వా॥ కాక సత్తుయగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ బలముకలిగి దేహపుష్టియై మెరుగిచ్చును ధాతువృద్ధి అధికమగును పేగులువృద్ధియై సత్తువహెచ్చును మలముతక్కువగును॥ వ్యా॥ కీలువాయువు నరములసలుపుఅతిక్రమించును॥ ని॥ పచ్చికొత్తమల్లి లవంగపట్ట నెయ్యి॥ *

(మేకతలమాంసము.)

స్వా॥ కాక సత్తు చలవ యివిమూడున్ను సమముగనుండును॥ ప్ర॥ అతిరుచిగానుండును॥ సా॥ కపాలమునకు హృదయమునకు బలమిచ్చును పేగులపుష్టిజేశి దేహపుష్టియగును హృదయకమలము నంటినరోగముల

ఖండించి సత్తుఅధికమై మలముతగ్గును॥ వ్యా॥ కడుపునందుగాలి అతిక్రమగును॥ ని॥ అల్లం నిమ్మపండ్లరసం పుదీనా॥ *

(మేకమెదడు.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ తలమెదడుకు బలమిచ్చి బుద్ధివిశాలమగును కండ్లుచల్లనై ధాతువృద్ధియగును జ్ఞాపకముతప్పదు॥ వ్యా॥ పేగులుబలములేనివారికి వుపయోగపడదు॥ ని॥ అల్లం జిలకర ఆవాలు॥ *

(మేకకండ్లు.)

స్వా॥ కాక సత్తుయగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ కండ్లకు బలముకలుగజేయు కండ్లప్రకాశము విశేషించును జీర్ణమగును॥ వ్యా॥ సత్తును అతిక్రమింపజేయును॥ ని॥ కాడి నిమ్మపండ్లరసము॥ *

(మేకగొంతుమాంసము.)

స్వా॥ కాక సత్తుయగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ బలముకలుగును గొంతునరములకుబలముకలుగజేయును ఆకలిదీపనముకలుగును రోగులకు వుపయోగమగును॥ వ్యా॥ కడుపునందు కొంతగాలికలగజేసును॥ ని॥ కొత్తమిరిఆకు వుల్లిగడ్డలు॥ *

(మేకరొమ్ముకూర.)

స్వా॥ కాక సత్తగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ హృదయకమలమునకు బలమిచ్చి కాకనుచల్లాచుకాను కపహారముచేశి రొంముపుండ్లమాచుకాను దేహపుష్టికలుగును॥ వ్యా॥ సత్తుఅతికరించును॥ ని॥ పుదీనా నిమ్మపండ్లరసము॥ *

(మేకహృదయకమలమాంసము.)

స్వా॥ కాక సత్తగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ హృదయకమలమునకు బలమిచ్చి ఆత్మశక్తిఅతిక్రమించును హృదయముకొట్టుకొనుట మాన్పును ధైర్యము కలుగజేయు॥ వ్యా॥ మందగించును జీర్ణమునకురాదు॥ ని॥ కాడి నిమ్మపండ్లరసము॥ *



(మేకనోరడబ్బ.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ దేహమునకుచలవజేశి కాకశమనమగును సురుగుదబ్బకు బలముకలిగి దేహపుష్టియగును॥ వ్యా॥ మలము అధికమగును కడుపుబారగించి గాలికలగజేయును॥ ని॥ పుదీనా మిరియాలు జిలకర॥ *

(మేకనల్లదబ్బ.)

స్వా॥ కాక సత్తుయగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సా॥ లేదు॥ వ్యా॥ అశుద్ధరక్తము కలుగజేయును రక్తముగొజ్జైపేరిపోనటుల జేయును దేహసత్తువల్లస్వభావగుణముల మార్చిచేరుచును మందించి కడుపుపెద్దదగును గాలికలిగి కపాలమందు బంధకములకలగజేయును॥ ని॥ కాడి కరకాయ లవంగపట్ట॥ *

(మేకనాలుకమాసం.)

స్వా॥ కాక శైత్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సా॥ వుష్ణములపోగొట్టి భుజములయందుండు చర్మమునకు తళుకిచ్చును పశిమెకలుగజేయును॥ వ్యా॥ అశుద్ధరక్తమునున్ను అశుద్ధసత్తులనున్ను కలగజేయును॥ ని॥ కాడి జిలకర దనియాలు॥ *

(మేకమట్టిగుండె.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సా॥ దీపనముకలుగజేయును॥ వ్యా॥ దేహమందుమడ్డినిన్ని అశుద్ధరక్తమును కలగజేశి రక్తమును గొజ్జుచేయును మందం మడ్డిసిపొందియుండు వ్యాధులఅతిక్రమింపజేయును॥ ని॥ లవంగపట్ట నెయ్యి॥ *

(మేకపేగులు.)

స్వా॥ చలవయగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సా॥ పేగులబలపరచును॥ వ్యా॥ అశుద్ధరక్తమును వృద్ధిజేశి మందముకలుగజేయునుకడుపుపెద్దదై కడుపులోనొప్పికలగజేయును॥ ని॥ శొంటి పిప్పళ్లుజిలకర ఆవాలు॥ *

(మేకక్రొవ్వుపేగులు.)

స్వా॥ కాక సత్తుకలుగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ గాలివుద్ప

వింపజేశి రక్తబేదిని నెత్తురుబంకలను మాన్పునుకాకనుచల్లాచుకాను బలముకలిగిరాత్రాంధకముల బోగొట్టును రక్తమునందు బలముకలుగజేయును॥ వ్యా॥ మందమగునుకడుపుబళువగును॥ ని॥ కాడినిమ్మపండ్లరసము. *

(మేకగుండెకాయ.)

స్వ॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ నడుముకు గుండెకాయకుబలమిచ్చి ధాతువృద్ధియగును నడుమునొప్పి తీశి వృద్ధాపనముకలుగు లింగవృద్ధియగును॥ వ్యా॥ మందమై గాలిఅతిక్రమించును॥ ని॥ మిరియాలు పిప్పళ్లు వుప్పునుంచివేచవలెను. *

(మేకక్రొవ్వు.)

స్వ॥ కాక సత్తగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ నడుముకుబలమిచ్చును గుండెకాయపైనుండు క్రొవ్వుసకలవ్రణములను మాన్పును॥ వ్యా॥ కడుపునపాచికట్టును॥ ని॥ శొంటిజీలకర॥ *

(మేకబీజములు.)

స్వ॥ కాక సత్తుయగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ అడవిమేకబీజమును యెండబెట్టి సారాయియందు కలిపిత్రాగగా మంచిపాముకిషమును పోగొట్టును॥ వ్యా॥ సత్తుఅతికమగును॥ ని॥ నాటుకాడి॥ *

(మేకకాళ్లు,)

స్వ॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ కాళ్ళకుబలమిచ్చును ధైర్యముకలుగజేశి దేహపుష్టియగును యెముకలకు బలముకలుగును॥ వ్యా॥ మందించి గాలికలగజేయును॥ ని॥ జిలకరపుదీనాకాడి॥

(నల్లమేకమాంసం,)

స్వ॥ సమరసమగును॥ ప్ర॥ తగ్గినరుచియగును॥ సా॥ పత్యమునకగును సత్తులయొక్క వేడిమెలనూనణచి తుత్తుకలుగును కపమునుహరించి రొమ్ముకుబలము కలుగజేయును॥ వ్యా॥ స్వల్పకాకయగును॥ ని॥ నిమ్మపండ్లరసము,

(కురుపవేటమాంసము.) *

స్వ॥ కాక సత్తుగును॥ ప్ర॥ స్వల్పరుచియగును॥ సా॥ రక్తమును



అధికముగకలుగజేశి జీర్ణమగును॥ వ్యా॥ సారి గజ్జ తీట కాకయగును॥ ని॥ సల్లాత్తుకూరాకు కొత్తమిరి ఆకు॥ *

(గోమాంసము.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సా॥ దేహబలం దేహపుష్టికలుగును గాఢమగుపనులజేయువారికివొప్పును॥ వ్యా॥ మందమైగాలి అతికమగును అశుద్ధములకలగజేశి కడుపుబ్బును॥ ని॥ మిరియాలు జిలకర ఆవాలు అల్లం॥ *

(బర్రెమాంసము.)

స్వ॥ చలవ అతివుష్ణమగును॥ ప్ర। అశుద్ధరుచియగును॥ సా॥ శరీరబలముకలుగజేశి దేహపుష్టియగును॥ వ్యా॥ మందమై కడుపుబ్బును అగ్నిమందమై గ్రాహ్యమతికమగును॥ ని॥ దీపనముకలగజేయుపదార్థములు॥

(ఆవుదూడమాంసము.)

స్వ॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ అతికరుచిగానుండు॥ సా॥ దేహపుష్టికలిగి జీర్ణమగును॥ వ్యా॥ పేగులకునొప్పికలుగజేయును॥ ని॥ కరకాయ॥

(గుర్రపుమాంసము.)

స్వ॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ దేహబలముకలిగి దేహవృద్ధియగును వృష్ణములపోగొట్టి ధాతువృద్ధి అధికమగును॥ వ్యా॥ వృష్ణదేహమునకు వుపయోగపడదు॥ ని॥ నెయ్యివిశేషముగాచేర్చవలెను॥

(ఒంటెమాంసము.)

స్వ॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ చలవదేహమునకువొప్పును దేహపుష్టియగును॥ వ్యా॥ కడుపునొప్పికలిగి గాలి అతిక్రమించును॥ ని॥ కాడి పుదీనా నింమపడ్లరసము॥

(మేకపిల్లమాంసము.)

స్వ॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ శుద్ధరుచియగును॥ సా॥ వృష్ణములశాంతపరచి దేహపుష్టియగును బలహీనులకు వుపయోగపడి పత్య

మునకగును॥ వా॥ చలవదేహమునకువుపయోగపడదు ॥ ని॥ వుదీనా నిం మపడ్లరసం॥

(గాడిదెమాంసము.)

స్వా॥ కాక చలవయగును॥ ప్ర॥ అతిరుచియగును ॥ సౌ॥ దేహ పుష్టియగును॥ వా॥ మలంవిశేషించి సత్తువతగ్గును డోకుకలగజేశి గొం తుఖోవికారమగును॥ని॥ యేలంకలున్లవంగపట్ట॥ ☸

(జింకమాంసము.)

స్వా॥ కాక సత్తువయగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సౌ॥ రస సంమంధమగురోగములమాన్పి ద్వందరోగములనున్ను కపరోగము పవి త్రరోగము వాయువ దురద పిత్తములమాన్పును ॥ వ్యా॥ కండ్లపొగకల్గు ను॥ ని॥ ఆవునెయ్యియందు వేచిభుజించవలెను॥ ☸

(దుప్పిమాంసము.)

స్వా॥ కాక ఆకషణముయగును॥ ప్ర॥ మంచిరుచియగును॥సౌ॥ దేహంబలముకలిగి దేహమందుగలపట్లనొప్పులపోగొట్టును దేహపుష్టియై వెట్ట కాక ధాతువృద్ధియగును బలముకలుగజేశి పిత్తవాయువులపోగొ ట్టును॥ వ్యా॥వృష్ణదేహమునకుసరిపడదు॥ ని॥ నెయ్యివిశేషముచేర్చవలెను

(కణతిమాంసము.)

స్వా॥ కాక॥ సత్తువయగును॥ ప్ర॥ అతిరుచియగును ॥ సౌ॥ దేహ మునుబలిష్టపరచి దేహపుష్టియగును గుండెకుబలముకలిగి మూలమందు బడురక్తములపోగొట్టును॥ వ్యా॥ పిత్తదేహులకుకారాదు॥ ని॥ నెయ్యి సల్లాత్తుకూరాకు॥

(కుందేటిమాంసము.)

స్వా॥ చలవయగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సౌ॥ నడుచుటకు అతికబలమున్ను త్వరితగతింనికలిగి దేహపుష్టికాకశమనం పిత్తం అతిబల ముగలకాశరోగం కఫం రొంముకుబలం శ్వాసరోగము మూలరక్త ములుయివియన్నియుగుణముకలుగును ॥ వ్యా ॥ పిత్తరోగులకువుపయో గపడదు॥ ని॥ నెయ్యి సల్లాత్తుకూరాకు॥ ☸



(ఉడుముమాంసము.)

స్వా॥ కాక సత్తుయగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సౌ॥ దేహ బలముకలుగును చెవుడు మూలరోగం దేహపుష్టి రక్తమునుశుద్ధపరు చును తలనొప్పి వెట్ట శోభ మేహవ్రణం కుష్టుకఫం రక్తరోగం పేగుల వాయువు బేది వాతపిత్తం యెండిపోవడం దుర్భలం వీట్లలన్నియుమా న్పును॥ వ్యా ॥ పేగుబలములేనివారికివుపయోగపరచరాదు॥ ని॥ వుదీనా నింమపడ్లరసం॥

(ఊరిపందిమాంసము.)

స్వా॥ చలవయగును॥ ప్ర॥ అతిరుచియగును ॥ సౌ॥ మూలరోగు లకుమట్టుకుసుఖమిచ్చును ॥ వ్యా॥ వాయువు పిత్తం వుండ్లు ధాతునష్టం కఫం అశక్తి అనంతరోగములనున్ను అవుషధములనాశనముచేయును యీగుణములతీవ్రముగానేచేయును దీనిఅనుష్టానమునకు లేకయుండుట యేశాంతియనియెరుగవలెను॥ ☸

(తెల్లయెలుకమాంసము.)

స్వా॥ కాక సత్తుయగును॥ ప్ర॥ అతిరుచియగును ॥ సౌ॥ శీతరో గం శ్లేష్మరోగం గుల్మము జీర్ణములేనిమూలరోగం బేది ద్వందరోగము ధాతువృద్ధి దేహమంతయురక్తమును వృద్ధిబొందించును యీగుణముల న్నియు సుఖపరుచును ॥ వ్యా॥ పేగుబలములేనివారికియివ్వబడదు॥ ని॥ జిల కర నెయ్యి నిమ్మపండ్లరసం॥ ☸

## (పక్షులమాంసములగుణములు.)

(కోడిపుంజుమాంసము.)

స్వా॥ కాక సత్తగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సౌ ॥సత్తుతగ్గిరక్త వృద్ధియగునుబలముకలిగి దేహపుష్టి కడుపునొప్పితీయునుచలవయిచ్చురో గములకువుపయోగపడు.ముసలిపుంజుమాంసం అతివుష్ణమై భోగము అతిక్రమించును వాయువులపోగొట్టును శీతలములపోగొట్టును ॥ వ్యా ॥ తలనొప్పి పిత్తం అతిక్రమించును భుజించిన అవుషధములబలమును తగ్గిం చును॥ ని॥ కాడి నిమ్మపండ్లరసము॥ ☸

(పెట్టెకోడిమాంసము.)

స్వా॥ కాక సత్తగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సౌ॥ దేహబలం ఆత్మబలం అధికముగాకలుగును ధాతువృద్ధియై ఆకలికలుగజేయును యిదేఆరుయేడునెలలుగలపెట్టెకోళ్ళను - ౪౦ దినములకు నేతిలో వేచి మిక్కిగా పార్శ్వవాయువు పక్షగతముకలిగి కాళ్ళుశోలిపోయి నడవలేని వార్లకువుదయమందు భుజించుతూరాగా కాళ్ళకుశక్తికలిగి నడవగలరు॥ వ్యా॥ అత్యుష్ణదేహులకు పనికిరాదు॥ ని॥ కాడి నింమపడ్లరసం॥

(నల్లకోడిమాంసము.)

స్వా॥ కాక సత్తగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సౌ॥ రక్తమును పరిశుద్ధపరచి రక్తముయొక్క చెడుగుణముచాతకలుగువ్యాధులమాన్పును బలముకలిగి దేహపుష్టియగును యీకోడిచేతవాకవిధమగు అవుషధము చాయబడును ఆయవుషధముచేశి చచ్చువాయువులకున్ను కీలువాయువులకున్ను అంత్రర్వాయువులకున్ను యింకావిత్తుయెక్కుడం దిగడముగలవాయువులకున్ను యివ్వగా వాయువరోగములుమానును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥

(కోడిపిల్లం.)

స్వా॥ చలవ శైత్యాల్పమగును॥ ప్ర॥ శుద్ధరుచియగును॥ సౌ॥ జీర్ణమగును బిడ్డలకున్ను వ్యాధిగ్రస్థులకున్ను అనుకూలముగానుండును దేహవృద్ధియై అన్నిరోగములకువుపయోగమగును పత్యకారి॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥

(వాంకోడిమాంసము.)

స్వా॥ కాక సత్తుయగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సౌ॥ దేహపుష్టి ధాతువృద్ధి బలము జీర్ణము యివియన్నియు గుణముచేయును పేగులకుబలముకలుగజేయును॥ వ్యా॥ కరపాణి సొరి గజ్జి కలుగును॥ ని॥ పుదీనా నిమ్మపడ్లరసం॥

(బాతుకూర.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అతిరుచియు నీచగును॥ మలముతగ్గిరక్తమునువృద్ధిజేయును దేహపుష్టియై ధాతువృద్ధి అతిశయించును॥ వ్యా॥ మందమై రక్తమును పేరజేయును॥ ని॥ కాడి తేనె॥



(పు-రేడుమాంసము.)

స్వా॥ కాక చలవయగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సౌ॥ దేహపుష్టియై సత్తుకలుగచేయును కాకనుపోగొట్టి మలముతగ్గిరక్తమునువృద్ధిజేశి శీఘ్రముగజీర్ణమగును అన్నమునుభుజింపజేయును పోగలగువ్యాధినిపోగొట్టును యింకా అశక్తికలిగినవారికివాటిని దినమునకు మూడుపూశేళ్ళవంతు ౪౫-దినములురాత్రింపగళ్ళు నేతియందువేచియివ్వగా అవుషధములేకనే దుర్బలులు పరుగెత్తుదురు॥ వ్యా॥ లేదు॥ ❋

(కౌజుమాంసము.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ రుచిగానుండును॥ సౌ॥ మంచిరక్తమునువృద్ధింపజేయు జీర్ణమగును మెదడుకుబలముకలుగజెయు దేహపుష్టి కాంతికలుగును పిత్తరోగం శ్లేష్మరోగం వాయువమనోదుఃఖం వీట్లనుపోగొట్టి దేహమునుకాపాడును ధాతువృద్ధికలుగచేశి మలమునుచక్కగాపోగొట్టును॥ వ్యా॥ కాకశరీరములకుతలనొప్పికలుగును॥ ని॥ కాండి తేనె నిమ్మపండ్లరసం॥ ❋

(ఊరిపిచ్చికమాంసము)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరుచియగును॥ సౌ॥ బలముకలుగజేశి ధాతువృద్ధి అధికముగాకలుగును మెరుగుకలిగిత్రిదోషములపోగొట్టును మేహజ్వరములపోగొట్టిబాల్యగుణముకల్గును॥ వా॥ కాకదేహమునకుతగదు॥ ని॥ బాదంనెయ్యిలో వేచిభుజించవలెను॥ ❋

(నల్లపిట్టమాంసము భారద్వాజం.)

స్వా॥ కాక సత్తగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సౌ॥ కామాలకఫరోగము కరపాణి సొరిగజ్జి వూదుకామాల వీట్లనన్నిటినిపోగొట్టును వ్యా॥ కాకదేహమునకు పనికిరాదు॥ ని॥ నెయ్యి పాలు మజ్జిగ॥

(చిట్టపిట్టలమాంసము.)

స్వా॥ కాక సత్తుసమమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సౌ॥ ధా

తువృద్ధి అధికమగును వ్రణము పుండ్లు మానును కడుపులోనుండు పురుగులనాశముజేశి పురుషుని కోశాంతమందును మొగ్గయందువచ్చుపుండ్లు మాన్పును మలములోపురుగులబైట వెళ్లదెచ్చును స్త్రీలుభోగమందు వేడు కొందురు॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥ ❋

(కోవెలమాంసము.)

స్వా॥ కాక సత్తగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ జీర్ణమగును దేహపుష్టి వాయువు పిత్తం సొరిగజ్జి వీట్లపోగొట్టును గుల్మవ్యాధిని పోగొట్టును పత్యకారి మేహమునుపోగొట్టును॥ వ్యా॥ సద్రలోవీర్యమునం పొంగింపజేయును॥ ని॥ పాలు పెరుగు॥ ❋

(కొంగమాంసము.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సా॥ దేహపుష్టి గర్భమందుండు పురుగులచంపును మేహముకల్గును అరోచకము పుండ్లు సొరికల్గును॥ వ్యా॥ రక్తమునుపేరజేశి మందమగును దురద కల్గును॥ ని॥ పుల్లపెరుగు॥ ❋

(నల్లకొంగమాంసము.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ రుచిలేనిది॥ సా॥ దేహపుష్టి పొట్టయందుండుక్రిములజంపి పుండ్లనువృద్ధిచేయును శ్లేష్మరోగమునంభవించి దేహమంతయువ్యాపించును॥ వ్యా॥ రక్తమునునీరుజేయును సొరి తీట గజ్జి అధికముగాకలుగును॥ ని॥ పుల్లపెరుగు నిమ్మపండ్లరసము॥

(పావురపుమాంసము.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ రసమునుసంబంధించినవ్యాధులఖండించి పాశ్చవాయువు పక్షవాయువు యీడ్పు వాపు మహోదరం వీట్లనుపోగొట్టును సత్తువకల్గి గుండెకుబలముకలుగును॥ వ్యా॥ వుష్ణదేహమునకు తలనొచ్చును రక్తముపొంగును॥ ని॥ పచ్చిద్రాక్షపండ్లరసమందువంటచేయవలెను॥ ❋



(పచ్చపావురపుమాంసము.)

స్వా॥ కాక॥ గ్రాహ్యమగును॥ ప్ర॥ రుచిగానుండును॥ సా॥ వాయువు పిత్తం శ్లేష్మరోగములనెల్లపోగొట్టును విశేషబలముకలిగి ధాతుపుష్టికలుగును సీతములపోగొట్టును పాశ్చవాయువులకు పక్షవాయువులకు విశేషసుఖమునిచ్చును॥ వ్యా॥ వుష్ణదేహమునకునొప్పదు॥ ని॥ నెయ్యిచేతపచనముచేయవలెను॥ ❋

(గుళ్లయందుండుపావురమాంసము.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ ఆకలిఅతిక్రమించిధాతువృద్ధియగును వాయువులంనియునాశమగును పత్యకారియగును॥ వ్యా॥ వుష్ణమగును॥ ని॥ నెయ్యిచేతపచనపరచవలెను॥

(నీళ్లకాకిమాంసము.)

స్వా॥ చలవ॥ గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ పాండు సోగ వీట్లనుపోగొట్టి రక్తము అతికమగును ధాతువృద్ధియగును మహోదరం వీట్లపోగొట్టును॥ వ్యా॥ సొరి శరీరమందు దుర్వాసనకలుగును॥ ని॥ పుల్లపెరుగు॥ ❋

మాలకాకిమాంసము.)

స్వా॥ కాక॥ శైత్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ పిత్తం వెట్ట సోగ పాండు యివిమానును రక్తమునుతేటపరచి దీపనమగును కుసుమరోగముమానును కామాల యివిమానును॥ వ్యా॥ మందమగును ని॥ వుప్పు పెరుగు॥ (పెద్దకోడిమాంసమువేచినది.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ దేహమునకుబలమిచ్చి ధాతువృద్ధియగును లేపనముకలుగును సంతోషముకలుగును॥ వ్యా॥ మందమగును॥ ని॥ కాడి॥ తేనె జిలకర॥

(మేకయెముకలయందుండుమూలగగుణము.)

స్వా॥ చలవ కాకయగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ బలముకలిగి దేహమందుకాంతి మెరుగు అధికముగాకలుగును మలమును

వదలించును యింద్రియమువృద్ధియై దేహపుష్టియగును ॥ వ్యా॥ వుష్ణదేహమునకుడోకుకలుగును॥ ని॥ లవంగపట్టు॥ ✻

## (గ్రుడ్లగుణములు.)

### (కోడిగ్రుడ్లు.)

స్వా॥ కాక సత్తగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ ఇంద్రియము వృద్ధియైధాతువృద్ధిచాలాజేయును శరీరపుష్టియై రక్తవృద్ధియగును వుష్ణపీనసములమాన్పును కోడిగ్రుడ్డును అర్ధవాశివుడకబెట్టి భుజించగాపైగుణములచేయును తెల్లజన అయినది పదార్థముల మురికినిపోట్టును పటికారమును చేర్చికుదిలించగాగట్టియై వొకవిధరూపముగా అగునుయిందు కండ్లవ్యాధితీరును పుండ్లనార్చి కపహారంచేయును॥ వ్యా॥ అధికముగావుడికి పులుసు కారంనూనె చేరెనేని వాయువపిత్తంగాలికలగజెయును మందమగును॥ ని॥ వుష్ణదేహమునకుకాడి చల్లటిదేహమునకు గుల్కందు కారముపులుసులేక భుజించమంచిగుణమగును॥

### (బాతుగ్రుడ్లు)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప॥ మంచిరుచియగును ॥ సా॥ శరీరబలముకలుగచేశి దేహపుష్టియగును ॥ వ్యా॥ మందమై కడుపునొచ్చునుగాలి అతికమగును ॥ ని॥ అల్లం జిలకర దనియాలు వాంకోడిగ్రుడ్లకున్నుఇదేగుణమగును॥

### (పావురపుగ్రుడ్లు.)

స్వా॥ కాక సత్తగును॥ ప్ర॥ రుచించును॥ సా ॥ జీర్ణముత్వరలోనగును రసధాతువుల అనుసరించివరోగములపోగొట్టి దేహపుష్టియగును ధాతువృద్ధియై ఇంద్రియమును వృద్ధిచేయును ॥ వ్యా॥ కాక అతిక్రమించును॥ ని॥ ఆవునెయ్యిలోవేచవలెను॥ ✻

### (నెమలిగ్రుడ్లు.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును ॥ సా॥ పట్లనివర్తిజెయును గడ్డలస్వస్తపరచి బలముకలుగున జీర్ణమగును॥ వ్యా॥ కాకవృద్ధియగును ॥ ని ॥ కొత్తమలి ఆకు వుల్లిపాయలు॥ ✻



### (ఊరపిచ్చికగ్రుడ్లు.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ నరములందుండుదుర్బలముల పోగొట్టిబలముగలుగజేయును ధాతువృద్ధియై వృద్ధాపనముకలుగును పకిూశూలలకు అధికముగా వుపయోగపడును వాపు మహోదరములపోగొట్టి జీర్ణమగును సత్తుకలగజేయును మలముతక్కువగును॥ వ్యా॥ కాకకలుగును॥ ని॥ కాడి॥ నిమ్మపండ్లరసం॥

### (కాకిగ్రుడ్లు.)

స్వా॥ కాక సత్తగును॥ ప్ర ॥ మంచిరుచియగును॥ సా॥ మట్టిగుండెకాయకుబలముకలిగి కామాల పిత్తపాండు సోగ వీట్లనుపోగొట్టును జీర్ణమగును కండ్లప్రకాశము అతికమగును ॥ వ్యా ॥ కాకదేహమునకు వుపయోగపడదు॥ ని॥ వుల్లిగడ్డలరసం కొత్తమరి ఆకు॥

### (తాబేటిగ్రుడ్లు.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ బలముకలిగి దేహపుష్టియగును అతిసారబేదులబంధించి పేగులకుబలముకలుగును॥ వ్యా॥ గొంత్తుయందుమంటకలుగును॥ ని॥ యేలంకలు జిలకర॥

### (చాపగ్రుడ్లు.)

స్వా॥ కాక చలవయగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ దేహపుష్టియైబలముగలుగును అతిసారబేదుల అడ్డగించి పేగులకుబలముకలుగును వ్యా॥ కడుపులోపొచికట్టును మందమగును॥ ని॥ మిరియాలు ఆవాలు జిలకర॥

## గంజిదినుసులు.

### (సంబావియ్యపుగంజి.)

స్వా॥ కాక చలవయగును॥ ప్ర ॥ తక్కువరుచియగును॥ సా॥ పేగులయందును పొట్టయందునుండుకాకలపోగొట్టును॥ వ్యా ॥ రసములఅతికముగాకలగజేయును నీరుజాస్తిగాదిగును చలవదేహమునకుగాలి అతిక్రమించును॥ ని॥ గుల్కందు పుదీనా ఆకు॥

(నాటుగోదుములబియ్యపుగంజి.)

స్వా॥ చలవ శైత్యముగును॥ ప్ర॥ అతికరుచియగును॥ సా॥ కాకనుపోగొట్టి శరీరమునకుబలముకలుగజేసి శల్యగతజ్వరములకుంను కపదగ్గులకున్ను నురుగుదబ్బననుసరించిన కాకలకున్ను వుపయోగపడును॥ వా॥ కడుపుబ్బి మందగించి గాలికలగచేయును॥ ని॥ గుల్కందు పన్నీరు॥

(పచ్చిపెసలులేక వుద్దులగంజి.)

స్వా॥ చలవ శైత్యముగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ కాకనుపోగొట్టును బలహీనులకున్ను కాక దేహమునకుజ్వరమునకున్ను అవును వొప్పను యిందుమాంసముచేచుకొన్న అతికపుష్టికలుగును॥ వ్యా॥ చలవ స్వభావముగల దేహమునకుపనికిరాదు॥ ని॥ శొంటి జిలకర తెల్లపాయలు॥

(పాలుగంజి.)

స్వా॥ చలవయు శైత్యముగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ దేహమందుగల వుష్ణములపోగొట్టి బలముకలుగును దేహమంచుండు అంతర్గతకురుపులమాన్పచేశి నీరుచురుకునుమాన్పును॥ వ్యా॥ పొట్టకున్ను నొరదబ్బకున్ను కారాదు నీరుదిగును॥ ని॥ కలకండ తెల్లచకెర॥

(పెరుగుగంజి.)

స్వా॥ గ్రాహ్యము చలవయగును॥ ప్ర॥ తకుహవరుచియగును॥ సా॥ కాక దేహమునకుసుఖమిచ్చును॥ వా॥ కడుపునమురికిచేరును॥ ని॥ తేనె॥

(మజ్జిగగంజి.)

స్వా॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ కాకనుపోగొట్టును కడుపుసంకటం రక్తముపడడం వుబ్బసం వీట్లనుపోగొట్టును పొట్టకున్ను పేగులకుంన్ను సంబంధమగు కాకలనుమాన్పి పేగులకుబలముకలుగును॥ వ్యా॥ శైత్యదేహమునకుపనికిరాదు॥ ని॥ అల్లం పుదీనా॥

(మేకయెముకలరసముందుచేయుగంజి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ బడలికనుదీర్చి బలముకలుగును పత్యమునకు అనుకూలించి బేదికితీసుకొన్నవారికి అతికవుపయోగమగును దేహవృద్ధిచేయును॥ వ్యా॥ స్వల్పకాకయిచ్చును॥ ని॥ నిమ్మపండ్లరసము.



(కోడిపిల్లసూపునగంజి.)

స్వా॥ శాంతమగును॥ ప్ర॥ శుద్ధరుచియగును॥ సా॥ బలహీనులకున్ను రోగస్తులకుంన్ను బిడ్డలకు అతికవుపయోగమగును బలముకలిగి జీర్ణమగును అయితె రెండునెలల పిల్లగానుండవలయును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥

(పావురపిల్లసూపునకాచినగంజి.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ ఆకలిఅతిశయించి దేహముపుష్టియగును రసధాతువను అనుసరించినరోగములకు అనుకూలముగానుండును పత్యమునకగును॥ వ్యా॥ కాక దేహమునకుపనికిరాదు॥ ని॥ నెయ్యి నింమపండ్లరసం॥ *

(మేకకాళ్లసూపునందుకాచినగంజి.)

స్వా॥ కాక సత్తగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ దేహపుష్టియై బలముకలుగును కాళ్లకుబలముకలిగి నడుమునొప్పులదీర్చును॥ వ్యా॥ మందమగును గాలి అతికమగును॥ ని॥ లవంగం లవంగపట్ట॥

(మేకతలమాంససూపునకాచినగంజి.)

స్వా॥ కాకయు॥ సత్తగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ దేహబలముకలిగి దేహపుష్టియగును ధాతువృద్ధి అతిశయించి పుష్టిచేయును ముఖ్యధాతువులకున్ను పంచేంద్రియములకున్ను బలముకలుగజేయును॥ వ్యా॥ మందమగును గాలికలుగజేయును॥ ని॥ లవంగం లవంగపట్ట॥

(మేకగుండెకాయసూపునకాచినగంజి.)

స్వా॥ కాకయు సత్తగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ శరీరమునకుబలమునిచ్చి దేహపుష్టియగును ధాతుపుష్టి అతిశయించి వుద్ధాపనముకలుగును లింగమునకుబలముకలుగును యింద్రియముకట్టును యిందు కారట్టుగడ్డనుచేర్చికాచగా అతికబలముగలుగును॥ వ్యా॥ మందమగును గాలి అతికమగును కడుపునొప్పును॥ ని॥ లవంగం లవంగపట్ట పుదీనా॥

(క్రౌఞ్చ్విసమాంససూపునకాచినగంజి.)

స్వా॥ కాక చలవయగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ దేహపుష్టియగును పేగులకుబలముకలుగును బడలికతీరును చిక్కిపోయిన దేహముగలవారికి విశేషవుపయోగమగును ఝిందుసల్లాతుకూరాకు కాచి ఆకు కొత్తమిరి ఆకులలోవటికచేర్చి కాచిభుజించగా మిక్కిలివుపయోగముకలదు॥ వా॥ లేదు॥ ని॥ లేదు॥ *

(నాటుగోదుమనూక ఆల్బకరాపండు ద్రాక్షపండు
వీట్లచేర్చికాచినగంజి.

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ పత్యమునకుయుక్తమగును మడ్డిచాతకలిగినవ్యాధులకువుపయోగమగును కడుపునందుగలచికుకులపోగొట్టును దేహపుష్టియగును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥

(పూనూకలగంజి.)

స్వా॥ శాంతమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ కాకనుపోగొట్టును బడలికతీరును ఆకలికలుగును వుపవాసముసుండువారికి అతిక వుపయోగమగును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥ *

(బారుగులగంజి.)

స్వా॥ శాంతమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ కాకనుపోగొట్టును రొమ్మునొప్పికివుపయోగపడును కడుపులోనిచిక్కులపోగొట్టును తపనములనణచును దీపనముకలుగును॥ వ్యా॥ స్వల్పగాలినివుద్భవింపజేయును॥ ని॥ చక్కెర నెయ్యి॥ *

(ఊలవగంజి.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ బడలికతీరును దేహమందుగలనొప్పినిపోగొట్టును దేహస్థూలమునుపోగొట్టును నీరుదారయందుండురాళ్లను దుమ్ముచేయును అతిమాత్రమునుపోగొట్టును॥ వ్యా॥ కాకజేయును॥ ని॥ నెయ్యి పాలు వెన్న॥ *



(పచ్చిబియ్యపుగంజి.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ దేహపుష్టియగును కాకనుపోగొట్టును బలముకలగజేయును తపనమునుపోగొట్టిను మెరుగుకలుగును॥ వ్యా॥ మందమగును నీరు అధికముగుగదిను కడుపునొచ్చును॥ ని॥ నెయ్యి పాలు చక్కెర॥ *

(పైవాట్లమిశ్రమించినగంజి.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ దేహమందుగలవుష్ణములపోగొట్టును దేహపుష్టియగును సొరిగజ్జిగోకడంమూనును తెలుపునీరుచురుకుమొదలగు నీరుదారలయందు అనుసరించినరోగములనుపోగొట్టును రొమ్ముకుబలముకలుగును వుష్ణముననుసరించిన దగ్గులపోగొట్టును కపహరమగును॥ వ్యా॥ శైత్యదేహముగలవారికివుపయోగపడదు॥ ని॥ జాజికాయ జాపత్రి లవంగపట్ట॥ *

కూరకాయలవగయిరాలు.

(సొరకాయ.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ కాకపోవును శరీరచల్లదనముకలుగును తపనలనణచును నీరుజాస్థిదిగును మలముశుద్ధియగును॥ వ్యా॥ అతిశయించినసత్తులతోచేరును॥ ని॥ పులుసు కాడి॥

(గుంమడికాయ)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సా॥ లేదు॥ వ్యా॥ రక్తమునుపేరజేసును మష్టుల అతిక్రమించును కడుపుబ్బును త్వరలోజీర్ణముకాదు గాలికలగచేయును॥ ని॥ శొంటి జిలకర॥

(పెండ్లిగుమ్మడికాయ.)

స్వా॥ కాక చలవయగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ ప్రమేహకాకలపోగొట్టును దేహశోషణముతీరును కాకనుపోగొట్టును యింద్రియవృద్ధియగును ధాతుపుష్టికలుగును॥ వ్యా॥ జీర్ణశక్తిలేనివారికి వుపయోగపడదు॥ ని॥ కలకండ చక్కెర॥ *

(దొండకాయ.)

స్వా॥ చలవకాకయగును॥ ప్ర॥ చేదుగనుండును శుద్ధరక్తమగును సౌ॥ నోట అరోచకముపోవును కాకనుచల్లాచుఁను కపహారమగును దీనివరుగుచేశి భుజించగా అరుచులంతామానును కరప్పాణిపోవును యీకాయను వాడ్బివ్యాధిగలవారినాలుకయందు శుద్ధగానాలుకయందు కలుగు దోషములమాన్పినాలుకనుశుద్ధపరుచును॥ వ్యా॥ లేదు॥

(దోసకాయ.)

స్వా॥ చలవ శైత్యముగును॥ ప్ర॥ మంచిరుచియగును ॥ సౌ॥ కాకనుపోట్టును తపనలనుపోగొట్టును నీరుఅధికముగాదిగును గుండెపొట్ట నీరుదారవీట్లననుసరించిన వుష్ణములపోగొట్టును నీరుమంటలపోగొట్టును ॥ వ్యా॥ చలవదేహమునకు గాలికలుగజేయును ॥ ని ॥ శొంటి సోపు వుప్పు తేనె॥

(చికుఁడుకాయ)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ సల్పరుచియగును ॥ సౌ॥ వుష్ణదేహమునకుసౌఖ్యము॥ వ్యా॥ మలవిధిఁయగును సైత్తురుతగ్గును మందంత్వరలోజీర్నముకాదు గాలికలగజేయును పిత్తమగును నోట అరోచకముకలుగును నోటనీళ్లుస్రవించును గనుఁవిత్తులులేనిపిందెకాయలు పత్యామునకున్ను అవుషధగుణములకున్ను అగును అరోచకమునుమాన్పును॥ ని॥ గుల్కందు జీర్నమగువస్తువులు॥ ❀

(కీరకాయ )

స్వా॥ చలవ శైత్యముగును॥ ప్ర॥ శుద్ధరుచియగును॥ సౌ॥ కాకలపోగొట్టును తాపమునణచును నీరుజాస్తిదిగును గుండెపొట్ట నీరుదారవీట్లననుసరించిన వుష్ణములపోగొట్టును నీరుమంటలపోగొట్టును॥ వ్యా॥ చలవదేహమునకు గాలివిశేషించును॥ ని॥ శొంటి సోపు వుప్పు తేనె॥

(నకరఁదోసకాయ.)

స్వా॥ కాకయు శైత్యముగును॥ ప్ర ॥ శుద్ధరక్తమగును మధ్యమరుచియగును॥ సౌ ॥ పిత్తమందురు వాయువనుహరించును దీనివరుగు జగ



త్తునందుగలచేదు గుణముగలవాయువులహతముచేయును అరుచినిపోగొట్టును॥ వ్యా॥ పిత్తమగును॥ని॥ నెయ్యి చింతపండు వుప్పు॥ ❀

(వెడల్పుచికుఁడికాయ.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ రుచిలేదు॥ సౌ॥ లేదు॥ వ్యా॥ రక్తస్వభావగుణములనుపోగొట్టి దుస్వభావమును కలగజేయునుపిత్తంవాతి అరోచకము కలుగును ॥ ని ॥ తేనె పుదీనా అల్లం॥ ❀

(బీరకాయ.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ తగ్గినరుచియగును॥ సౌ॥ వుష్ణజ్వరములకు వుపయోగమగును పిత్తముచేతకలిగిన బేదినిపోగొట్టును వాతినిపోగొట్టును॥ వ్యా॥ శీతలమగును పిత్తమగును వాతకపముకలుగును మందమగును చలవదేహమునకువొప్పదు॥ ని॥ నెయ్యిమాంసము గర్మసాలా॥

(బీరకాయతోలు.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ అతిరుచియగును ॥ సౌ॥ దేహమందుమంచిసత్తుకలుగును॥ వ్యా॥ దీనితోలుత్వరలోజీర్నముకాదు మందమగును కడుపునొప్పికలుగును॥ని॥గుల్కందు జీర్నపదార్థములు॥

(నురుగుబీరకాయ.)

స్వా॥ చలవ శైత్యముగును॥ ప్ర॥ రుచిలేనిది॥ సౌ॥ తపనమునణచును మలవిసర్జనమగును॥ వ్యా॥ చలవదేహమునకుజ్వరముకల్పించును పొట్టకుబలముతగ్గించును॥ని॥ గర్మసాల జీర్నపదార్థములు॥ ❀

(పొట్లకాయ.)

స్వా॥ చలవ శైత్యముగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సౌ ॥ దేహశాఖలపోగొట్టును కాకతగ్గించును ధాతుపుష్టికలుగును దురదనుపోగొట్టును పుష్టికలుగును॥ వ్యా ॥ శీతముకలుగును పిత్తమునుచేయును చలవదేహమునకువుపయోగపడదు ॥ని॥ గర్మసాలా మాంసం॥ ❀

(పొట్టిపొళ్ళకాయ.)

స్వా॥ చలవ శైత్యముగును॥ ప్ర ॥ అతిరుచియగును॥ సౌ॥ కాకను

పోగొట్టును॥ వ్యా॥ శైత్యమగును సొరి గజ్జికరపాణి విషమించును॥ ని॥ మాంసం గర్ మసాలా॥

(సన్నకాకరకాయ.)

స్వ॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ మధ్యమరుచియగును ॥ సౌ ॥ కాక దేహమునకుగాలిపోగొట్టును పొట్టలోనుండుపురుగులచంపును పేగులకుబలముకలుగజేయును॥ వ్యా ॥ పిత్తవాయువుకల్గును పుండ్లుకలుగజేయును తాళకముయొక్క దుర్గుణములనణచును కాక దేహమునకుకాదు॥ ని॥ నెయ్యి చింతపండు॥

(నిడివికాకరకాయ.)

స్వ॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ అరుచియగును ॥ సౌ॥ ఆకలికలుగును॥ వ్యా॥ అవుషధములసుగుణములనుపోగొట్టును యీడ్పు వాయువులకల్పించును కాకను అతిక్రమింపజేయును దురద గోకడముకలుగజేయును పత్యమునకువుపయోగపడదు పిత్తవాయువగును ॥ ని ॥ చక్కెర నెయ్యి చింతపండు॥

(అడవికాకర.)

స్వ॥ కాకలోగ్రాహ్యములోసమమగును॥ప్ర॥మంచిరుచియగును॥ సౌ॥ ఆకలికలుగుచు భోజనమునకువిశేషప్రీతికలగజేయును గాలినిఖండించును దీపనములేనివారికి అధికసౌఖ్యమిచ్చును॥వ్యా॥ స్వల్పకాకజేయును॥ ని॥ నిమ్మపండ్లరసం నెయ్యి మాంసం॥

(ముండ్లముష్టికాయ.)

స్వ॥ కాక గ్రాహ్యమగును ॥ ప్ర॥ మధ్యమరుచియగును ॥ సౌ ॥ ఆకలికలుగును అరోచకమునుతీర్చును పిత్తం శీతలమును పోగొట్టును పొట్టకు పేగులకుబలమిచ్చును వాయువునుశమనపరచును గొంతుసంకటం నోటివెగటు వాతి పీట్లనుపోగొట్టును పేగులయందుగలవాయువులు మలవిసర్జనమగును పీట్లుపోగొట్టును॥వ్యా॥ కాక దేహమునకువుపయోగపడదు వాత దేహమునకుమలబద్ధకమగును॥ని॥వుప్పు పులుసు నెయ్యి॥

(కారామణికాయ.)

స్వ॥ కాక చలవయగును ॥ ప్ర ॥ మంచిరుచియగును॥ సౌ ॥ఆకలికలుగును అరోచకనివర్తి శీతలముపోగొట్టును నెత్తురుకక్కడంమానును



గాలినిపోగొట్టును నీరును అధికముగజేయును మలమునుచక్కగాతన్నును అవుషధబలములనాశపరుచును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥ *

(మిరకాయ.)

స్వ॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ కారముగానుండును॥ సౌ॥పాములవిషమునుపోగొట్టును దీపనముకలుగును చలవ దేహమునకువుపయోగపడును మిరపకాయలదుమ్మును రోజాపూకషాయమందుచేర్చికలిపి నోరుపుక్కిళించగా గొంతుకుతికనొప్పితీరును దీంనినూరి గుడ్డకుచరిమిజన్నిరోగములకు వేయవచ్చును స్లాస్త్రిభాగముగాజేశివేయగా చర్మమును మెరుపుకలుగునటులజేయును పకపలంకాయలను నల్లగామాడ్చి కషాయముంచియివ్వగా వాతిబేదులనుమాన్పును ॥ వ్యా ॥ కాకనున్ను పిల్చడమున్ను అతికపరచును॥ ని॥ పులుపు నెయ్యి॥ *

(పచ్చిమిరపకాయ.)

స్వ॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును ॥ సౌ ॥ అరోచకములపోనాడును పదార్థములరుచుల అతిక్రమింపజేయును॥ వ్యా॥ కడుపుకుట్టుకలుగును బేదియగును కూరాకులశైత్యముఃపోగొట్టును॥ ని॥ నింమపండ్లరసం వుప్పు వుల్లిగడ్డలు॥ *

(వంకాయలు.)

స్వ॥ కాక గ్రాహ్యమగును ॥ ప్ర ॥ అశుద్ధరుచియగును ॥ సౌ ॥ పేగులుపుష్టియగును కట్టులవీడదీయును ॥ వ్యా ॥ సొరి దురద॥ని॥ నెయ్యి పీట్లఅతికపరచును వీపునందునొప్పిపుట్టించును పోయినవ్యాధులరప్పించును మాంసము॥

(పిందెవంకాయ.)

స్వ॥ స్వల్పకాకయు స్వల్పగ్రాహ్యమగును ॥ ప్ర ॥ స్వల్పరుచియగును॥సౌ॥విత్తులేనిపిందెవంకాయ సకలఅవుషదములకున్నుపత్యమునకున్ను అనుకూలమగును రుచిగానుండును సాధారణముగామలముతోయును జీర్ణమగును శైత్యమునుపోగొట్టును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥ *

(మొలకకాయలు.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ దీపనముకలుగు గాలినివర్తించును దేహ అశక్తులపోగొట్టును జాగ్రతకలగజేయును॥ వ్యా॥ కడుపునొప్పికలుగును॥ని॥ పిత్తులనివర్తించి వంటచేయవలెను॥

(ముండ్లవంకాయ.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ దీపనమగును వాయువుపట్లమాన్పును॥ వ్యా॥ స్వల్పకాకయగును॥ ని॥ బీజములపోగొట్టి నెయ్యి పులుపుచేర్చవలెను॥

(గోరుచిక్కుడుకాయ.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ తగ్గినరుచియగును॥ సా॥ వృష్ణదేహమునకుపనికిరాదు॥ వ్యా॥ కడుపునందుగాలి అతిక్రమించును మందమగును పిత్తవాయువుల అతిక్రమింపజేయును॥ ని॥ అల్లం. శొంటి జిలకర నెయ్యి॥

(బెండకాయ.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ కాకలపోగొట్టును రొమ్మునందుండుకఫములహరించును కాకననుసరించి నడగ్గులపోగొట్టును పేగులకాకలపోగొట్టును॥ వ్యా॥ మందమగును॥ ని॥ రూమిమస్తకీ జిలకర

(కాచికాయలు.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ కాకయు తపనమున్నుపోగొట్టును నీరుచక్కగాదిగును వాపులకుపయోగపడును యిందు యెరుపు నలుపు రెండువిధములగుజాతులుగలదు ఆకు రసమందుచక్కెర చేర్చియివ్వగా అతిసారం కరపమనుపుండ్లుమానును కషాయముగాచేసి నోరుపుక్కిలించగా నోటిపుండ్లుతీరును యెండినకాయల కషాయముచేసియివ్వగా నీరుకట్టుగుణమగును॥ వ్యా॥ చలవదేహమునకుపయోగపడదు॥ ని॥ జిలకర వోమం॥ *

(అరటికాయ.)

స్వా॥ కాక చలవయగును॥ ప్ర॥ అతిరుచియగును॥సా॥ రక్తసా్రవం రక్తవృష్ణం వీట్లకు అనుకూలమగును కుసుమరోగ రక్తమునునిలుపును॥ ౪-౪౨-౪౪- కాయనువ్యాధిగ్రస్తులకుపయోగించవచ్చును వేచియుపయోగించవలెను॥ వ్యా॥ మందమగును॥ ని॥ నెయ్యి॥ మిరియాలు॥ *

(అరటిపిండె.)

స్వా॥ కాకయుశైత్యమగును॥ ప్ర॥ వగరుగానుండును మంచిరక్తమగును రక్తమూలము రక్తముపడుట లోమూలము రక్తబేది నీరుదిగుట కడుపులోనుండు చిద్రములుయివిమానును॥ వ్యా॥ కొంతవాయువగును మందమగును॥ ని॥ నెయ్యి జిలకర ఆవాలు॥ *

(పనసకాయ)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ ధాతుపుష్టియగును యింద్రియవృద్ధియగును॥ వ్యా॥ కడుపుపెద్దదగును మందమగును వాయువ అతిక్రమించును॥ ని॥ అల్లం జిలకర మిరియాలు॥ *

(పనసపిండె.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ కాకను పోగొట్టును పిత్తశాంతియగును తాపమునుపోగొట్టును ధాతువృద్ధియగును పాలువుద్భవించును॥ వ్యా॥ మందమగును కడుపునొప్పికలుగును॥ ని॥ గరమసాలా॥

(అత్తికాయ.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరుచియగును॥ సా॥ కాకనుపోగొట్టును కాకదేహములకు అతికవుపయోగం దేహమందువుండగల పుండ్లు గజ్జి పీట్లమాన్పును మలవిసర్జనమగును॥ వ్యా॥ త్వరలోజీర్ణపడదు॥ ని॥ జిలకర వుదీనా॥

(అత్తిపిండెలు.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥ సా॥ రక్తవేగం రక్తబేది మూలఘాౖణి కడుపుసంకటం పీట్లనుపోగొట్టును కుసుమరోగమునునివర్తిచేయును॥ వ్యా॥ మందమగును॥ ని॥ వుడకబెట్టినీళ్లువంచివేయవలెను॥

(మునగకాయ.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ పేగులు

వృద్ధియగును గాలిపోగొట్టును నీరుచక్కగాదిగును ధాతువృద్ధికలుగును॥ వ్యా॥ వుష్ణదేహమునకు వుగయోగపడదు॥ని॥ వులుసు, నెయ్యి॥

(మునగపిందె.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥సౌ॥ గాలినిపోగొట్టును నీరువిశాలముగాదిగును ధాతుకలుగును పత్యకారియగును వేరుపట్టునురసముచేశియివ్వగా పాశ్చవాయువు శీతజ్వరం కాకిమూర్చ సూతకజన్నియివియల్లయుపోగొట్టును నూరిపైకిపట్టువేయగా తోలుమెరుపెక్కును మునగపూలను పాలులోవేశికాచిత్రాగగా యింద్రియపుష్టియగును॥ వ్యా॥ వుష్ణముకలగజేయును॥ ని॥ పాలు నెయ్యి॥

(నెల్లికాయ.)

స్వా॥ శైత్యము చలవయగును॥ ప్ర॥ వకవిధశుద్ధరక్తమున్నురుచియగును॥ సౌ॥ పిత్తం కాక పిత్తశీతలం పీనసము నోటనీరుశ్రవించడం వాతి మలబద్ధకంమైకం యివియన్నియుపోగొట్టును దీంనియేకాలమందునుభుజించ అమృతమువంటిది॥ వ్యా॥ శైత్యమగును దీంనిభావనచేశిభుజించగా అమృతమువంటిదగును యిదే నివర్తి॥

(అరనెల్లికాయ.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సౌ॥ చలవయిచ్చును పిత్తశాంతియగును మంటలనణచును కాకశమనమగును॥ వ్యా॥ తలనొప్పికలగజేయును జ్వరముకలిగించును జలుబుచేయించును॥ని॥ రాతి వుప్పు వుప్పు॥

(చింతకాయ.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ అరుచియగును॥ సౌ॥ పిత్తశాంతికలగజేయును ఆకలికలుగును॥ వ్యా॥ శైత్యమునువిపరీతపరచును తలనొప్పి జ్వరం జలుబు వీట్లకలిగించును॥ని॥ వుప్పు పచ్చిమిరపకాయలు ఇంగువ॥

(పాపటకాయ.)

స్వా॥ కాకయు చలవయగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును శుద్ధరక్తమగును॥ సౌ॥ వాతజ్వరములపోగొట్టును నోటి అరోచకమునుపోగొట్టును శీతముపడునప్పుడుకలుగు ఆసనవుపద్రవమునుపోగొట్టును పిత్తఅతిసారము కఫమునున్నపోగొట్టును॥ వ్యా॥ అతికమగునేని ఉష్ణమగును॥



(మామిడికాయ.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సౌ॥ దేహమునకురక్తవృద్ధికలగజేయును అరోచకములపోగొట్టును నోటికిరుచిగానుండును కాయకూరపదార్థములయందుచేర్చిపాకముచాయగా అతిరుచినికల్పించును కుంమ్ములోనుక్కిరసము ను పిండిత్రాగగా ఆకలి అతిశయించును మామిడికాయపప్పునునూరి యివ్వగామూలకాక రక్తబేదినెత్తురుబంకలుమానును దీనిపట్టుకషాయముంచిత్రాగగా శీతబేదులగుణపరచును॥ వ్యా॥ ధాతునష్టమగును శొరిగజ్జికలుగును॥ని॥ వుప్పు-కాడి జీలకర॥

(మామిడిపిందెలు.)

స్వా॥ చలవ శోష్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సౌ॥ వాతి డోకు అరోచకం వీట్లనెల్లయుపోగొట్టును నోటికిరుచించియుండును॥ వ్యా॥ సొరిగజ్జికలుగును కడుపునందునొప్పికలుగజేయును॥ని॥ వుప్పు జిలకర॥

(టెంకాయ.)

స్వా॥ కాకయు శోష్యమగును॥ ప్ర॥ అతిరుచిగానుండును॥సౌ॥ మంచి రక్తమునుకలుగజేయును ధాతువృద్ధికలుగజేయును నడుమునొప్పికీలువాయువులు పాశ్చవాయువులు మొదలగువాయువురోగములహరించును గుండెకాయకు బలముకలుగజేయును లోపుండ్లనున్నమూలములనున్న పోగొట్టును నోటికంపులమాన్పును దీనిచేత టెంకాయలో కలకండచేర్చిభుజించుచూరాగా మూలకాకలనుపోగొట్టును యింద్రియమునువృద్ధిజేయును ముదిరిన టెంకాయపాలుత్రాగగా బేదియగును దీనియిళనీరులో వేచినదనియాలచూర్ణమునునానబెట్టిత్రాగగా నీరుదారలయందు రక్తముశ్రవించుటనిలుపును గొబ్బెరను వడ్లలోవుడకబెట్టి బిడ్డలకుయివ్వగా కడుపునందుగలపురుగులచంపును దీనినూనెకుబుద్ధి అతికమగును నడుమునొప్పి మూలములనొప్పి మొదలైనవ్యాధులపోగొట్టును॥

వ్యా॥ కాక దేహమునకు పనికిరాదు గొంతుమంట డోకు యివి కలుగును॥
ని॥ నింమ్మపండ్లు మొదలగు పుల్లని పదార్థములగును॥ *

(కాచికాయ.)

స్వ॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ స్వల్పరుచియగును॥ సా॥ నీరువి శాలముగాదిగును నీరుకట్టువదలును దోషులమాన్పును అరోచకముల పోగొట్టును దీన్ని రాత్రికాలమందు పచ్చడిగానైనా పులుసుగానైనాచేశి భుజించగా మలజలాదులచిక్కగాపోగొట్టి సౌఖ్యపరచును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥

(ఉస్తకాయ.)

స్వ॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ వగరు చిరుపులుసుగానుండును సా॥ నేత్రములకుచలవచేయును త్రిదోషములహరించును వీర్యమునకుకొద్దిగచలవజేయును పయిత్యభ్రమను సమస్తమేహములు కపములమూలవ్యాధి వీట్లనుపోగొట్టును తాపములనణచును వీర్యవృద్ధియగును బలముకలగజేయును దుర్ణిగును పోగొట్టును మలముజారును క్రిమినాశమగుచు పుష్ణవాయువచాతనీరుదిగువారికి నీరునుమ్యపరచును ఆరోగ్యముకలుగును కపహరముజేయును జ్వరమునకున్ను యింకాపత్యములకును పుపయోగమగును యిది అమృతతుల్యమగు పదార్థము॥ వ్యా॥ అత్యుష్ణమగును ని॥ నెయ్యి చిట్టాముదం॥

(తీగెనిమ్మకాయ.)

స్వ॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము పుల్లనివిగానుండును॥ సా॥ వాతి మైకం బేది కాక మానని అరోచకములున్నుయింకా అనేకములగుపిత్తవ్యాధులున్ను కడుప్రనొప్పులు శూలలు మొదలగునవిమానును॥ వ్యా॥ శైత్యమగును॥ ని॥ పుప్పు కారం యింగువ॥

(కళొంకాయలు.)

స్వ॥ కాక శైత్యమగును॥ ప్ర॥ కించిత్ రుచియగును॥ సా॥ బడలికతీర్చును దాహమునుపోగొట్టును పిత్తహరం వాతినిలుపును అరోచక



ముతీరును రక్తపిత్తమునుపోగొట్టును రుచించును ఆకలి కలగజేయును॥
వ్యా॥ శైత్యముకలుగును॥ ని॥ పుప్పు॥ *

## కూరాకుదినుసులు.

(తోటకూర లేక తరగుకూర.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ స్వల్పరుచియగును మందమగురక్తమగును॥ సా॥ జ్వరము చలి జంన్ని యిట్టికాలమందు పత్యమునకుపుపయోగమగుచు కపరోగం శైత్యరోగములకుపుపయోగమగును వాయువులహతముజేయును దీంన్నినేతిలోపచనముజేశి భుజించగాకామమును అతిక్రమింపజేయును దీంనినూరిగడ్డలమీదవుంచికట్టగా పగలగొట్టును॥ వ్యా॥ అత్యుష్ణమగును॥ ని॥ నెయ్యిచాతపాకముచాయవలెను॥

(సల్లాతుకూరాకు.)

స్వ॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ తకువవరుచియగును॥ సా॥ శుద్ధరక్తమునుకలగజేయును గుండెకాయకుబలమిచ్చును నీరుజాస్తిగును వాయువులపోగొట్టును జ్వరవేగములనణచును॥ వ్యా॥ వాతి దగ్గు కలగజేయును॥ ని॥ చక్కెర బాదాంబంక॥ *

(అడవిసల్లాతుకూరాకు.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ తగ్గినరుచియగును॥ సా॥ మంచిరక్తమునుకలగజేయును పొట్టకుబలమిచ్చును పైకూరాకునకంటె యిది అతికప్రయోజనం॥ వ్యా॥ మలబద్ధకమగును॥ ని॥ కాడి తేనె॥

(గోసుకూరాకు.)

స్వ॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తమునుకలగజేయును సా॥ మలవృద్ధియగును॥ వ్యా॥ దీనికన్నను అడవిగోసుకూర విశేషకాకయగును పీల్చడమగును దేహమంచుమష్టుకలగజేయును॥ ని॥ పుడకజెట్టినీళ్లను వంచివేయవలెను పిమ్మటకూరచేయగా దుగుణాముకలుగదు॥

(కొత్తమలికూరాకు.)

స్వ॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ రక్త

ముసుగొజ్జుచేయును శిరస్సును మెదడునుంను తాకిన వుష్ణములపోగొట్టును నిద్రకల్గును జీర్ణమగును పైకూరాకువూరబిండి తొక్కుచేశిభుజించగా అరోచకం పిత్తం జ్వరంవీటినిపోగొట్టును॥ వ్యా॥ చలవదేహమునకుసరిపడదు మరుపుకల్గును ॥ ని ॥ అరవరిశవుడికినకోడిగుడ్డుయొక్కపసువుచందమామ॥

(పప్పుకూరాకు.)

స్వా॥ చలవయు శైత్యమగును ॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ దేహముచల్లగనుండును నీరుజాస్తిదిగును కండ్లకుప్రకాశముకల్గును కడుపువదలును మలముచక్కగాజారును తాపమునణచును ॥ వ్యా ॥ చలవదేహమునకు అనుకూలపడదు॥ ని॥ మిరియాలు జిలకర॥ ❋

(దంటుకూరాకు.)

స్వా॥ చలవయు శైత్యమగును ॥ ప్ర ॥ మందం అతిరుచియగును॥ సా॥ కాకనుపోగొట్టును నీరుచురుకు వెట్టవీట్లకువుపయోగపడును మూలవుపద్రవమునుపోగొట్టును తెల్లకూరాకుదంటుకు యిదేగుణం ॥ వ్యా॥ దేహముబలువిచ్చును మందమగును తలబలువగును జలుపుబట్టును వాయువుకల్గును చలవదేహమునకు పనికిరాదు॥ని॥ అల్లం ఆవాలు తెల్లగడ్డలు॥

(ఎఱ్ఱకూరదంటు.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ అల్పరుచియగును॥ సా॥ మధ్యమరక్తముకలుగును దేహముసౌఖ్యమగును కాకనుపోగొట్టును నీరుచురుకు రక్తవాంతి రక్తవేగం రక్తమూలం వీట్లకుపయోగపడును వాయువులఖండించును ॥ వ్యా ॥ నీరుపెంచును మందమగును చలవదేహమునకుకడుపుబళువుకల్గును ॥ ని॥ మిరియాలు జిలకర అల్లం॥ ❋

(తెల్లకూరాకుదంటుకూరాకు.)

స్వా॥ కాకయు శైత్యమగును ॥ ప్ర ॥ తేటరక్తమగును రుచించును ॥సా॥ వ్యాధిలేనికూరయగును అత్యుష్ణములనుపోగొట్టును దేహమునందుండుమంటలు పోగొట్టును॥ వ్యా ॥ మూలవ్యాధికల్గును ॥ ని ॥ నెయ్యి మెఱ్ఱనుములు॥



(మొలకకూరాకు.)

స్వా॥ చలవ శైత్యమగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ మంచిరక్తమునుకల్పించును కాకనుతొలగతోయును రక్తమందుగలవుష్ణముల పోగొట్టును పిత్తమంటలన్పోగొట్టును కండ్లకుచల్లదనముకలుగజేయును సొరిగజ్జి తీటలపోగొట్టును॥ వ్యా ॥ నీరుహెచ్చును మందమగును అభ్యాసములేనివారికిశీతలమగును॥ ని॥ మిరియాలు జిలకర అల్లం॥

(పులిచింతాకు.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ మంచిరక్తమునుకలుగజేయును పిత్తకాక వాతి నోరుత్రిప్పడం నాలుకమెండడం వీట్లపోగొట్టును ఆహారమునుతీయును ఆకలికలుగును రక్తవుష్ణం రక్తబేదిమూలవుపద్రవం వీట్లనుపోగొట్టును ॥ వ్యా ॥ అతికముగా అనుష్టించిరేనియింద్రియముచెడును॥ ని॥ మాంసములందుచేర్చి పక్వపరచిభుజించవలెను॥

(తీగబచ్చలకూర.)

స్వా॥ చలవయు శైత్యమగును ॥ ప్ర ॥ తగ్గినరుచియగును ॥ సా ॥ మంచిరక్తముకలుగును కాకచల్లార్చును దేహబలముకలుగును ధాతువృద్ధియగును దీపనమగును కడుపుసళ్ళును పేగులందుగలచిక్కులపోగొట్టును అరోచకములపోగొట్టును॥ వ్యా ॥ కపముల అతికముగకలుగజేయును॥ని॥ మిరియాలు జిలకర॥

(కుచ్చుబచ్చలకూర.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును ॥ ప్ర ॥ తగ్గినరుచియగును ॥ సా ॥ మంచిరక్తముకలుగును రక్తవేగములపోగొట్టును మూత్రమంటలపోగొట్టును కడుపువదలును ఆకలికలుగును మేహదురదపోగొట్టును దేహపుష్టియగును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥ ❋

(చుక్కకూరాకు.)

స్వా॥ చలవ గ్రాహ్యమగును॥ ప్ర ॥ తక్కువరుచియగును ॥ సా॥ మంచిరక్తమగును పిత్తమును అనుసరించినసకలరోగములనున్నహాన్ప

నుఅరోచకం వాతి డోకు వీట్లనుపోగొట్టును దీపనముకలుగును గుండెనొప్పినితీర్చును నీరుఅతిక్రమించును॥వ్యా॥చలవదేహమునకుపనికిరాదు॥ని॥పుదీనా అల్లం జిలకర॥

(శతకుప్పికూరాకు.)

స్వ॥ కాక గ్రాహ్యమగును॥ప్ర॥మధ్యమరుచియగును॥సా॥వాయువులచక్కగాఖండించును దీపనమగును రక్తమందములపోగొట్టును పేగులయందుండు వాయువులఖండించును పేగులశుద్ధపఱచును మలమునువదలించును ॥ వ్యా ॥ తలతిరుగును అరోచకముకలుగును ॥ ని ॥ పులుసుచేర్చిపాకపరచవలెను॥

(మెంతికూరాకు.) ❀

స్వ॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ గట్టిరక్తమునుకలగజేయును మధ్యమరుచియగును ॥ సా ॥ వాయువులఖండించును మలవృద్ధియగును రొమ్మునొప్పి గొంతుకట్టడం కడుపునొప్పి వీట్లపోగొట్టును నడుమునొప్పులమాన్పును మూలవాయువులఖండించును ॥ వ్యా ॥ కడుపుపద్రవం కాక అతిక్రమించును॥ ని॥ కాడి తేనె॥

(వామిటికూర.) ❀

స్వ॥ కాక పీడితమగును॥ ప్ర ॥ దట్టమగురక్తమునుకలగజేయును మధ్యమరుచియగును॥ సా॥ వాయువులఖండించును నీరుగ్రహించును శైత్యములఖండించును మలమునువదలించును రక్తబద్ధకములవదలించును ॥ వ్యా॥ కాకఅతిశయమగును॥ని॥ నెయ్యి వెంన నిమ్మకాయపులుసు॥

(సదాపాకు.)

స్వ॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర ॥ మంచిరక్తముకలుగును మంచిరుచిగానుండదు॥ సా ॥ వాయువులచక్కగాఖండించును శైత్యములుచేరవిశేషముగా రక్తబంధకములపోగొట్టును కడుపులోమదించిపోయినపిండములబైటత్రోయును సూతకజన్నిరోగములకుపయోగపడును వాయువుచాతకలుగుకడుపునొప్పులపోగొట్టును దీంనిముఖ్యముగావుపయోగమునువిశాస్త్రములుచెప్పుచున్నది లోనికైననులేక ఆసనద్వారానైనాప్రయోగింపవచ్చును బిడ్డలకుకనిపించువలులరోగములుపోవును యిదిగర్భమునకుపోయిపొందిపట్టుచున్నదని పూర్వీకులయొక్కతలంపు యిపుడు



స్నగర్భస్త్రీలకుయిస్తేపిండమును బింనపరచుననిమన దేశీయ్యులగువారితలంపు యింగ్లీంషువారిదేశమునందు పిండమునుబైలుపరచ దీన్నియెప్పుడైననువుపయోగించుటకద్దు మనదేశస్తులగువైద్యులు ఆకులనుచూర్ణముచేశి సమస్తరోగములకున్ను చర్మముయెరుపుకలుగుటకున్ను కట్టుటకద్దు దగ్గుకున్నువ్యాధిగ్రస్తులుండుగదిలోను ధూపమువేయుటకద్దు కడుపులోనుండుక్రిములకున్నురసముసుపిండి వకతేయాకుగంటె ప్రమాణము ౩సం॥పైబడ్డవయసుగలబిడ్డలకు యివ్వగాబాగుపరుచును దుర్బలములవల్లకలుగు మందాగ్నిరోగములకు మనవైద్యులు వుపయోగించుచున్నారు యిందు- ౩- విధములు వాటియందు అడవిసదాపాకు విషం॥ వ్యా ॥ అతివుష్ణమునిచ్చును దేహబలమునుతగ్గించును॥ని॥మజ్జిగయందువుడకబెట్టవలెను॥

(కుప్పకూరాకు.)

స్వ॥ కాకి గ్రాహ్యమగును॥ ప్ర॥ అరుచిగానుండును॥ సా॥ వుష్ణముకలగజేయును నీరుచక్కగాదిగును స్వర్ణమునుభస్మముజేయును గడ్డలమీదునూరివేశికట్టగాపగలగొట్టును॥వ్యా॥ వెట్టజేయును॥ని॥ నెయ్యివెన్న॥

(చిరికూరాకు.)

స్వ॥ చలవకాకయగును॥ ప్ర॥ మధ్యమరుచియగును॥ సా॥ కండ్లపోగనేత్రరోగములపోగొట్టును కాశం కండ్లపటలం పాదరసపుండ్లు మూత్రబద్ధకం శోగ పిత్తం యివియన్నియుపోగొట్టును స్థావరవిషములుపోవును దేహమందుమెరుగుకలుగును పత్యమునకువుపయోగం॥ వ్యా॥ కడుపువుపద్రవముకలుగును ॥ని॥ నెయ్యి జిలకర॥ ❀

(కదంబకూరాకు.)

స్వ॥ కాకయగ్రాహ్యమగును॥ ప్ర॥ కొంతరుచియగును ॥ సా ॥ వాయువు పిత్తం శీతలం వీట్లగుణపరుచును మలబద్ధకములపోగొట్టును పేగులయందుగలవాయువులపోగొట్టును॥ వ్యా॥ వుష్ణము మందము వుష్ణదేహమునకుపనికిరాదు॥ ని॥ నెయ్యి జిలకర॥ ❀

(పావిలికూర.)

స్వా॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ స్వల్పరుచియగును॥ సో॥ మూత్రబద్ధం నీరుచురుకు విడవనిమేహం పీటినన్నిటినిపోనాడును అరోచకము వుష్ణమున్నుపోగొట్టును దేహమునకుచల్లదనము కలుగజేయును ॥ వ్యా॥ కడుపునందుసంకటమును కలుగజేయును॥ ని॥ నెయ్యి మిరియాలు జిలకర॥

(భోగేచ్ఛజేయుకూరాకులు.)

మునగకూరాకు ముండ్లముష్టికూరాకు తోటకూరాకు యీకూరాకుదినుసులను నెయ్యిచాతపచనపరచిభుజించగా ధాతువృద్ధికలగజేయును॥

(పుదీనాకూరాకు.)

స్వా॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తముకలుగును తక్కువరుచియగును॥ సో॥ దీపనముకలుగును వాయువులఖండించును పొట్టకుపేగులకుబలమిచ్చును అజీర్ణమునుపోగొట్టును రక్తచిక్కులపోగొట్టును॥ వ్యా॥ మూలములకుపనికిరాదు॥ ని॥ నిమ్మపండ్లరసం మామిడికాయ॥

(కాచికూరాకు.)

స్వా॥ చలవశైత్యమగును ॥ ప్ర॥ శుద్ధరక్తముకలుగును తక్కువరుచియగును ॥ సో॥ కాకలపోగొట్టును తపనమునణచును నీరుబాగాదిగును వాపుమహోదరములకువుపయోగమగును నీరుసంబంధరోగములకున్ను నోరువుడికిపోయినవారికిన్ని వ్రణసంబంధమునకు అతికవుపయోగపడును దీనికాయలకుంను యిదేగుణం॥ వ్యా ॥ అతికముగా అభ్యసించితేనీరువిశేషించిదిగును ॥ ని॥ ఆవాలు జిలకర॥ ❋

(తేయాకు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తమునుకలగజేయును తగ్గినరుచియగును॥ సో॥ దేహమునకున్ను ఆత్మకున్ను బలముకలుగజేయును రక్తమందుండు దుర్మలినములపోగొట్టి చల్లబరచును జలుబుపోవును యిదిచీనాదేశమునందుపుత్పత్తి తత్కాలమందు యీభూములయందున్నవృద్ధికివచ్చివాడుచున్నారు యీ యాకునందు రెండువిధములు



కలదు పచ్చ నలుపు యీఆకునందుగలవగరుగుణం నరములయందు వ్యాపించి తెంపుకలుగజేయును ఆయాసమున్ను బడలికయున్ను మాన్పును ముఖ్యముగాపచ్చరంగుతేయాకునిద్రభంగముచేయును తేనీళ్లచేత రక్తదారలయందుసంచరించుసంచారములనణచి సారాయిత్రాగినవలె మైకమునుంను దేహం అలసటనొంది వారిగినటువంటి బలహీనమునుంను పోగొట్టుననికొందరికి అభిప్రాయము వ్యాధులయందు వ్యాధిగ్రస్తులకు బడలికకలిగినవారికియివ్వవచ్చును విరోచనముతీశినవారికి విశేషించిబేదులైయెందుననున్ను నిలువకయుండెనేని నల్లతేయాకు వకవరహాయెత్తును ౧౪ అళాకునీళ్ళను తెళ్ళకాచిదించి అందు ఆకునువేశిమూళి గడియశేపు అనగా తనిచ్చగా ఆరినతర్వాతవడిగట్టి అరపలంవంతున అరగడియకువొకతూరియివ్వగా బేదికట్టును కొంతవెట్టజ్వరములకున్ను నీరుచురుకులకున్ను పాలుచక్కెరచేర్చి యివ్వగాతీరును॥ వ్యా॥ వాతశీతలదేహమునకుకూడదు॥ ని॥ పాలు చక్కెర॥ ❋

(అవిశికూరాకు.)

స్వా॥ చలవశైత్యమగును ॥ ప్ర ॥ అశుద్ధరక్తమునుకలుగజేయును తగ్గినరుచియగును॥ సో॥ కాకనుపోగొట్టును కండ్లకుచలవకలుగును మలముజారును నీరుహెచ్చును వాయువుహతమగును మహోదరం వాపుని అణచడం వీట్లనుపోగొట్టును పిత్తశాంతియగును॥ వ్యా॥ అవుషధవేగములపోగొట్టును విరుచును॥ ని॥ ఆవుపాలు॥ ❋

(కరేపాకు.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమునుకలగజేయును తక్కువరుచియగును॥ సో ॥ పొట్టకుబలముకలుగజేయును పిత్తవాకులమాన్పును అరోచకములపోగొట్టును మూలకాకచేతకలుగుబేదులపోగొట్టును దీపనముకలుగును గాలిచేతకలుగుదుర్గంధములపోగొట్టును ॥ వ్యా॥ పేగులయందుగ్రాహ్యత అతికముగజేయును॥ ని॥ నెయ్యి వెన్న॥

భుజించుతూరాగా విశేషమైన సుజ్ఞానమును కలగజేయును భ క్తికలుగును దీనికాయలను వరుగుచేశి నేతిలోవేచి ప్రతిదినమున్ను భోజనముతో కూడ భుజించుతూ రాగా గొంతుయందు కపహారముచేయుచూ గోళ బాధలేకుండా సుఖపఱచును॥ వ్యా॥ వుష్ణముచేయును ॥ని॥ నెయ్యి॥ పాలు॥

## కాయధాన్యములు.

### (కాపీవిత్తులు.)

స్వ॥ అల్పకాక అతి గ్రాహ్యామగును ॥ ప్ర ॥ శుద్ధరక్తమగును తక్కువరుచియగును ॥ సౌ ॥ రక్తవుష్ణమునణచును జలుబుతీసును రొమ్ము పడిచందగ్గు వీట్లపోగొట్టును పొట్టకుబలముకలుగజేయును అశక్తితీరును మూలగలయందు దుర్గుణములచేరనియ్యాదు దీంనిబంగారుచాయగా వేచి పొడిజేశినీళ్లయందువేశికలిపి యివ్వగాబేదులకట్టును దీనికిదీపనము కలుగజేయుగుణముకద్దు యింద్రియమును వృద్ధిజేయుగుణమునున్నుకలదు కొయినా నేలతంగ్గేడు సీమయిందుప్ప వీట్లతోచేర్చిఃయివ్వగావాట్లకు కలిగిన వెగట్లనుపోగొట్టును స్వాసకాశములకు యివ్వగాతక్షణముశమనముజేయును బిడ్డలకుకలుగువాతి ముఖజంని జ్వరము కకుఱవాయి దగ్గులు అపినిమొదలగు విషమించునటువంటివిభుజించివిడుచుట తలనొప్పిమొదలగు రోగములకు యివ్వగాసౌఖ్యపరచును ॥ వ్యా॥ నిద్రరాదు ధాతు నష్టపరచును॥ ని॥ ఆవుపాలు చకెఱర॥

### (కందులు.)

స్వ॥ కాకయు గ్రాహ్యామగును॥ ప్ర॥ అశుద్ధరక్తమున్ను అతిరుచియగును॥ సౌ॥ పొట్టకున్ను పేగులకున్ను పుష్టికలుగజేయును· కడుపుపొవును గాలినిపోగొట్టును దీపనమిచ్చును దేహపుష్టికలుగును శరీరమునకు బలమిచ్చును॥ వ్యా॥ కాకదేహమునకు కడుపుబ్బును॥ ని ॥ నెయ్యి చింతపండుచేర్చిఃపచనముచ్చాయవలయును॥ ❁

### (పచ్చపెసలు.)

స్వ॥ చలవయు గ్రాహ్యామగును ॥ ప్ర ॥ పరిశుద్ధరక్తముకలుగజేయును అతికరుచియగును॥ సౌ ॥ దేహపుష్టియగును ధాతువృద్ధియగును దేహము స్థూలించును పిత్తదేహమునకు వుపయోగమగును కాకచేతకలిగినబేదుల పోగొట్టును గుండెకాయకుబలముకలుగజేయును ॥వ్యా॥ చలవదేహమునకుపనికిరాదు॥ ని॥ తేనె చకెఱర॥ ❁



### (వుద్దులు.)

స్వ॥ చలవయు సత్తుకలుగజేయును॥ ప్ర ॥ శుద్ధరక్తముకలుగును అతికరుచియగును ॥ సౌ ॥ దేహపుష్టికలుగును యింద్రియ పుష్టికలుగజేయును నడుమునకుబలముకలుగజేయును ॥ వ్యా ॥ మందించును మలబద్ధకముకలుగును గాలికలుగును కడుపుబ్బును ॥ ని ॥ నెయ్యి జీర్ణపదార్థములు॥

### (అనుములు.)

స్వ॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తముకలుగును అతిరుచియగును॥ సౌ॥ మలజలాదులవిసర్జించును స్త్రీలకుపాలుబడజేయును దగ్గునణచును వాయువులహరించును పేగులయందుగలవుండ్రమాన్పును వాతి నేత్రరోగములు శోషణ విషము వీట్లనణచును॥ వ్యా॥ శుక్లనష్టముకలుగును జ్వరముకలుగును ఆలశ్యముగ జీర్ణమగును రక్తపైత్యము విదాహము కపవాతముకలుగును ॥ ని ॥ నానబెట్టడం వుడకబెట్టడం జీలకర మిరియాలు వుప్పు॥

### (శనగలు.)

స్వ॥ కాక గ్రాహ్యామగును॥ ప్ర ॥ అశుద్ధరక్తమునుకలుగజేయును అతిరుచియగును॥ సౌ॥ దేహపుష్టియగును ధాతుపుష్టికలుగును నురుగుదబ్బకుబలముకలుగజేయును॥ వ్యా॥ దేహకాకల అతిక్రమింపజేయును మందమగును గుండెనొప్పి నీరుదారయందు వుండుకలుగజేయును ॥ ని ॥ గసగసాలు కాడి ॥

### (బటాణి.)

స్వ॥ కాకయు గ్రాహ్యామగును ॥ ప్ర ॥ అశుద్ధరక్తమునుకలుగజేయును అశుద్ధరుచియగును॥ సౌ ॥ నురుగుదబ్బకున్ను రొమ్ముకున్నుపుష్టికలగజేయును బంధకములవదలించును అశుద్ధముకలుగును వాయువులఖండించును॥ వ్యా॥ కడుపుబ్బును మందముకలుగును అభ్యాశించిరేని దేహమందు అశుద్ధ సత్తులను అధికముగావృద్ధిపరచును ॥ని॥ పన్నీరు కిలే అర్ మని॥

(పెద్దపెసలు.)

స్వ॥ కాకయు చలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తముకలుగును మధ్య మరుచియగును ॥ సా ॥ మలము అతికమై పేగులశుద్ధపరచును ॥ వ్యా॥ కడుపుబ్బును నీరు అతికమగును దీనిపొట్టుచాతకడుపుబ్బును కండ్లప్రకాశ ముతగ్గించును కండ్లయందు పొగకమ్మును నిద్రయందు బెదురుకలుగును దుస్స్వప్నములుకలుగును ॥ ని॥ ఆవాలు శొంటి అల్లం॥

(పులవపప్పు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ అశుద్ధమగురక్తము కలుగజేయును॥ సా ॥ వాయువులఖండించును నీరునుశోషింపజేయును గుండెకాయ నీరుదార యిందుల కలుగురాళ్లను పొడిపొడిగాజేశి నీరుయిందే బైలువెడలజేయును రక్తచికుకులనును రక్తకట్టులకును వీట్లనుకరుగునటుల శుద్ధపరుచును॥ వ్యా ॥ అతికవుష్ణములకలగజేయును తలచుట్టడం వాతి డోకు కడుపుసంకటం వీట్లనుకలుగజేయును ॥ని॥ నెయ్యి వెన్న చింతపండు॥

(నూవులు.)

స్వ॥ కాక చలవయగును ॥ ప్ర ॥ శుద్ధరక్తమున్ను తగ్గినరుచియగును॥ సా॥ దేహమునకున్ను రోంముకున్ను నురుగుదబ్బకున్ను చలవయిచ్చును దగ్గులమాన్పును నీరునుశోషింపజేయును దినినానబెట్టిన జలమురక్తచికుకులతీర్చును॥ ని॥ వేచి తేనెచేర్చి భుజించవలెను॥

(అడవిపులవలు.)

స్వ॥ కాక గ్రాహ్యమగును॥ ప్ర ॥ తకుకువరుచియగును ॥ సా ॥ మలమూత్రబద్ధకములవదలించును మొలకమూలాలము వెకిళ్ళు స్వాసకపము పయిత్యము వీట్లనుపోగొట్టును నేత్రరోగశాంతియగును॥ వ్యా॥ అత్యుష్ణమునుకలగజేయును॥ ని॥ నెయ్యి వెన్న ॥

(వులవలు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ తకుకువరుచియగును॥ సా॥ అత్యుష్ణమగునువాతనీరు మెక్కడం చలిజ్వరమునపోగొట్టును గుల్మములకు



మొద్దులకు వుపయోగమగును ॥ వ్యా ॥ పేగులయందువాయువకలుగును గుల్మముకలుగును అవ్రుషధములపాడుజేయును॥ ని॥ పాలు పెరుగు॥

పప్పువిత్తులదినుసులు.

(బాదాంపప్పు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను అతిరుచియగును॥ సా॥ దేహపుష్టియగును సత్తుకలుగును మెదడుకున్ను కండ్లకున్నుబలముకలుగజేయును మలముసళ్ళును చీనాకలకండచేర్చిభుజించగా లోనుండు అవయవముల శుద్ధపరచి బలముకలగజేయును వుష్ణదగ్గులశాంతిపరచును దీనిపాలుమొత్తి తెల్లచక్కెర లేకచైనాకలకండచేర్చితాగిగా రొమ్మునమంట దగ్గు శరీరముయెండడం స్వాసం శూలరక్తచిక్కులు యింకాయిటువంటివ్యాధులశోకములగు వుష్ణమేహవ్యాధులమాన్పును చేదుబాదాంపప్పులయందు విషమువుంటున్నది కొంచముగావుపయోగించినా కొంచగికి కడుపునందుసంకటంకలుగును దీన్నితినిమ్మతినొందినవారున్ను కద్దు॥ వ్యా॥ కడుపునబరువుకలుగును అకలితగ్గును పేగులుసళ్ళును॥ని॥ రూమిమస్తకి చక్కెర॥

(చేదుబాదాంపప్పు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తమున్నుతగ్గినరుచియగును॥ సా ॥ వాయువులఖండించుటకున్ను చెడిపోయినసత్తులశుద్ధపరుచుటకున్ను అతికవుపయోగపడును దీన్నికాడిలోనానబెట్టి చాదిపట్టువేయతలనొప్పి తక్షణంతీసును చనుబాలులోచాదికండ్లయందువేయ కండ్లప్రకాశము అతికమగును బాదాంపప్పువేనీళ్లయందు నానబెట్టిపైనుండు తోలునుతీశి వుపయోగపరచవలెను పైతోలుతోభుజించగా వాతి లేకబేదికలుగజేయును వొకవేళదేహమాద్యంతముగజ్జికలగజేయును బాదాంపప్పును జలమువిడచినూరిగొజ్జుగాజేశి రక్తబేది నీరుచురుకు రాళ్ళబద్ధకం వీట్లకువుపయోగపరచవముకద్దు నీరునంచుమంటలబొత్తిగాగుణపరుచును బాదాంపప్పుపాలుని అచ్చుమగావుపయోగించుటలేదు వేరే

అవుషధములతో చేర్చి యివ్వబడును॥ వ్యా॥ బేది అతికమగును దీపనము తగ్గును॥ ని॥ మూడింటవొకభాగం తెల్లచక్కెర లేకచైనాకలకండచేర్చవ లెను॥

## (పిస్తాపప్పు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను తకువవరుచియగును॥ సౌ॥ పొట్టకున్ను హృదయకమలమునకున్ను బలముకలుగజేయును యింద్రియమును వృద్ధిపరచును ధాతుపుష్టి అతికముగకలుగజేయును దేహపుష్టియగును చలవచాతకలుగు వకవిధవ్యాధినిఖండించును॥ వ్యా॥ తలనొప్పికలగజేయును॥ ని॥ పులుపుచేర్చ గా శుద్ధియగును॥

## (అక్రోటుపప్పు.)

స్వ॥ కాకయు చలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తమును అతిరుచియగును॥ సౌ॥ దేహపుష్టియగును ధాతువృద్ధి యింద్రియపెంపు హృదయకమలమునకు పొట్టకుబలమిచ్చును మలముసళ్ళును వాతినణచును॥ వ్యా॥ కాక దేహమునకు సొరిగజ్జి దురద అతికమగును॥ ని॥ తియ్యదాళిమ్మపండ్లరసం గసాలు॥

## (బిందుకుఅనుపప్పు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ దట్టముగురక్తమున్ను తగ్గినరుచియగును॥ సౌ॥ యింద్రియవృద్ధియగును ధాతువృద్ధియగును మెదడుకున్ను పేగులకున్ను బలముకలుగును రొమ్ముకున్ను నురుగుదబ్బకున్ను వొప్పగును తేనెచేర్చికలిపి త్రాగగా దగ్గులపోగొట్టును దీనివేచిమిరియాలు చేర్చిభుజించ చలవననుసరించిన జలములపోగొట్టును అనిసూక్ అనేదానిచేర్చిభుజించ హృదయమునననుసరించినరోగములనున్ను గుండెకాయ కలగిపోయినదానిన్ని నీరుచురుకు ధాతునష్టం తెలువిషం వీట్లపోగొట్టును దీన్ని యిల్లునాల్గుభాగములయందున్ను వేశివుంచగా విషజంతువులు పారిపోవును॥ వ్యా॥ కడుపునొప్పికలుగును వాతికలుగును॥ ని॥ తేనెజలమున్ను చేర్చిత్రాగవలెను॥

## (తెల్లగసగసాలు.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను తకువవరుచిగానుండును॥ సౌ॥ చలవయగును కఫహరమగును దగ్గునుపోగొట్టును



రొమ్ముచల్లనగును పుండ్లనున్ను నీరుదారనున్ను చల్లజేయును పుండ్లనార్చును నిద్రబట్టును నీరతికం నీరుచురుకు వెట్ట వీట్లనుపోగొట్టును గసాలలోనుండు నూనెదీపము వెలుగజేయుటకున్ను అగును తిమురు తీట గ్రాణి అతిచారం శిరోజలం నిద్రలేమి వీట్లనెల్లనుసుఖపరుచును సౌంధర్యము కాంతి ధాతుపుష్టి వీట్లకలగజేయును దీనినూనెస్నానమున్ను చాయవచ్చును గసాలుతుత్తాకు వీట్లనుచేర్చి పుల్లజలముచాతనూరి తీట్లకుపైపూతపూయవచ్చును॥ వ్యా॥ కడుపునొప్పికలుగును మలబద్ధపరచును॥ ని॥ తేనె రూమిమస్తకి॥

## (నల్లగసగసాలు.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను తకువవరుచియగును॥ సౌ॥ యిదిసర్వగుణములలోనున్ను తెల్లగసగసాలకైనా అతికపుష్టికలిగినది రక్తముపోవడమున్ను కుసుమరోగమునున్ను పోగొట్టును॥ వ్యా॥ మెదడుకుపనికిరాదు॥ ని॥ సోపు॥ *

## (దోసవిత్తులు.)

స్వ॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను తగ్గినరుచియగును॥ సౌ॥ పొట్ట గుండెకాయ వీట్లననుసరించిన కాకలపోగొట్టును నీరుచురుకు నీరుమట్టడం వెట్ట తెలువు వీట్లనెల్ల శాంతపరచును నీరుదారలయందు రాళ్ళడ్డమునుపోగొట్టును దభూర్జిపండ్లవిత్తులకున్ను యిదేగుణమగును॥ వ్యా॥ చలవదేహమునకువాయువ అతిక్రమింపజేయును॥ ని॥ శొంటి సోపు తేనె॥

## (సొరవిత్తులు.)

స్వ॥ చలవశైత్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను తక్కువరుచియగును॥ సౌ॥ దేహమునకురంగిచ్చును యండడమున్ను పోగొట్టును నీరుఅతికముగజేయును తపనమునుచల్లార్చును॥ వ్యా॥ అతిశయమగును సత్తులలోతానున్ను కలుసుకొనును॥ ని॥ కాడి పుల్లజలము॥ *

## (సల్లొతువిత్తులు.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ పరిశుద్ధరక్తమును తకువవరుచియగును॥ సౌ॥ శరీరమునందు అణగియుండు సత్తులవెలిపరచును నీరు

మూలముగా వ్యాధులఁబోగొట్టును॥ వ్యా॥ నోరుపొర్లించును ॥ ని॥ సికాంజబీను॥

(వుల్లిగడ్డలవిత్తులు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తమును తగ్గినరుచియగును॥ సా ॥ దీపనముకలుగజేయును కోడిగ్రుడ్డుల్యాక తేనెలోకలిపి త్రాగగా ధాతుపుష్టికలుగును వాయువులఖండించును ॥ వ్యా॥ తలనొప్పి కలుగును ॥ ని ॥ కాడె వుల్లనీళ్ళు ॥

(ముళ్ళంగివిత్తులు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ చెడురక్తమున్ను తగ్గినరుచియగును॥ సా ॥ గాలినిఖండించును దీపనముకలుగును దీనిగడ్డకునీరుజాస్తిదిగును దీనికూరాకువాయువులఖండించును అయితే అతికరోగముల వుత్పత్తి జేయును దీనిగడ్డను వకవిధముగాభావనజేశి వుపయోగించగా నీరుకట్లను నాశపరచును॥ వ్యా॥ కండ్లు తల దంతములకు కారాదు॥ని॥ వుప్పు తేనె॥

(పల్లేరువిత్తులు.)

స్వ॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమును తక్కువరుచియగును॥ సా ॥ శరీరమును చల్లపరుచును నీరుబాగాదిగును దీన్ని ఆవుపాలులో భావనజేశి నెయ్యిచక్కెరజేచిభుజించ యింద్రియపుష్టికలుగును ధాతుపుష్టి అతికముగకలుగును గర్భోత్పత్తియగును దీన్నిజలమందునానబెట్టి వడిగట్టిచక్కెరచేచి చీముమేహానికిన్ని నీరుమంటలకున్నుయివ్వవచ్చును మేనుగపల్లేరుకున్ను యిదేగుణమగును ॥ వ్యా ॥ మందమగును కడుపుబళువగును॥ ని॥ తేనె జిలకర॥ *

(తుత్తివిత్తులు.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ అశుద్ధరక్తమును॥ అతిరుచియగును॥ సా॥ దేహపుష్టికలుగును ధాతుపుష్టికలుగును మేహరోగములమాన్పును వుద్దుపిండితోచేచి సంకటివలెజేశి నెయ్యిచక్కెరచేచి భుజించగా నడుమునొప్పులఁబోగొట్టును ॥ వ్యా ॥ మందగించును దీపనము తక్కువయగును॥ ని॥ అల్లం కాడె పుదీనా॥ *



(నీరుగుబ్బివిత్తులు.)

స్వ॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ దట్టముగురక్తమున్ను అతిరుచియగును॥ సౌ॥ శరీరపుష్టియగును ధాతువృద్ధికలుగును యింద్రియముబిగువిచ్చును మేహములహరించును యిందుతోకూడా సాలామిశిరి లవంగపట్ట సమముగాచేచి మేకపాలులో వకటింక్కాలువరహామెత్తుభుజించుతూరాగా వోర్వజాలనివీర్యవృద్ధికలుగును దీన్నికషాయముంచి వకఆకుదినమునకు రెండు పూటలుయివ్వగా నీరువొకిలియుండురోగమునకు నీరుదారాళముగాదిగును దీనిబూడిదెనుపిల్లకాయల వుచ్చలోకలిపివాపులకు అనేకులుచరుముచుండడముకద్దు అందుచాతప్రయోజనములేదు॥ వ్యా॥ మందముకలుగజేయును దీపనమును తక్కువపరచును ॥ని ॥ అల్లంసాజీరా ఓమం ॥

(ఆళివిత్తులు యిదే అవిశివిత్తులు.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మధ్యమరక్తమును తక్కువరుచియగును॥ సా॥ చలవననుసరించినదగ్గులకున్ను నోటివల్లకకురక్తరోగములకున్ను వుపయోగమగును మలమునువదలజేయును పేగులశుద్ధపరుచును వాయువులఖండించును దీన్నివుడకబెట్టిటెంకాయనూనెవిడచిబాగాకెలికి గుడ్డకుచరిమి కడుపునొప్పిముడలుసకలనొప్పులమీదువేయగాతక్షణంసుఖముకలుగజేయును దీన్నినిమ్మపండ్లరసమువిడచినూరిపైకి పట్టువేయుటకద్దు దీన్నిపిండిజేశి యీపండికిసమంపచ్చిబియ్యపుపిండిచేచికొద్దిగా జలమువిడచిపొయిమీదువుంచి సంకటివలెజేశి గుడ్డకుదళముగాచరిమి గడ్డలకున్నువాపులకున్ను పైనవుంచి కట్టుచూరాగా గడ్డలనుమృదువుగాపగలగొట్టును వాపులున్నుమానును యింకాఅనేకసుగుణములకువుపమెరిగిచాయవచ్చును॥వ్యా॥ కండ్లకుపొగగలిగినట్లుండును॥ ని॥ కొత్తమలితేనె ॥

(మెంతులు.)

స్వ॥ కాకయుగ్రాహ్యమగును॥ ప్ర ॥ మధ్యమరక్తమున్నుతక్కువరుచియగును॥ సౌ ॥ వాయువులఖండించును సత్తులచక్కపరచును మలమునువదలజేయును యిందుకోడిగృడ్డుటెంకాయపాలుచేచి నెయ్యిలో

జాగాపచనపరచి అన్నములోచేచికొభుజించుచూరాగా తీరనినదుము నొప్పులుతీరిపోవును మెంత్తులునెత్తురుబంకలకు చీముమూలములకు విశేషవుపయోగమగును ॥ వ్యా॥ తలతిరుగును గొంతుమందును ॥ని॥ కాడితేనెకలిపిత్రాగవలెను॥

(ఇసుపోలువిత్తులు.)

స్వ॥ చలవయిశైత్యమగును॥ ప్ర॥ దప్పమగురక్తమును అతిరుచియగును ॥ సా॥ కాకనున్ను రక్తవేగములనున్ను శాంతపరుచును దాహమునణచును మలమునువదలజేయును వుష్ణము కడుపుబాధ రక్తబేదివీట్లపోగొట్టును పిత్తరోగములఖండించును దీన్నికాడి రోజాపూలతైలములోకలిపి పూయగా కీలువాయువులనొప్పినిపోగొట్టును దీన్నిలేతగావేచిజలమునందు కలిపిత్రాగగా సకలబేదులకట్టును పగలనిగడ్డలమీదువేయగాపగలగొట్టును బేదానాకున్ను యిదేగుణమగును దీనివిత్తులనుపొడిజేయగావిషమగును మూడువరహాలయెత్తుయిసుపోలువిత్తులు రెండువరహాలయెత్తు అతిమధురం వీట్లను అరపడినీళ్ళలోవేశి మూడుగంటలశేపునానబెట్టి అరిఆకొవడియగట్టి పదేపదేయివ్వవచ్చును యిట్లివ్వగానీరుమంట ప్రమేహం దగ్గు యివిగుణమగును॥ వ్యా॥ దీపనముతగ్గును నరముల అనుసరించినరోగములకువుపయోగపడదు॥ని॥ కాడి తేనె॥

(పాలంగు.)

స్వ॥ కాకయుగ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరక్తమును తక్కువరుచియగును॥ సా॥ రక్తమున్ను శీతమున్ను యెడతెగకవచ్చుదానికి పంన్నీరులోనానబెట్టి యివ్వగానిలుచును నిలువనిబేదులకు వేచిచల్లటిజలమందునానబెట్టియివ్వగా తక్షణంనిలుచును రుద్రజడవిత్తులకున్నుయిదేగుణమగును ॥ వ్యా ॥ కడుపుబ్బును మందగింపును ఆకలినణచును ॥ ని ॥ చక్కెరపన్నీరు॥

(గుమ్మడివిత్తులు.)

స్వ॥ చలవయగును॥ ప్ర॥ రుచిగానుండును॥ సా॥ పిత్తహరమగును మేహశాంతిజేయును తీక్ష్ణ్యమునుపోగొట్టును బలముకలుగును శరీరము



చల్లనగును సౌంధర్యమున్ను కాంతియుకలుగజేయును ధాతుపుష్టికలుగును॥ వ్యా॥ మందగించును॥ ని॥ నెయ్యి పాలు॥ ❀

(గచ్చపప్పు.)

స్వ॥ కాకియు గ్రాహ్యమగును ॥ ప్ర॥ వెగుటుగలదిగానుండును॥ సా॥ వాయువులవాతపరుచును విత్తునొప్పులపోగొట్టును దీనిపప్పువకటియిందుతోకూడాయేదు మిరియాలునుంచి మంచినీళ్ళలోచక్కగానూరియేదుమాత్రలుజేశి దినమునకు రెండుపూటలు వకమాత్రచొప్పునయివ్వగా చలిజ్వరములుమానును॥ వ్యా॥ పిత్తమగును ॥ ని ॥ పిత్తశాంతిపదార్థములు॥

(చేదుబీరవిత్తు.)

స్వ॥ కాకయుగ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును ॥ సా ॥ దుష్టపురుగులకాటులయందుకలుగువిషములపోగొట్టును ॥ వ్యా ॥ అతిపిత్తమగును ॥ని॥అల్లంతేనె॥ ❀

(పిల్లడుగువిత్తులు.)

స్వ॥ కాకయుగ్రాహ్యమగును॥ ప్ర॥ మధ్యమరుచియగును॥ సా॥ శరీరమందుగలదుర్వాసన రక్తబేది సారిగజ్జియు యింద్రియవృద్ధి స్థంబనము శరీరబలం యివియన్నియుకలగజేయును॥ వ్యా ॥ మందమగును॥ని॥ తేనె నెయ్యి॥

(గురిగింజలు.)

స్వ॥ కాకయుగ్రాహ్యమగును ॥ ప్ర ॥ అశుద్ధరుచియగును॥ సా॥ నేత్రరోగములపోగొట్టును పిత్తశాంతియగును కామాల అతితాపశోభములవేడిమిన్ని శీతలం యింకాకొంతవ్యాదులపోగొట్టును కంసాలపనికిన్ని వుపయోగమగును ॥ వ్యా॥ అతిపిత్తమగును ॥ ని ॥ అతిమధురంఅల్లం॥

(అనపపప్పు.)

స్వ॥ కాకయుగ్రాహ్యమగును॥ ప్ర ॥ స్వల్పరుచియగును ॥ సా ॥ దేహపుష్టికలుగును బలముకలుగును ॥ వ్యా ॥ శూలకలుగును పైత్యము కడుపుబ్బరముకలుగును॥ని॥చింతపండు ఆవాలు జిలకర॥ ❀

## గడ్డదీనుసులు.

### (కందగడ్డ.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ దట్టమగురక్తమున్నుశుద్ధరుచిగానుండును॥ సౌ॥ పొట్టకుబలముకలుగజేయును మూలరక్తములనిలుపును॥ వ్యా॥ నాలుకకున్ను గొంతుకున్ను పనికిరాదు॥ని॥ నెయ్యిపులుసు॥

### (అడవికంద.)

స్వా॥ చలవగ్రాహ్యమగును॥ ప్ర॥ రుచిగాను వుపాయరక్తముకలది॥ సౌ॥ అతిదురదగలది మూలవ్యాధులహతపరుచును వాతశ్లేష్మములహరించును పాకముతోపచనముజేశిభుజించగా మిక్కిలిగురుత్వముగాను ఆరోగ్యముగానుండును మూలవ్యాధిగలవారికిమిక్కిలివుపయోగపరచుకొనగా మిక్కిలిసుఖముజేయును॥ వ్యా॥ మందమగును గొంతునాలుకకుపనికిరాదు॥ ని॥ చింతపడు నెయ్యి॥ ❋

### (నేలతాటిగడ్డ.)

స్వా॥ కాకయుగ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సౌ॥ దగ్గు రొమ్మునొప్పి మూలం వీట్లనుపోగొట్టును మేహరోగములచక్కగాఖండించును దీన్నిచల్లలోనానబెట్టి వుడకబెట్టిచక్కెరపాగుచేమురబాచాయగా నానినతర్వాతభుజించుతూరాగా మేహసారినినాశపరుచును ధాతువృద్ధికలుగును॥ వ్యా॥ కడుపుబ్బును మందమగును॥ని॥ మిరియాలు జిలకర అల్లం॥

### (చామగడ్డ.)

స్వా॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ మందరక్తమున్ను అశుద్ధరుచియగును॥ సౌ॥ రక్తవృద్ధియగును గుండెకాయకున్ను మెదడుకున్ను నరములకున్ను శరీరమునకున్ను బలముకలుగజేయును॥ వ్యా॥ గొంతునగోశకట్టును అవుషధవేగముల తగ్గించును మందమగును గాలికలుగును వాయువజేయును॥ ని॥ జలమందుచాలానానబెట్టి రుద్దికడిగి పసుపుమిరియాలుచేర్చి నేతిలోవేచిభుజించవలెను॥ ❋



### (ఉరళగడ్డ.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ దట్టమగురక్తమును అతిరుచియగును॥ సౌ॥ రక్తవృద్ధియగును మెదడుకుబలముకలుగజేయును దేహపుష్టియగును శరీరమందుతిమురుబుట్టించును॥ వ్యా॥ మందమగును పొట్టకుపనికిరాదు గాలికలగజేయును పులుసుతగిలెనేని అతిదుర్గుణమగును॥ ని॥ అల్లం పుదీనా నిమ్మపండ్లరసం॥ ❋

### (గెనుసుగడ్డలు.)

స్వా॥ కాకయు చలవయగును॥ ప్ర॥ దట్టమగురక్తమున్ను అతిరుచియగును॥ సౌ॥ రక్తవృద్ధియగును మెదడుకుబలముకలుగజేయును దేహపుష్టియగును శరీరమందుతిమురుబుట్టించును॥ వ్యా॥ మందముకలుగజేయును కడుపులోకూతలుబుట్టించును గాలికలగజేయును॥ని॥ చక్కెర॥

### (చిన్నగెనుసుగడ్డలు.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ దట్టమగురక్తమున్నుఅతిరుచియగును॥ సౌ॥ పొట్టకుబలమిచ్చును హృదయశక్తి అతిక్రమించును కాకనున్ను పిత్తముచాత కలుగుతాపమునున్నుపోగొట్టును నీరుహెచ్చగును॥ వ్యా॥ మందించును కడుపుబళువగును॥ ని॥ చక్కెర తేనె॥ ❋

### (ముళ్ళంగిగడ్డ.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరక్తమున్నుమంచిరుచియగును॥ సౌ॥ ఆకలికలగజేయును కంఠధ్వనినితేటపరుచును కంఠముకమ్మడమున్నుమూలరోగములకున్నుమూత్రదారయందురాళ్లణచడమునకున్నుఅతికవుపయోగమగును దీనివుప్పుత్రిప్రతిదినముభుజించుతూరాగా ముఖమునందు అల్లునట్టివఖవిధతామరలనున్ను పొడలనున్ను పోగొట్టును ముఖప్రకాశముకలుగును అయితేనీరు అతిశయముగాదిగును నీరుకట్టువ్యాధులసుకుమారముగాపగలగొట్టును వెంట్రుకలురాలడమున్నుమాన్పును బద్ధకములవీడదీయును నీరుచక్కగాదిగును॥ వ్యా॥ శిరస్సుకున్ను దంతములకున్నుపనికిరాదు॥ ని॥ తేనె వుప్పు॥ ❋

(ఎఱ్ఱముళ్ళంగిగడ్డ.)

స్వా॥ కాకయు గ్రాహ్యముగును॥ ప్ర॥ శుద్ధరక్తమును అతిరుచియగును॥ సా॥ కండ్లప్రకాశము అతికముగును నీరుచక్కగాదిగును నీరుదారలయందు కలుగురాళ్ళను పొడిపొడిజేశి నీరుద్వారా బైటికివచ్చునటుల జేయును దగ్గులపోగొట్టును కడుపుబ్బడమునుపోగొట్టును దీనివిత్తులను పాలులోవేశికాచిత్రాగగా యింద్రియవృద్ధికలుగును ధాతువృద్ధియగును రక్తమునుశుద్ధపరచును ప్రజాపతికివృష్ణముబుట్టించును రక్తవృద్ధిజేయును పొట్టనున్ను నరములనున్ను బలపరుచును మెదడునుబలపరుచును॥ వ్యా॥ గాలికలుగును కాకదేహమునకు తలనొప్పికలుగును॥ ని॥ గుల్‌కందు సికంజిబీన్॥

(ఉల్లిపాయలు)

స్వా॥ కాకయు గ్రాహ్యముగును॥ ప్ర॥ మంచిరక్తమును అతిరుచియగును॥ సా॥ ధాతుపుష్టియగును చడ్డగాలిచాతకలుగువిషములపోగొట్టును అనేకజలములయొక్క దుగుణములపోగొట్టును ఆకలికలుగజేయును నీరుకట్టురక్తదుగుణములపోగొట్టును మలమువదలజేయును పిత్తమును అనుసరించినవాతులపోగొట్టును వెఱ్ఱికుక్కలవిషములపోగొట్టును యింద్రియమునుబలపరుచును దీన్నిసన్నగాకోశినేతియందువేచి యిందుతోకూడ తాటికలకండ చేర్చియివ్వగా ఆసనమంటలుదగ్గిరక్తముపడడము అత్యుష్ణముచాత మలమునకుపోవునపుడు మలద్వారమునందుపోటుమంట అవుషధవేగములమాన్పును రొమ్మునుంటలుతీరును బలముకలుగును వెట్టలవీచునను యింద్రియమునుచల్లపరచును కూరయందుచేర్చగా అతిరుచికలగజేయును చల్దిఅన్నముతో వుదయకాలమందు భుజించుతూరాగా అతిమేహశాంతికలుగజేయును॥ వ్యా॥ కాకశరీరమునకుతలనొప్పికలుగును॥ ని॥ జలమునందుబాగానానబెట్టి కడగగానున్ను వుప్పుచేర్చుటవల్లను వాడుకచాయగా యీగుణమునివ్వదు॥ ❀

(తెల్లవుల్లిపాయలు.)

స్వా॥ కాకయు గ్రాహ్యముగును॥ ప్ర॥ మందరక్తమున్ను వకవిధ



స్వల్పరుచియగును॥ సా॥ ధాతువృద్ధియగును గడ్డలపగలగొట్టి రక్తబద్ధకములవదలించి బద్ధకములవీడదీయును కడుపునొప్పులపోగొట్టును మరువునుపోగొట్టును దీన్నిపాలులోవుడకబెట్టి తేనెచేర్చి భుజించుతూరాగా వాయువరోగములహాతపరుచును ధాతువృద్ధికలుగును పాలులోనూరిగడ్డలమీదువేయగా గడ్డలపగలగొట్టును నవాచారముతోచేర్చి నూరి తెల్లకుష్టువులమీదుపూయగా తీరును అణ్డవాయువలను పైలాగున నేపోగొట్టును తామరలనున్ను పొడలనున్ను పోగొట్టును కందిపప్పువక ఆశాకు వాలిచినసన్నవుల్లిపాయలు అరఆశాకు యీరెంటినిన్ని పక్వముగాపచనముజేశి పచ్చిబియ్యాఅన్నముతో అయిదుపలాలనెయిన్ని చేర్చి ఆపైమూడుదినములునిల్వగానుంచిన పెరుగన్నమువుంచి భుజించుతూరాగా బహుకాలమునకు ధాతుపుష్టితీయకవుండును॥ వ్యా॥ పేగులకుపనికిరాదు॥ ని॥ నెయ్యి పాలు॥

(అల్లం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరక్తమున్ను తకుకువరుచియగును॥ సా॥ ఆకలికలగజేయును పొట్టకుబలముకలగజేయును గుండెకాయను అనుసరించిన బద్ధకములహరించును అజీర్నబేదులహరించును ఫలములయందుండు చెడుగుణములనివర్తించును జీర్నకారియగును పైబొరదుచక్కగాతీశి వుపయోగపరుచుకోవలెను॥ వ్యా॥ గొంతుకుపనికిరాదు॥ ని॥ వాయువదేహమునకు తేనెయున్ను కాకదేహమునకు బాదాంనెయ్యిచేర్చవలెను॥

## మశ్చమాంసములపాకములగుణం.

(మాంసపులుసులేకగొజ్జు.)

స్వా॥ కాకయుచలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తమును అతిరుచియగును॥ సా॥ శరీరమునకు బలముకలుగును పేగులపుష్టిజేయును దీపనముకలుగును బడలికతీరును ధాతువృద్ధయగును తక్కినపదార్థములకన్నను దీనినిత్యమున్ను అభ్యాసముచాయగా అతికవుపయోగమగును యిదేజీవరక్షామృతమగును యేసమయమందున్ను దీన్నివుపయోగపరచవచ్చును శరీర

స్వభావమునకు తగినట్టు మాంసదినుసులను తెలిసిచేర్చుకోవలసినది॥ వ్యా॥ గాలికలుగజేయును అల్పకాకనుకలగజేయును॥ ని॥ లవంగపట్ట యేలకాకాయలు నిమ్మపళ్లు అల్లం॥ *

(రోగులకుపులుసు.)

స్వ॥ కాకయు సత్తగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను అతికరుచియగును॥ సౌ॥ కాకశరీరమునకుమాంసమందు యేయొక్క-మసాలా పులుసు చేర్చకనేవుడకబెట్టి ఆరసమునువడిగట్టియివ్వవలసినది లేక నాటుగోదుములకొంచంవేసి దానికినాలుగుభాగములు జలముంచిబాగావుడకబెట్టి తాగునపుడు పైదానినందుంచిత్రాగవలెను యిందుచేకొంత మలమునందు చిక్కకలుగును అందుకుయిందుతో రేగుకాయ చీమిడిపండ్లకాయ కలిపికాచగా చిక్కలపోగొట్టును యిందుతోకూడాకొంచంమాంసము చేర్చిత్రాగగా శరీరపుష్టికలగజేయును॥ వ్యా॥ కడుపునొచ్చును వుబ్బును॥ ని॥ గుల్‌కందు॥ *

(వుప్పువుంచియెండినమాంసంవేచినగుణం.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మందరక్తమును తక్కువ రుచియగును॥ సౌ॥ వాపులకువుపయోగపడును॥ వ్యా॥ కాకకలుగును రక్తమునుసుండబెట్టును నవ్వకలుగును అశుద్ధములకలుగజేయును మందమగును నిద్రబట్టదు తాపముకలుగును॥ ని॥ సికంజబీను॥ *

(వేచినమేకమాంసం.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మందరక్తమున్ను అతికరుచియగును॥ సౌ॥ దీపనముకలుగును ధాతువృద్ధియగును జీర్ణమైనపిదప శుద్ధరక్తమును కలుగజేయును॥ వ్యా॥ కాకదేహమునకు తలనొప్పికలుగును॥ని॥ కాడి తేనె॥

(ఉప్పుకెరవాడు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మందరక్తమున్ను అశుద్ధరుచియగును॥ సౌ॥ లేదు॥ వ్యా॥ రక్తమందుగల మెరుగునుయెండబెట్టిదాని పిప్పినిశరీరమందుచేర్చి వృద్ధిజేయును శరీరమునునలుపుజేయును ప్రాణ



సత్తునుతానుగ్రహించుకొని తనసత్తును శరీరమందు పొందునటుల జేయును సొరిగజ్జి నవ్వ కలగజేయును॥ ని॥ కాడి తేనె॥

(వేచినచేప.)

స్వ॥ కాకయుచలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను అతిరుచియగును॥ సౌ॥ కాకవల్లకలుగువాయువుల చక్కగాఖండించును దేహమునకుచలవకలగజేయును శరీరపుష్టికలుగును ఆహారముమీదుయిచ్ఛబుట్టించును గుండెకాయకుబలముకలుగజేయును మలమునువదలించును॥ వ్యా॥ కాకదేహమునకువుపయోగపడదు॥ని॥ లవంగపట్ట కాడి నిమ్మపండ్లరసం॥

(వేచినకోడిలేకపుంజుమాంసం.)

స్వ॥ కాకయుచలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను అతికరుచియగును సౌ॥ దేహపుష్టికలుగును ధాతువృద్ధియగును యింద్రియమందుండుదుర్నీరులసుండబెట్టి యింద్రియమునుగట్టిపరచును దీన్నిటెంకాయపాలులోపాకముజేసిరాత్రికాలమందు భుజించుచూరాగానదుమునొప్పుల దీర్చిగట్టిజేయును సయ్యోగమందుయెంత అతిశయించినా అలచటకానేరదు బడలికసంభవింపదు సోలడమున్ను కలుగనేరదు॥ వ్యా॥ మూలమునకుకారాదు॥ని॥నిమ్మపండ్లరసం పులుపుదాళిమ్మపండ్లరసంచక్కెర॥

(టోష్టులేకరోష్టుచేశినమాంసం.)

స్వ॥ కాకయుసత్తగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను శుద్ధరుచియగును సౌ॥ శరీరమునకుబలముకలుగును పొట్టకుపుష్టికలగజేయును ధాతుపుష్టికలుగజేయును ఆకలిఅతికముగకలగజేయును కాకదేహమునకువొప్పతగినదిగానుండును॥ వ్యా॥తలనొప్పికలుగును॥ని॥ నిమ్మపండ్లరసం కాడి తేనె పుదీనా॥

(వంటజేశినమేకమాంసం.)

స్వ॥ కాకయుచలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తమును అతికరుచియగును॥ సౌ॥ ధైర్యముకలుగును పేగులుగొప్పయగును దేహపుష్టియగును బుద్ధికిబలముకలుగును కాంతికలుగును॥ వ్యా॥ మందమగును బలమునణచును॥ ని॥ నిమ్మరసం కాడి తేనె పుదీనా॥

(మచ్యములవిధం.)

మత్స్యములందు భేదములుగలదు దీన్నివిశదపరచు శాస్త్రముల వెదకినా అగుపడలేదుగనుక వివరించక శరీరమునకుపయోగమైనది చెవిప్రక్కపైనుండుట కండ్లు యివిగొప్పవిగాను కడుపు తెలుపుగా వీపు మెరుగు యట్టివిగాన్నె ముండ్లు దుర్బలచర్మము లేనిదిగానున్న యీ యేడుగుణములు గలమచ్యములయేదైనను వాట్లయొక్క గుణముమట్టుకు చెప్పుచున్నాము॥

(మత్స్యములు.)

స్వా॥ చలవశైత్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తమున్ను అశుద్ధరుచియగును॥ సౌ॥ శరీరమునకుసత్తుకలుగును కాకశరీరమునకువాపును ధాతువకలుగును మలముజారును ఔషధములు భుజించువారికి వుపయోగపడదు ॥ వ్యా ॥ చల్లటిదేహమునకుకఫమునుకలగజేయును ॥ ని ॥ నెయ్యి కాడి తేనె పులుసు॥ ✽

—— పానము లేక షర్బత్తువగయిరాలు. ——

(నారదపపండ్లషర్బత్తుగుణం.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తమున్ను తక్కువరుచియగును ॥ సౌ ॥ హృదయమునకుబలముకలుగును ధైర్యముకలుగజేయును వృష్ణములచల్లాచేసును పిత్తరోగములచక్కగాఖండించును ॥వ్యా ॥ శైత్యదేహమునకువుపయోగపడదు॥ ని॥ అల్లం మొరబా॥ ✽

(చుక్కకూరాకుపానం.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తమును తక్కువరుచియగును ॥ సౌ ॥ పొట్టకు గుండె పేగులువీట్లకుబలమిచ్చును కడుపునొప్పులదీసేసును పిత్తరోగవుపద్రవములపోగొట్టును॥ వ్యా॥ నరములకు పనికిరాదు॥ని॥కరకాయ మొరబా॥

(తీపు దాళిమ్మపండ్లపానం.)

స్వా॥ కాకయు చలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తమును తక్కువరుచియగును ॥ సౌ ॥ హృదయకమలమునకుబలముకలగజేయును కాకనుశాంతపరుచును రక్తవృద్ధియగును నీరుదిగును ఆయాసమునుపోగొట్టును



మహోదరము మొదలగువాపులకు అతికవుపయోగపడును రొమ్మునొప్పి పక్కశూల వీట్లనుపోగొట్టును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥ ✽

(పుల్లదాళిమ్మపండ్లపానం.)

స్వా॥ గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను తక్కువరుచియగును॥ సౌ॥ పిత్తవేగములనణచును పొట్టకుబలముకలుగజేయును పిత్తములచాతకలుగు బేదులపోగొట్టును రక్తవేగములు రక్తబేదులనున్ను రక్తవేగమువలనకలుగువ్యాధులన్నిటినిపోగొట్టును॥ వ్యా॥ గుల్మరోగమునకువుపయోగపడును॥ ని॥ కవానిషేవ్రాదేకామే అను లేహ్యం॥ ✽

(కంబళిబూచిపండ్లపానం.)

స్వా॥ కాకయుశైత్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తమున్ను తక్కువరుచియగును॥ సౌ ॥ శ్వాసకాశములననుసరించిన అవయవములకున్ను దీపనవేశమునకున్ను వుపయోగము పొట్టకుబలముకలిగి గొంతుననుసరించినరోగములపోగొట్టును॥వ్యా॥వాతదేహమునకుపనికిరాదు॥ని॥కాడి తేనె॥

(తామరపూలపానం.)

స్వా॥ చలవయుశైత్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును ॥ సౌ ॥కాకననుసరించినజ్వరములు తలనొప్పి దగ్గు రొమ్మునొప్పి పక్కశూల నీరుచురుకు వీట్లకు అతికవుపయోగపడును ॥ వ్యా ॥ వాయువదేహమునకువుపయోగపడదు॥ ని॥ కాడి తేనె॥ ✽

(గసగసాలపానం)

స్వా॥ చలవయు శైత్యమగును కాకయగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము అతికరుచియగును॥ సౌ॥శిరస్సును అనుసరించినవిషజలముల శరీరమందు వ్యాపింపక అడ్డపరుచును రొమ్మునసుసరించినపుండ్లవాపును దగ్గు నీరుధారలయందుండుపుండ్లను ప్రమేహము మొదలగువ్యాధులపోగొట్టును నిద్రచక్కగాబట్టును ॥ వ్యా ॥ కడుపునొప్పికలుగును మలసంకటము కలుగును॥ ని॥అల్లం మొరబా॥

(చందనపానం.)

స్వా॥ కాకయు చలవయగును॥ ప్ర॥శుద్ధరక్తము అతికరుచియగును

సౌ॥ హృదయమునకు గుండెకాయకు బలముకలుగజేయును కిబుకా అనురోగమును తాపమునుతీర్చును కఫందగ్గుకు అతికవుపయోగమగును చందనచక్కనువకపలం కొట్టిదుత్తలో వేశి అరపడినీళ్లుబోశితిన్ననిమంట చాత అష్టభాగముగాకాచిదించి ఆరినతర్వాత రెండుభాగ్యములుజేశి దినమునకు రెండుప్రూటలు త్రాగుచూరాగా రొమ్మునందుదీవటీవలెవెలుగుచుండుమంటలుమానును॥ వ్యా॥ చలవజేయును మలబద్ధకముకలుగును॥ ని॥ పన్నీరు కలకండ॥

(రోజాపూలపానం.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును గ్ర॥ దప్పమగురక్తము తగ్గినరుచియగును॥ సౌ॥ పిత్తనీరును బేదిముఖముగాపోగొట్టును పిత్తముహాడి అందుచాతకలుగువేంద్రములను గుండెకాయను అనుసరించిన బద్ధకములను అందుండురోగములను సొరి గజ్జి నవ్వ మొదలగువాటిని నివర్తిజేయును॥ వ్యా॥ తాపముకలుగును॥ని॥ కాపిరిసల్లాతువిత్తులు వెమరుప్వ॥

(మొగిలిపూలపానం.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తముతగ్గినరుచియగును॥ సౌ॥ రాజుగానుండు అవయవములకు పంచభూతములకు అతికబలముకలుగజేయును స్ఫోటకముమొదలగు ఫుండ్లు గజ్జి సొరి గ్రంథి నవ్వ తెల్లకుష్టువు నల్లకుష్టువు పెద్దరోగము మేహారోగములు మెచ్చటనున్నల్యాకుండా దేహామునువదలి పోవునటుల జేయును దీన్నిఅభ్యాసముగా అనుష్టించువారికిశరీరమంటు మొగిలిపూలపరిమెళముగాచమట వెడలించి పరిమెళింపజేయున॥ వ్యా॥ కాకజేసును॥ని॥చందనం పన్నీరు॥ *

(సదాపాకుపానం.)

స్వ॥ కాకయుగ్రాహ్యమగును॥ ప్ర॥ దట్టమగురక్తము అశుద్ధరుచియగును॥ సౌ॥ దీపనముకలుగజేయును వాయువులచక్కగాఖండించిరక్తదుర్గుణములపోగొట్టి రక్తమునుశుద్ధపరుచును॥ వ్యా॥ కాకజేశికడుపునొప్పికలిగి జలుబుజేయును శీతముకనుపరచును॥ని॥ నెయ్యి పాలు వెన్న॥



(సీమ అత్తిపండుపానం.)

స్వ॥ కాకయు చలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తము తగ్గినరుచియగును॥ సౌ॥ దీపనముకలుగును గుండెకాయకు నీరుదారకువుపయోగమగును యింద్రియవృద్ధియు ధాతుపుష్టి అతికమగును నడుమునొప్పినిపోగొట్టును॥ వ్యా॥ కాకదేహామునకుకడుపునొచ్చును॥ ని॥ పన్నీరు కాడి॥

(ప్రదీనాపానం.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సౌ॥ గాలినిపోగొట్టును వాయువులఖండించి ఆకలిఅతికమగును పొట్టయందుండు చికురులపోగొట్టి శుద్ధపరచును కపములఖండించి ధాతుపుష్టికలుగును దీన్నిలేపనలేహ్యమందుచేర్చి అభ్యశించ యింద్రియముకట్టును సీఘ్రముగా బైటరాదు॥ వ్యా॥ కాకఅతికముగజేయును॥ని॥నిమ్మపండ్లరసము॥

(నిమ్మపండ్లపానం.)

స్వ॥ చలయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమును తకువరుచియగును॥ సౌ॥ దీన్నిపెద్దలుసర్వరోగనివర్తియని సర్వవిషములపరిహారించుననిన్ని వాడియున్నారు దీన్నివిషాంమృతమనిన్నిశాస్త్రములయందు భాషించుచున్నది పిత్తకాకలచాత యెండిపోయినరక్తములను తేటపరచడమునకున్ను పురాతనవరసజ్వరములకు నివారణకారియనివుపయోగించియున్నారు బలహీనమైనమెదడుకు హృదయకమలమునకు బలమిచ్చుటకున్ను పాచిబట్టినరోగముల ఖండించుటకున్ను సకలవిధపురుగులవిషములపోగొట్టుటకు శరీరసుఖమునకు ఆరోగ్యమునకు శరీరమునుకాపాడుటకున్ను యిందుకుమించిన పదార్థము యేదియులేదని అనగా యిప్పుడు చెప్పియుండు గుణములుయావత్విశిష్టములన్నియు పులుసు తీపు సమముగానుండునిమ్మపండ్లకే యీలాటిగుణములుతక్కిన పండ్లను యీగుణములు వుండనేరదు॥ వ్యా॥ పులుపు అతికముగావుంటేనరములను గుంజునటులకనుపరచును దగ్గుకలిగిధాతునష్టమగును॥ని॥ గసగసాలు బాదాంపప్పుచక్కెర॥

## తైలవర్గములు.

### (బాదాంపప్పుతైలం.)

స్వా॥ కాకయు చలవయగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ శుద్ధరక్తము కలుగజేయును బుద్ధి అతిశయించును శరీరమునకు మెరుగుకలిగి కాక చాతకలుగు బేదులనున్ను తలనొప్పినిపోగొట్టును నేత్రప్రకాశముకలుగును కాడితో చేర్చి శరీరమందురుద్దగా నవ్వ సొరి గజ్జి వీట్లనుపోగొట్టును॥ వ్యా॥ కాక దేహమునకు తలభారగించును॥ ని॥ రుమీమస్తకీ॥

### (గసగసాల తైలం.)

స్వా॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ శుద్ధరక్తమునుకలుగజేయును దేహపుష్టియైకాంతి కలుగజేయును శరీరము యెండడమునుపోగొట్టి యెదనుండుపుండ్లమాన్పును కఫహరమై దగ్గును పోగొట్టి నిద్రబట్టును॥ వ్యా॥ మైకముకలుగును కడుపునొప్పికలుగును॥ ని॥ పన్నీరుకలకండ॥

### (సారవిత్తుల తైలం.)

స్వా॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ శుద్ధరక్తముకలుగును కండ్లుచల్లనై మెదడును అనుసరించినకాకలపోగొట్టును కాకచాతకలుగు జన్నులపోగొట్టును శైత్యరోగముల దేహమందు చేరకపోగొట్టుచుండును॥ వ్యా॥ చలవజేశి శిరస్సుభారగించును॥ ని॥ కుంకుమపువ్వు కస్తూరి॥

### (రోజాపూల తైలం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ శుద్ధరక్తమునుకలుగజేయును వాయువులఖండించి గాలినిపోగొట్టును శరీరప్రకాశముకలుగజేశి శరీరనొప్పులమాన్పును॥ వ్యా॥ కాక జేసును॥ ని॥ పాలుకోడి॥

### (జెయితూన్ తైలం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అతిరుచియగును॥ సా॥ శరీరమునకు అందముకలుగజేయును శుద్ధరక్తము దీపనముకలుగజేయును తలవెంట్రుకలునలుపుతిరుగును పేనీళ్లుచేర్చి త్రాగగా బేదియగును నడుమునొప్పి కీలువాయువ నరములయొక్క యిఱుకు కడుపునందువికారము



నులిపురుగులు యేలిగపాములు వీట్లకు అతికవుపయోగపడును వాతరోగములచక్కగాఖండించును వ్రణములమాన్పును కండ్లకుప్రకాశముకలుగును అవుషధములచాతకలుగువిరోధములపోగొట్టును॥ వ్యా॥ తలనొచ్చును॥ ని॥ కాడి సల్లాతుకూరాకు॥

### (మంచినూనె.)

స్వా॥ కాకయుచలవయగును॥ ప్ర॥ తక్కువరుచియగును సా॥ శుద్ధరక్తముకలుగును దీనిదినమున్నుతాగి అభ్యాసముచాయగా సొరి గజ్జి నవ్వ శరీరమందుపొడలు పోవును చర్మకఠినమునుపోగొట్టును మెత్తనకలుగును కాంతికలుగును శరీరపుష్టికలిగినురుగుదబ్బను అనుసరించిన పుండ్లనుమాన్పును పుష్టముచేకలిగినవగ్గులపోగొట్టి శరీరనలుపునుపోగొట్టును గ్రుడ్డుతెల్ల అంబలితోచేర్చి గడ్డలమీదు వేయగా దాని బలమునుపోగొట్టును స్వస్తముకలుగును జెయితూన్నూనెయు పసుపు అంబలిచేర్చి కండ్లవాపులకుపూయగాస్వస్థమగును యిసపోలువిత్తులగోజ్జుచేర్చి పూయగా నిప్పుచాతకాలినపుండ్లసున్నముచాతకాలినపుండ్లు నవ్వ సొరి యివియన్నియుమానును తెల్లమిరియాలు రుమీమస్తకీ వీట్లతో చేర్చి చెవియందువుంచగా చెవిని అనుసరించినరోగములనెల్లనుమాన్పును దీనిశక్తియేడు సంవత్సరములవరకువుండును॥ వ్యా॥ మందమగును మెదడుకున్నపొట్టకున్నప్రథమతమైలను అనుసరించినరోగములను అతికపరచును నోరు కంపుకలుగును తలనొచ్చును॥ ని॥ నిప్పుమీదువెచ్చచాయవలెను నిమ్మపండ్లరసముయింకాదానికితగుపదార్థములచేర్చవలెను॥

## తాంబూలవిధములు.

### (తాంబూలగుణం.)

స్వా॥ కాకయుగ్రాహ్యమగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ శుద్ధరక్తమునుకలుగజేయును ప్రధాన అవయవముల మెదడు హృదయకమలం గుండెకాయ వీట్లకు బలముకలుగజేయును ధాతువ అతికమగును బద్ధకములవదలించును మూత్రకినీరుద్వారా వెలుపలికిపోగొట్టి నీరుదారలందుకలుగురాళ్లను వెలుపలికిదెచ్చును జ్ఞాపకశక్తికలిగి బుద్ధినిఅతి

కపరచును సంతోషము తెగువ ఆనందము ధాటి కలుగజేయును గోళను తెంచును నోరుమెరుపెక్కును దంతములకు బలముకలుగును చిరునాలుకపొప్పినిపోగొట్టును నోటిపుండ్లమాన్పును నోటిదుర్గంధములపోగొట్టును దంతములనొప్పినిపోగొట్టి తాపమునుదీర్చును భోగాపేక్షకలుగజేయును బడలికనుపోగొట్టును మంగళకరమగును సకలశుభాశుభములకుపయోగమగును లక్ష్మీనివాసముకలుగును తెంపుకలుగును॥ వ్యా॥ అధికముగావుపయోగపరచితే కాక దేహమునకువొప్పదు తలనొప్పి మందముకలుగును బలహీనమైనకాలమందునోరుపుండగును॥ని॥సిక్కంజబీను॥

(సున్నము.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరుచియగును॥సౌ॥ చెడురక్తముకలుగును సున్నములు అనేకదినుసులచాతకలుగును వాటియందు గుల్లపెంకు ముత్యపుచిప్ప గవ్వలు గుల్లలు తెల్లరాళ్లు వీట్లచాతకలుగుచున్నది సున్నములు అనేకప్రకారములగును అయినను యిరువదిదినములకుపైనవుండునేని తనస్వభావగుణముతప్పిపోవుచున్నది పందికొవ్వులోకలిపి పగలనిగడ్డమీదువేయగా పగులును జెయితూన్‌నూనెలో కలిపినిప్పుతగిలినచోటపూయగా తక్షణంచల్లనగును కర్పూరతైలముదీనితోచేర్చడముకద్దు టెంకాయనూనెయందు దీని తేటనీళ్ళనుబోశికోడి శెక్కలతోకలపగా వెన్నవలెయగును ఆవెన్ననునిప్పుతగిలినచోటునను వ్రణములందున్నువేయగా తక్షణంచల్లనగుటయేగాక వ్రణములు మానును ॥వ్యా॥ పాతసున్నమునుచేర్చగా విషమగును॥ సి॥మంచినూనె పసుపు॥

(గోటువక్క.)

స్వ॥చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥సౌ॥మంచిరక్తమునుకలుగజేయును హృదయకమలమునకున్ను శరీరమందుగల అవయవములకున్ను బలముకలుగజేయును శరీరమందుగల అశుద్ధమగు ఆవ్రుర్లను మెదడునకు చేరనియ్యక అడ్డపరచును గొంతునయుండునటువంటి రొ



మ్మునయుండునటువంటి కఫములహరించును దంతములకుబలముకలుగజేయును॥ వ్యా॥ మలబద్ధకమగును ఆకలినణచును॥ ని॥ కతీరా॥

(చిగనవువక్క.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సౌ॥ దట్టముగురుచియగును బేదియగును వుష్ణసంబంధమగురోగములచమటలనుపోగొట్టును దంతములను నరములను బలపరుచును శరీరమందుగల సోమరితనమునుపోగొట్టును రక్తపరుగునునిలుపును నేత్రములయందు తెల్లగుడ్డువందుగలయెర్రచుక్కలను పోగొట్టును కండ్లయందునీరుకారడమును నిలుపును వగరువక్కకున్నయిదేగుణము ॥ వ్యా ॥ రొమ్ముకుకారాదు గోళకలగజేయును ॥ ని॥ బాదాంబంక॥ ❋

(పొగాకు.)

దీనినిజగత్తునందు అనేకులు యిష్టపడికోరడముగా వుంటున్నది అయినను యూనానీఅను దేశమందు అకీం బుకరాతు అను వైద్యపండితుడు వకానొకకాలమందు వాతిభ్రాంతివిపరీతముగాసంభవించి అనేకప్రజలునాశమొందుకాలమున పైవారు యీవిపరీతమరణమును చూచి యోచించి పొగాకును వూరిచుట్టూవేశికాల్చునటులచేశినారు అందుచాత పైవ్యాధి వూరువిడచివదలిపోయినదిఅదిమొదలుముందుండువారు దీనిగుణమును చెప్పియున్నారు॥ ❋

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ అశుద్ధరుచియగును ॥ సౌ॥ అశుద్ధరక్తముకలుగును దంతములనొప్పినిపోగొట్టును దీనిపొగచాత అనేక విషజంతువులు పారిపోవును పీనసములమాన్పును దీనిబూడిదెను పూలనూనెయందుకలిపి కురుపులమీదుపూయగా కురుపులుమానును వాయువునుఖండించును పొగాకుకషాయముదించి పేగువాయువు పేగులు శుష్కించి మలబద్ధకముకలుగుటయేనుమూత్రధారనుశుష్కించికనుపరుచు మూత్రబద్ధకమునున్ను వీట్లకు ఆసనమూలముగా వుపయోగపరచడముకద్దు॥ వ్యా॥ దాహముకలుగును నీరుగ్రహించును హృదయకమలమునకు

న్ను మెదడుకున్ను పనికిరాదు॥ రక్తమును దట్టముగునట్లుచేయును కాక దేహమునకు తలత్రిప్పను బుద్ధిచెదురును భూతములబలహీనపరచును॥ ని॥ యిందుకుసరియగు శుద్ధియేదిన్ని అగుపడలేదు॥ ❋

(ముత్యపుసున్నము.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మధ్యమరుచియగును॥ సో॥ పురాతన అతిసారములు శీతలములనున్ను కుప్పకుప్పగాబడుక్రిములకున్ను గుల్మరోగములకున్ను వాయువచాతకలుగు అరోచకములుమానును అత్యుష్ణముచాతకలుగు శీతలజ్వరములు దగ్గుకొంతక్షయములు దగ్గులనున్ను మాన్పును మేహములనున్నుమాన్పును తాంబూలమునందువుపయోగించగా దంతరోగములు అజీర్ణములుమానును॥ ❋

(తాంబూలమందుకాచులవంగంశొంటిచేర్చిభుజించుగుణం.)

స్వ॥ గ్రాహ్యము చలవయగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సో॥ తాంబూలముతో కాచుచేర్చిభుజించడమువల్ల కదలి వదలినదంతము లదృఢపరచును అందుండు పురుగులుచచ్చును శొంటిలవంగంచేర్చి తాంబూలముచేయువారికి సంతోషముకలుగజేయును దంతములయందువ్యాపించియుండు దుర్నీరులపోగొట్టును కొంతవ్యాధులహరించును॥

(తాంబూలమువుపయోగించువిధము.)

ప్రథమమందువక్కమాత్రము నములువారికి బంధుసంగమంవిడచిపోవును గాన ప్రథమమందుతమలపాకు ముందునోటవుంచి వెనుకవక్కవుంచినములువారికి అతిశ్రేయస్సుకలుగును తమలపాకునందు వాడియుండుటకూడదు మంచి ఆకునందు తుదముదలు నడిమియీనె ప్రక్కనరములను నివర్తించాయవలెను అట్లుచాయక తాంబూలముధరించువారికి లక్ష్మీనివాసముతొలుగును॥ ❋

(తాంబూలమునునమలిమ్రింగుసారగుణము.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను రుచిగానుండును॥ సో॥ ప్రథమరసముమ్రింగగా విషముతోసమానమగును రెండ



వరసముమ్రింగగా అతిపిత్తమునుశమనపరచును మూడవరసముమ్రింగగా అమృతతుల్యగుణమునుకలగజేయును నాలుగవరసముమ్రింగగా శరీరమందునానిఇంద్రియపుష్టికలగజేయును అయిదవది ఆరవదిమ్రింగగా పిత్తముతోమందరోగము పాండురోగమున్నుకలగజేయును॥

(తాంబూలరసగుణము..)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరక్తముకలుగును రుచిగానుండును॥ సో॥ వాయువు మందము పీనసరోగము శ్వాసకాశం అరుచి రక్తదోషం కాంతి బుద్ధిసూచన ఆహ్లాదము సువాసన యివియన్నియుకలుగును॥

## మధురవర్గములు.

(చెరుకు.)

స్వ॥ కాకయు చలవయగును॥ ప్ర॥ చెరుకురుచియగును॥ సో॥ మంచిరక్తముకలుగుచు శరీరపుష్టియగును రక్తమును శుద్ధపరుచును బద్ధములవీడజేయును నీరుదిగును నీరుదారనుశుద్ధపరుచును దగ్గు రొమ్ముయండడం వీట్లనుపోగొట్టును ధాతుపుష్టియగును కడుపులోనుండు చిక్కులపోగొట్టును దీనిరసమును వకబుడ్డియందుగాని జాడియందుగానిపోశియండలోవుంచుతూరాగా అనగా యేడుదినములు అయినతర్వాతత్రాగగావిశేషమైకముకలుగును అర్ధభాగముసుండెవరకు యెండలోనుంచి అటుపిమ్మట వుష్ణబేదులు ఆకలిమందించినవారికి వకరూపాయయెత్తు యివ్వగా పైగుణముల అతిత్వరలోపోగొట్టును॥ వ్యా॥ గాలికలుగును కడుపుబ్బును ఆకలగును వాతియగును॥ ని॥ చెరుకురసమునుతీశి వెచ్చచేశి త్రాగవలెను॥

(కలకణ్డ.)

యిదిచెరుకురసమును పలువిధములుగా పక్వపరచుటవల్ల పలువిధములుగా వుపయోగబడుచున్నది దీన్నియంతశుద్ధిచాయబడుచున్నదో అంతయు కాకను శాంతముజేయుచున్నది॥ ❋

స్వ॥ కాకయు చలవయగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సో॥ శుద్ధరక్తమునుకలుగజేయును మలమునువదలించును శ్వాసమువచ్చునుఅవ

యీవములకున్ను గుండెకాయకు ఆత్మకున్నుబలముకలుగ జేయును నరము లగట్టిపరచును వేనీళ్ళయందుగాని లేకబాదాంపప్పు తైలమందుగ్రాగగా గొంతుకమ్మటమాన్పును గుల్మనొప్పిని శాంతపరుచును గాలినిపోగొట్టును ఆముదమందుకలిపిత్రాగగా ప్రసవించినవారియొక్క రక్తబద్ధకములచక్క గాఖండించును బద్ధకములవీడదీయును నీరుకట్టునుశాంతపరుచును జలమందుకలిపిత్రాగగా గొంతుపొగ గొంతుకమ్మడం గొమ్మునయండడం అతి భోగముచాతకలుగువణుకు హృదయముతడబడడం యివియల్లయుమా నును దీన్నిపొడిజేశికండ్లయందుంచ అందుండుమైలలకోయును కండపెరిగియుండుటయునుకోయును కండ్లకుప్రకాశముకలుగును దీనిపొగచాత జలుపు జలదోషంతీరును॥ వ్యా॥ దగ్గు రక్తబేది కడుపుబాధయివి అతిశయించును॥ ని॥ ఆవుపాలు బాదాంపప్పు దాళిమ్మపండు చింతపండు యింకా దీనికి వుపమగువస్తువులు॥

(నాటుచక్కెర.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ శుద్ధరక్తమునుకలుగజేయును గాలినిఖండించును మలమునువదులుజేయును వ్యా॥ కాకదేహమునకువొప్పదు॥ ని॥ నిమ్మపండ్లరసం॥ *

(తెల్లచక్కెర.)

స్వా॥ కాకయు చలవయగును॥ ప్ర॥ తక్కువరుచియగును ॥ సా॥ శుద్ధరక్తముకలుగును కడుపు నీరుదార గుండెకాయ వీట్లకువొప్పదగినది గావుండును॥ వ్యా॥ దాహముకలుగును పిత్తము అతిక్రమించును॥ ని॥ పులుపుదాళిమ్మపండ్లరసం॥

(తేనె.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ తక్కువరుచియగును॥ సా॥ శుద్ధరక్తమునుకలుగజేయును శరీరమందుండు మలినములపోగొట్టును నరములకుబలముకలుగును దేహమునుశుద్ధపరచును ఆత్మపుష్టములనున్నుశక్తినిన్ని అతికపరచును విషములఖండించును అవుషధములకు వుపయోగమగును మెదడు రొమ్మునరుగుడబ్బ మట్టిగుండె పొట్టగుండెకాయ వీట్లయందుకలుగుమలినముల చక్కగాఖండించును వాపు కానూల మూత్రద్వార



మునందురాళ్లుబంధించడం నీరుబద్ధకం పక్కశూలల వీట్లకువుపయోగమగును దీపనముకలుగును ధాతువృద్ధియగును దీన్నిశుద్ధజలమునందుకలిపిత్రాగగానీరు అతికముగాదిగును నీరుదారను అనుసరించిన కురుపులమాన్పును కడుపువేదనలపోగొట్టును తాపమునణగజేయును దీన్నితాగివాంతిచాయగా అపినివిషమునుపోగొట్టును నల్లజీలకరలోకలిపిత్రాగగా కీలువాయువులుపోవును ధాతువృద్ధి అతికమగును జీలకరకషాయమందుకలిపిత్రాగగాపిచ్చికుక్కకరచిన విషమునుపోగొట్టును వుల్లిగడ్డలరసమందుకలిపికండ్లయందుంచ కండ్లమబ్బుమాని నీరుదిగడమునుమాన్పును తెల్లగుగ్గిలమురాతివుప్పుచేర్చిచెవియందుంచగాచెవినొప్పి చీముకారడం మానును నవాచారముకలిపి తామరలమీదుపూయగా తామరలుమరిగిపోవును కాడివుప్పుచేర్చిగడ్డలమీదుపూయగా గడ్డలుపగులును దిగువకడుపులోపూయగా ప్రసవించిన స్త్రీలకుగర్భనొప్పులుతీరును యీగుణములంతాక్రొత్తతేనెకుయీగుణములుకలుగును పాతతేనెఅయ్యేనేనికాక అతిశయమగును కాచినరుగుతీశిచేర్చవలెను॥ వ్యా॥ కాకదేహమునకుపిత్తము అతిశయమగును తలనొప్పియగును మూలమునులేపును॥ ని॥ కాడి బాదాంబంకర॥

## కల్లువిషయములు.

యిది రెండువిధములగును మాత్రికులయందుదించునవి కల్లనిన్ని ఆనేకవస్తువులయందు మధురములచేర్చిపులవబెట్టి పదునుజేయునటువంటిది సారాయి అనిన్ని చెప్పబడును వాట్లస్వభావగుణములు మైకం లాగిరికలిగి రక్తమునుశోషింపజేయుటయు మెదడునుకరగజేయుటయు పంచభూతములవికల్పపరుచునటువంటిగుణములేకలుగజేయును॥

(టెంకాయకల్లు.)

స్వా॥ కాకయుచలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను అతిరుచియగును॥ సా॥ దేహపుష్టిజేశి కాకనుపోగొట్టును నీరునునుసరించిన రోగములనుచక్కగాఖండించును రక్తవృద్ధిజేయును వుదయమునకుమునుపే క్రొ

త్తగాచెట్టుయందుదించి అప్పుడేత్రాగవలెను॥ వ్యా॥ మందమగును ఆకలి నిపోగొట్టును॥ ని॥ జిలకర మేలంకలు కలకండ॥ *

(తాటికల్లు.)

స్వా॥ శాంతమగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను అతిరుచియగును॥ సౌ॥ పిత్తం వెట్ట వేడిమి మేహకాక వీట్లనుపోగొట్టును ధాతువృద్ధి అతికముగాకలుగును ప్రమేహం తెలుపు వీట్లనుపోగొట్టును సారి గజ్జి తీట వీట్లను పోగొట్టి శరీరముచల్లనగును॥ వ్యా॥ లేదు॥ని॥ లేదు॥ *

(ఈతకల్లుగుణం.)

స్వా॥ చలవయగును॥ ప్ర॥ రుచిగానుండును॥ సౌ॥ శరీరమందుస దాజ్వరమువలెనుండు కాకలపోగొట్టి శరీరముచల్లనగును చీముమేహము కిరిచరమనురోగము అరుచినిన్ని మాన్పును॥ వ్యా॥ పిత్తముచేసును నులిపురుగులుచేరును తిమురుకలిగి బుద్ధిచపలమగును లాగిరితక్షణంకలుగును॥ ని॥వకతూరి మూత్రముదిగనేనిశాంతమగును॥ *

(అత్తికల్లుగుణం.)

స్వా॥ మేహశాంతియగును॥ ప్ర॥ చప్పిడిగానుండును॥ సౌ॥ వకవిధగజమేహమునుపోగొట్టి పిత్తకాకయుఅతిదాహము తీరును యిది మేడిచెట్టువేరునందుదించునది దీన్నిప్రతిదినమును కలకణ్డ తెల్లచకెఱరయుచేర్చి వుదయమందుమాత్రము ౪౫ దినములుపుచ్చుకోగా పైవ్యాధులనన్నిటినిన్నిపోగొట్టును॥వ్యా॥నిషాగావుండును॥ని॥మృష్టాన్నభోజనముచాయవలెను॥

(పండ్లసారాయి.)

స్వా॥ కాకయుచలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను శుద్ధరుచియగును॥ సౌ॥ శరీరపుష్టియు ఆకలికలిగి పొట్టకుబలముకలుగును బంధములవదలించును తేనెచేర్చిత్రాగనీరుచకఱగాడిగును గాలినిఖండించి ధాతుపుష్టికలగజేయును రొమ్మునందు నురుగుదబ్బయందుకలుగు కపములఖండించును నీరుదారనుశుద్ధపరచును మెదడుకుబలముకలుగును॥ వ్యా॥ సత్తులనుగట్టిపరచును వాపుకలుగును॥ ని॥తీపుదాళిమ్మపండురసం॥ *



(తేనెకలిపిజేయుసారాయి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధమగురక్తము తకుఱవరుచియగును॥ సౌ॥ నీరుగ్రహించి కపమునుఖండించును చలవనుఅనుసరించిన జలదోషములపోగొట్టును చలవదేహమునకు అతికవుపయోగమగును మలమును శుద్ధముగదించును కుంకుమపువ్వు లవంగం జాపత్రిచేర్చికాచవలెను॥ వ్యా॥ బద్ధకములవృద్ధిజేయును॥ ని॥ తీపుదాళిమ్మపడ్లరసం॥

(ఖర్బూజరపండుసారాయి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమును అతిరుచియగును॥ సౌ॥ ధాతుపుష్టిజేశి అతిదీపనముకలుగును మలముసళ్ళివార్ధకులకు యింద్రియనష్టముగలవారికి అతికవుపయోగమగును॥ వ్యా॥ మష్టులఅనుసరించినరోగముల అతిక్రమింపజేయును॥ని॥ తీపుదాళిమ్మపడ్లరసం॥

(చెరుకుపాలుసారాయి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను తకుఱవరుచియగును॥ సౌ॥ ధాతువు అతికమగును గుండెకాయకు నీరుదారకుబలముకలుగజేయును నీరుబద్ధకం నీరుచురుకు వీట్లనుసుఖపరుచును॥ వ్యా॥ పిత్తాదిక్యమగును॥ని॥కాడి నిమ్మపండ్లరసం॥ *

(సకలధాన్యాదినుసులచాతచేయుసారాయి.)

స్వా॥ కాకయు చలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సౌ॥ అతికకైపుకలిగి ఆకలికలగజేయును మలబద్ధకముజేశి అందముకలుగును॥ వ్యా॥ ధాతువతగ్గును కడుపుబ్బి శరీరముశుషిఱంచును॥ ని॥ తేనె శుద్ధజలం॥ *

(సకలపండ్లదినుసులచాతచేయుసారాయి.)

స్వా॥ కాకయు సత్తగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సౌ॥ యిదిధాన్యాదినుసులయందు చేయుసారాయకుసమముగా వుండినప్పటికిన్ని దానికన్నను యిదికొంతమేలైనది మంచిది మైకము అతికముగా వుండును॥ వ్యా॥ కడుపువుబ్బును కడుపునందుమూతబుట్టించును॥ ని॥ తేనె జిలకర అల్లం ఆవాలు పిప్పళ్ళు॥ *

## (వస్త్రగుణములు.)

### (పట్టువస్త్రం.)

స్వా॥ కాకయు చలవయగును॥ ప్ర॥ లేదు॥ సౌ॥ చర్మమును మృదువుపరచి శరీరమును పుష్టి జేయును పేను యీళ్లుముదలగునవి దేహమందు కలుగదు దేహముమీదుండు మురికిని పోగొట్టును॥ వ్యా॥ కాకకలుగును॥ ని॥ పత్తిచాత కలుగు వస్త్రమును చేర్చి వుపయోగము చాయవలెను॥

### (నారమడి.)

స్వా॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ లేదు॥ సౌ॥ దేహమందుండు వుష్ణముల పోగొట్టును దేహమును చల్లపరచును శరీరఛాయను తేటపరచును॥ వ్యా॥ రక్తమును తగ్గించును॥ ని॥ పట్టు చేర్చి వాడవలెను॥ *

### పత్తివస్త్రము.

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ లేదు॥ సౌ॥ శరీర వుష్ణములకాపాడును చలవ శైత్యముల పోగొట్టును మనస్సునకు సంతోషమును కలుగజేయును॥ వ్యా॥ లేదు॥ *

### (వెంట్రుకల వస్త్రము.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ లేదు॥ సౌ॥ వుష్ణమును కలుగజేసి చలిని పోగొట్టును నీరును గ్రహించి వాయువుల హాతము జేయును శీతలముల ఖండించును॥ వ్యా॥ రక్తమును పేర జేయును॥ ని॥ పత్తి చేర్చి వుపయోగపరచవలెను॥

### (సరిగెవస్త్రము.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ లేదు॥ సౌ॥ శరీరము పూరించును అందము కలుగును బలము కలుగును మిగుల సంతోషము కలుగును॥ వ్యా॥ లేదు॥

### (ఎఱ్ఱవస్త్రము.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ లేదు॥ సౌ॥ లేదు॥ వ్యా॥ పిత్తము వుష్ణము తరుణజ్వరము వాతి అరుచి కఫం మందం యివియన్నియు కలుగును రోగులకు యిట్టి వస్త్రమును వుపయోగించుట మానవలయును॥



### (పసుపువస్త్రము.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ లేదు॥ సౌ॥ నిరోకష్టముగా దిగును కాశరోగము విషజ్వరము విడవనిదురద తీట వీటినన్నిటిని పోగొట్టును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥

### (నల్లవస్త్రము.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ లేదు॥ సౌ॥ కాశము కాక విషములు మందాగ్నిపిత్తం వీట్లను పోగొట్టును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥

### (మురికివస్త్రము.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మురికివాసనవచ్చును॥ సౌ॥ లేదు॥ వ్యా॥ రోగమే కలుగును కాంతిచెడును బుద్ధిచెడును దుఃఖము కలుగును పరులు మాట్లాడుటకు అసూయపడుదురు॥ వ్యా॥ దురదబుట్టును॥ ని॥ చలవచాయవలెను॥ *

### (తలగుడ్డ చొక్కాయి నడికట్టు గుణం.)

స్వా॥ కాకయు చలవయు సమమగును॥ ప్ర॥ లేదు॥ సౌ॥ వాయువను పిత్తమును ప్రథమము పోగొట్టును తలగుడ్డచాత కాంతి పుష్టి కలుగును చొక్కాయిచాత పిత్తమును కాకయును కలుగును నడికట్టుచాత వీర్యవృద్ధిన్ని కలుగును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥ *

### (శాల్వగుణం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ లేదు॥ సౌ॥ జలదోషమును పోగొట్టును॥ శిరోభారం శిరస్సు బాధపోవును చలివిడవని శైత్యముల పోగొట్టును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥ *

## అవుషధవిషయములు,

### (అగరుచక్క.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమును తకుక్కువరుచియగును॥ సౌ॥ దీనియొక్క సుగంధపరిమళము యీశరీరమందు ప్రధాన అవయవాదులకున్ను పొట్ట పేగులు నరములు పంచభూతములకు వీట్లకన్నిటికిన్ని బలము కలుగజేయును సంతోషము కలిగి బద్ధకముల వదలించును

వాయువులఖండించి చలవచాత లేకయితరగుణములచేతనైన మూత్రతిత్తిబలహీనమై నీరు అతిశయించుదానికి అతికవుపయోగమగును గర్భము ను ఆదరించును దగ్గు స్వాసం వాపు మూర్ఛ వాకరి ధాతునష్టం యీ గుణములకు అతికవుపయోగమగును దీని అత్తరును తెల్లచక్కెరలో వక చుక్కవిడచిభుజించుతూరాగా మేహవ్యాధులహరించి ధాతువునువృద్ధి జేయును॥ వ్యా॥ కాక దేహమునకువుపయోగపడదు ॥ ని ॥ శిక్కంజబీను కర్పూరం యిందుమూడుజాతులుగలదు వకటికొకటిబలమగును॥

(అకర్కలకర్ర)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమున్ను ॥ తకురువరుచియగును॥ సా॥ వాయువులఖండించును బద్ధకములవదలించును పుష్టి కలగజేయును రొమ్మునొప్పి దగ్గు నత్తి పాశ్వవాయువ వణుకు విదలించుట కీలువాయువు వాపు పల్లునొప్పి తిమురు వెక్కిళ్లు యీటినన్నిటినిపోగొట్టును నీరుబద్ధకం రక్తచిక్కులు యివిమానును యింపునవాచారము చేర్చినూరి నోటపూసుకొని అగ్నినినోటిచాతమెత్తగాకాలదు పురుగులుగలపంటియందుపూయగా పురుగులుచచ్చును దీనితైలముదించి శరీరమునరుద్దగా ప్రజ్ఞలేనిచోట ప్రజ్ఞకలగజేయును ప్రజాపతియందులేపనముజేశి శ్రీలనుపొందగా యిచ్చవిశేషముగాకలుగును వుప్పకాడిచేర్చి చిరునాలుకయందుపూయగా చిరునాలుకబలహీనమునుపోగొట్టి దంతములుకదలడమునుగట్టిపరచును నాలుకదప్పమునుపోగొట్టును దీన్నిపొడిజేశి సున్నముచేర్చివాసనచూపగా మూర్ఛగావుండు వారికి తెలివికలుగును దంతములు కిట్టుటయునుపోగొట్టును హిందూవైద్యులుగండౌషధము చేర్చుభాగమందు యిదిప్రధానమైనసరుకు యీఅకర్కలకర్రకు జ్వరం దాహం దోషం వాయువ యివియన్నియుమానును నోటవుంచుకోగా జలముకలుగును॥ వ్యా॥ నురుగుదబ్బకుకారాదు అత్యుష్ణకారి॥ ని॥ ద్రాక్షు బాదాంబంక॥ బ॥ పిప్పళ్ళు॥



(అసరూన్.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తమును అశుద్ధరుచియగును॥ సా॥ వాయువులఖండించి నీరుఅతికముగదిగును పొట్టగుండెకాయ మట్టిగుండెకాయ వీట్లయందుండు మైలలపోగొట్టును దీనితో తేనె నీళ్ళుకలిపి తేనెచేర్చి పాకముగాకాచిత్రాగగా వాయువసంబంధమగు కల్మషముల బేదిమూలముగా వెలుపలికివెళ్ళదీసును నీరుబద్ధకం రాళ్ళబద్ధకం రక్తబద్ధకం నరములుగుంజడం కీలువాయువులు వాపుకామాల వీట్లకు వుపయోగమగును దీనిపొగబెట్టగా తేళ్ళుపారిపోవును దీన్నిఆవుపాలులో లేకకోడిగ్రుడ్డుతెల్లజనచాతనైనా నూరిదిగువకడుపునందైనను లింగము మొదలగుస్థానములందైనను పూయగా ధాతువృద్ధి అతికముగాకలుగజేయును బడలికరాదు॥ వ్యా॥ నురుగుదబ్బకువిరోధమగును ॥ని ॥ ద్రాక్షపండు॥ బ॥ శొంటి లేకవజ॥

(అషక్.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ శుద్ధరక్తమును తకురువరుచియగును ॥ సా ॥ బేదియగును శరీరమందుండు మురికినంతయుపోగొట్టి వాయువగాలినిపోగొట్టును నీరుద్వారమునందురాళ్ళడ్డగించుటను నివర్తిజేయును పిండమునుబైటికివెళ్ళదీసును కడుపునందుండుపురుగులచంపి పుండ్లనాచుకును మేహపొడలపోగొట్టును కండ్లనొప్పినిపోగొట్టును॥ వ్యా॥ పొట్టకు కుండెకాయకు పనికిరాదు॥నీ॥అనిసూన్॥బ॥శొంటి బింజు॥ ✽

(అతిమధురం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మధ్యమరక్తమున్ను తకురువరుచియగును ॥ సా॥ గాలినిఖండించును సత్తులమొక్కమలినముల మలరూపముగా వెళ్ళదీయును దాహమునణచి నీరుదిగును రక్తబద్ధకముల వీడదీశి లో అవయవములయందుండు మలినములపోగొట్టును నరములకుబలముకలుగజేశి పలదినుసులదగ్గులపోగొట్టును రొమ్ము గుండెకాయ పొట్టకు గొంతుకు కుతిక యివియెండిపోవడంమాన్పును నరములననుసరించి

నన్నొప్పుల పురాతనమూలరోగముల నాశముజేయును యిందువకవరహాయెత్తు చక్కెరవకవరహాయెత్తు సోపు అరవరహాయెత్తు చిత్రమూలచూర్ణమునుచేర్చి చిత్రినెలమొదలు ఆడినెల అంత్యమువరకుభుజించి అభ్యాసముచేశివచ్చువారికి యెట్టివ్యాధిన్నిచేరదు శరీరప్రకాశముకలుగును తీరనితలనొప్పి వొంటితలనొప్పి జ్వరం యివిమానును దీన్నిచనుపాలులోచాది కండ్లయందువేయ ప్రకాశముకలుగును దీన్నిఆకునునూరి శరీరమందుపూయగా శరీరదుర్వాసన చంకకంపుపొడలు సారి గజ్జి వీట్లను పోగొట్టును దీనిపాలుకున్ను యిదేగుణమగును అతిమధురమును బేది నీరుచురుకు వీట్లకుప్రయోగపరచుచున్నారు మూసాంబ్రము నేలతంగేడు మొదలగుచేదుగల వస్తువులతోచేర్చుకోగా వాట్లకు వాసనయును రుచియున్నుకలుగును దీన్నినోటవుంచుకొని సారముమ్రింగగా గొంతుకరకరమనుటమానును॥ వ్యా॥ గుండెకాయకు మట్టిగుండెకాయకు వుపయోగపడదు॥ ని॥ చీమిడికాయలు రోజాపుష్పము॥ బ॥ శొంటి తిరుపుస్॥

(అబ్సందీక్.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమును తకుహ్వరుచియగును॥ సా॥ ఆకలికలుగజేశి పొట్టకు గుండెకునురుగుదబ్బకు వీట్లకుబలమిచ్చును రక్తమందుకలిగియుండు చిక్కులవిమర్శించి నీరుహెచ్చును జ్వరములఖండించును దీన్నిజలమునందువుడకబెట్టి యిండ్లయందుచల్లగా విషజంతువులు మరణమగును॥ వ్యా॥ తలనొప్పికలుగును ॥ ని॥ అనిసూక్॥ బ॥ అసరూక్॥

(అపిని.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ దట్టమగురక్తమున్నుతకుహ్వరుచియగును ॥సా॥ లాగిరికలుగును నిద్రబట్టును వలులపోగొట్టును మందమగును దుర్గంధములపోగొట్టును బేదికట్టును దగ్గు స్వాసబద్ధకం తలనొప్పి పీనసము వీట్లకుప్రయోగమగును పుండ్లనాచున్ను అపినితోకుంకుమపువ్వు చేర్చి కోడిగ్రుడ్డుపసుపు జనతోనూరి నేత్రములందుంచ నేత్రములయెరుపుమానును చనుపాలులోచాది గుడ్డకుచరిమివత్తిజేశి ఆసన



ద్వారమందుంచ రక్తబేది రక్తస్రావముతీరును బాదాంనూనెలోచాది చెవిలోనుంచ చెవినొప్పిమానును మైనతైలములోచాది శరీరమందుపూయగా సారి గజ్జి నవ్వ మానును అపినితోకూడా జాజికాయచేర్చినూరిభుజించుతూరాగా దాతుపుష్టి అతికమగుచు ప్రమాణము తెలియవలెను॥ వ్యా॥ బుద్ధిజాడ్యముకలుగును తూగిబడునట్లుజేయును రెండువరహాలయెత్తులోనికిభుజించ చంపును॥ ని॥ మిరియాలు లవంగపట్ట ॥బ॥ కురాసానివోమం॥యిది పోస్తకాయలోనుంచివచ్చుపాలు॥ ✽

(అబ్రిమూక్.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తకుహ్వరుచియగును॥ సా॥ మష్టననుసరించిన సకలరోగములను చకహ్గాఖండించును మేహవ్యాధులపోగొట్టును నల్లకుష్టు తెల్లకుష్టు పొడలు పెద్దరోగము దీనివలెనుండు వ్యాధులనుపోగొట్టును యిందువకపలమును యెనిమిదిపలాల ఆవుపాలులోరాత్రిపగులునానబెట్టి సిక్కంజబీను పదునెనిమిదివరహాలయెత్తుచేర్చి నిత్యముభుజించుతూరాగా మెదడును అనుసరించినరోగములను పొట్టకుసంబంధించినవృష్ణములను రాచపుండుపిచ్చి యీడ్పువీట్లను పోగొట్టును॥వ్యా॥ వుష్ణదేహముగలవారికిన్ని పిత్తదేహులకున్నువొప్పదు॥ ని॥ బనప్షా॥ కత్తిరా॥బ॥ రాజవర్ధనరాయి యిసరే అరుమని॥

(హాప్పిజలం.)

స్వా॥ కాకయుచలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తము అతిరుచియగును॥ సా॥ శరీరమువృద్ధియగును పుష్టికలుగును గుండెకాయకు కలీజాకు బలముకలుగును కుష్టువుగలవ్యాధులఖండించును మూత్రమంటలు గొంతుమంటలపోగొట్టును ధాతువృద్ధి అతికమగును॥ వ్యా॥ బద్ధకములకలగజేయును గొంతువాచును॥ ని॥ సికహ్ంజబీను॥ బ॥ హాలుబకరా॥ ✽

(అబ్రేశము.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా ॥ మూలం పవిత్రం వసుమరోగం రక్తచిమహ్లు రక్తబేది

దగ్గు కాకసంబంధమగుశీతలములు బేదివీట్లకువుపయోగమగును ॥ వ్యా॥ గుండెకాయకునురుగుదబ్బకున్ను పనికిరాదు॥ని॥ కత్తిరా కల్ బిన్॥

(అంబర్.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ప్ర॥శుద్ధరక్తము శుద్ధరుచియగును సా॥ దేహబలముఅతికపరచి ఆత్మశక్తిని అతికపరచును ఆకలికలుగును అతికశ్రీసంచారముచాతకలుగు అశక్తులనివ్వక కాపాడును సంతోషముకలుగజేశి అవుషధములకు బలముకలుగజేయును కపాలమునందుకపమును వృద్ధిపొందకజేయును పాశ్వవాయువు ప్రకటవాయువులు కీలువాయువులు మొదలగు సకలవాయువులపోగొట్టును బుద్ధివిశాలమై ఆత్మకాకలుగ గాట్టునుదీన్ని మావుల్ చేశి అసలుతోచేర్చిభుజించగా ధాతువనుబంధపరచి అతికభోగమును శ్రీపురుషులకు కలగజేయును యిందువకవడ్లగింజమెత్తును నీరుదారయందుదోపివుంచగా లేపనం అతిక్రమించి అతిపుష్టమును శ్రీపురుషులకు యిద్దరికిన్నియిప్పించును మూడుదినములవరకు నిత్యము అయిదుగురిగింజలమెత్తుభుజించుతూరాగా గుల్మముమొదలుగాగలపలువిధములగువుపద్రవములపోగొట్టును దీనిపొగచాతగాలితోచేరిన సకలదుర్గుణములనున్ను పోగొట్టును దీన్ని పరిమళించుచూరాగా పైజెప్పియుండు వ్యాధులపోగొట్టును కాకగుణముగలనూనెలోకలిపి నశ్యముచాయగా కపాలమును అనుసరించిన జన్నిశీతలం శైత్యముమొదలగు రోగములు సూర్యునిరశ్మితగిలినమంచువలెపరువులిడును॥ వ్యా ॥ కాకదేహమునకు పనికిరాదు॥ ని॥ చలవయగుఫలములు॥ బ॥ కస్తూరి కుంకుమపువ్వు అంబర్ తైలం. అంబర్ మంచియిసుక సమతూనికెగాచేర్చి ఘంటవేశితైలముదించుకొని వలశిన యీతైలమును అయిదు చుక్కలవంతునయివ్వగా వుష్ణించును వలులనుపోగొట్టును దీన్నియీదేశమందు హిందూవైద్యులు అనేక విధముల స్లాగించుచున్నారో అటువలెనే యింగ్లీషు వైద్యులున్ను ప్రకాశముగానెభాషించుచున్నారు దీనికి అవుషధగుణంకొంచముగావుండుటవల్లదీన్నియిప్పుడు బహుశాపుపయోగపరచడములేదు॥ *



(నన్నరాష్టకం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తకుకవరుచియగును॥ సా॥ గాలినిచక్కగాఖండించును పొట్టకు పేగులకు బలమిచ్చును ధాతువకలిగి ఆకలికలిగి, నీరునుపీల్చును కడుపునొప్పి వులితేపు శైత్యం నడుమునొప్పి నోటికంపు కంఠమాల ప్రకటనొప్పి వీట్లకువుపయోగమగును శీతలవ్యాధులపోగొట్టును యిందువకవరహామెత్తును ఆవుపాలలోనూరిపైపాలులోనెకలిపిత్రాగగా ధాతువృష్టి అతికమగును॥ వ్యా ॥ హృదయకమలమునకు రొమ్ముకు కారాదు॥ ని॥ చందనం వెదురుప్పు॥ బ॥ తోకమిరియాలు లవంగపట్ట॥

(లక్క.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమును అశుద్ధరుచియగును॥సా॥గడ్డలకరిగించి దేహమునుశుష్కింపజేయును వావు మహోదరం పకటశూల కామాల దగ్గు యింకాయిందుకుసమమగు రోగములకువుపయోగమగును యిందునిత్యం వకటాంకునుపొడిజేశికాడిలోకలిపి నలువదిదినములువుచ్చుకోగా కొండవలెనుండుశరీరముపుడకవలె అగును శరీరమును శుష్కింపజేయుటకు అవుషదం యింతకన్నను వేరులేదు ॥ పట్టుకోకలు కంబళి మొదలగువాటికి కెంపుచావలెయిచ్చుటకు యిదేవుపయోగపడును॥ వ్యా॥ మట్టిగుండెకాయికుపనికిరాదు॥ ని ॥ రుంమస్తకీ॥బ॥ శేవల్ చిన్ని అసరూక్ వెదురుప్పు॥ *

(తాళకం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము అశుద్ధరుచియగును ॥సా॥ తాళకం పసుపు మెరుపు తెలుపు పచ్చ నలుపు అని అయిదు విధములుగలదిగా వుండును యిందుపచ్చనలుపు తక్కినవి విశేషము కాదు పట్ట తగుళ్లు మెరుగుగావుండునవి శ్రేష్టమైనవి వెంట్రుకల పోగొట్టుటకు క్రిములచంపుటకున్ను అతికవుపయోగమగును దీన్నిపొడిజేశి రాళ్ళసున్నముతోకలిపి వెంట్రుకలువుండకూడదను చోట్లయందుపూశి వేడినీళ్ళచాతకడగగా వెంట్రుకలువూడిపోవును నూనెలోకలిపిమూలరోగపుండ్లమీదు

చరమగా మూలరోగవుండ్లుమాన్పును॥ వ్యా॥యీవస్తువువిషముతోసమా నమైనది లోనుండుఅవయవములవుడకబెట్టును అతిజాగ్రతగావాడవలెను॥ ॥ని॥పసువుకువెరువు వెరువుకు పసుపగను యిట్లుం వటికొకటికిపరివ ర్ధనమైనది॥

(ఆలుబకరాపండు.)

స్వ॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము క్వచిత్ రుచియ గును॥ సా॥ మలముజారును పిత్తనీరును బేదిరూపముగాదించి హృదయము ను అనుసరించినకాకయు పిత్తముచాతకలుగుదాహమును వుష్ణములఅను సరించినజ్వరములను తలయందుదురద సొరిగజ్జి వీట్లకువుపయోగపడును యిది వకభాగం నాల్గుభాగములునీళ్లువిడచి చాతుర్భాగముగాకాచిదిం చి కొంచ్చంతెల్లచక్కెరవేశి త్రాగగా అతిసుకుమారముగా యుపద్రవ ముల్యాకయు బేదియగును చక్కెరపాకములోపదును జేశి భుజించుతూ రాగా మలబద్ధకమువదలి స్వాధీనమగును యీపండ్లునల్లగా పైగకండ గాను లోగావిత్తుయుండును తీపుగానుండును దీనికిమలముతో శెగుణముక ద్దుగనుక నేలతంగ్గేడు రేలపండు మొదలగు అవుషధములతో చేచజాబడు ను నేలతంగ్గేడుకషాయముతో చేచగా వెగటునుశమనపరుచును దీనిపం డుగానేభుజించవచ్చును కషాయమున్నుచేశియివ్వవచ్చును॥ వ్యా॥ కపా లమునకున్ను పొట్టకున్ను పనికిరాదు॥ని॥ చీమిడికాయలు గుల్కందు చింత పండు॥

(ఆముదం.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ లేదు॥ సా॥ బేదియగును వాయువనుఖండించి నరములలోనుండు మైలనునివర్తిజేయును రక్తము లయందుండు చిక్కులవీడదీయునుకడుపులోయుష్ణముచాయక వేదనల్యా కయు బేదియగునట్లుంచేయుటకు యత్నించుసమయమందంతా దీన్నియి వ్వవచ్చును పేగులవ్రణం కడుప్రునులిబెట్టువేదన మూత్రావయవముజనన అవయవములు వీట్లవ్యాధులను మూలరోగములు మలద్వారబంధన రా ళ్ళనొప్పి ప్రసవించిన స్త్రీలయొక్కవ్యాధుల ఖండించుటకు బిడ్డలకు విరో చనమునకుచిట్టాముదనూనెయివ్వవచ్చును మంచిది హాయినియిచ్చిసంభ



వించుమలబద్ధకములకు నూనెయివ్వవచ్చును బిడ్డలకుచెవ్వనూనెయని చ నుపాలులోకలిపి పోయుటమనయింఢ్లవాడుక అయినాదినప్రతిదినములు వుదయాస్తమయములు వాడుకగారెండుపూటలు నూనెను అభ్యసించుట వాడుకగావున్నది యిట్టివాడుకచడ్డది యిందువల్ల అనేకదుగుణములు కలుగుచున్నది ఆవస్యకముగా యేయేకాలమందు కావలశివుంటున్నదో అప్పట్లోవుపయోగము చాయడమందు సౌక్యముకలుగజేయును చిట్టా ముదముతోకూడా బూడిదె అరటిపండు చైనాకలకడ్డ జిలకర వీట్లనుక లిపినానబెట్టి వుదయమందుకొంచం అనుష్టించుతూరాగా దేహమునకు చలవజేయును మలబద్ధకమువుండదు ఆముదగింజలను నూరుపిండిచేశి యివ్వగా మలమునుపోగొట్టును॥ వ్యా॥ దీపనమునణచును ॥ ని ॥ మస్తకీ॥ కత్తిరా॥ బ॥ ముళ్ళంగివిత్తులతైలం॥ ❋

(పేటిపుచ్చకాయ.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరు చియగును॥ సా॥ చలవవాయువను అనుసరించిన సకలవ్యాధులను బేది మూలముగా ఖండించును రక్తబద్ధకములవదలజేయును పిండములబడజే యును కీలువాయువులపోగొట్టును నడుమునొప్పులపోగొట్టును వీట్లకువి శేషవుపయోగమగును॥ వ్యా॥ మెదడుకు పొట్టకుపనికిరాదు కడుపుపీక బడును॥ ని॥ బాదాంపిసునూ లేక బంక॥ బ॥ ఆముదం జెముడు॥

(అల్లం.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ దప్పమగురక్తము అశుద్ధరు చియగును॥ సా॥ దీపనమగును వాయువునుఖండించి కడుపుసళ్ళును బద్ధక ములవదలించి పేగులు పొట్ట వీట్లయందుండు అశుద్ధముపోగొట్టును నీరు న్నుగ్రహింపజేయును దాహమునణచి పొట్టకు గుండెకాయకున్నుబలము కలుగజేయును అజీర్నబేదులపోగొట్టును గ్నాపకమును అతికపరచును శిరస్సునందుండుదుర్నీరులదిగువకుదించి గాలిచాతకలుగుచలవలను శైత్యా ములనున్నుపోగొట్టును విషపురుగులయొక్కవిషములపోగొట్టును దీనిరస

మునుకోడిగుడ్డు పసుపుజనలోకలిపికాచిత్రాగగా ధాతుపుష్టి అతిశయించును తెగడతోచేర్చిభుజించగా బేదియగును వాయువులచక్కగాఖండించి కీలువాయువులపోగొట్టును నోటియందు అణచియుంచ దాహమునణచును వార్ధీకులకు అతికవుపయోగపడును॥ వ్యా॥ గొంతుకుపనికిరాదు॥ ని॥ తేనె బాదాంనెయ్యి॥ బ॥ పిప్పళ్ళు॥ ❀

## (ఉస్తుకుతూస్.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ మెదడు హృదయము పేగులు ఆత్మ వీట్లకు అతికబలముకలుగజేయును పిత్తం మురికి వీట్లయొక్కపాచిముదలగువాటిని ఖండించును నీరుసంబంధమగు పాచిముదలగువాటినిపోగొట్టును మూలం మహొదరం కీలువాయువులు ముదలగునరముల సంబంధమగువ్యాధులహరించును॥ వ్యా॥ నురుగుదబ్బకుపనికిరాదు॥ ని॥ కత్రా॥ బ॥ అబ్దిమూక్॥ ❀

## (ఉప్పు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా ॥ వుప్పు అనేకదినుసులుగా వుత్పత్తియగును వాట్లయొక్క గుణములు గురుతులు వేరువేరుగావిభజించుటచాత వాట్లయొక్కవివరమునుబట్టి వాట్లయొక్కప్రధానగుణముల యిచ్చుటచప్పబడును అవియెవియనగా గాలినిన్ని రసములనున్నుఖండించుట ఆకలి అతికముగజేయుట పొట్ట పేగులు యిందులయందుండు మురికినిబయలుపరచడమున్ను ఆహారమునకు సహాయమున్నువుప్పులను అతికముగా శుద్ధపరచడమువల్ల శుద్ధమగుచు వుప్పులను అతికముగా పుటమువుంచడమువల్ల అతికకారము కలిగి అతివుపయోగపడును దేహమందుగల అశుద్ధములను బాగాఖండించును శరీరశుద్ధియగును పెద్దవ్యాధిముదలగు మేహరోగముల అన్నిటినిన్నితీర్చును వుప్పు చిక్కంజబీను లేక శుద్ధజలమందుకలిపిత్రాగగా సకలబద్ధకములను వీడజేయును తేనె లేక చిక్కంజబీనులో కలిపిత్రాగ అపి



నియొక్కవిషమును పురుగులుమొదలగు విషములను మహొదరమున్ను మురికి రసమునుబట్టినరోగములను ఖండించును దీన్నిత్రాగగా పొట్టశుద్ధియగును బేదులగుకషాయములందు చేర్చిత్రాగ అతికసత్తులను పోగొట్టును దేహముశుద్ధియగును రక్తబద్ధకములను వాయువులను తెంచును దీన్నిపుక్కిళించ యిగుళ్లుగట్టిపడును రక్తమువచ్చుటనిలుపును పండ్లనొప్పితీరును కాడి సబ్బు చేర్చిపూయగా గడ్డలుపగులును వాపుతీసును అవిశివిత్తులతోటినూరిపూయగా తేలువిషమునుపోగొట్టునుకాడి తేనెయిందులతోటిచేర్చిపూయగా ఫలదినుసులగు పండ్లవిషములుతీరును అడవిపుదీనా ఆకురసముతోనూరి త్రాగగా మంచిపాముివిషమువిరుగును జెయితూక్ నూనెలోకలిపిపూయగా కాలినవుండ్లు కుష్టుముదలగుసకలవ్రణములు యెండిపోవును నల్లవుమ్మత్తరసముచాతనూరి పూయగా వాయువులపోగొట్టును రాతివుప్పును శుద్ధిచేశి ఆవునెయ్యిలో మూడుజాములునూరి మూసయందుంచికరిగి కంబిగాపోశివుంచుకొని చనుపాలు నిమ్మపండ్లరసం వీట్లయందుచాది కండ్లయందుంచగా సకలనేత్రరోగములుతీరును దాన్నిపొడిజేశి పండ్లుతుద్దగా పండ్లపురుగులు నివర్తియగును నొప్పియున్నుతీరును యింకాయీవుప్పుగుణములు అనేకముగలదు వాట్లనువివరించిచెప్పెదు శాస్త్రములచూడవచ్చును వుప్పులు అనేకవిధములుగావుండినా సహజముగా భూమిలోవుద్భవించు వుప్పువకజాతిగానుండుమన్నుబూడిదె నీళ్ళు ముదలగువాటిలో చేయుటచాత కాచుటచాత వుప్పున్ను వకజాతిగాను మధ్యస్తముగా విభాగింపబడియున్నది వాటియందు భూమియందువుత్పత్తియగు వుప్పులయందు హెచ్చైనది యిందుప్పు యిదినరములయందు యెక్కిన మైలలను అతిసీగ్రముగా మిక్కిలివేగముగావిభాగించి బేదిమూలముగా బయలుపరచును చేయుటచాత కాచెడువుప్పులయందు శ్రేష్టమైనది ద్రాక్షువుప్పు యిదికడుపులోని పేగులయందువుండబడ్డ వాతపిత్త మైలలను మిక్కిలిశాంతముగా విభజించి బేదిరూపముగా బయలుపరచుటయేగాక ఆకలికలగజేశి శరీరబలమును అ

తికమగునట్లుచేశి ఆరోగ్యమునుకలగజేయును॥ వ్యా॥ రక్తమునుయెండబెట్టును మెదడుకుపనికిరాదు కండ్లచూపు తగ్గును కండ్లయందుపొగకల్గును॥ ని॥ నెయ్యి పాలు మొదలగు సత్తుగలవస్తువులున్ను అగును॥ బ॥ వకతరహావుప్పుకు మరివకతరహావుప్పగును॥ ❋

(ఊమెత్తవిత్తులు.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధమగురక్తము అశుద్ధమగురుచియగును॥ సా॥ రక్తవృద్ధిని తగ్గించును సన్నిపాతములచాతకలుగు బేదములగుమాటలనున్ను యీడ్పులున్ను నొప్పులనున్ను నివర్తిజేయును కాకచాతకలుగుగడ్డలనుకరగగొట్టును దీన్నిఆవునెయ్యిలోనూరి మూలమొలకలదిగువపూయగా పైమొలకలు తెగిపడును గుదమునొప్పి తీసును దీన్ని కాడిలోనైనా తేనెలోనైనానూరివుడకబెట్టి గడ్డలమీదపూయగా గడ్డలుకరుగును వాపులుతీసును శరీరమందునొప్పిన్ని పోట్లున్ను నిలువును రోమములురాలుటమానును యిదివేదనలనణచి నిద్రకలగజేయును నమలడం నొప్పి కీలువాయువులకు లోనికిన్నియిచ్చి బైటనున్నుపట్టువేయగా మానును స్వాసకాశరోగములకు యీవుమ్మెత్తఆకును పొగాకుతోచేర్చి చుట్టవలెచుట్టి పొగపట్టగా తక్షణంగుణముగలుగును నకపూటకు అయిదుగురిగింజలుమొదలుపదునైదుగురిగింజలయెత్తువరకు చుట్టకువుపయోగించవచ్చును ఆకునువేనీళ్ళలోవేశి ఆనీరినిలోనికితీస్కొడము చాత వుబ్బసము నణచును వుమ్మెత్తవుల్ల అతివిషం నేత్రద్వారమునుగొప్పజేయునువొకొక్కపూటకు నిండాకొంచముగా వుపయోగించవలశినది లేనంతట దుర్గుణముచేసును వయసుచెల్లినవారికి యిదియివ్వకూడదు ఆకులనువాడ్చి గడ్డలకువేయడము వాడుక॥ వ్యా॥ మైకమున్నుపిచ్చిపిచ్చిమాటలున్నుకలుగును॥ ని॥ మిరియాలు సోపు తేనె॥ బ॥ జెకేలూచా దీనిసమూలమునకు యిదేగుణం॥

(ముష్టివిత్తులు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా॥ తోకకలిగియుండుజంతువులవిషముల త్వరలోహరించును



శైత్యములఖండించి నడుమునొప్పి ప్రకోపవాయువ చలవచాతకలుగునరములయీడ్పు యివితీరును॥ వ్యా॥ బుద్ధిచెడును భోధకలుగును దీనివకవరహాయెత్తుకుపైన భుజించగావిషమించును తూనికె అతికమాయనేని యీడ్పుకనిపించును దీన్నిస్థంబనరోగములకుయివ్వగా రుచినితిన్నగావచ్చునటులజేయును చలనములేనిమాంసములకు బలముకలుగజేయును యీమందునుభుజించుతూవున్నపుడు చేతులుకాళ్ళయందు యీడ్పుకనిపించితే ఆమందుదేహమందు అతికమైనదనిదలంచవలశినది తిమురువ్యాధులకు దీన్నినొప్పికలిగినచోట వుపయోగించవచ్చును మందాగ్నిరోగమునకు బలమునిచ్చును వీర్యవృద్ధికిన్నివుపయోగమౌచున్నది ఈబీజమునకువుండుగుణమే పట్టకున్నుకలిగివుండును వకటి వకటిన్నరగురిగింజయెత్తువరకు బీజముయొక్కచూర్ణమునుయివ్వగా దేహమునకుబలముకలుగును దీపనము అతికముగా కలగజేయును మాత్రమునువృద్ధిజేయును ముష్టివిత్తులచూర్ణమందు పదునైదుగురిగింజలయెత్తుభుజించి ప్రాణమువదలినది కద్దు వాడుకచేశితే అతికముగాతిని నిర్వహించవచ్చును బియ్యపుగింజమొదలు ఆరంభించి కొంచముకొంచముగా అతికపరచి వకవిత్తుప్రమాణముభుజించి వాడుకజేశి నశక్తికొందరికికద్దు దీన్నితినినతక్షణం భుజించినాను లేక భోజనముచేశినతోడనే దీన్నితిన్నాను ఛర్దగుణముచాయదు దీన్నిమరచిరేని వకవేళ యీడ్పుకనిపించును॥ ని॥ చకెరె పన్నీరు॥ బ॥ విత్తంకుపట్టయును పట్టకువిత్తం॥

(జిల్లేడుపాలు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా॥ దీనిపాలు దూదిలోతడిపి పండ్లమీదువుంచగా పండ్లనొప్పి తీరును మూలమొలకలమీదు వేయగా మొలకలపోగొట్టును నూనెయందుచేర్చి కాచిపూయగా శరీరమందువుండు తామరలపోగొట్టును దీనిపాలులో రాతివుప్పునునూరి పుటముంచగాకట్టును॥ వ్యా॥ దీనిపాలును దేహమందుపూయగా పైతోలునువుడకబెట్టును బేదియగును యిందురెండుజాతులుగలవు యిదిపుష్పములచేత కనబెట్టగా తెలుసును యీచెట్టు

వేరుపట్టపాలును హిందూవైద్యులు బహుదినములుగా వుపయోగపరచుచున్నారు యీపాలు విషకాటులకు వాపులకున్ను వుపయోగించబడును వాతి బేది చమట యీగుణములుకలిగించు గుణము దీనికీకద్దు వేరుపట్ట చూర్ణమును అరమొదలు వకద్రాంవరకు యివ్వగా వాతియగును రెండుముడలు అయిదు గ్రెయిన్లవరకు అరగంటకు వకతూరి యివ్వగా పోర్లింతలతో చమటకలుగును కుష్టురోగము ఆరంబను ముదలు దీనియివ్వగా నిండా సౌఖ్యమును కలగజేయును యీచూర్ణమును ప్లాస్త్రిజేసి వ్రణములకు వుపయోగించుటకద్దు దీనిఆకున్ను మిరియాలు చేర్చి పాముకాటుకుయివ్వడముకద్దు దీన్ని నూనెయందుచేర్చికాచి సొరిగజ్జికి పూయుటకద్దు వేరుపట్టచూర్ణమందు మూడు ముడలు పదిగ్రేన్లవరకు దినమునకు మూడుమార్లు యివ్వవచ్చును ॥ ని ॥ నెయ్యి పాలు పెరుగు మజ్జిగ ॥ బ ॥ ఆకుజెముడు॥ ❋

( ఏలక్కాయలు. )

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తమును కలుగజేయును తక్కువరుచియగును॥ సౌ॥ శ్వాససంచికి బలముకలుగును హృదయకమలమునకు బలముకలుగును సంతోషమును కలుగజేయును గాలిని ఖండించును నోటికంపుపోగొట్టును బద్ధకముల వీడదీయును వాతి డోకు గుండెనొప్పుల పోగొట్టును దీన్నిపొడిజేశి ముక్కులోకి యెక్కించగా కాకియీడ్పు మూర్ఛ తలనొప్పి మొదలగు రోగముల పోగొట్టును గుండెకాయలో కలగజేయు రాళ్ళను కోయును ॥ వ్యా ॥ సురుగుదబ్బకు పనికిరాదు ॥ ని ॥ చక్కెర పాలు ॥ బ ॥ యిందుకు వకటిన్నరపాలు యేలంకలు॥

( యేలంకలు. )

స్వా॥ కాకయు గ్రాహ్యమగును మంచిరక్తము కలుగజేయును తక్కువరుచియగును ॥ సౌ ॥ యిది యేలక్కాయలకు సమంగావుండినప్పటికిన్ని దీపనశక్తి కలుగజేయుటయందు వాతిని నిలుపుటకు రొమ్ముయందుగల కఫముల పోగొట్టుటయందు దానికి యిదే అతికమైనది॥



వ్యా॥ మందమగును మలముకట్టును పేగులకుకారాదు॥ ని॥ కత్రాయొనుబంక॥ బ॥ దీనికి అర్ధభాగం తోకమిరియాలు అర్ధభాగము అప్పేల్సాయను విత్తులున్ను చేర్చుకోవలెను॥

( ఓమం. )

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ అశుద్ధరక్తము కలుగజేయును తక్కువరుచియగును ॥ సౌ ॥ గాలిని ఖండించి శైత్యముపోగొట్టును నీరులశోధింపజేయును కడుపునొప్పి బేది వాతి మాందం కడుపులో కూతలు అజీర్ణం యివి మొదలగు రోగముల పోగొట్టును ॥ వ్యా॥ తలనొప్పికలుగును కండ్లప్రకాశమును తప్పించును పొగగల్గును॥ ని॥ కొత్తమలిఆకు॥ బ॥ అస్మదా॥

( బంగాకు. )

చలవయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ అశుద్ధరక్తము కలుగజేయును తక్కువరుచియగును ॥ సౌ ॥ ప్రథమమందుదీపనం ధాతువృద్ధి సంతోషము కండ్లకు తెలియలేని వస్తువులతోపింపచేయడం విడవకమాట్లాడించుట ఆనందము కలుగజేయును నవ్వించును ఆటలుపాటలు వికారచేష్టలు చేయించును వేదనలశాంతపరచును వలుఅపోగొట్టును గెంజాయీకును వాడుకజేసిన కొందరికి వొకవిధమగు వున్మత్తరోగమును కలుగజేయుచున్నది దీన్నిఅతికముగా భుజించితే వొకవిధమగు జన్నికలుగుచున్నది అట్టిగుణము కలిగియుండు సమయమందు కాళ్ళైనను చేయ్యైనను మనము యెత్తి యేలాగున వుంచుదుమో పడకుండ ఆలాగె నిలుచును కండ్లపారల పెద్దదిగజేయును యిది అపినివలె నాలుకయందు ధృవముల్యాక చాయదు దీపనమును మందపరచదు మలబద్ధకమును విస్తారముగాచాయదు దీని నిద్రభంగం సహింపజాలనినొప్పి వ్రణజన్ని కుక్కకాటుజన్ని వాతి భ్రాంతి వీట్లకుయివ్వవచ్చును ప్రసవబాధ అల్పముగావుండునపుడు దీనియివ్వగా నొప్పినిఅతికపరచి శీఘ్రముగా పిండమును బైటవెళ్ళజేయును కుసుమరోగమునకున్ను యివ్వవచ్చును పైఆకును పొగాకుతోకూడాచేర్చి సాదారణముగా బైరాగులు మొదలగువారలు పొగత్రాగుచున్నారు ॥ వ్యా ॥ గుండెకాయను బలహీనపరచును పంచకర్తలనుబలహీ

నపరచును అశక్తి కలగజేయును ముఖమునందు తేజస్సును పోగొట్టును దీన్ని అతికముగా తీసుకొనుటచేత ధాతువృద్ధితగ్గును దీనిబీజములకు యీదేగుణమగును ॥ ని ॥ గసగసాలు బాదాంపప్పు ॥ బ ॥ శుద్ధిచేసిన వూమత్తవిత్తులు లేక ముష్టివిత్తులు॥

## ( ఆవాలు. )

స్వ॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తమును కలుగజేయును తక్కువరుచియగును ॥ సా ॥ తలమెదడు మొదలగు లోఅవయవముల యంతర్గతములయందుండు మైలలను వెలుపలికిపోగొట్టి శరీరమును శుద్ధపరచి శైత్యముల ఖండించి బద్ధకముల వదలించును గుండెకాయమూత్రసంచియందుండు రాళ్ళనుపోగొట్టును వాతశీతలములచేత కలుగు సకలబాధలను క్షణమందు పోగొట్టి మరుపునుపోగొట్టును యిందుఅరవరహాయెత్తు చూర్ణమును పాయసము మొదలగు యేవిధమగు పానముల యందుగాని చేర్చిత్రాగగా అతికసంతోషముకలగజేసి ధాతుపుష్టికలుగును దీన్ని తేనెలోనూరి భుజించుచూరాగా వాయువచేతకలుగు శ్వాసదగ్గులపోగొట్టి చలవలేక మడ్డిచేతకలుగు జ్వరములఖండించును దీన్నినూరిపట్టువేయగా కాళ్ళనొప్పి నరముల యీడ్పుల పోగొట్టును మైనతైలముతోనూరి దేహమందుపూయగా దేహమందు వ్యాపించియుండు తామరలమరుగుపరచి శుద్ధపరచును రక్తమును తేటపరచి అందముకలగజేయును దీనికషాయమందు కాడిగాని తేనెగాని చేర్చి నోరుపుక్కిలించగా గొంతునొప్పి నాలుకయీడ్చుట నాలుకదప్పము పల్లునొప్పి యివిమొదలగు శైత్యవ్యాధుల ఖండించును ఆవాలును కొద్దిగాయిస్తే జీర్ణముఅతికపరచి వాయువునుఖండించి కాకనుకలగజేయును అతికముగాయిస్తే వాంతియగును యిదినోరుపొర్లించడము ఆయాసములేకుండా అతిశీఘ్రముగా వాంతికలిగించునుగాన విషమునుతిన్నవాండ్లకుయిచ్చి పొట్టలోనుండువిషవస్తువులబైటవెళ్ళదీయు యిదితగుమైన పదార్ధము ఆవాలు భిన్నముచేయకుండాయిస్తే వుష్ణమైబేదియగును ఆవాలునూరి గుడ్డమీదచరిమి కాళ్ళకున్ను చేతులకున్ను వేయగా వుష్ణము కలుగజేయును నొప్పియుండుచోటునవేయగా లోనయుండునొప్పిని గ్రహించి వేదనలనుపోగొట్టును



రొమ్ము కడుపు గొంతు యీచోటులయందు కనుపరచు రోగములకు ఆవాలునూరి పట్టువేయుట వాడుకగా వుంటున్నది యింగ్లీషువార్లు ఆవాలును కాడిచేతకలిపి భోజనపదార్ధములతో చేర్చుకొనుచున్నారు మన యిండ్లలో కూరలతిరగపోతలకు వుపయోగమగుచున్నది అతికముగావేచితే అందుండుసత్తు చెడిపోవును నూరినఆవాలును గుడ్డమీదచరిమి కాళ్లపిక్కకండలమీదువేయగా జ్వరముమొదలగు రోగములయందు కనిపించు మైకములను దోషగుణములనుహరించును ఆవాలును విడవకయిస్తే నీరు అతికముగా దిగును ॥ వ్యా ॥ కాక దేహమునకు కారాదు దాహం వాతి అతిశయించును ॥ ని ॥ సల్లాతునిత్తులు బాదాంవిత్తులు నెయ్యి కాడి॥ బ ॥ యిందుకు రెండింతలు అస్వోషాతుషా దీని నూనెకున్ను యిదేగుణము॥

## ( కరకాయల మొత్తగుణం. )

కరకాయలు అనేకతరహాలగా వుండినప్పటికిన్ని వాటియందు కడుపుసళ్ళడం బేదియగుట మలముబందించుట కడుపులో వుపద్రపరచుట యీగుణములే ప్రధానముగాను స్వభావముగా వుంటున్నది కరకాయతో రోజాపువ్వుచేర్చుటచేత మలముకట్టుటయును బాదాంనెయ్యి లేక ఆవునెయ్యిచేర్చుటచేత కడుపుయందు బాధచేయుట మానును యిదిగాక గుండెనెంచికి బలముయివ్వడము మలమునుఅనుసరించిన ఆవుర్ల కపాలమునకు మెక్కక కాచుటయును మెదడునుఅనుసరించిన మురికిని నరములద్వారా అధోముఖమునకు జెచ్చుటయును బుద్ధినిన్ని పంచకర్తలయాపంచేంద్రియములయును వీట్లయొక్క స్వభావములకు చెడుగుణములు సంభవింపక కాపాడుటయును వాయువుల ఖండించడమును ద్వందరోగములగు పవిత్రము మూలరోగములు వాపు పెద్దవ్యాధి కుష్టువు తలనొప్పి హృదయముఅదరడం మొదలగురోగములను ఖండించుటయు రక్తమునను సరించినమైలలనుపోగొట్టి రక్తమును తేటపరచడమున్ను యింకావీనివంటికొంతగుణములు యెట్టికరకాయలకున్నువుండును కరకాయలను జ్వర

ములందును కషాయములందును వుపయోగపరచుట మానవలయు కర కాయలను చూర్ణముచేయుటకంటే కషాయముచేసుకొనుట వుత్తమం సకలవిధములగు కరకాయల యిప్పుడు వుపయోగపరచుచున్నారు దీనిని గురించి దిగువ వ్రాయబడుచున్నది॥ ❋

( పసుపుకరకాయ. )

స్వా॥ చలవయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ రసమును సంబంధించిన స్వల్పనీరులను పిత్తపాచిని చక్కగా ఖండించును బద్ధకముల బేధించును మెదడుకున్ను గుండెసంచికిన్ని బలముకలుగజేయును మడ్డిమైలలను పోగొట్టును దీన్నిపొడిజేసి దంతములయందురుద్దగా దంతములనొప్పితీసును యిగురులయందుండు దుర్మాంసములకోసి మంచిమాంసమును కలగజేయును పండ్లయందు నెత్తురువచ్చుట నిలుపును॥ వ్యా॥ పేగులు మొదలగు దిగువనుండు అవయవములకు పనికిరాదు॥ ని॥ రేగుపండ్లు చీమిడిపండ్లు బాదాంనెయ్యి కలకండచక్కెర॥ బ॥ దాళిమ్మపండులోనుండుకూడు మాశికాయ యినుముకరగడ మందున్ను లోహములు కరగడమందున్ను దీన్నిపొడిజేశివేయుగాకరుగును దీనికన్నను కరిగించుచురుకుమరివకపదార్థమునకులేదు॥ ❋

(పిండెకరకాయ.)

స్వా॥ చలవయుగ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరక్తమునుకలగజేయును తగ్గినరుచియగును॥సా॥మడ్డియందుండుమురికినిచక్కగాఖండించి రక్తమునుశుద్ధపరచి పేగులకుబలముకలుగజేయును నురుగుగుండెకాయయందుండు నొప్పులపోగొట్టి గుండెసంచిలో అణగియుండు మురికినిపోగొట్టును దీన్ని నేతిలో వేచిభుజించ బేదినిఖండించును కట్టును దీన్నిదినమున్నువాడుకగాభుజించుచూరాగా వెంట్రుకలు తెలుపగుటమానును దీన్నిపొడిజేశి పండ్లుతోముచూరాగా యిగుళ్లుబలపడును ॥ వ్యా ॥ గుండెకాయకు పనికిరాదు॥ ని॥ తేనె॥ బ॥ కాభూల్కరకాయ॥ ❋



( కాబూల్ కరకాయ. )

స్వా॥ స్వల్పచలవయు అతిక గ్రాహ్యమగును కొందరు అతికశాంతము కాకయని వ్రాసియున్నారు॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ రసధాతువులయందుండు మురికినిన్ని పిత్తముచాతకలుగు మడ్డినీరులను బేదిమూలముగా చక్కగాదించును నీరుఅతికముగాదించును కరకాయలవరసలో యిదిఅతికవుత్కృష్టమైనదని దీన్ని వకసంవత్సరము వరకు నిత్యమున్ను వకకరకాయభుజించుచూరాగా వెంట్రుకలు తెలుపుకాదనిన్ని జలములందుండు దుర్గుణములపోగొట్టి శుద్ధపరచుననిన్ని దీని బూడిదెను మూలములమీదు చల్లగా మూలరక్తమును ఆఘ్రాణించగా ముక్కుయందుండివచ్చు రక్తము తక్షణమేనిలుపుననిన్ని దీన్నిపల్లుయందురుద్దగా పల్లునొప్పి తీరుననిన్ని అరిగిపోయిన యిగుళ్లు పెరుగుననిన్ని దీని చూర్ణము మూడుంముక్కాలువరహాయెత్తుమొదలు ఫదివరహాలయెత్తువరకున్నుకషాయము చేర్చవచ్చుననిన్ని వకసంవత్సరమునకులోబడిన మొరబా మెదడు గుండెసంచి గుండె యిందులకు బలముకలుగజేశిపంచభూతములకున్ను బలము కలుగజేయుటయేగాక రసధాతువులయందుండు బద్ధకములను బేదించునని చెప్పియున్నారు॥ వ్యా॥ కడుపునొప్పికలుగును॥ని॥ బాదాం లేక ఆవునెయ్యి॥ బ॥ పిండెకరకాయ॥

( కటుకురోహిణి. )

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ చడ్డరక్తమును కలుగజేయును తక్కువరుచియగును॥ సా॥ యిందు తెలుపు నలుపుఅని రెండువిధములుగలవు అందు తెల్లదానిగుణం వాతపిత్తమైలలను బేదిరూపముగా దించును పొట్టనుశుద్ధపరచును రక్తచిక్కుల ఖండించి కడుపులో మదించిన పిండములను గుండెకాయలో మూత్రసంచిలో వుద్భవించు రాళ్ళను బైటికిదెచ్చునుమిక్కిలిచలవవల్లకలుగు జన్ని పక్కశూలల మొదలగుసకలరోగములకుదీనివుపయోగించవచ్చునుదీన్నిపొడిజేశికండ్లయందుంచకండ్లయందుండుపొరబాటుల పోగొట్టును కాడిలోచాదిప్రాయుగా తామరలమరు

గుజేయును నస్యమిడగా తుమ్ములుకలుగును॥ వ్యా॥ దీన్ని ప్రమాణమునకు అతిక్రమించియివ్వగా గొంతువాచి యీడ్పు కనిపించును యీమందును పైత్యరోగమునకున్ను కాకిమూర్చ గజ్జి క్రిమి యివిమొదలగురోగములకు వుపయోగింపబడును అతికముగాయిస్తే విషమించి చెడుగుణములు చేయును మితముగాయిస్తె కడుపునందు వుపద్రవముకలిగి నీళ్లనీళ్లుగా బేదియగును వాతియునగును దీన్నియిప్పట్లొ విశేషముగా వుపయోగించుటలేదు నీరుమెక్కియుండువారికి సూతకకట్టు సూతకశూల వీట్లకు వుపయోగముచేశినదిన్నికలదు॥ ని॥ బాదాంనెయ్యి రుమీమస్తకీ॥ బ॥ యిందు నలుపుకు యిదేగుణమైనను దానికి యిది అతికవిషముగలదైనందున చక్కగాశుద్ధిచేశి పరకడుపులో లోనికియివ్వవచ్చును హెచ్చరికగా వుండవలశినది॥

(మొలకచెట్టు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరక్తము కలుగజేయును తక్కువరుచియగును ॥ సా॥ గుండెసంచికిబలమిచ్చి బద్ధకముల వీడదీయును యీపసురులో లేక కషాయములో నూనె కలిపి కాచి పుయ్యచూరాగా తలనొప్పి చంకకంపు కీలువాయువులు మొదలగు రోగములు కుదురును దీనిపుష్పమును బాదాంనూనెలో చేర్చి కాచిపుయ్యగా మూలరోగములఖండించును దీనిపండ్లను బాగావుడకబెట్టి కెలికి అందుచాతుర్భాగము జెయితూన్నూనెకలిపి కాచివడియగట్టివుంచుకొని తెల్లకుష్టువులమీదు ప్రూయుచురాగా తెల్లకుష్టువు మరుగై దేహకాంతి కలుగును యీలాగె సొరకాయవిత్తులనూనెయందు కలిపికాచి చెవినొప్పులకువుంచగా చెవినొప్పులుతీరును దీని రసమందు ఆళివిత్తులనూనెబోశి కాచివడిగట్టి పగుళ్ళయందుప్రూయగా అతిత్వరలో పగుళ్లుమాశిపోవును ॥ వ్యా॥ మష్టుగలరోగముల కలగజేయును॥ ని॥ బాదాంనెయ్యి లేక ఆవునెయ్యి॥ బ॥ మంచివంగచెట్టువేళ్లు॥

(నల్లచౌళము.)

యిది కలబొందపాలుచాత మూడువిధములుగా చాయబడినదిఅందువకదినుసు యర్రపసుపువన్నెగాను తళతళమను మెరుగుగలదిగాను వుండును యిదే అన్నిటికంటె శుద్ధమైనది రెండవది నల్లపసుపువన్నెగానుండును మూడవది దుర్గంధముకలిగినదిగా వుండును యిది అన్నిటికంటే తక్కువైనది॥



*

స్వ॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ దేహమందుగల మూడువిధములగు సత్తులయందుండు అశుద్ధములను బేదిముఖముగా బాగా ఖండించును దీనితోకూడా రుమీమస్తకిచేర్చి భుజించగా మెదడును అనుసరించిన అశుద్ధముల తెగునటుల జేయును కీలువాయువులపోగొట్టును రుమీమస్తకియు రోజాపుష్పమును చేర్చి లోనికిపుచ్చుకోగా కడుపునొప్పుల తీర్చును. శుద్ధజలమునందునానబెట్టి త్రాగగా రక్తవమనములనిలుపును దీనికివొడ్డికయగు సమమగు అవుషధములతోచేర్చివుంటజేశి అనుపాన విశేషములచాత వుపయోగించగా సకలరోగములనున్ను నివర్తిజేయును విశేషముగా యిదిమడ్డిని అనుసరించిన రోగములను రసధాతువుల అనుసరించిన రోగములను పోగొట్టుటకు అమృతమువంటిదనిచెప్పబడును కడుపునందుండు క్రిముల పోగొట్టుటకు గుండెకాయ పట్టిగుండె వీట్లనంటినరోగములఖండించుటకు కామాలలపోగొట్టుటకు వేగములతగ్గించుటకు తాపములనణచడమునకు అతికవుపయోగమగును దిగువబడినైనను లేకదెబ్బతగిలినైనను కట్టిపోవురక్తములను కరగజేయుటకు యెముకలు విరుగువాటినిస్థిరసంబంధపరచడమునకు ప్రాణమువదలినశరీరముల చెడకుండునటుల జేయుటకు శెలలుపారినవ్రణముల అణచుటకు మేహవ్రణముల విషముల పోగొట్టుటకున్ను దీనికిమించినవస్తువయేదిన్నిలేదు దీన్ని కొత్తమల్లిఆకురసమందుచాదిపుయ్యగా బిడ్డలకుకలుగు శవ్వాయిన్ని అక్కిమొదలగుచిన్నబొబ్బలు నివర్తియగును సొరవిత్తులతోచేర్చినూరి ముక్కులోప్రూయగా ముక్కువుండ్లమాన్పును నెల్లికాయలరసమందు చాదిప్రూయగా వెంట్రుకలురాలిపోవడము కండ్లసంబంధమగు రోగముపోగొట్టును దీన్నితగ్గిపోయినయెముకలతో సమముగాచేర్చినూరి పాత్రములయందును అ

క్లాయను అల్లినట్టి పుండ్లయందు పూయగా స్వస్థమగును యీవస్తువ పెద్దపేగులయందు ఆసనమునందు ప్రవేశించివ్యాపించి గుణమును అగుపరచుచున్నది తగ్గినప్రమాణముగాయివ్వ దీపనమును అతిక్రమింపజేయును పేగులకుబలము కలుగజేయును యిదిమలమువుండు పేగులయందువ్యాపించి వుష్ణముచేయుటచాత మూలవ్యాధిగలవారికిన్ని గర్భస్త్రీలకున్ను అతిజాగ్రతగా వుపయోగపరచవలెను దీనివేగము గర్భసంచికివ్యాపించుటచాత రుతువర్ధనకారియని చెప్పబడును మలచిక్కులనున్ను అగ్నిమందం కామాగ్నిమందం వీట్లకువుపయోగించవచ్చును॥ వ్యా॥ గుండెకాయకు ఆసనమునకు పనికిరాదు దీన్ని అతిశయముగా చేర్చునెడల గర్భమందుబాధయు రక్తభేదిన్ని కలుగును॥ ని॥ మైసాక్షి రుమీమస్తకి పసుపుకరకాయ కత్రా ॥ బ॥ సీమతెగడ సకమునియా॥ ❋

(నల్లజిలకర.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా ॥ గాలినిఖండించి రక్తనిరోధముల వదలించి నీరును అతికముగదించును చనుపాలు కలుగజేయును బద్ధకముల భేదింపజేశి నీరునుకట్టును కడుపులోమదించినపిండములు బయలువెడలజేయును చలవచాతబుట్టువిషగుణముల పోగొట్టి గున్మము రొమ్మునొప్పి దగ్గు వాతిదోషవాపు కామాల వీట్లకువుపయోగపడును దీన్ని జయితూన్‌నూనెలోకలిపి దినమున్ను వుదయమందు తీసుకొని అభ్యాసముచాయగా అందముకలిగిమెరుగుబుట్టును రక్తముశుద్ధియగును దీన్నికాడిలోకలిపి లోనికి తీసుకోగా కడుపులోనుండు పురుగులుచచ్చును దీన్ని దినమున్ను రెండువరహాలయెత్తు మూడుదినములు మొదలు యేడుదినముల వరకు కాడిలోకలిపి లోనికితీసుకోగా వెర్రికుక్క మొదలగు విషజంతువుల విషములుతీరును శిక్కంజబీనుతో చేర్చి లోనికిపుచ్చుకోగా వాతజ్వరం వరుసజ్వరం మానును దీన్ని జలమునందుగాని తేనెయందుగాని కలిపిత్రాగగా వూపిరికట్టు గొప్పశ్వాసము రాళ్లబద్ధకము వీట్లపోగొట్టును దీన్నికాల్చిబూ



డిదజేశి మారీతుఅను ఆకరసముతోకలిపిత్రాగగా మూలములనాశపరుచును దీనివేళ్ళనునూరి గడ్డలకుపైవేయగా గడ్డలుపగులును చర్మమునను సరించిన వాయువులనుతీర్చును కీలువాయువుల చలవచాతకలుగుతలనొప్పితీరును బిడ్డలమూత్రమందునూరి వాపులపైవేయగా వాపులుపోగొట్టును కాడియందునూరిపూయగాతామరలుపోవును యేటిపుచ్చకాయరసమందునూరిపూయగా కడుపునందుండు పురుగులుగుంపుగుంపుగాబడును దీన్నిమంచిపామురక్తములేక చీకురాయినెత్తురుయందునూరికడుపుమీదుపూయగా గర్భముబైటబడును తేనెలోనూరి పూయగాకడుపునొప్పిమాయును వీట్లలోనొకటిని ఆఘ్రాణించగాను చరుముటచాతను చలవశైత్యములచాతకలుగు అనేకరోగములుపోవును విశేషముగా నరములయందుగల వ్యాధులనుచక్కగాఖండించును నడుమునొప్పులపోగొట్టును దీనిద్రావకమును తమలపాకునపూశితినగా వీర్యవృద్ధికలుగును ప్రజాపతియందు పూయగా భోగమును అతికముగ కలగజేయును॥ వ్యా॥ తలతిరుగును గుండెకుపనికిరాదు ॥ని॥ బాదాంపిసును॥ బ॥ అనీసూన్ వకభాగం శతకుప్పి అరభాగం వకటిగా చేర్చుకోవలెను॥ ❋

(కాంత్తం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ మంచిరక్తము తక్కువరుచియగును॥ సా॥ గుండెకాయకు మట్టిగుండెకాయకు బలముకలుగజేయును రాళ్ళడచుటమాన్పును పాశ్వవాయువులు కాళ్లుచేతులపట్లు నరములుయీడ్చుకోవడం వీట్లనుపోగొట్టును దీన్నిభస్మించి తేనెలోయివ్వబేదియగును కట్వాదిదినుసులతో చేర్చియివ్వగామలముకట్టును ముక్కునవుపయోగించనెత్తురువచ్చుటనిలుచును విషగాయములను త్వరలోమాన్పును కాంతమునుగర్భస్త్రీలచేతులయందుపట్టియుండ త్వరలోప్రసవమగును మంచునీళ్ళలోశుద్ధిచేశినీలాంజనపాషాణముతోచేర్చినూరికండ్లకువేయ కండ్లననుసరించినరోగములనెల్లనుమాన్పును॥ ❋

(పుట్టగోగు.)

పుట్టగోగుఅనునది అనేకదినుసులుగావున్నది వాటియందుమంచి నీళ్ళప్రక్కసయిసుకపారులోపుట్టునవి తెలుపుగానున్న గృద్దువలెనుండు ను యిదివుపయోగమగును దీన్నిఆనేకాలుపెసలపప్పుతోచేర్చి కూరజేశి భుజించగా అతిరుచిగాను మహాశాంతిగాను వుండును చెట్లవేళ్ళయందు ను కుప్పలయందును యితరభూములయందు మొలుచుటవన్నియు కొం తనల్లగాను పసువువన్నెగానుండు యివియన్నియువిషమగును॥

స్వా॥ చలవయు శైత్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచి యగును ॥సా॥ దీన్నిపిండినజలమును కండ్లయందుంచ కండ్లలోనుండుమైల ఉసుకోశి ప్రకాశముకలుగును కండ్లయందు శ్రవించుజలమునునిలుపును దీన్నియండబెట్టిపొడిజేశియివ్వగా బేదులుకట్టును కడుపుబాధలను నెత్తురు పడడమునపోగొట్టును దీన్నికాడిచాపవజ్రమున్నుచేర్చినూరి బీజములం దుపూయగా బీజములనొప్పిమానును॥ వ్యా॥ దీనిఅతికముగాభుజించుతరి జీర్ణమును తగ్గించును కడుపునొప్పికలుగును రసధాతువుల అనుసరించి నరోగమ్ముల అతికపరచును ॥ని॥ ఆవాలు కాడి వుప్పు॥ ✽

(శీమతుత్తి.)

స్వా॥ శాంతమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును-సా॥ గాలినిఖండించిబంధకములనివర్తించును దీనిఆకునువుడకబెట్టివొత్తగా సక లస్థానములయందుండు నొప్పులపోగొట్టును దీనికషాయమునుత్రాగగా అవుషధవేగములచాతకలిగిన వుపద్రవములపోగొట్టునుగుల్మమునుపోగొట్టి నీరుచక్కగాదిగును రక్తమందుగలచిక్కులనివర్తించును దీని ఆకులను వా డ్చివొత్తగా గడ్డలుమొదలగువ్రణములను కీలువాయువులును పట్లుంను పోవును దీనిబీజములనానబెట్టి చక్కెరచేర్చిభుజించగాకాకచాతకలుగు దగ్గులపోగొట్టును రాళ్ళు, అణచియుండువాటినిబైటికిదెచ్చును దీనివేరును కషాయముజేశి కాడినిచేర్చినోరుపుక్కిళించ దంతములందుగలవుపద్ర వమునుతీర్చును॥వ్యా॥ పేగులకుపనికిరాదు॥ని॥ తేనెసోపు॥బ॥ చిన్నతుత్తి॥



(చిన్నతుత్తి.)

స్వా॥ చలవయు శైత్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియ గును ॥సా॥ గడ్డలు బొబ్బలు వాపుమొదలగువన్నిటికిన్నివిశేషవుపయోగ మగును దీన్నికషాయముచేశి చక్కెరచేర్చిత్రాగగా నవ్వ సొరి గజ్జివీ ట్లనుపోగొట్టును పేగులయందుండు వుండ్లనుమాన్పును నీరుచురుకు గొం తుకమ్మడం కామాల వీట్లనుపోగొట్టును అవుషదవిషములనున్నుగుండెకా యలోనుండు వుపద్రవములనున్న పోగొట్టును భ్రమరము తేనెటీగ వీట్ల యొక్క కాటువిషములపోగొట్టును దీని ఆకునునూరి పట్టువేయగా కాక చాతకలుగుగడ్డల పగలగొట్టును విరిగినయముకలకూర్చును దీనిపసురు లోజెయితూన్ నూనెచేర్చికాచి నిప్పుచాతకలుగువ్రణములకు పూయ గామానును దీనిఆకునుయండబెట్టిచాలులమాత్రముచాతనూరి శిరస్సునం దుపూయగాపుండ్లుమానును దీనివిత్తులనునానబెట్టికలకండచేర్చిభుజించగా వృష్ణసంబంధమగు దగ్గులను గుండెకాయలందును నీరుదారలయందును వుండువ్రణములగర్భమందుగల సంకటమును రక్తబేది నీరుచురుకు కడు పులోనిమంటలు మొదలగు వాటినిపోగొట్టును॥ వ్యా ॥ పొట్టకుపనికిరాద॥ ని॥ చలవయగుపండ్లరసము॥ బ॥ సీమతుత్తివిత్తులు॥ ✽

(జముడుమధ్యస్థగుణము-)

జముడు ఆనేకవిధములుగావున్నది వాట్లనువివరించి వేరువేరుగా చెప్పుటవల్ల విస్థీర్ణమగునని యోచించిప్రధానముగా వాట్లకుకలుగు ము ఖ్యగుణములయిచ్చుటవివరించబడుచున్నది యెట్లనగా జముడుచెట్టుగాను పొట్టిగాను అనేకశాఖలతోను యర్రదారగానుసన్న ఆకులుగలదిగాను వుండుటతోకూడా దానికొయ్యాలు నిడివిగానుండునదేయుక్తమగును తీగ జెముడు ఆకుజెముడు చదరజెముడు పెనగుజెముడు యనుముఖ్యముగా నాలుగుజాతులుగలదు జెముడుపాలనుచింతపండులోకలిపిబేదికియిచ్చుట వాడుక కొందరికి అతికబేదియగును దుర్గుణముజేయుచున్నది శరీరమం దుపూయగాపుండగును కీలువాయువులకుచరిని దానివేరుమన్న వేయుట

కద్దు దీనిపట్టును నారపుండ్లకు కట్టుటకద్దు తక్కినదినుసులు తైలభాగములం
దు చేర్చుచున్నారు తీగజముడైనను ఆకుజెముడైనను వాడ్చిరసముపిండి
చిన్నశిశువులకు బేదికిపోయుటవాడుకకలదు అదిపెద్దవాండ్ల జెముడుపా
లు అన్నియును అతికకాకయుగ్రాహ్యమగును కాక దేహమునకుపుడక బెట్టు
ను అందు ఫదిగురిగింజల యెత్తులోనికియివ్వగా బేదియగును రసదుర్గుణ
ములచక్కగాఖండించును అయినను కడుపువేగము రక్తబేది అలచట పే
గులను పుండుచేయుట వాకరి అరోచకం మూర్ఛ యీగుణములక
ల్పించును గనుక దీన్నిలోనికి వుపయోగించుటమానుటె విశేషగుణమని
యోచించిమానవలెను వకతరి వుపయోగపరచిదుర్గుణము సంభవించు
నెడ నిషాస్తా లేక నాటుగోదుములపిండి చేర్చుకోవచ్చును దీని విష
మునుమాన్పుటకు బాదాంనెయ్యి రోజాపువ్వు అతిమధురపాలు దొండా
కురసము పాలు మజ్జిగ పెరుగు చేర్చవలశినది॥ ❋

(మడ్డిపాలు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచి
యగును॥ సా॥ చనుబాలు చమట నీరు వీట్లను అతికపరచును రక్తచిక్కు
లను కడుపులో మదించిన పిండములను బైటికివెళ్ళదీయును గుండెసంచిని
బలపరచును వెక్కిళ్లనుపోగొట్టిచలవచాతకలుగు తలనొప్పులపోగొట్టును
దినములుచెల్లినవ్రణములపోగొట్టును తామరలమరుగుజేయును దీన్నిరో
జాపువ్వు వెన్నలోచాది పూయగా బిడ్డలతలపుండ్లను నిప్పుతగిలినపుండ్ల
ను మాన్పును కడుపులోనుండుపురుగులు కడుపుబాధ రక్తబేదిని నివర్తిం
చును మెడ్డుక్రొవ్వు లేక మేకక్రొవ్వునకరిగించిపూయగా మూలనొప్పు
లపోగొట్టును చెట్టుజెముడు ఆకురసమందుచాది తలలోపూయగా వెం
ట్రుకలుపెరుగును వెంట్రుకలురాలిపోకుండాకాపాడును దీన్నిపొగవేయ
గా విషపురుగులు కుట్టినవిషములపోగొట్టును గర్భముకలగనిస్త్రీలకు జల
బాధకుపోయినపిమ్మట ఆలాగె కూర్చుండబెట్టి దీనిపొగను యోనిద్వార
మందు యెక్కించగా తక్షణమే జలబాధకువచ్చేనేని అగత్యంగర్భము



కలుగును యీగురుతులేనివారికి యెప్పుడున్ను గర్భము కానేరదు దీన్ని
తైలముచేయువిధము మంచిమడ్డిపాలు పలాలునాలుగు జెయితూన్ నూ
నె లేక మంచినూనె పలాలుపదునెనిమిదిలోకలిపి మరుదినం బొగ్గుల ని
ప్పులో కొంచంసుండెవరకువుంచి వడిగట్టి బుడ్డిలో వుంచుకొని గాలిపో
కుండా బిరడవేయవలెను కావలశినప్పుడు వకచుక్క చంపయందుగాని
నొసటియందుగాని నెత్తియందుగాని చరమగా తలనొప్పి తక్షణం మా
నును వాసనచూడగా జలదోషములుమానును కడుపుమీదుపూయగా ఆ
కలికలుగును శిరస్సునందు పూయగా వెంట్రుకలు నలుపెక్కును నిడివిగా
పెరుగును చలవ శైత్యరోగముల ఖండించును॥ వ్యా॥ పేగులకుకారా
దు॥ ని॥ జటామాంబి॥ బ॥ లేదు॥ ❋

(సీలారస్.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరు
చియగును॥ సా॥ గాలినిఖండించి నీరును వృద్ధిజేయును రక్తచిక్కుల నివ
ర్తిజేయును మెదడు గుండెకాయమొదలగు లోఅవయవములకు అతికబ
లమును కలుగజేయును యిందువేనీళ్లుచేర్చి దుడ్డెత్తు లోనికియివ్వగా బే
దిమూలముగా రొమ్మునొప్పి నడుమునొప్పి గొంతుకమ్మడం జలుబు జ
లదోషం ముక్కులోనీళ్లుకారడం గుండెనొప్పి వీట్లనన్నిటిని పోగొట్టును
దీనిపొగబట్టితే యిదేగుణముకలుగును॥ వ్యా॥ నురుగుదబ్బకుకారాదు॥ ని॥
రుమీమస్తకీ॥ బ॥ లేదు॥

(కర్పూరం)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ దళముగలరక్తము మధ్య
మరుచియగును॥ సా॥ రక్తపీనసము రక్తముకక్కడము కాక ననుసరించిన
బేదులు చమట దాహం వీట్లనుపోగొట్టును గుండెకాయ నురుగుదబ్బల
లోనుండు కురుపులమాన్పును దగ్గు రోజు హస్తిజ్వరం నీరుచురుకు వీట్ల
నుపోగొట్టును కాకచాతకలుగు రోగములకు విషములకు అతికవుపయో
గపడును పంచేంద్రియములకు అతికబలము కలుగజేయును మెదడులోఅ
తికవుష్ణముచేశినవారికి నిద్రకలుగజేయును యిందులో అంబర్ కస్తూరిచే

చేర్చి లోనికిపుచ్చుకోగా ఆత్మశక్తిని అతిక్రమింపజేయును కత్రా యను పదార్థముతోచేర్చినూరి నస్యముచాయగా రక్తపీనసమునుపోగొట్టును కాపరినల్లాతు రసములోనూరి నెత్తినపుయ్యగా నిద్రబట్టును పండ్లయందుపూయగా దంతములందుండు పురుగులుచచ్చును కర్పూరమైనది నాడులనుతీవ్రపరచక కొంచెంవుచ్చాహపరుచును వేదనలశాంతిజేసి చమట కలుగజేయును అవుషధములతో చేర్చగా గుణమును అతికపరచి జ్వరం కీలువాయువు మొదలగు రోగములకు యివ్వబడుచున్నది కర్పూరముతో యింగువ జటామాంజి చేర్చి సూతకజన్నులు యీడ్పులు వీట్లకుయివ్వవచ్చును బోరిక్‌పవుడరుతోచేర్చి చద్దజ్వరములకు మురిగిన పుండ్లకు యిచ్చుటకద్దు కర్పూరమును వాసనచూడగా జలదోషము తీరును దీనిఆవిరి నోటితో లోనికి యీడవగా కపరోగములకు మంచిది పురాతనచరమరోగములను గుణపరచును మూత్రబద్ధకం మూత్రదార మూత్రసంచి-గర్భాసనము ఆసనం వీట్లయందు సంభవించు తపనరోగములనెల్ల పోగొట్టును వాతిబేదులకు దీన్ని అతికముగానే యివ్వవలశినది అయిదుమొదలు పదిగ్రేన్లవరకు యివ్వవచ్చును॥ వ్యాధి॥ ధాతునష్టమగును యింద్రియముపగిలి బుద్ధి నిదానములు చెరుచును వెంట్రుకలు తెలుపెక్కును దీపనమునణచును అతికముగా వాసనచూడగా నిద్రబట్టదు॥ ని॥ అంబర్ కస్తూరి మొదలగు సుగంధ పదార్థములు ॥ బ ॥ అందుకు రెట్టింతలు వెదురుప్పువకయెత్తు చందనమువకటిగా చేర్చవలెను॥

(శృంగి.)

స్వ॥ కాకియు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును ॥ సా ॥ దీన్ని తెల్లగా భస్మించి కతీరాతోచేర్చి పుచ్చుకోగా అవుషధములచేత కలుగు విషములపోగొట్టి రక్తవాతి రక్తచిక్కులను బేదులు కామాలలు తెలుపు వీట్లకువుపయోగపరచగా స్వస్తపరుచును కాడిలోచాది సిబ్బెములమీదుచరిమి యెండలోశూచుకాండగా సిబ్బె



ములు మరిగిపోవును దీన్నినూరి కీకడుపులో పూయగా రక్తచిక్కుల పోగొట్టును॥

(కాడి.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ అశుద్ధరక్తము తక్కువ రుచియగును॥ సా॥ శరీరమందుండు అశుద్ధముల పోగొట్టి దీపనముకలగజేయును దాహమునణచి రక్తవుష్ణములమాన్పును పిత్తముల శాంతపరచి కడుపులోనిపురుగులచంపును కడుపులోచేరిన రక్తముల తేటపరుచును బాదాంనూనెతో చేర్చి దేహమందుపూయగా సొరిగజ్జి నవ్వల పోగొట్టును యిందులో అడవివుల్లిగడ్డను చేర్చి వుడకబెట్టి యెండలోనుంచి వకవారమునకు పిమ్మట దినం రెండువరహాలయెత్తు లోనికియివ్వ నోటికంపు మానును రక్తపీనసము రక్తవాతి అతికచమట వీట్లకు కాడిలో అతికజలమువిడచి తొల్లించి దాహమునకు తీసుకోవడమువలెత్రాగగా ఖండించును మొక్కా గర్భసంచి మూలం వ్రణం వీట్లయందుండికారుచుండు రక్తమునకు గుడ్డలోతడిపి పైనవేయగా నిలుచును పెద్దపేగులోనుండికారెడు రక్తములకు పిచకారిలోనింపి జలముంచి కలిపి ఆసనమందు వుపయోగించగా మంచికలుగును జలములోకలిపి దినములుచెల్లిన కండ్లనొప్పికివేయగా గుణముకలుగును అతికచమటకలుగువారికి వకదినము త్రాగునటుల మూడుఅవున్సులకాడిసి వకటిన్నరపైంటు జలమందు కలిపిత్రాగగా మానును నీళ్ళుగాచేశికొనవచ్చును॥ వ్యా ॥ వార్ధకులకు పనికిరాదు నరములబలముతగ్గించును ధాతునష్టమగును॥సి॥ చక్కెర మొదలగు మధురపదార్థములు॥ బ ॥ నిమ్మపండ్లరసము॥ ❀

(నల్లసీసం.)

స్వ॥ చలవయు శైత్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా॥ యిందు తొమ్మిదింపాతికాపరక వరహాయెత్తు వకతుండుగా కరిగించిపోశి నడుమునకట్టివుంచగా నిద్రలోకళ్ళగని యింద్రియము బైటరావడం నిలిచిపోవును దీన్ని రోజాపూలనూనెలోనైనా కొత్తమలిఆకు రసములోనైనాచాది ఏపునందైనను ప్రకరాలయందైనను వచ్చువ్రణము

లకువేయగా వ్రణములుమానును దీన్నిచేతులయందురాచియెత్తి కండ్ల యందువేయగా కండ్లనొప్పి కండ్లయెరుపు కండ్లమంటలు యివిత్వరలో మానును యింకాయిందు అయిదువరహాలయెత్తు నిద్రచేయువారితలక్రింద పాతియుంచ దుస్వప్నములుకలిగి అందుచేత బెదరిలేచుట మానును॥ వ్యా॥ దీనిపచ్చిగాభుజించుటవల్ల విషమగును॥ ని॥ తత్షణంపాలుత్రాగివాంతియెత్తవలెను॥ బ॥ తెల్లసీసం॥

(కావురాయి.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ దళమగు రక్తము అశుద్ధరుచియగును॥ సా॥ యిందు అనేకవిధములుకలదు ఆవిధముల పేరు గుణములను వివరింపబడును తీనెమాతోం అనుదాని కత్తిచేత నరుకుబడిన క్రొత్తగాయముమీద పొడిజేశిచల్లగా తత్షణము రక్తమునిలుచును రక్తపీనసము మేహవ్రణములు పిచ్చికుక్కకాటు యెముకలు విరిగిపోవువాటికి శరీరమందువచ్చు అనేకవిధములగు వ్రణములకు పుండ్లకు యివియన్నిటిని శీఘ్రముగా ఆర్చి స్వస్తపరచును యింకాశరీరములో వెలుపలియందుండు అవయవములయందుకలుగు రక్తమువచ్చుటయును మాన్పును యిందు వకటింకాలువరహాయెత్తు పుష్పము మట్టుకు పూలదాళింపపూవులరేకుల వకటింకాలు వరహాయెత్తుచేర్చి నూరి భుజించుచుండగా కుసుమరోగములు మానును రెండవది దీనేషాముషీ యనుదానికి యిదేగుణము మూడవది దినేఅరుమని యిదిరక్తస్రావం బేది కపం దగ్గు వీట్లకు అతికవుపయోగమగును నాలుగవది దినేకురానని యిది పైజెప్పిన మూడింటికి అతికవుపయోగమైనదిగాను వాసనకలిగినదిగాను వుండును యిదినోటినీళ్ళను అజీర్నబేదులను తత్షణముఖండించును అయితే యిందుతోకూడా పన్నీరు తుంగగడ్డలు తోకమిరియాలు యేలకాయలు అత్తర్ వీట్లను కలిపి వుచ్చుకోవలెను ॥ వ్యా ॥ గుండెకాయకు పనికిరాదు॥ ని॥ రుమీమస్తకి పన్నీరు ॥ బ ॥ యిందువకటికొకటబడులు॥

(గుగ్గులు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ దళమగురక్తము అశుద్ధ



రుచిగలది॥ సా॥ రక్తబిక్షులు నీరుకట్టు రాళ్ళణచడము వాయువబేది వాయువపట్లు పక్కశూల వీట్లకువుపయోగమగును చనుపాలుచేపుకలుగును ధాతువృద్ధియగును స్వాసం గొంతునొప్పి నరములుగుంజుట యివియన్నియుమానును పెదివినొప్పి కాటు గడ్డలు చెవినొప్పి గుస్మము శూలముకుక్కవొప్పి మేహవ్రణం యివియన్నియుమానును॥ వ్యా॥ గుండెకాయకు నురుగుదబ్బకు పనికిరాదు॥ ని॥ కత్రాకుంకుమపుష్పం॥బ॥ బాలింతబోళం॥

(కహరూబా.)

స్వ॥ కాకయు చలవయగును॥ ప్ర॥ శుద్ధక్తరము తక్కువరుచియగును॥ సా॥ కుసుమరోగం రక్తగ్రాణి రక్తబాధ రక్తపీనసము కామాల నీరుచురుకు రాళ్ళకట్టు వీట్లకువుపయోగపడును వాతిబేది రక్తమువిశేషముగావెళ్ళుట దీన్నిబంధపరచును సంతోషమును కలుగజేయును హృదయకమలమునకుబలముకలుగజేయును మూలరోగములకు అతికవుపయోగమగును నల్లబోళముతోచేర్చినూరి మూలరోగములమీదు పూయగా మొలకలుమురిగివీడిపడును జలమునందుచాదినిప్పుబట్టపుండ్లమీదు వుయ్యాగా యెండిపోవును దీన్నిరత్షాబంధనముజేశినడుమునకట్టగా గర్భమును చెడకుండాకాపాడును దీన్నిపొడిజేశివ్రణములమీదుచల్లగా శీఘ్రముగా ఆరిపోవును ॥ వ్యా ॥ శిరస్సుకుపనికిరాదు తలనొప్పికలుగును ॥ ని ॥ షర్బత్తేబీనఫ్షా॥ బ॥ సందరున్॥

(గౌజుబాక్.)

స్వ॥ కాకయు చలవయగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥సా॥మెదడు హృదయముముదలగుప్రధాన అవయవములకు పంచేంద్రియములకు అతికబలముకలుగజేయును ఆత్మశక్తినికాపాడును సంతోషముకలుగజేయును మడ్డిననుసరించినరోగముల పిత్తరోగములను జీర్నింపజేయును జన్నిచలవముదలగువ్యాధులను పైత్యము కామాల రొమ్ముమంట దగ్గు వూపిరికట్టు రొళ్ళుబద్ధకం వీట్లను పోగొట్టును అందముకలుగును యిందు ఆపీలను సీమరేగుపండ్లు ద్రాక్షపండ్లు వీట్లరసముకలిపి షర్బత్తుజేశిత్రాగుటవల్ల మనోసంతోషము కలుగును దీనిపుష్పకన్నాయి

దేగుణమగును దీనిపుష్పం రెండువరహాలయెత్తు కిలేఅర్‌మని వకవరహా యెత్తు చేర్చికాచి చక్కెరవకవరహాయెత్తు చేర్చిభుజించుతూరాగా హృదయకమలమును అనుసరించిన భయం దిగులు వణుకు మొదలగునవి నాశమగును దీనిద్రావకమువల్ల మేహరోగములుతీరును॥ వ్యా॥ నురుగు దబ్బకుకారాదు॥ ని॥ చందనం॥బ॥పట్నాలు తీగెదాళిమ్మపండుపైతోలు॥

(నకరావుల్లిగడ్డ.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తమును అశుద్ధరుచియగును॥ సా॥ శిరస్సునను సరించిన సకలరోగములనుపోగొట్టును దీన్ని కాడిలోచాది పాముకాటుకుచరమగా తక్షణంవిషమూతిరుగును దీనిరసమందు సనగపిండినిపులవ బెట్టివుంటలుజేశితినగా మహోదరముతీరును దీనిరసమును కాడిలోచాదిపుయ్యాగా తీరనితామరలనుపోగొట్టును యీ వుల్లిగడ్డలో వకటింనరగంట శీమఅత్తిపండునుంచి వకదినం తేనెలోనాన బెట్టి ఆపండునుభుజించగా తీరనిగున్మరోగములుతీరును ప్రమాణమునకు అతికమైతేవిషమించును తక్కువప్రమాణముగా వుపయోగించగాకఫమును బైటవెళ్ళజేయును మూత్రమును అతికపరచును అతిక ప్రమాణము యివ్వగా వాతియగును బేదియగును దీన్నివాతికైనను బేదికైనను యివ్వడమురుదు॥ వ్యా॥ నరములకు కారాదు తలనొచ్చును వాతికలుగును॥ని॥ ఆవుపాలులోయిటికెరాయినికాల్చి అద్దినపాలుని భుజించవలెను॥

(గుగ్గిలము.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా॥ రక్తబద్ధకముల వెలుపలికిదెచ్చును మాన్రూల్‌అసలి అను వాటితోచేర్చియివ్వగా కాకిమూచ వాపుస్వాసము వీట్లకువుపయోగమగును పల్లునొప్పి కండ్లనొప్పికి దీనిపొడివుపయోగమగును దీనిస్లాస్త్రివ్రణములనార్చును॥

(కుసుంబాపుష్పం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ వాయువులఖండించి ధాతువృద్ధియగును గుండెకాయ



కుబలమిచ్చును తేనెలోచాదిపుయ్యాగా తామరలపోగొట్టును కాడిలోచాదిపుయ్యాగా బొరిగజ్జి నవ్వానివర్తియగును శిశువులనోటిపుండుకు అతికగుణమిచ్చును॥ వ్యా॥ నురుగుదబ్బకుపనికిరాదు॥ ని॥ తేనె॥ *

(కుంకుమపువ్వు)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ సంతోషమునుకలుగజేయును పంచభూతములకు ఆనందముకలుగజేయును వాయువులఖండించి చెడిపోయినవాయువసత్తుల శుద్ధపరచును ధాతువృద్ధికలగజేశి ఆత్మశక్తికలగజేయును స్వాసము గుండెకాయ పేగులుముదలగు అవయవములకుబలమిచ్చును అవుషధగుణముల అతికపరచును గర్భముబైటపడక వుపద్రముపడెడు కాలమందు వకటింకాలువరహాయెత్తును సోపుకషాయమందునూరియివ్వాగా తక్షణంశిశువుబైటపడును బిడ్డకనినపిమ్మట వకరూకయెత్తుకుంకుమపువ్వమును ముందువలెనేమూడుదినములుయివ్వగా రక్తబద్ధకములనివర్తిజేయును రెండువరహాలయెత్తుకుంకుమపువ్వమును జలమందునూరి వుంటజేశిలోనికియివ్వాగా మదించిన పిండముతక్షణంబైటబడును తేనెలోచాది యోనియందు ఆసనమందు చెవులు యిందులకలుగు నొప్పులకుపూయగా శీఘ్రముగా మానును చనుపాలులోచాది కండ్లయందుపూయ కండ్లయందువచ్చునీరును కండ్లననుసరించిన రోగములనునివారించును రక్తపీనసమునుపోగొట్టును తీరనివంటితలనొప్పికి అపిని వెలగబంక తాటిబెల్లంయిందులోచేర్చినూరికండ్లకువుపయోగించగా కాకితములోచరిమి అతికించగా పైనొప్పులుతీరును దీనితైలమునకున్నయిదేగుణము యిదిసన్నదళముగా ఆరంజిపండ్లవర్ణముగావుండును దీనిచాయజలమందును సారాయియందునుదిగును వకవిధమగువాసనగాకొంచంరుచిగా కారముగా కించెత్ చేదుగా వుండును వుమినీరును పసువువలెచేయును దీన్నికికొంచంవుష్ణంగుణముకద్దు యిచ్చటదీన్నివిశేషముగా గాంభీర్యపరచి మాట్లాడుచున్నారు యింగ్లీషువైద్యులు దీన్నివంట్రిగాయివ్వడములేదు వుష్ణసంబంధములతోనున్న

లేహ్యముముదలగువాట్లతో చేర్చుచున్నారు సూతకకట్టు యీడ్పు వీట్లి కుయివ్వవచ్చును వకద్రాం కుంకుమపుష్పమును వకపైంటుజలములో వేశి వేనీళ్ళకషాయముగాజేశి మందాగ్నికియివ్వవచ్చును యిదిఫదిముదలు ము ప్పైగ్రేంన్లవరకు వలులకు యివ్వబడుచున్నది సువాసనలేహ్యములకు చేర్చబడువస్తువులలోయిదిన్నివకటి॥ వ్యా ॥ భూతముల బేదింపజేయును॥ ని॥ అనిసూక్ ॥ బ॥ సికరంజబీక్॥ ✻

(చిత్రమూలం.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచి యగును ॥ సా॥ మేహవ్యాధులకువుపయోగమగును గర్భమునుకరగజే యును వాయువపట్లను నివర్తిజేయును దీనినూరిపూయగా పడలపోగొ ట్టును అయితేవ్రణమగును జాగ్రతగావుపాయముగా పూయవలెనుపల్లు నొప్పికలిగినవారికి దీన్నినూరియడమ అరచేతియందుసరముగా కుడిప్రకర పల్లునొప్పితిరుగును యిదినూరికోడిగృడ్డుకుపైనపూశి వకదినముపుంచగా ఆపెంకుమెరుపగును యిందు యెరుపు తెలుపు నీలం పసుపు అనివాల్గు జాతులుగలవు పచ్చివేరును గంజినీళ్ళచాతనూరి వస్త్రములోసన్నగాసరి మి అరగంటశేపుశరీరముమీదవేశి వుంచియెత్తివేయగా వేశినచోటున బొబ్బకనుపరచును అరాపుగడ్డమీదు అనగా వాడుసుగడ్డలమీదనున్ను దగ్గుకు రొమ్ముమీదనున్నువేయవచ్చును అనేకమందులతో చేరుచున్నది యిదినిండా చెరుపుచేయువస్తువగనుక నిగ్రహించడమేసుఖం వేరును నూనెలోకలిపి వాయువరోగములకుపూయవచ్చును స్త్రీలుగర్భభిన్నము చేయుటకు దీన్నినూరితిని శరీరసౌఖ్యమును ప్రిధాగాచెరుచుకొనుచున్నా రు దీనికిగర్భసంచిని వుష్ణపరచుగుణములేదు కొందరుచిత్రమూలపుల్ల నైనను దాన్నికొట్టిసన్నగుడ్డలోనుంచి వత్తివలెజేశిగర్భసంచి నోటవుం చిపుండుజేశి పిండమున్ను బయలువెడలజేయుచున్నారు యిదిఅతికవుపద్ర వమైనశేష్టలుజేసును యీచేష్టఅధికారులకున్ను చట్టమునకున్నువిరోధమై నటువంటిదిగనుక యిదిచేయువారికిన్ని చేసుకొనువారికిన్ని కాటిన్యశిక్షు



విధింపబడియున్నది॥ వ్యా॥ నురుగుదబ్బకుపనికిరాదు॥ ని॥ వెలగబంక రుమీ మస్తకీ॥ బ॥ పగడాలు కిచ్చిలిగడ్డ॥ ✻

(దనియాలు.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ మధ్యమరక్తమున్ను మ ధ్యమరుచియగును॥ సా ॥ హృదయమునకు బలమిచ్చును కడుపునందు క లుగు ఆవురుల కపాలమునకు పోనివ్వక కాచును మైకముల తెలివి కలు గునటులజేయును దీన్ని వేచి భుజించుటవల్ల రక్తబేది అజీర్నబేది వీట్ల ను పోగొట్టును చందనముతో చేర్చిపుయ్యగా కాకవల్లకలుగు తలనొ ప్పులపోగొట్టును అనిసూనుతో చేర్చి భుజించగా గుండెసంచికి బలము కలిగి తేపులనణచును చందనం నెల్లివరుగు యిందులతో జలమందు నాన బెట్టి భుజించగా తలతిరగడం మానును కాడిలో చేర్చి త్రాగగా సా రాయమత్తును పోగొట్టును ॥ వ్యా ॥ మరుపు కలుగును ధాతునష్టమగును శ్వాసమునకుకారాదు॥ ని॥ శికరంజబీనే సపర్జల్లీ కోడిగృడ్డు ॥ బ॥ గ సగసా కాపిరిసల్లాతువిత్తులు॥

(కోష్టం.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచి యగును॥ సా॥ వాయువననుసరించిన సకలరోగముల పోగొట్టును రక్త చికరల వీడదీయును విషముల పోగొట్టును వరసజ్వరములకు వుపయో గమగును యీడ్పు కామాలి రాళ్ళడచుట వీట్లను పోగొట్టును ॥ వ్యా ॥ నురుగుదబ్బకు నీరుదారకు కారాదు॥ ని॥ అనిసూక్॥బ॥అకరలకర్ణ॥

(తుంగగడ్డలు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తకరవ రుచి యగును॥ సా॥ బుద్ధినిశౌమ్యపరచును ధాతువృద్ధియగును అందము కలుగు ను ఆకలికలుగును పురాతన జ్వరముల పోగొట్టును గర్భరోగము రక్త చికరల మూలముల వడుమునొప్పి పల్లునొప్పి మొదలగు వాటికి అతిక వుపయోగమగును॥ వ్యా॥ అతికముగాభుజించితే రక్తము సుండును॥ ని॥ కాడి॥ బ॥ జటామాంజి॥ ✻

(జటామాంజి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సౌ॥ గుండెసంచికి గుండెకు బలముకలుగజేయును రక్తబద్ధకములవదలించి బలమునుగ్రహించును దీపనముకలుగును కొత్తమలిఆకురసమందుచాది కండ్లకువేయగా కండ్లయెరుపుమానును ప్రకాశముకలుగును శిరస్సునందు పూయగా వెంట్రుకలు పెరుగును జటామాంజిని ముఖ్యము తలలో కట్టగా అతికముగా వుపయోగించ తలనొప్పి మైకముకనిపించును కండ్లుచెడిపోవును దీన్ని కాకియీడ్పు సూతకజన్ని శ్వాసముతోచేరినదగ్గు కష్టమగుశ్వాసం మందాగ్ని నమలుట క్రిములు యివి మొదలగు రోగములకు వుపయోగమగును దీన్ని సూతకజన్నికియిస్తే విశేషగుణమిచ్చును అయినా అతిశీఘ్రములో దీనివేగము తగ్గిపోవును యిప్పట్లో దీన్నిసిండా వుపయోగించుటలేదు జటామాంజికి దగ్గు రక్తపిత్తం శ్వాసము వుష్ణం కండ్లనొప్పి కుష్టం విషం పురాతనజ్వరములు బేది వాయువు యివియన్నియు నివర్తియగునని మనశాస్త్రములందు చెప్పబడియున్నది॥ వ్యా॥ గుండెకాయకు పనికిరాదు॥ని॥ కత్తిరా॥బ॥ అసకర్॥

(శతకుప్పి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సౌ॥ వాయువులఖండించి దీపనమును కలగజేయును నల్లదబ్బ తెల్లదబ్బ నురుగుసంచి యిందులయందుండు చిక్కుల విడిపించి బలమునిచ్చును యిందునల్లజిలకర మానిపసుపు సమముగాచేర్చి చూర్ణముచేశి యిందుకుసమభాగం తాటిబెల్లముచేర్చి నూరి పోకప్రమాణము దినమునకు రెండుపూటలు భుజించగా యింతకుపై సోపు కషాయముత్రాగగా రక్తబద్ధకములకోశి గర్భమునుకలగజేయును దీన్ని బిడ్డలకుకనిపించు కడుపునొప్పికి వుపయోగపరుచుచున్నారు అయిదు గురిగింజలకుపైగా పెద్దలకుయివ్వవచ్చును ॥ వ్యా ॥ కాకదేహమునకు వాతి



జోకు తలతిరగడముకలుగును॥ ని ॥ నిమ్మపండ్లుషర్బత్తు లేక పుల్లదానిమ్మషర్బత్తు ॥ బ॥ సోపు॥

(చందనం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ సువాసనయు చేదు కలిగియుండును ॥ సౌ ॥ హృదయకమలమునకున్ను నురుగు సంచికిన్ని బలముకలుగజేయును సంతోషముకలుగజేయును కాకననుసరించిన సకలరోగముల ఖండించును పిత్తముచాత కలుగు వేడిమెల శాంతపరుచును కాకసంబంధమగు తలనొప్పులపోగొట్టును బొబ్బలు నవ్వ వీట్ల పోగొట్టును॥ వ్యా॥ ధాతునష్టమగును గొంతుకమ్మును॥ ని॥ తేనె కలకండ॥ బ॥ కర్పూరం పోకవక్క॥

(రేలచింతపండు.)

స్వా॥ కాకయు చలవయగును॥ ప్ర ॥ శుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సౌ॥ బేదియగును వాయువులఖండించి నాలుగువిధములగు సత్తులయొక్క మైలలను శుద్ధపరచును గర్భస్త్రీలకు అతిక వుపయోగమగును శరీరమందుగల లో అవయవములు బైటిఅవయవములయందు గలుగు వ్రణములనాచుకాను చింతపండుతోచేర్చి భుజించ పిత్తజలముల బైటికి వెడలించును సూరత్తుతెగడతోచేర్చి భుజించ వాయువుల ఖండించును కామాల పిత్తజ్వరములు గుండెకాయకు సంబంధమగు నొప్పులకువుపయోగపడును బద్ధకములఖండించును కొత్తమలిఆకురసమున కషాయముచేశి నోరుపుక్కిలించగా గొంతును అనుసరించిన సకలవాపులు స్వస్తమగును నీళ్ళయందునూరి వుడకిబెట్టిపూయగా కీలువాయువులు మొదలగు సకలపట్లను నివర్తించును దీని కాయల పైతోలును పొడిజేశి దానితోకూడా కుంకుమపువ్వున్ను చక్కెరయు చేర్చి పన్నీరువిడచి వుంటజేశి ప్రసవించుటకు వుపద్రవముపడునపుడు యివ్వగా తక్షణం పిండముబైటపడును రేలచింతపండునుమట్టుకుయివ్వగా అతిక కడుపువుపద్రవము వెగటు వీట్లకలగజేయును గనుక బేది వుప్పుతోకలిపి యివ్వవలశినది దీని విత్తులకు ఆకుకున్ను మలముతోయుగుణముకద్దు పైచింతపండుతో మిర

పకాయ వుప్పు చింతపండు చక్కెర అల్లం వీట్లనన్నియు చేర్చి పూరి బిండి లేక తొక్కుజేశి రాత్రిభోజనముతో పోకవక్క ప్రమాణముభుజించుచూరాగా వుదయకాలమందు చక్కగా మలప్రవర్తియగును యీచింతపండును చారుగాకాచి వుపయోగించుకొనవచ్చును దీనిపుష్పమును వేనీళ్ళకషాయముగాజేసి యివ్వడముకద్దు లేలచిగురునువాడ్చి పైజెప్పినట్టు పూరిబిండి లేక తొక్కుజేశి భుజించగా మలబద్ధకముల పోగొట్టును పైచిగురును కూరాకులతో చేర్చి పెదిపిన్ని భుజించవచ్చును దీని వేరుకు జ్వరమును ఖండించుగుణముకద్దు॥ వ్యా॥ కడుపును పెకలించును వాతికలుగును॥ ని॥ బాదాంనెయ్యి॥ బ॥ దానికిమూడింతలు విత్తులేని ద్రాక్షపండు అరపాలు తురింజబీన్॥

(సబ్బు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ లేదు॥ సా॥ రోజాపూలనూనెలో రాచిపుయ్యగా బిడ్డలతలయందుండు చిన్నగజ్జి కురుపులుమానును పావుర మలముతో కలిపి పూయగా గడ్డలుపగులును దీన్ని వర్తిజేశి ఆసనద్వారములోనుంచ గున్మరోగములుమానును యోనియందుంచ పిండముబైటవచ్చును రక్తచిక్కల తెంచును తలలో రాచిముణగగా నూనె మెరుగు మురికి పేన్లు యీళ్ళు చచ్చును యిసుపూల్ విత్తులతో చేర్చి పూయగా సొరి గజ్జిని పోగొట్టును॥ వ్యా॥ యిందు రెండున్నర, నాలుగువరహాలయెత్తు లోనికియివ్వగా చంపును॥ ని॥ బాదాంనెయ్యి లేకమాంసముయొక్క చారును త్రాగి వాతియెత్తవలశినది॥ ✿

(సబ్బుబియ్యము.)

స్వా॥ కాకయు శైత్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము అతికరుచియగును॥ సా॥ దేహముస్థూలించి పుష్టికలుగును అందము కలుగును పాలులేనిబిడ్డలకు పాలులో కాచి వుపయోగించగా వుపయోగమగును ఆహారమగును॥ వ్యా॥ మందమగును కడుపులో కట్టు కలుగును॥ ని॥ పాలు చక్కెర నెయ్యి॥ బ॥ గోధుమపాలు॥ ✿



(జవ్వాదు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ అతికవాసనకలది సంతోషమునుకలగజేయును హృదయములకు పంచభూతములకు అతికశక్తికలగజేయును యిందు అర్ధభాగమును కాలుభాగంకుంకుమపుష్పంచేర్చినూరి పుంజుమాంసపురసమందు బిడ్డలకనుటకు వుపద్రవముబడువారికియివ్వగా అతిత్వరలో ప్రసవించుదురు పైత్యము మూర్ఛ గుండెనొప్పి ఆసనవుపద్రవము యిందులకుఅతికవుపయోగకరమైనది॥ వ్యా॥ కాకసంబంధదేహముగలవారిక్కి కారాదు వూపిరిబద్ధపడును॥ ని॥ చందనము కర్పూరము॥ బ॥ కలియా యిదివకవాసనమిశ్రమము॥

(సన్నలవంగపట్ట.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ మెదడు హృదయము మొదలగుప్రధాన అవయవములకు అతికబలమిచ్చును సత్తులచాతసంభవించెడు సకలమైలలను వాయువులను ఖండించును జన్నిశైత్యముమొదలగుచలవను అనుసరించిన రోగముల పోగొట్టును రక్తచిక్కల తెంచునునోటికంపునుపోగొట్టును రుమీమస్తకితోకషాయముంచిత్రాగగా వెక్కిళ్ళనుపోగొట్టును చనుపాలలో చాది కండ్లయందుంచ ప్రకాశము అతికమగును బంధకములనివారించి కండ్లపరడమునుపోగొట్టును పైపట్టకు కడుపులోనుండువాయువులహరించి మలబద్ధకముచేయుగుణముండుటచాత బిడ్డలబేదిసికిచ్చలలో దీన్నిమిక్కిలివుపయోగించుచున్నారు బలహీనముచాతకలుగు అగ్నిమందరోగం కడుపుబ్బసం అతిచారం వాతి వీట్లకు వుపయోగపరచవచ్చును దీన్నివంట్రిగా యిచ్చువాడుకలేదు చేదుమందులతోను బేదిమందులతోను వగరుమందులతోను చేర్చివుపయోగముచాయబడును కూరలమసాలాతో చేయుటకుయిదిముఖ్యమైనది దీనిచూర్ణము అయిదుముద్దలు యిరువదిగ్రేన్లవరకుయివ్వవచ్చును॥ వ్యా॥ తలనొప్పికలుగును నీరుదారకుకారాదు॥ ని॥ కతీరాఅసరూన్॥ బ॥ తోకమిరియాలు పెద్దలవంగపట్ట॥ ✿

(జాజికాయ.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచి యగును॥ సా॥ అజీర్ణను వేగమునుకాఱును పొరలసంచికిన్ని గుండెకాయకున్ను బలముకలుగజేయును జలదోషముకలుగును వాయువులఖండించి వాయువుల అనుసరించినబేదులకట్టును వాతి ఢోకును నిలుపును వణుకు పక్కవాయువులపోగొట్టును చెవినొప్పి కండ్లపొగ నోటికంపు వాపు వీట్లనుపోగొట్టును దీన్నిరంధ్రముచేశి అఫీనినిలోపలనుంచి ఖజూరకాయనువిత్తుతీశి దానిపైకవచమిచ్చి వుద్దుపిండిదానిపైకవచమిచ్చి యీకవచం రెండువేళ్ళదళముగావుండవలెను యిదివుడికేలాగునపుటమునుంచి పైకవచమునుపారవైచి తేనెచాతనూరి సనగలప్రమాణముమాత్రలుజేశి వకమాత్రభుజించి అందుకుపైవక ఆళౌవుఆవుపాలులో చక్కెరచేర్చి కాచిసాయంత్రం త్రాగుచూరాగా ధాతువృద్ధి అతికమగును రక్తశీతబేదులకున్ను యివ్వవచ్చును॥ వ్యా॥ దీన్నిఅతికముగాభుజించితే గొంతుకున్నుగుండెకాయకున్నుపనికిరాదు॥ ని॥ షర్బత్తేబనఫ్షా॥ బ॥ జాపత్రి॥

(జాపత్రి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ గాలినిఖండించును నీళ్ళనుగ్రహించి సంతోషమునుకలగజేయును గుండెసంచికిబలమిచ్చి దీపనముకలగజేయును నోటికంపుపోగొట్టును ధాతువృద్ధికలిగి పురాతనబేదులఖండించును గర్భమునకుబలమిచ్చి దానినీరునుగ్రహించును దీనినస్యముచాయగా తలనొప్పి కాకియీడ్పుతీరును తేనెతోచాదిప్రాయగానడుమునొప్పిమానును జాజికాయపైనమూయబడియుండుపదార్థము జాపత్రియనుపేరు జాజికాయకుకలిగినగుణములేదీనికిన్నికద్దు అయితెకొంచంవెగటుగానుండును దీన్నిఅవుషధములతోచేర్చడముకద్దు॥ వ్యా॥ తలనొప్పును గుండెకాయకుపనికిరాదు॥ బ॥ వెలగబంక జాజికాయ॥ ❀



(ఇంగిలీకం.)

స్వా॥ కాకయు చలవయగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా॥ గడ్డలనుపగలగొట్టును రక్తస్రావమునునిలుపును గుంతపుండ్లయందు పెరిగెడుమాంసములజీర్ణింపజేయును వాటిదుర్గంధమును పోగొట్టును కాకచాతకలుగుబొబ్బలను సొరిగజ్జి నవ్వ వీట్లపోగొట్టును దీన్నిమైనముతోచేర్చినూరి పుయ్యవలశినది యింగిలీకమైనది పుట్టుసరుకు కాదు పెట్టుసరుకు చేయడముకద్దు పెట్టుసరుకైనది యర్రగానుబళువుగాను సూదులవలెకంబీలుగావుండును రుచివాసనవుండదు నీళ్ళయందుకరగదు దీన్నిపొడిజేశితె అతికమెరుపువర్ణముగానుండును యింగిలికం నీలవర్ణపుమంటగానుండును దీనిలోనికిచ్చుటదుస్తరం అయితె తెనుగువైద్యులు వుపయోగించు అవుషధలలోయిదిప్రధానమైన అవుషధము దీనియొక్కగుణములు చక్కగాతెలుసుకొనుటకులేనందున హిందువైద్యులనమ్మికవుంచియున్నారు యిదిఅప్రయోజకమైనది ఫది మొదలు ముప్పదిగ్రేంన్లవరకుయివ్వవచ్చును నాటువైద్యులు చాడెడులెక్కగాయిచ్చుచున్నారు దీన్నిముఖ్యముగా పొగవేయుటకు వుపయోగపరచవచ్చును గంధకపొగవల్ల దగ్గుకలుగును॥ వ్యా॥ గొంతునువుడకబెట్టును సంకటముకలుగును విషమగును॥ ని॥ చనుపాలు ఆవుపాలు॥ బ॥ మురుదార్శింగు సీసతెలుపు॥

(సూరత్తుతంగ్గేడు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా॥ చక్కగాబేదియగును వాయువ పిత్తం శ్లేష్మములవల్లబుట్టు మైలలచక్కగాపోగొట్టును దీనికషాయమువకభాగము నాలుగుభాగములుజెయితూన్నూనెకలిపిత్రాగగా నడుమునొప్పిమూలబాధ మొదలగుబాధలఖండించును దీనికషాయమందుకాడిచేర్చి శరీరమందుపుయ్యగా శరీరమునందుండు సొరిగజ్జిమొదలగుతామరలు శిబ్బెములుపోవును ఆరనివ్రణములనాచర్మను వెంట్రుకలురాలుటమానును దీనికషాయమందుతేనెచేర్చి యేడుదినములుత్రాగగా కాళ్ళపట్టుకీలువాయువులుతీరును బేది

మందులలో యీతంగేడుపదేపదేవుపయోగపడును మలబద్ధకం నీరెకు-
టకు వుపయోగపరచబడును యిదికొంచంవుష్ణముజేశి కడుపుబాధయు
న్నానోటికి వెగటున్ను కలుగజేయును అయితే ఆరోగ్యముగా బేదియగు
ను పైతంగేడును వేనీళ్ళకషాయముగా జేశి బేది వుప్పుఅను యెప్సక్ సా
ల్టు చేర్చియిచ్చుటవాడుకశీమయిందుప్పు ద్రాక్షవుప్పు శొంటి వీట్లయం
దేది అయినను చేర్చియివ్వగా కడుపువుపద్రవము చాయకనే బేదియ
గును జ్వరచికిచ్ఛలయందు యీబేదిమందునువాడుకగా యిచ్చుచున్నారు
కడుపుపుండు గానుండునపుడు దీనియివ్వకూడదు నేలతంగేడుముక్యముగా
సన్నపేగులయందువ్యాపించి బేదికలగజేయును చన్నిచ్చువాదులకుదీన్నివు
పయోగించగాదీనిగుణములుపాలుయందుకలిగిబిడ్డలకు బేదియగును దీన్నిగ
ర్భిణులకు మూలరోగములకు యిచ్చుటవాడుకలేదు నేలతంగేడుకషా
యము వుప్పున్నుచేర్చియిచ్చుబేదులకు వకవిధపేరుగలదు యిదిసాధార
ణముగా నాలుగుగంటలసేపులోగా బేదులకలగజేయును మిక్కిలికషా
యమున్రత్రాగగా అతికముగాబేదియగును కర్పూరము యిందుప్పు ము
దలగు వుప్పులు బేదులఅతికపరచును నేలతంగేడును పొయిమీదవుంచికా
చుటకంటే దినములుచెల్లునట్లువుంచుటవల్లనున్ను రేవల్చిన్నియును చే
చుటయందును దానిగుణంతగ్గును లేకచెడిపోవును కాపీపాలు చక్కె-
రనున్నుచేర్చగా వెగటునుపోగొట్టి రుచికలగజేసును అప్పట్లోతేయాకు
నీళ్ళవలెనుండును దీన్నిదినదినమున్నువాడుకగా తీసుకొనుటయందుచిట్టా
ముదమువలె ప్రమాణమునుతగ్గించి తీసుకోవలెను యీయాకునుకడుపు
కువొత్తడమువుంచగా బేదియగుననికనుపరచివుంటున్నది నేలతంగేడు
చూర్ణమును అర్ధము మొదలు రెండుడ్రాములవరకు యివ్వవచ్చును దీ
న్నిదాత్రివుప్పుతో చేర్చియివ్వగా కడుపు వుపద్రవముల్యాకవుండుటకు
కొంచంశొంటిపొడిచేర్చియివ్వగా బేదిచక్కగాఅగును చక్కెరలోనున్ను
అనుపానముచేశియివ్వవచ్చునుఅయిననుకషాయముతేగుమైనది నేలతంగ్గే
డైనది అనేకదేశములందుండివచ్చుచున్నది అవిరూపములయందును బేద



మూలుకలిగియుంటున్నది తెర్నల్వేలియను గ్రామమందలి పైరైవచ్చు తం
గేడాకుశ్రేష్టమైనది నేలతంగేడు చేదున్ను వెగటుగలదిగానుండును॥ వ్యా॥
కడుపులోపీకిడం వాతియు కలుగును ॥ ని ॥ కాడలులేకుండా యేర్పరచి
బాదాంనెయ్యి పసుపుకరకాయ గులేబునబ్బా చేర్చుకోవలశినది॥ బ॥ సూ
రత్తుతెగడ లేక అర్ధభాగం పసుపు కరకాయ పాత్రికె భాగం తేబ
నబ్బా॥

(తిప్పతీగె.)

స్వ॥ కాకయు చలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగు
ను॥ సౌ॥ దగ్గు కామాల మూర్చ వాకరి వీట్లకు వుపయోగమగును కఫ
మునుకోయును పిత్తవాయువ జ్వరముల పోగొట్టును దీపనము కలుగును
ధాతువృద్ధియగును తిప్పసత్తుతో నెయ్యి చక్కెరచేర్చి భుజించగాయిం
ద్రియమువృద్ధియై ధాతువృద్ధియగును మజ్జననుసరించిన రోగములఖండిం
చును పిత్తశాంతియగును దీనితోవెదురుప్ప యేలక్కాయలు కలకండచే
ర్చి భుజించ మేహమును ఖండించును॥ వ్యా॥ మందించును కడుపులో ఆ
మముచేయును॥ ని॥ ఆవుపాలు నెయ్యి కలకండ॥ బ॥ అత్తిపాలు లేకఅత్తి
కల్లు॥

(జిలకర.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తకు-వరుచి
యగును॥ సౌ॥ వాయువులఖండించును రక్తబద్ధకములకోయును చనుపా
లను నీరునువృద్ధిజేయును దీపనమును కలగజేయును కడుపుబ్బడమును తీ
ర్చును అజీర్ణములహరించును దీన్నినిమ్మపండ్లరసమునననానబెట్టి నెయ్యి
చక్కెరచేర్చి లేహ్యముచేశి భుజించగా పిత్తవాయువచాతకలుగు సకల
రోగములఖండించును ఆకలిఅతికమగును జిలకర కారముగా మంచివా
సనగావుండును లోనతైలముండును దీన్ని యింగ్లీషువైద్యులు నిండా వు
పయోగించడములేదు జిలకరను గట్టిగా గొజ్జుగాజేశి వాయువచాతవు
పద్రవముపడునప్పుడు కడుపుమీదపట్టువేయవచ్చును దీన్ని మనదేశమందు
సాదారణముగా కషాయములతోను లేహ్యములతోను చూర్ణములతోను
చేర్చుటకద్దు జిలకరవడజేశి యిచ్చునటువంటి యోగముకద్దు దీన్ని ఛది

పోగొట్టును గుండె మట్టిగుండె గుండెకాయ నీరుదార రొమ్మునీట్లయం దుండు బద్ధకములపోగొట్టును నేత్రములకు తడిసంచికిన్ని నొప్పి కలుగజే యును గాలినిఖండించును గుతేగొజుబాక్ అనుదానితో చేర్చి కషాయ ముంచిత్రాగగా మూర్ఛ హృదయము వణకడము యివిమానును దీన్ని పాషియావుషాక్ శీమఅత్తిపండుతో చేర్చి భుజించగా దగ్గు శ్వాసం శ్వా సబద్ధం వాయువ ప్రక్కశూల గుస్మం ఏట్లకు వుపయోగపడును శిక్కం జబీనుతో చేర్చి యివ్వగా దినములు చెల్లిన జ్వరములశాంతపరచును దీని రసమందు గరుడపచ్చరాయినిచాది వకబుడ్డిలోనుంచి యిరువదివకదినం సూర్యపుటమందుంచి కండ్లయందుంచుతూరాగా కండ్లయందు నీరుకార డం కండ్లపొగ యివితీరును దీన్నిచూర్ణముజేశి సమం తెల్లచక్కెరజేర్చి ది నం రెండువరహాలయెత్తు చిత్రినెలమొదలు ఆనినెలవరకు భుజించగా యి ట్లు దినమ్ము తప్పక భుజించువారికి ఆసంవత్సరం ఆకీరువరకు యెట్టిరోగ మున్ను కలుగనేరదు దీని ద్రావకమునకున్ను యిదేగుణమగును॥ వ్యా॥ కా క దేహమునకు కారాదు॥ ని॥ చందనం, శిక్కంజబీను॥ బ॥ కర్ బన్॥ ❋

## (కాచికాయ.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్షువరుచియ గును॥ సా॥ దాహమునణచును దీని ఆకురసమునువిరచి చక్కెరచేర్చి త్రాగ గా గుండెకాయసంబంధమగు రోగములను వాపున్ను పోవును సూరి పూ యగా ఆసనమందుకలుగు నవ్వ పుండు మొదలగునవి పోవును దీన్ని కషా యముంచిపుక్కిలించ పల్లునొప్పి చిరునాలుక పెరుగుట కుతికనొప్పి యి గురువాపులుతీరును యిందుచే శుచిత్వము చాయగా స్త్రీలకు తెలుపుపడ డము మానును దీనికాయలకున్ను ఆకులకున్ను వకేగుణము దీనియెండిన కాయలను కషాయముంచిత్రాగగా నీరుకట్లను పగలగొట్టును మలము చక్కగా దిగును ॥ వ్యా ॥ నీరుదారకు పనికిరాదు ॥ ని ॥ చక్కెర కలకండ॥ బ ॥ కార్ నజ్॥



## (తామరపుష్పం.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచి యగును॥ సా॥ హృదయమునకుబలముకలుగును కాకనుశాంతపరచును కాకచేతకలుగుజ్వరములపోగొట్టును దాహమునణచును నిద్రబట్టును ని ద్రలోయింద్రియము పొంగిపోవుటమాన్పును లోవెలియందుండు పుండ్లను మాన్పును తలనొప్పి రొమ్ముయందడం దగ్గు వీట్లకు వుపయోగమగును॥ వ్యా॥ నీరుదారకుపనికిరాదు ధాతునష్టమగును॥ ని॥ కలకండ పన్నీరు॥ బ॥ సీమతుత్తివిత్తులు గులేబనబ్షా॥

## (మొగిలిపుష్పం.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచి యగును॥ సా॥ మెదడుకు హృదయమునకు బలమిచ్చును అవయవముల స్వభావముల అతిశయింపజేయును సకల అవయవములకు బలమిచ్చును దీన్నిమంచినూనెలోనానబెట్టిశరీరమందు పూయుచూరాగా పెద్దవ్యాధి మేహవ్రణములు సొరి గజ్జి నవ్వ పొడలుమాని దేహముశుద్ధియగును మొగిలివేరునుకషాయముజేశి ఆకషాయములోచక్కెరజేర్చి షర్బత్తుజే శిత్రాగగా పైజెప్పినగుణములన్నియుజేయునుగాక స్ఫోటకమురానిబిడ్డ లకు యిచ్చుచూరాగా స్ఫోటకములురానేరదు వకసమయంవచ్చినా మూడునాలుగుబొబ్బలకుపైరానేరదు మొగిలిపువ్వును కాల్చినబూడి దెనువ్రణములమీదచల్లగా త్వరలోమానును॥ బ ॥ యఱ్ఱమానిపట్ట లేక వత్తంగివిత్తులు॥

## (తాళిశపత్రి.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచి యగును॥ సా॥ దీన్నిచూర్ణంజేశి పెరుగు అనుపానమందుభుజించగా శ్వా సదగ్గులు బేది రక్తమూలంమానును కాడిలోకలిపిపూయగా తలనొప్పి కంఠమాల గుస్మంమానును పొడిజేశిపల్లుతోమగా పల్లునొప్పిమానునుయి గుళ్ళకుబలముకలుగును దీన్నిపొగబట్టగా గాలిచెరుపుపోవును ॥ వ్యా॥ కాక దేహమునకుకారాదు ॥ ని ॥ కత్తిరా॥ బ॥ లేదు॥ ❋

(తానికాయ.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ శుద్ధరక్తము తఱుఁవరుచియగును॥ సా॥ దీపనముకలుగజేయును గుండెసంచినిబలపరచి బేదియగును తలనొప్పి జ్వరం మూలంవీట్లకు వుపయోగపడును దీన్నిచూర్ణముజేశి సమంచక్కెరచేర్చి దినమునకు రెండుపూటలవంత్తున వకవరహాయెత్తువేనీళ్ళలోభుజించగా నోటనీరువడియుట మాన్పును కండ్లకుఅతికప్రకాశము కలుగజేయును దీనికివగరుకద్దు మేహవ్రణములకు చాదివేయవచ్చును అనేక అవుషధపట్టీలలోచేరుచున్నది॥ వ్యా॥ పేగులయందు పాచిచేరును॥ ని॥ తేనె చక్కెర॥ బ॥ వేచిననెల్లిపప్పు॥ *

(తెగడ.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును ॥ సా॥ బేదియగును శొంటిచేర్చిభుజించగా శరీరమందుగలపురాతనవాతజలములపోగొట్టును బద్ధకములవదలించి రక్తమిఱుఁఅవీడదీయును గుండెసంచినిశుద్ధపరచి కపాలమందుగలమైలలవీడదీయును కాబులికరకాయతో చేర్చిభుజించగా ప్రకఁవాతములపోగొట్టును కాశియాద్నునివర్తియగును పైత్యముముదలగువాటికి వుపయోగించవచ్చును బాదాంనెయ్యి అవిశివిత్తులు వీట్లతోచేర్చిభుజించగా రొమ్మునొప్పిదగ్గు వీట్లనుపోగొట్టును॥ వ్యా॥ పేగులకుపనికిరాదు గర్భమందువుపద్రవమును పుట్టించును మైకముకలుగును ॥ని॥ దానిపైబొరదునుచీవి బాదాంనెయ్యిల్యాక అవునెయ్యిలోపొర్లించుకోవలశినది ॥బ॥ కంబళిబూచిమానిఅడుగుపట్ట॥

(ఏనుగపిప్పళ్లు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా॥ జన్ని శైత్యముముదలు వాతపిత్తశ్లేష్మమువల్లకలిగెడుసకలరోగములనున్నుచకఁగాఖండించును దీన్ని తేనెలోనానబెట్టిభుజించగా కఫరోగముదగ్గునునివర్తిచేయునుఅజీర్ణములపోగొట్టికడుపువుబ్బసములమాన్పును॥ వ్యా॥ కాక అతిశయించును ॥ని॥ నిమ్మపండ్లరసముచక్కెర॥ బ॥ శొంటి॥



(పిప్పలిమూలం.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా॥ శైత్యములఖండించి సంతోషములపోగొట్టును నీరుయెండగొట్టును దీన్నిచూర్ణముచేశిముకుఁనస్యముచాయగా రొమ్మునణచడము మూర్ఛ మైకము ప్రజ్ఞతప్పిపోవడము వికారచేష్టలు పిచ్చివీట్లనుపోగొట్టును కఫమునుహరించి వాయువులఖండించును॥ వ్యా॥ కాకశరీరమునకువుపయోగపడదు॥ ని॥ నెయ్యి పాలు॥ బ॥ పిప్పళ్లు శొంటి॥

(పిప్పళ్ళు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా ॥ శైత్యముపోగొట్టును గుండెకాయను అనుసరించినబద్ధకములవీడగొట్టును దీపనముకలుగును గుండెసంచికిబలముకలుగజేశి ధాతువృద్ధికలగజేయును దీనినిమేకగుండెకాయలోనుంచి కుమ్ములోచెక్కిఁవుడకనించి నేత్రములయందుపిండగా రేచీకటి చూపుమందం నివర్తియగును కండ్లకుప్రకాశముకలుగజేయును మైలలకోసను దీన్నిపొడిజేశి తమలపాకులరసమున్ను తేనెయుకూర్చి బిడ్డలకుయివ్వగా గోశజ్వరములమాన్పి కడుపులోనిపులుపునుపోగొట్టును పిప్పళ్ళైనదికొంతనిడివిగాపైగమిట్టపళ్లముగానుండును యిందులోబీజములుండును యిందుకుకరినకారము విరవిరమనడము కొంతవాసనయున్నుకద్దు మిరపజింజలకుకలిగినగుణములన్నియుయిందుకద్దు పిప్పళ్ళనుమిరపగింజలకుబదులుగా వుపయోగించవచ్చును యిదిఅనేక అవుషధదినుసులతోచేరుచున్నది ప్రత్యేకముగావుపయోగించుటలేదు తెనుగువైద్యమునందు పిప్పలి పిప్పలిమూలంవుపయోగమగుచున్నది పిప్పళ్లనులేహ్యముచేశి యివ్వవచ్చును పిపళ్ళుమెనిమిదిభాగములు జీలకర ఫదిభాగములుతూచి వేరువేరుగాతిన్ననికాకజేశి చూర్ణించిపూటకు ఛలవయెత్తు తేనెలో దినమునకు రెండుపూటలువుచ్చుకోగాకొంతదగ్గులుమానును॥ వ్యా॥ తలనొచ్చును కాకఅతికమగును॥ ని ॥ చందనం వెలగబంక పన్నీరు॥ బ॥ తెల్లమిరియాలు శొంటి రుద్రజడ ఆకు॥

(రుద్రజడ.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తకువరుచియగును॥ సో॥ సకలకండలను కరగజేయును నిద్రబట్టును మెదడునుసంబంధించిన బద్ధకములవదలించును దీన్నిపరిమెళించువందునకాకసంబంధమగు తలనొప్పులను గాళిచాతకలుగుచెరుపులు హృదయకమలమువణకడము వీట్లనుపోగొట్టును దీనిపసురునందుచక్కెరచేర్చిత్రాగగా రొమ్మునొప్పి స్వాసం దగ్గునుపోగొట్టును గాలినిఖండించును పేగులకుబలమిచ్చును దీన్నినమిలితినడమువల్ల నోరువుడికినదిమానును దీనిబీజములనానబెట్టి భుజించుటచాతసకలవిషములపోగొట్టును వేచి లేక పన్నీరుకషాయముజేశి త్రాగగా కడుపుకుట్టు కడుపులోపీకడం రక్తబేదివీట్లనుపోగొట్టును దీన్నికండ్లయందుపూయగా కండ్లనొప్పిమానునుదీన్నిబీజములకు కొళకొళమనుగుణముకద్దు దీనివేడినీళ్ళలోవేశినానబెట్టి మేహం అతిచారం వీట్లకుయివ్వవచ్చును పసురునుచెవియందుపిండగా చెవినొప్పితీరును సీమలోపరిమెళమునకై భోజనపదార్థములతోదీనిచేర్చడముకద్దు॥ వ్యా॥దీన్నిఅతికముగా ఆఘ్రాణించడముచాత మెదడునందుకాకబుట్టును॥ ని॥ తామరపుష్పం॥

(ద్రాక్షపండు.)

స్వా॥ కాకయు చలవయగును ॥ప్ర॥ శుద్ధరక్తము అతికరుచియగును॥ సో॥ మలమునువదులుజేయును గుండెసంచిని పేగులను శుద్ధపరచును ధాతువృద్ధియగును నుఱుగుగుండెకాయలోను నీరుదారలోనున్నగల వ్రణములఆర్చును దీన్నికాడిలోచేర్చిభుజించగా కామాలల పోగొట్టును దీనికిసమంమిరియాలు చేర్చిభుజించ నీరునందురాళ్ళణచడం చుక్కచుక్కగా నీరుదిగడంమానును దీన్నిఅనిసూనుతోచేర్చివుడకబెట్టి ఆకషాయమందుబాదాంనెయ్యికలిపిత్రాగగాదగ్గులపోగొట్టును దీన్నిమేకక్రొవ్వుతోచేర్చినూరిగడ్డలమీదుపట్టువేయగా గడ్డలుపగులును యిందు అనపపప్పుపిండిన్ని జిలకరయును చేర్చినూరి బీజములందుచరమగా బీజమందుకలుగు వాపులపోగొట్టును యీలాగుననె సారాయిలోనూరిచరమగాగడ్డలు బొబ్బలు ముదలగునవి మానును ॥ వ్యా॥ కాక దేహమునకు పనికిరాదు॥ ని॥ సిక్కంజబీను ॥ బ॥ విత్తుద్రాక్ష॥ ❀



(తుత్తినాగం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ శుద్ధరక్తముఅశుద్ధరుచియగును॥ సో॥ తుత్తినాగగిన్నెలయందు భుజించుటచాత హృదయమునకు గుండెసంచికిన్ని బలమిచ్చును హృదయము అదరుట మాన్పును దీన్ని భస్మముజేశి కండ్లయందు వుపయోగించ కండ్లయందుండు మైలలపోగొట్టును దీన్నిచాదిపుయ్యగా పడలు తామరలు మానును తుత్తినాగము తెలుపునీలముకలసిన రంగుగానుండును తళతళమనుకాంతిగా గడ్డగానునుండును దీన్ని లోనికిచ్చుటలేదు భుజించు పదార్థముల తుత్తినాగగిన్నెలయందు వుంచుటచేడుగు॥ వ్యా॥ మట్టిగుండెకాయకుపనికిరాదు॥ ని ॥ తేనె॥ బ॥ నల్లసీసం లేక తెల్లసీసం॥ ❀

(తుత్తిచెట్టు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము మధ్యమరుచియగును॥ సో॥ రొమ్మునొప్పి మూలం పుండ్లు జ్వరము వీట్లకువుపయోగమగును మడ్డిని అనుసరించిన రోగముల బాగా ఖండించును నీరును అతికముగదించును నీరుదారలయందుండు పుండ్లనుమాన్పును దీని ఆకునునూరి గడ్డలమీదువేయగా కరిగిపోవును దీనిఆకుకషాయము నడుమునొప్పి రక్తమూలం వీట్లను పోగొట్టును దీనిఆకును శుద్ధజలమందు వకరాత్రినానబెట్టి వుదయమందుపిశికి వడగట్టి ఆవుపాలుచేర్చి త్రాగగా మూలరక్తమును శీఘ్రముగామాన్పును దీనికొయ్యలనుకట్టగాకట్టి పాలునుకాచునపుడు కలియబెడుతూరాగా సుండినతర్వాతదించి రాత్రియంతయు కదలకవుంచి వుదయమునమెత్తగా చక్కెరవలెయగును యిందుయేలంకల పొడిచేర్చి భుజించుతూరాగా మేహమునను సరించిన సకలరోగములనున్ను నివర్తిజేయును దీని విత్తుల చూర్ణమును పాలులోచేర్చి కాచి చక్కెరచేర్చి త్రాగగా ధాతువృద్ధి అతికరించును తుత్తిచెట్లయందు అనేకజాతులుక

లదు దేశముల భూసారములకు తగునట్లు భేదించి యుండును తుత్తి ఆకులో కొళకొళమనుఆకును జలమందుచేర్చి కాచి నొప్పికలిగియుండు స్థానములందు వొత్తడముంచగా నొప్పి శాంతమగును పచ్చిఆకు అయినను యెండినఆకుఅయినను కషాయముంచి పాలుచక్కెర చేర్చిత్రాగుచూండగా మేహకాకలపోగొట్టును తుత్తిఆకుతో పెసలపప్పు వుల్లిగడ్డలుచేర్చి కూరజేశిభుజించగా విశాలముగా మలముజారును తుత్తిఆకునువాడ్చివాపులకు కట్టవచ్చును యీఆకును అన్నముతోచేర్చినూరి గడ్డలకుకట్టగా శీఘ్రముగాపండిపగులును తుత్తివేరును ఆవిరికషాయముజేశి జ్వరములకు యివ్వవచ్చును తుత్తివిత్తులకు మలమునువదలించుగుణముకద్దు నాలుగుఅవున్సులు తుత్తివేరు రెండుఅవున్సులు విత్తులేనిద్రాక్షపండు వీట్లను అయిదుపైంట్లజలమందువుంచి మూడుపైంట్లువుండునటుల కాచిదించి కదలకవుంచి మడ్డీ దిగువనిలుచునటుల వడిగట్టి తేటగావుపయోగించుకోవలెను యీకషాయము మధురముగానుండును నీరుచురుకు దాహం శరీరమంటలు అత్యుష్ణములు ఆయాసంవీట్లకు యివ్వవచ్చును॥ వ్యా॥ మందమగును॥ ని॥ పాలు చక్కెర ॥ బ ॥ చిన్నతుత్తి లేక శీమతుత్తి॥ *

(మైల్‌తుత్తము.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా॥ కండ్లకు ప్రకాశమును కలగజేయును కండ్లయందునీరుకారుటయు సకలవ్రణములను పుండ్లను యెండజేయును దీన్ని నూనెలోచేర్చినూరి పుండ్లమీదపూయుచూరాగా పుండ్లనుఆర్చును యీవుప్పుస్వభావముగానే వుత్పత్తియగుటలేదు యిదిపెట్టుసరుకు దీన్ని పూర్వీకులువుపయోగముచేశినందుకు సందేహములేదు దీనిరంగునీలముగాను వాసనవుండదు వకవిధమగు వగరు వెగటు గలది గాలిలోనుంచగా పొడిపొడియగును జలమందుకరుగును వేచగా ముందుకలిగియున్న అందుండు జలముపోవును అప్పట్లో పచ్చతెలుపుకలశిన పొడియగును అగ్నిఅతికముగావేయ అందుండుద్రావకం బయలువెడలి తాంబ్రవర్నమై తుత్తము కలిపిన



పొడినిలుచును జలంనీలిరంగుగానుండును అందుయినుము లేక తుత్తినాగ తగుడువేయగా తాంబ్రము వాటిమీద నిలచి తాంబ్రవర్నము కలుగును యీపరీక్షచాత తాంబ్రమువున్నదని లేదని తెలుసుకోవచ్చును తురుసును తాంబ్రముతోకలిపి గంధకద్రావకమునుచేర్చి చాయబడ్డది కాకియీడ్పు సూతకజన్ని వరసజ్వరములు పురాతనరక్తబేది అతిచారం వీట్లకుయివ్వవచ్చును విషముతిన్నవారికిన్ని దీన్ని వాతికియివ్వవచ్చును యెండనివ్రణములయెండగొట్టును దుర్మాంసములకరగజేయును కొంచముగా జలమందుకలిపి కన్నునొప్పికి తంతిమేహమునకు నీరుదారలోను వుపయోగపరచవచ్చును దీనికి విషగుణమువుండుటవల్ల బహుజాగ్రతగా వుపయోగించవలెను నరములకు బలమిచ్చుగుణము దీనికికద్దు విషమించునటుల భుజించగా వాతిభ్రాంతులకుగల లక్షణములు దీనికికద్దు తురుసుపొడికి అతికకారముకద్దు దీన్నిపూశి పైకిచల్లనీళ్ళనుపోయవలశినది ॥ వ్యా ॥ వాతికలుగును॥ ని॥ శుద్ధిచేశియివ్వవలెను॥

(తులశి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తకుటవరుచియగును ॥ సా॥ హృదయమునకు బలమిచ్చి సంతోషమునుకలుగజేశి చనుపాలువృద్ధియగును రక్తచిక్కులనివర్తించి ఆకలికలుగజేయును గుండెకాయకు బలమిచ్చును దీన్ని పరిమెళించునందున పీనసముల పోగొట్టును దీని ఆకును నమలడముచాత దంతములనొప్పిమానును దీని పసురును రొమ్మునపూయగా రొమ్మువాపును పోగొట్టును దీనివిత్తులను పాలులోకాచిత్రాగగా ధాతువృద్ధియగును దీనిఆకును నూనెలోవేశికాచి చెవియందుంచగా చెవినొప్పితీరును వేరును కషాయముంచి జ్వరములకు యివ్వవచ్చును ఆకురసమును బిడ్డలకుయివ్వగా దగ్గులుగుణమగును నిమ్మపండ్ల రసముజేర్చి గజ్జి శిబ్బెములు తామరలకుపూయగా గుణముకలుగును తులశివిత్తులను వేనీళ్ళకషాయముంచిత్రాగగా వుష్ణదగ్గులుమానును॥ వ్యా॥ దీన్ని అతికముగా ఆఘ్రాణించతలతిరుగును కండ్లపొగగల్గును॥ని॥రుద్రజడ॥ *

(దూదరిసపేద్ దూదిరిసురుక్.)

స్వా॥ కాకయు సత్తగును ॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ దీపనముకలుగును ధాతువృద్ధియగును దీన్నిచూర్ణించి పాలుచక్కెరచేర్చి కాచిత్రాగగా యింద్రియము వృద్ధియగును పుష్టికలుగును అందముకలుగజేయును కాకనుచల్లార్చును॥వ్యా॥లేదు॥ ❋

(యింద్రకాయరాయి.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తముఅశుద్ధరుచియగును॥ సా॥ నేత్రములయందు కలుగు సకల రోగముల పోగొట్టును కండ్లయందుకారెడు జలమునునిలుపును గాయము పుండ్లు వ్రణములు మొదలగువాటియందుకారెడు దుర్నీరుల నుండబెట్టును దీన్ని సన్నగా పొడిజేశి బంగారు వెండి సామానులుతోమగా విశేషప్రకాశముకలుగును దీనిచాది శరీరమందుపూయగా శరీరమందుగల తామరలు మొదలగునవి పోవును దేహముశుద్ధియగును॥ వ్యా॥ లేదు॥ ❋

(మడియంద్రకాయి.)

స్వా॥ చలవయు నీరగును॥ప్ర॥ శుద్ధరక్తము అతికరుచియగును॥సా॥ ధాతువృద్ధియగును దీనితోకూడా సోపు కాద్‌పిన్ చేర్చివుడకబెట్టివంచిత్రాగగా రక్తబద్ధకముల పోగొట్టి నీరుద్వారమునందు రాళ్ళువుండె నేని తత్క్షణంబైటవెళ్ళును దీన్నికొట్టిపిండిత్రాగగా హృదయము అదరుటమానును దీన్నికొట్టి ముల్లువిరిగినతావునకట్టగా ముల్లుబైటవచ్చును దీనికండ్లనుతీశి కుళిశముచేశికట్టగా వరసజ్వరములుమానును దీనికాళ్ళనుపోగొట్టి కడుపుచించి శుద్ధపరచివుడకబెట్టి ఆజలమందునాటుగోదుములనూకవేశి కాచి త్రాగుచూరాగా దగ్గు కఫం శరీరముయుండడం హస్తిజ్వరం మొదలగునవిమాన్పి మూలరోగములకు అతికవుపయోగమగును దీన్నినూరి కుచములమీదువుంచికట్టగా కుచములందుగల చలది వ్రణం మానును దీనిబూడిదె వకభాగం జెంతియానా అరభాగం కుందిరకర్రం పదిభాగములు యీమూడున్ను చేర్చిచూర్ణించి దినమునకు మూడుంముకాల్లు వర



హాయెత్తు శుద్ధజలమందు మూడుదినములుతీసుకోగా పిచ్చికుక్కకాటు విషముతీరును దీనిబూడిదెను తేనెలోమర్ధించి కాళ్ళపగుళ్ళకు పూయుచూరాగామానును॥వ్యా॥నీరుచారకుపనికిరాదు॥ని॥సూరత్తుకావురాయి॥

(ఇనుము.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తకుర్‌వరుచియగును॥ సా ॥ యినుమునుచక్కగాకాచిజలమందు అద్ది త్రాగుచూరాగా ధాతువృద్ధియగును పేగులయందుండుపుండ్లను ఆమును అతిచారబేదిఅజీర్నబేది గ్రాణిబేదివీట్లనుపోగొట్టును గుండెసంచికిబలమిచ్చును మూలరక్తమునునిలుపును అపానవుపద్రవమునుపోగొట్టును పిచ్చికుక్కవిషమునుపోగొట్టును కామాలలపోగొట్టును పైజలమునందుకలకండచేర్చిషర్బత్తుచేశిత్రాగగా హృదయము అదరడం వాపుమాని గుండెగుండెసంచివీట్లబలహీనములపోగొట్టును ధాతువృద్ధియగును యినుమునుముందువలెకాచిచల్లజలమందు అద్దిత్రాగగా కుసుమరోగములు సకలవిధరోగములనుపోగొట్టును ॥ వ్యా ॥ వుష్ణదేహములకువిరోధించును యినుమువుత్పత్తివస్తువు ఆక్సిజన్ అనువాయువతోను గంధకముతోను కలశియుండుటవాడుక ద్రావకములతోచేరి అన్నబేదిమొదలగు వుప్పులగుచున్నది యినుముతో నల్లసీసమునుచేర్చివూదగా అందుండుదోషములుపోయి పరిశుద్ధమైకొరుగును కొంతచెట్లయందును రక్తమందును యినుమువుంటున్నది మట్టిలోనుంచియినుము వుత్పత్తియగుచున్నది యిండియాదేశమందు నల్లయిసుకలయందు కొంతస్థళములయందు రాళ్ళయందు యినుమునెత్తుచున్నారు యినుముపరిశుద్ధమై అగుపడుటకఠినము పరిశుద్ధమైనయినుము నీలముకలశిన తెలుపుజాడగానుండును తోమగా మెరుగుకలుగును రుద్దగావకవిధవాసనకలుగును నాలుకకువగరుగానుండును కొట్టిరేకుగాచాయవచ్చును కంబిగాయీడవవచ్చును చల్లగాలితగిలితేతుప్పబట్టును కాంతముయినుమునుగ్రహించుకొనును యినుమును మంటచాతను తడితగులునటులవుంచినాగాని గాలియందుండు ఆక్‌జెన్ అనువాయు

వచేరి భస్మముగానైనను శింధూరముగానైనను అగును యినుముచేరి వుండుటయందు మాశికాయి వేసినీళ్ళకషాయము చేరిస్తె నల్లమడ్డిదిగువనిలుచును యినుముచేరియుండు అవుషధములగురించి తెలుసుకోవలశినముఖ్యవిషయమునైనవి దోషములేని యినుమునుభుజించగా దోషముచాయదు అయితె అదికడుపులోనికిపోగానేగుణభేదముకలిగి. అవుషధగుణమును చూప్రును యినుముచేరిన అవుషదములెల్లను రక్తమందుచేరి కలశి అందుండు అణువులను అతికపరచి ఛాయను అతికముగామెరుపుజేయును అదెట్లనగా పాండురోగముగలవకస్త్రీయొక్కరక్తమును పరిశీలించి అందుండు అణువులు॥ ౪౮॥ భాగములైవుండునపుడు కొంతదినములు యినుమునుయిచ్చి మరలరక్తమునుపరిశీలించగా అణువులు॥ ౯౫ ॥ భాగములుమొత్తమందు అతికముగావుండినది తెలుపెక్కినశరీరమున్ను పెదవులు నేత్రములు చంపలున్ను ఛాయతిరిగి ముఖమునందు తేజస్సుకలిగినదనిసూచించిన్నది హాయమునుభుజించుచూవుండగల, వార్లమూత్రమందును చనుపాలుయందును హాయము చూడవచ్చును. హాయమునుభుజించగా మలమునలుపెక్కి దుర్వాసనగానుండును ద్రవ్యరూప హాయ అవుషధముల శేవించగా నాలుకనలుపెక్కును జీర్ణశక్తివిశేషించును ఆకలిఅతికమగును ధాతువులకుతీవ్రగతినికలిగించును శరీరసౌఖ్యమునుయిప్పించును. కొందరికియినుముసంబంధమైన అవుషధములు కడుపునమంటపుట్టించును. హాయమును అతికముగాభుజించి తేవిషమించుగుణముబుట్టును॥

శరీరమునందుండె అతికరక్తముజారినైనను లేక వేరువిధముననైనను కలిగెడుపాండురోగములకు హాయశింధూరమైనను లేక అన్నబేదిశింధూరమైనను యివ్వవచ్చును సాధారణముగా కలిగెడుదుర్బలములకు హాయముచేరిన శాంతమైన అవుషధముల వుపయోగించవచ్చును కంతమాల సంబంధముగలమేహరోగములకు అయోడయిక్ కలశియుండుహాయమునుయివ్వగా నిండాసౌఖ్యమునుకలగజేయును హాయముచేరినమందులు కడుపులోదుగుణములకలగజేశినను కురాసానివామమైనను కోసియంఅను అవుషధముచేర్చియివ్వగాదుగుణములపోగొట్టును హాయంభుజించుతరి పులుసున్ను పులుపుగలఫలములు పదార్థములునివర్తించవలెను హాయమును బహుదినములుభుజించునెడ॥ ౧౦॥దినములు విడచివిడచిభుజించవలెను లేకబేడికియిస్తేహాయముయొక్కమంచిగుణమును అతికపరచును పాండురోగములకు రక్తముకావలశినవరకు చేరుపర్యంతం యివ్వవచ్చును రక్తమందుహాయం అతికమైయ్యేనేని అతిస్థూలరోగముకనిపించును జీర్ణమందమగును శరీరస్థితతప్పిబ్బులగును తాపరోగమందు రక్తముకట్టి వుండునపుడు అతిస్థూలరోగముకనిపించును స్వభావముగారక్తపుష్టిగల దేహులకున్ను హాయమును యిచ్చుటమానవలెను పరిహారము నెయ్యి పాలు మాంసం మొదలగునవి॥ బ॥ మండూరం॥ ❋



(మండూరం.)

స్వా॥ కాకయు గ్రాహ్యముగును ॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సౌ ॥ మండూరమునుకాడిలోనూరియండబెట్టగా శుద్ధియగును సకలదోషములపోగొట్టును గుండెసంచికి బలమిచ్చును రక్తవాతి నీరువిశేషించిదిగడం గర్భశ్రీలకుకలుగురక్తస్రావము వీట్లనుపోగొట్టును మూలరోగములపోగొట్టును లోనుండుఅవయవాదుల పుండ్లనుపోగొట్టును వకరూకమొత్తుమండూరమును కోడిగ్రుడ్డుపసుపుజనలోభుజించగా ధాతువృద్ధి అతికర్షించును శికంజబీనులోచేర్చిత్రాగగా అవుషధవిషముల పోగొట్టును తేనెలోచాదిపట్టువేయగా గడ్డలు శ్రీలకుపాలుకట్టుకోవడము కరగగొట్టును కండ్లయందుంచగా కండ్లరెప్పలయందుండు గ్రాహ్యాములనివర్తించును చెవులకువుపయోగించగా చెవులనొప్పిని పోగొట్టును జలమున్ను తేనెయునుసమముగాచేర్చి అందుమండూరమును యిరువదివకతూరి నూరిసూరియండబెట్టిపిమ్మట దానిమీదుమూడంగుళములపొడవు నిలుచునటులజెయితూక్ నూనెనుపోశిమూడ్డెంటవకభాగంసుండకాచి దినమున్నువకవేలుతోమొత్తిభుజించగా శరీరమందుండుమైలలఖండించి అందముకలుగును ధాతువృద్ధియగును యిందుతోతేనెచేర్చి లేహ్య

మువలెచేశిభుజించగా దానికిన్నియిదేగుణమగును॥ వ్యా॥ నరుగుగుండె కాయకుపనికిరాదు॥ ని॥ బాదాంబంకి॥ బ॥ యినుము॥ ❋

## గచ్చకాయ.

స్వా॥ కాకయు గ్రాహ్యామగును॥ ప్ర॥ మంచిరక్తము చేదురుచియగును ॥సౌ॥ గచ్చకాయలు తెలుపు నలుపు పసుపు పచ్చ అనినాలుగు దినుసులుకలదు అనిన్నిపలుమారు నల్లగచ్చకాయను మేకతోలులో ముడివేశియడమతొడలోకట్టగా లేక పొగబెట్టగా తత్షణంప్రసవమగును యిగ్రనూలులో కూర్చినడుములోకట్టగా గర్భమును ఆదరించును కుడిచేతిలోకట్టగా జయముకలుగును దీనిపప్పును చనుపాలలోచాది ప్రజాపతికిబూశిరతిసలపగా పిండోత్పత్తికలుగును తెల్లగచ్చకాయజలమందుచాది త్రాగగా లేకపొత్తికడుపునప్పూయగా నీరుకట్టునివర్తియగును రాళ్ళను కరగగొట్టును పచ్చగచ్చకాయపప్పును చనుపాలులోచాదిత్రాగ రక్తవాతినినిలుపును గచ్చకాయపప్పువకటి మిరియాలుయేడుచేర్చి దాని ఆకురసమువిడిచినూరి గచ్చకాయ ప్రమాణముమాత్రలుజేశి రెండుప్రూటలున్నుభుజించగా మైలలకోయును అణ్డవాయువులుపక్కశూలలు మొదలగువాటినిపోగొట్టును॥ వ్యా॥ కాక దేహమునకు యిమడదు ॥ని॥ నెయ్యి పాలు చక్కెర మజ్జిగ ॥బ॥ దానివేరు ఆకు॥ ❋

## (సాంబ్రాణి.)

స్వా॥ కాకయు గ్రాహ్యామగును॥ ప్ర॥ అశుద్ధరక్తము తకువరుచియగును॥ సౌ॥ హృదయమునకు బలమిచ్చును సంతోషముకలుగును నోరువుడికియుండుటమాన్పును కుతికపట్టునివర్తియగును సాంబ్రాణినిమంచినూనెలోవేశికాచి చెవినొప్పికిపోయగా నొప్పితీరును శరీరమందుపూయగా శరీరమందుండునొప్పులుపోవును సాంబ్రాణిపొగబట్టగా సకలదోషములపోగొట్టును సాంబ్రాణితైలమును తమలపాకులోచరిమి నెత్తినవేయగా చలవచాతకలిగిన తలనొప్పిపోగొట్టును తేనెలోచాదిలోనికిపుచ్చుకోగా చలవచాతకలుగుసకల దేహబాధలపోగొట్టును వకరూకవెత్తు సాంబ్రాణిసత్తును చక్కెరలోచేర్చి భుజించగా కఫరోగములను చలవచాతకలుగు దగ్గులను పోగొట్టును తేనెలోకలిపిభుజించగాధాతువృద్ధియగును మెదడుకుబలమిచ్చును ఆకలిఅతికమగును యిదిపట్టలోనుంచి శ్రవించి కట్టిపోయినవకవిధమగుతైలం యింగువనుతుండించిచూడగా యేలాగునవుండునో ఆలాటివిధమగు వర్ణముగా వుండును మంచివాసనగారుచిగానుండును దీనికికపహారమగు గుణముకద్దు దీనిధూపం దుర్వాసనలపోగొట్టును కకువాయిదగ్గులకు దీన్నిధూపము యివ్వగా సుగుణముకలుగునని శాస్త్రముఖయందు చెప్పబడియున్నది దీన్నిలోనికి వుపయోగించుటఅరుదు॥ వ్యా॥ కాకదేహముగలవారికి తలనొచ్చును॥ ని॥ గసగసాలు బనష్షాతైలం॥ బ॥ రుమీమస్తకీ మడ్డిపాలు॥ ❋



## (తెల్లకాచు.)

స్వా॥ చలవయు గ్రాహ్యామగును॥ ప్ర॥ అశుద్ధరక్తము తకువరుచియగును॥ సౌ॥ మలముకట్టును నీరుగ్రహించును కట్టినరక్తముల కరగజేయును దంతములతోమగా యిగుళ్ళకుబలముకలుగును కషాయముజేశినోరువుక్కిళించగా వుడుకెత్తినపుండ్లనుమాన్పును దీనిత్రాగగా కడుపులోనిపురుగులుచచ్చును కామాల పెద్దరోగము రక్తచెరువు యింద్రియచేరువు వీట్లను పోగొట్టును నిద్రలో యింద్రియము బైటపడడమును నిలుపును పేగులయందును నీరుదారలయందును కలుగు పుండ్లను మాన్పును నీరుచురుకులపోగొట్టును నీరుబద్ధకములపోగొట్టును బేదికట్టును నిప్పుచాత్వవేనిళ్ళచాత వుడికినపుండ్లమీద దీన్నిపొడిజేశివేయగా శీఘ్రముగాయెండిపోవును॥ వ్యా॥ అతికముగా తీసుకొనుయడల గుండెకాయలో నీరుసంచిలోను రాళ్ళుకలుగును వీర్యనష్టమగును॥ని॥మీనంబర్॥ బ॥కస్తూరి॥ ❋

## (తెల్లగలజేరు.)

స్వా॥ కాకయు గ్రాహ్యామగును॥ ప్ర॥ శుద్ధరక్తము తకువరుచియగును॥ సౌ॥ దీనిపసురు లేక దీనిముదిరినవేరును చనుబాలలోచాది కండ్లకువేయగా నేత్రరోగములన్నియుతీరును ఆకురసమునుయెట్టిపానమం

దైనముకలిపిత్రాగగా కామాల వాపు గుల్మం కడుపుసంకటం వీట్లను పోగొట్టును విషముల విరచును రక్తం పిత్తం రసం యీమూటి సత్తులచాతకలుగు సకలవుపద్రవముల పోగొట్టును దీపనముకలుగును దీనిఆకును వుడకబెట్టి నెయ్యిలో వేచిభుజించగా పైగుణములనిచ్చును దీనిఆకుతో సల్లాతుఆకున్ను ఆముదపుఆకున్ను సమభాగముగాచేర్చి ద్రావకముగా దించిత్రాగ చలవచాతకలుగు వాపులనుపోగొట్టును యీఆకురసములో మంచినూనెకలిపికాచిపూయగా కీలువాయువులుగుణమగును దీనిఆకురసము తొమ్మిదివరహాలయెత్తును పంద్రెండురూపాయలయెత్తు ఆవుపచ్చిపాలులోకలిపిత్రాగగా సెగకట్టును తుణమందుపగలగొట్టును దీని ముదిరినవేరులో వకగురిగింజయెత్తు ఆరంబించి దినమునకు వక్కొక్కగురిగింజయెత్తు హెచ్చించుతూ నలువదిదినములకు నలువదిగురిగింజలయెత్తు భుజించి నలువదివకటోదినము మొదలు వకవకగురిగింజయెత్తు తగ్గించుచూవకగురిగింజలోనిలపగా యేవిధమందును యెట్టిఅవుషధముచాతనైనను గుణముగాని వాతరోగములు జ్వరములు ముఖ్యముగా పెరికట్టివచ్చు జ్వరములు పీనసములు కాళ్ళయందునీరుదిగి వుపద్రవముజేయువ్యాధులు దీనివలెనుండువ్యాధులన్నియుంతీరును॥ వ్యా॥ గొంతునొప్పికలుగును॥ ని॥ సల్లాతుఆకు కాపిరసల్లాతుకూరాకు॥బ॥అడవిగలజేరు॥ ❋

(మంగకాయలు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ పార్శ్వవాయువుల పక్కవాయువుల పక్కశూలాల దగ్గు మూర్చలు వూపిరిఅణచడం తలనెదడు మొదలగు నరములఅనుసరించిన చలవచేతకలుగు రోగములపోగొట్టును కడుపుబ్బరమును పోగొట్టును పెద్దరోగము మొదలగువ్రణములను గడ్డలు బొబ్బలు వీట్లను యెండగొట్టును దీనికాయకండను ఒకవరహాయెత్తును రాత్రుల వేనీళ్ళలో నానబెట్టి వుదయమున తేటనువంచిత్రాగగా లేక దీనికండయొక్కచూర్ణము వకవరహాయెత్తు శతకుప్పి కషాయమందు చేర్చి కొంచం తేనె చేర్చి త్రాగి



గాచక్కగావాతియగును సోపు అనిసూననువోమం వీట్లకషాయమందు త్రాగవచ్చును రసము పిత్తమున్ను సంబంధించిన మైలలను చక్కగా ఖండించును బేదిన్నియగును॥ వ్యా॥ వెక్కిళ్లుకలుగును రొమ్మునొప్పికలుగును॥ని॥ వేనీళ్ళనుకొంచంకొంచముగా త్రాగవలెను. రొమ్మునరోజాపూల తైలమును లేక తెల్లచామంతిపూల తైలమును పూయవలెను ॥ బ ॥ చిల్లగింజలకండ॥ యిపికాక్ వేరు॥ ❋

(హాశ్వగంధి లేక పెన్నేరుగడ్డ.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ దగ్గు వూపిరికట్టు బద్ధకములు వాపు పొడలు జ్వరములు యివియన్నియును పోగొట్టును పురాతనరోగములకు మిక్కిలివుపయోగిమగును శరీరపుష్టికలుగును బలముకలుగును ధాతువృద్ధియగును నడుమూనొప్పులదీర్చును రక్తచిక్కులపోగొట్టును మడ్డినిన్ని రసమును అనుసరించినరోగములపోగొట్టును దీనిగడ్డనుచాది వాచినొచ్చేడి దానిమీదువేయగా వాపునొప్పినిపోగొట్టును॥ వ్యా॥ పుష్టదేహమునకు కాకజేయును॥ని॥ పాలు నెయ్యి మొదలగు సత్తుగలపదార్థములు॥బ॥బహమన్ సపేద్॥

(నత్తలు.)

స్వా॥ చలవయగు శైత్యమగును॥ప్ర॥ శుద్ధరక్తము అతికరచియగును। సా॥ పెద్దవ్యాధి మొదలగు మేహరోగములన్నియు పోవును దాహమునణచును పైత్యములపోగొట్టును పిత్తమును పోగొట్టును వాపువిషములద్రెంచును పిచ్చికుక్కవిషమునుపోగొట్టును నత్తయందుద్వారము జేసి దీపమందుబట్టగా తైలముదిగును యిందునల్లబోళమును బాలేంద్రబోళము వీటిని సమముగాచేర్చినూరి ఆరనివ్రణములమీదను గడ్డలమీదను పూయగా శీఘ్రముగాఆరి యెండిపోవును నత్తనుకాల్చినబూడిదెను తేనెలోకలిపి తామరలు కండ్లవోరలయందుకలుగు పుండ్లమీదపూయగా స్వస్తమగునుకాడిలోకలిపి ఆఘ్రాణించ రక్తపీనసములుమానును నత్తలోనుండు గుంజును కండ్లు చెవులచుట్టూ పూయుచురాగా వీట్లను కాపాడును నత్తమాంస

మునకు సరిమొత్తం నవాచారమును అరమొత్తుగంధకమున్ను ఆరింటవ కభాగం రాతివుప్పున్ను చేర్చినూరి తైలముదించివుంచుకోగా రసవాదప ములకు వుపయోగమగును యీనత్తలను మూలవ్యాధిగలవారు భుజించు తూరాగా మూలవుపద్రవము మానును॥ వ్యా॥ లేదు॥ ❋

(నవాచారము.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరు చియగును॥ సా॥ నీరుగ్రహించును వుండ్లనార్చును కోడిగ్రుడ్డుజనచేతనూరి పూయగ గొంతునొప్పి వెంట్రుకలురాలుట పొడలుమానును చనుపా లులోచాది కండ్లయందుంచమైలలపోగొట్టును దీన్నిపొగవేయగా పాము లుమొదలగు విషజంతువులు వుండుచోటువదలి పారిపోవును నవాచారము నకు వాసనవుండదు కారమున్ను మంటయున్ను చేదున్ను వుండును జల మందును సారాయియందును కరుగును అంగటిసరుకులలో దోషములు వుంటున్నది దాన్నిశుద్ధిజేశి లోనికి వుపయోగించవలశినది రెండువీశెలన వాచారమును తెల్లనీళ్ళలోవేశికలిపి కాకగా వుండునప్పుడే గుడ్డలోవడి గట్టి చల్లారినపిమ్మట దాన్ని వక వెడల్పుగలచట్టిలోబోశి యెండయందుం చగ వుప్పుకట్టిపోవును పిమ్మట దాన్నిమొత్తిబుడ్డిలోనుంచి భద్రపరుచుకొ ని వుంచవలెను నవాచారమును లోనికియిచ్చుట అరుదు అయినా జర్మనీ దేశస్థులు పలువిధరోగములకు నిండావుపయోగించుచున్నారు నీరుబీజం జ్వరం పేగువాయువులు అనగా విత్తు యెక్కుడం దిగడం మొదలగు రో గములకు వకవిధముగా వుపయోగించుచున్నారు రాళ్లిణచుకోవడం పే గులశూల గుల్మం చరమమందుండు దుర్వాసన నీచువాసన మహోదరం త్రిదోషవాతం కడుపులోనిబల్లలు వీట్లను పోగొట్టునని శాస్త్రములయం దు కనుపరచివున్నది॥ వ్యా ॥ మూడుంముక్కాలు వరహాయెత్తు భుజించ చంపును ॥ ని ॥ ఆవుపాలుత్రాగి వాతిచేయవలెను॥ బ॥ పటికారం॥

(చీమిడికాయలు.)

స్వా॥ కాకయు సత్తగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువ రుచియగును॥



సా॥ మద్దినసుసరించిన రోగములఖండించును కపహారమగును దాహం పిత్తం నీరుచురుకు కాకసంబంధదగ్గులు వీట్లనుపోగొట్టును పేగులకుబల ముకలుగును గొంతుమండడం కడుపువుపద్రవము వీట్లనుమాన్పును అవు షధములచాత కలుగువేగములశాంతపరచును ఖర్జూరపండుతోచేర్చినూ రిపూయగాగడ్డలపగలగొట్టును ॥ వ్యా ॥ గుండెకాయకుపనికిరాదు ॥ని॥ శ్లేష్మరోగములకు రోజాపూవ్వున్ను వాతపిత్తదేహులకు రేగుపండ్లు బ॥ సీమతుత్తివిత్తులు॥

(సుగంధపాలవేరు.)

స్వా॥ కాక్తయు గ్రాహ్యమగును॥ ప్ర॥ మంచిరక్తమును తక్కువ రుచియగును॥ సా ॥ శైత్యముచాతకలుగుసకలరోగముల చక్కగాఖండిం చును వకపాలువేరున్ను నాలుగుపాళ్లుజలమున్ను విడచిచాతుర్ భాగము గాకాచివడిగట్టి సమముగాచక్కెర జేర్చి షర్బత్తుకాచిభుజించగా పు రాతనదగ్గులు వూపిరిబద్ధకం పాశ్చవాయువుముదలగువాటినిస్వస్తపరు చును పైవేరుకషాయమందుకూచుండగా రక్తచిక్కులువీడును పైక షాయముతోకాడిచేర్చినోరుపుక్కిళించ దంతములనొప్పితీరును పైవే రుచూర్ణములోసమభాగముచక్కెరచేర్చి దినంవకవరహాయెత్తు యేడు దినములువుచ్చుకోగా కీలువాయువులుశాంతమగును దీనితైలమునకుయి దేగుణమగును పరంగిచక్కగుణము దీనికిన్నికద్దు యీవేరునిడివిగాను సైనలువున్ను లోనమానుగాను మంచివాసనగాను చిరుచేదుగానుండు ను పైవేరు బలముకలుగజేయును పురాతనవ్యాధులను స్వస్తపరుచును కంఠమాల మహోదరం చర్మసంబంధరోగములు వీట్లకువుపయోగించ వచ్చును దీనికిమూత్రమును వృద్ధిజేయుగుణమువుండుటవల్ల హృదయరో గమునకు పైసంభవించునీరెక్కుడువ్యాధికి యిప్పించగావాటిని నివర్తిజే యునని శాస్త్రములయందు చెప్పియున్నది దీనివేళ్ళనుకషాయముగాను చేశివుపయోగించవచ్చును నాలుగు అవున్సులువేర్లున్ను వకపైంటు మస లకాగినజలమందువేశి ముప్పైనిమిషములునానబెట్టివడియగట్టి యిందువ కటిముదలు రెండు అవున్సులవరకుయివ్వగా బలమునుకలుగజేయుచూ

మాత్రమును అతికపరచును॥ వ్యా॥ మంచిగుణముయెంతయోదుర్గుణమున్ను అంతవుండును ॥ని॥ బాదాం నెయ్యి ఆవుపాలు వీట్లనుయెప్పుడున్ను చేర్చవలెను ॥బ॥ సీమసుగంధపాలవేరు॥ ❋

(ఏలిగపాములు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును ॥సో॥ పైపాములను శుద్ధిజేశియెండబెట్టి చూర్ణముజేశి తీగద్రాక్షపండురసమందు మూడువరహాలయెత్తుచేర్చి త్రాగగా రాళ్ళబద్ధకం నీరుకట్టుతక్షణమందుతీరును మాంసజలమందుకలిపి త్రాగగా ధాతువృద్ధి అతికమగును బాదాం నెయ్యిలోకలిపిపూయగా అండవాయువులున్ను అంతమందుండు వుండ్లున్ను తీరును ప్రసవవేదనలుమాన్పును పైపాములను మంచినూనెలో వేశికాచి త్రాగగా పురాతనదగ్గులను గొంతునొప్పులను మాన్పును వ్రణములమాన్పును పైపాములను పచ్చిగానూరిపూయగా తెగిననరములుకూడుకొనును దీనితో నల్లరాయికాల్చి చేర్చిపూయగా కీలుపొర్లుటనుత్వరలోదిద్దును దెబ్బలచాతకట్టుబడినరక్తములకరిగించును యెండినయేలిగపాములతో యెండినజలగలను సమయెత్తుగాచేర్చిమంచినూనెలో కాచి పురుషకోశమందుపూయుచూరాగా కోశములంబమైబలముకలుగును యింద్రియమువృద్ధివించును ॥వ్యా॥ కాకయిచ్చును నీరిచ్చును ॥ని॥ నెయ్యి పాలు మాంసం వీట్లను అతికముగాచేర్చుకోవలెను॥బ॥ పట్టుపురుగు లేక ఆరుద్రపురుగు॥

(వృత్తరేణి.)

స్వా॥ చలవయు శైత్యమగును ॥ ప్ర॥ మంచిరక్తము తక్కువరుచియగును ॥సో॥ గడ్డలు బొబ్బలు మొదలగువాటినిమూగబెట్టివాటియందుండు కల్మషాదులబైటికివెళ్ళదీసిశుద్ధపరచును మూలములపోగొట్టును పైపసురులోచక్కెర జేర్చి త్రాగగా పురాతనదగ్గులపోగొట్టును పైపసురులో శీసతెలుపును కలిపిపూయగా గడ్డలు బొబ్బలు గజ్జివుండ్లను మాన్పును సదరుఆకుకు శిబ్బెములు పొడలుమానును వృత్తరేణికషాయముంచి నోరుపుక్కిలించగా దంతములబాధనుమాన్పును చిరునాలుకనొప్పులపోగొట్టును సదరు ఆకునురోజాపూలతైలమందువేశికాచి చెవిలోపోయగా చెవిరోగములుమానును దీని ఆకునునూరి తేలుకుట్టినచోటపూయగాసౌఖ్యమగును॥ వ్యా॥ శిరస్సుకుపనికిరాదు॥ ని॥ గసగసాలుకలకండ ॥బ॥ లేదు॥



(నిమిళ.)

నిమిళలు అయిదు దినుసులుగలవు అనగా బంగారినిమిళ వెండినిమిళ రాగనిమిళ సీసనిమిళ పిత్తళినిమిళ అనివుంటున్నది యిందుకువివరము పైదినుసులుకరుగునప్పుడు అందువుద్భవించుచిలుము అనిన్ని లేక అవియవివుద్భవించుచోట దిగువకట్టునటువంటి చిలుములు అనిన్నిచెప్పబడివుంటున్నది వీట్లయొక్కగుణములున్ను వీట్లయొక్క మూలాధారమైన బంగారుమొదలగు పంచవస్తువులకేవిశేషమువొప్పియుండును॥ ❋

స్వా॥ అతికగ్రాహ్యమగును ॥ప్ర॥ లేదు ॥ సో॥ పుండ్లయందు వృద్ధిపొందు దుర్మాంసములకోయుటతో వాట్లయందువుత్పత్తియగు గుంతలలో మంచిమాంసమును వృద్ధిజేశి శీఘ్రముగాయెండబెట్టును నేత్రరోగములన్నిటినిన్నిపోగొట్టును దీన్నిచాదిపూయగా పగలనిగడ్డలు పగిలిపోవును శిబ్బెములు పొడలు మొదలగువాటిని మరుగుజేయును దీనితోకుంకుమపువ్వు అపిని చేర్చినూరిపూయగా కీలువాయువులునాశమగును॥ వ్యా॥ శరీరమందుదురద అతికమగును॥ ని॥ పాలు చనుబాలులోశుద్ధిచాయవలెను॥ బ॥ మురుదారుశింగు॥

(గోదుములసత్తు.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ మంచిరక్తము అతికరుచియగును ॥సో॥ అవుషధములచాత శరీరమందువ్యాపించినవేగములపోగొట్టును పేగులకుసుఖమిచ్చును దీన్నివేచిజలమందునూరి త్రాగగా కాకచాతకలుగుబేదులకట్టును యిందుతోచక్కెర ఆవునెయ్యిన్నిచేర్చి పాయసముగాచేశి త్రాగగా దగ్గురొమ్ముయెండడం గొంతుయెండడం వీట్లను పోగొట్టును కుసుమరోగం మూలరక్తం వీట్లనునిలుపును దీనితోనల్లమేకక్రొవ్వునుచేర్చి పాయసముచేశి త్రాగగా రక్తముపడుటమానును వూ

ష్ణౌషధములవల్ల కలుగు బేదులనిలుపును దీన్నిజలమందుకలిపికాచి త్రాగగా పేగులయందుండు పుండ్లనుమాన్చును దీన్నిజలమందుకలిపిగడ్డలమీదుపూయగా గట్టిగానుండువాటిని పండబెట్టి త్వరలో పగలగొట్టును దీనితో కుంకుమపువ్వు చేర్చినూరిపూయగా శిబ్బెములు తామరలుపొడల పోగొట్టును చనుపాలులోచాది కండ్లయందుంచ కండ్లుయెండడంమానును॥ వ్యా॥ మందమగును బద్ధకముకలుగును ॥ని॥ చక్కెర ఆవుపాలు కార్బిన్॥ బ॥ గోధుముల పాలు చక్కగాకడిగినపచ్చిబియ్య॥ ❋

(నేలతాటిగడ్డ.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ప్ర॥ శుద్ధరక్తము మధ్యమరుచియగును॥ సౌ॥ నడుమునొప్పి రొమ్మణచడం మూలరోగం వీట్లనుపోగొట్టును యీగడ్డనుపైతోలుతీసివేశి వుడకబెట్టి దినమున్నుభుజించుచూరాగా సొరిగజ్జి మేహముచేతకలుగునవ్వ వీట్లనుపోగొట్టును ధాతువృద్ధికలుగును ॥వ్యా॥ కాకదేహమునకుపనికిరాదు ॥ని॥ నెయ్యి పాలు మాంసం వీట్లను అతికముగా చేయుకోవలెను ॥ బ॥ కార్టుగడ్డలు॥ ❋

(నీరడివిత్తులు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము అశుద్ధరుచియగును ॥సౌ॥ తెల్లకుష్టువు నల్లకుష్టువు మొదలగు మేహరోగములఖండించును దీనిపప్పును పెరుగులోనానబెట్టి నిమ్మపండ్లరసములో నూరి కాడిలోకలిపి శరీరమందుపూసి యెండినతర్వాత గోమయముచాతరుద్ది స్నానముచేయుచూరాగా సొరిగజ్జి ముదలగు తీటలుమానును శరీరమునకు మెరుగుబుట్టును ఆముదపుగింజలు పగలగొట్టి పప్పుయెత్తునటులనైనను బాదాంవిత్తులు పగలగొట్టియెత్తునటుల నీరడివిత్తులలోనూనెయెత్తి త్రాగగా రక్తచెరుపుచాతకలుగు పెద్దరోగములుతీరును॥ వ్యా ॥ పిత్తమతిశయించును వాతికలుగును ॥ ని॥ నెయ్యి పాలు మాంసం వీట్లను అతికముగాచేయవలెను ॥బ॥ మొగిలిరేకు పరంగిచక్క॥ ❋



(నీలిమందు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సౌ॥ రక్తవమనం రక్తపీనసం వీట్లను నివర్తించును నాలుగువడ్లగింజలయెత్తు నీలిమందును శుద్ధజలమందుకలిపి త్రాగగా గడ్డలుఅణగిపోవును పగిలిపోవును రొమ్మునొప్పులఅణచును గడ్డలమీదు చాదిపూయగా పగిలిపోవును రేలచింతపండుతోచేర్చి పూయగా వాపులు చర్మమునను సరించివచ్చుపుండ్లుమానును పొడలు మొదలగు నటువంటిది పోవును యిది నీలిఆకునుంచి యెత్తినసత్తుకు నీలిమందుఅని పేరు కొంతసంవత్సరములకుముందు సీమలో కాకియీడ్పు మొదలగు నరములననుసరించిన వ్యాధులకు వుపయోగపరచినదికద్దు యిప్పట్లోదీన్నివాడుటలేదు యిరువదిగ్రేన్లు మొదలు తిన్నతిన్నగా అరువదిగ్రేన్లవరకు హెచ్చించుచూ యిరువదిమూడుమార్లు యివ్వవచ్చును॥ వ్యా ॥ నురుగుగుండెకాయకుపనికిగాదు॥ ని ॥ తేనె॥ బ॥ నాటుగోదుమలు॥ ❋

(నీలాంజనరాయి ఇదేసీరుమా.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సౌ॥ నరములకుబలమిచ్చును రక్తము పరుగెత్తివచ్చుటను నిలుపును పుండ్లనుయెండగొట్టును దుర్మాంసములతినును కండ్లకుప్రకాశమును కలగజేయును కుసుమరోగం రక్తమూలం మొదలగు రక్తముబైటవెళ్లు వ్యాధులగుణపరుచును దీనితోకస్తూరి మంచిముత్యములుచేర్చినూరి కండ్లకువేయగా నేత్రరోగములెల్లమానును॥ వ్యా॥ అతికవేడిమికలుగును నురుగుగుండెకాయకు కీలువాయువులకు కారాదు ॥ ని॥ సబ్బునుశుద్ధిజేశి బాదాంపిసును చక్కెరవీట్లను చేర్చవలెను॥బ॥ నల్లసీసభస్మము॥ ❋

(దంతిబీజములు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సౌ॥ రసమును మడ్డినిన్ని అనుసరించినరోగములన్నిటినిన్నిచక్కగాఖండించును వాపు కామాల కీలువాయువులు కాళ్ళనరములుగుం

జడం నడుమునొప్పి నీరుయందుకలుగురాళ్ళబద్ధకం వీట్లను ఖండించును దీన్నిక్రమముగాశుద్ధిజేశి దీనికి సమయెత్తు రోజాపూ యెండిన నెల్లికాయలు అనిసూక్ వీట్లనుచేర్చి నిమ్మపండ్లరసముతో మూడుదినములునూరి సనగల ప్రమాణము మాత్రలుజేశి సోపుకషాయములోయివ్వగా కష్టములేక సుఖముగా బేదియగును॥ వ్యా॥ కడుపునొప్పికలిగి గొంతుమంటయెత్తును వాతియగును ॥ ని॥ మొలకలను చకటాగా తీశివేయవలెను నెయ్యిపాలు నిమ్మపండ్లరసం వీట్లయందు శుద్ధిచేయవలెను ॥ బ ॥ మాహుదానా లేక సూరత్తుతెగడ॥

(పగడం.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తకుటావరుచియగును॥ సా॥ రక్తవాతి రక్తబేది పలువిధపిత్తములు కాకియీడ్పు ఆకలిమందం రాళ్ళణచడం మూలములు యిట్టిరోగముల పోగొట్టును పగడభస్మం అగాపరకవరహాయెత్తు వెలగబంక కాలువరహాయెత్తు యీరెంటినిన్ని కోడిగృడ్డు తెల్లజనచేతనూరి శుద్ధజలమందుకలిపిత్రాగగా శరీరముండిబైటవచ్చు రక్తమునునిలుపును హృదయమునకు బలమిచ్చును హృదయమందుకట్టుబడిన రక్తములకరగజేయును పగడభస్మము వ్రణములమీదుచల్లగా దుర్మాంసములకోయును రక్తమువచ్చుటను నిలుపును కండ్లయందువేయగా నేత్రరోగములన్నిటిని పోగొట్టును రోగనేబల్సాక్ అనుతైలమందుచేర్చి చెవియందుపోయగా చెవులుఅడచుట చెవిటితనము తీరును పగడమును బిడ్డలనడుమునకట్టగా నిద్రయందు బెదరుటమానును నాలుగుటాంగులభస్మము శికటంజబీను కాడిషర్బత్తులోకలిపి మూడుదినములుత్రాగగా నురుగుగుండెకాయవాపును అందుకలుగు బద్ధకములను విడిపింపజేయునని అదా అనువారు చెప్పియున్నారు సూర్యుడు చంద్రుడు శుక్రుడు యీమూడు గ్రహములున్ను వకరాశిలో చేరియుండుకాలమందు బంగారువెండి సమయెత్తుగాచేర్చికరిగించి వుంగరముజేశి అందుమంచిపగడమును పొదిగించి వ్రేలియందుధరించగాసకలత్రులవల్లను పూజింపబడుదురసిన్ని యెట్టివ్యసనమున్ను చెందదనిన్ని సంభవించదనిన్ని



సకలవిధ దుర్మార్గములు విడచిపోవుననిన్ని పరీక్షులైన కొంతపండితులు అనుభవించిచెప్పియున్నారు ॥ వ్యా ॥ గుండెకాయకు పనికిరాదు వాతికలుగజేయును॥ ని॥ బాదాంబంక॥ బ॥ రక్తబోళము॥ *

(రత్నదినుసులు.)

రత్నములయందు కెంపు నీలం పుష్పరాగం గోమేధికంవీట్లనురంగులచేత వేరువేరునామములు కలిగివుండినప్పటికిన్ని వకేజాతియగును॥

స్వ॥ కెంపు పుష్పరాగము॥ శాంతమైనకాకయగును॥ ప్ర॥ శుద్ధరక్తము తకుటావరుచియగును॥ సా॥ హృదయమునకుసుఖముకలుగజేయును మెదడుకు బలమిచ్చును యిందుల వకవరహాయెత్తును పన్నీరులోరాచిత్రాగగా కాకియీడ్పు భయం వ్యర్థచింతలు హృదయము అదరుటమూలం విషజంతువులకాటు మడ్డిని అనుసరించిన రోగములు నరములుగుంజడం వీట్లనుపోగొట్టును విషగాలినిపోగొట్టి నీరుగాపోయిన రక్తమును శుద్ధపరచిగట్టిజేయును రక్తధాతులను విషములను పోగొట్టును శరీరమందుగలవేగముల ఆదరించి ఆత్మశక్తిని అతికపరచును వీట్లను వుంగరముగా ధరించివుండుటచేత తలచినవిషయములు చేకూరును వీట్లనునోటియందుంచుకోగా నోటికంపు తాపం వీట్లనునివర్తించును హృదయమునకుబలమిచ్చి సంతోషముకలుగజేయును వీట్లను పొడిజేశి కండ్లయందుంచ కండ్లప్రకాశమును అతికపరచును నేత్రరోగములసంభవింపకజేయును॥

(రవ.)

రవలయందు అనేకదినుసులుకద్దు వాటయందు శుభ్రముగానుండునవియే శ్రేష్టము॥

స్వ॥ చలవయు గ్రాహ్యమగును॥ కాకయని చెప్పెడివారున్ను కద్దు॥ సా॥ రవనుకుళ్లిశముగాకట్టుకోగా దిగులు వ్యసనం వీట్లనుపోగొట్టి హృదయమునకు బలముకలుగజేయును ప్రకాశముకలుగును ప్రసవవేదనలపోగొట్టి త్వరలోప్రసవింపజేయును ఆరుమూలలుగానుండురవనుకుళ్లిశముగాకట్టుకోగా కాకివలిమానును॥ వా॥ పంటియందురుద్దగా పల్లుప

గిలిపోవును అణుమాత్రముకడుపులోచేరగా పేగులుముదలగు లోనుండుఅవయవములను తెగగోయును ॥ ని ॥ ఆవుపాలులోనెయ్యిచేర్చివాతియెత్తవలెను॥

(మరకతం.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును ॥ సా ॥ మెదడు హృదయం ముదలగు ప్రధానమగురాజఅవయవములకు ఆత్మకు బలము కలుగజేయును సంతోషముకలుగజేయును పలువిధవ్యసనములపోగొట్టును ఆత్మవేడిమెనుకాచును గుండెసంచికిబలముఅతిక్రమింపజేయును కాకియిాడ్పు కిబుకాఅనుపిచ్చి పక్కశూల రొమ్మునొప్పి రక్తవాతి రక్తపీనసం రక్తబేది కామాల వాపు విషకాట్లు నీరుకట్టు రాతికట్టు గుండెకాయబలహీనం వీటివలెనుండు రోగములనివర్తిజేయును పెద్దరోగం పురాతనముగావుండినా నివర్తిజేయును పాము ముదలగు విషజంతువుల విషముతలకెక్కి జీవముఅణగిపోయినా తలయందుగీరి మెనిమిదివడ్లగింజనయెత్తు పచ్చివిగాపొడిజేశి అందుఅణచిన తక్షణమేప్రాణమువచ్చును పచ్చివిగాపొడిజేశి కండ్లయందుంచ నేత్రరోగములన్నియుమాని ప్రకాశముకలుగును పైరాయిని యేవ్యాళనుచూచుటవల్ల శాలేశ్వరముపోవును పైరాయిని కుళిశముగాపైనను వుంగరముగాకట్టియైననుధరించ కాకియిాడ్పు మేహవ్రణములు ముదలగు సకలవ్రణములుమానును మరిన్నిరానేరదు దీన్నిఅనుసరించె రాజులుముదలగు ధనవంతులు బిడ్డలకు మంచిపచ్చఆభరణములబిడ్డలమీదు ఆభరణములు వేయుచున్నారు కన్యారాశియందు సూర్యుడువుచ్చస్థిగానుండుసమయమందు రెండున్నరవరహాయెత్తు బంగారును అందుకుసమం వెండియుచేర్చికరిగి వుంగరముజేశి యిందువకటింకాలు వరహాయెత్తు మంచిపచ్చను పొదిగి వ్రేలియందుధరించ సకలమైనవారున్ను భీతాహముతోనేపొగడుచుందురు తలంచినకార్యముచేకూరును సంపద అతికమగును విషములుభిన్నమగును పిశాచముముదలగు గ్రహములు చేరవు మంచిపచ్చధరించి



యుండుశరీరమునందు యీగలువాలదు యిదేమంచిపచ్చకు పరీక్షయగును॥ వ్యా॥ లేదు॥ ని॥ లేదు॥ ❁

(బహామక్ సురూక్ సపేదు.)

స్వా॥ కాకయు సత్తగును ॥ప్ర ॥ శుద్ధరక్తమును తక్కువరుచియగును ॥సా॥ ధాతుపుష్టిన్ని శరీరపుష్టియుకలుగును ధైర్యముఅతికమై గాలినిఖండించును రసమునుసరించిన రోగములను ప్రజాపతియందురాళ్ళుపడడము కామాలావీట్లనుపోగొట్టును యిందుతోపువ్వుచేర్చి తేనెలోనూరిముఖమునందుపూయగా మంగులు తేమలు శిబ్బెములు తామరలు యివియెల్లయుమరిగిపోయిముఖమునందు శృంగారపువన్నెకలుగును తలవెంట్రుకలంటుపూయగా అతికవాసనకల్గును కుంకుమపువ్వుతోచేర్చినూరియోనియందుంచగా గర్భముచల్లనగును దుర్గంధముమానును దీనికిపాయమందు బాదాంపప్పుచక్కెరచేర్చిత్రాగగా దేహపుష్టికలుగును॥ వ్యా॥ అధోముఖఅవయవములకు పనికిరాదు॥ ని॥ అనిసూన్ బాదాంబంక॥ బ॥ వకటికివకటియగును యీరెంటిలోబహామక్సురుకులో అతికబలముకలిగివున్నది సురుక్అనునది యెరుపు సపేద్అనునది తెలుపు॥

(పరంగిచక్క.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును ॥సా॥ తలమెదడుముదలగుప్రధాన అవయవములకు యింద్రియముకలుగజేయు అవయవములకు ఆత్మకాకకును అతికబలమిచ్చును గాలినిఖండించి గ్రంధి పుండ్లు తెలుపుముదలను మేహరోగములచక్కగా ఖండించును తెల్లకుష్టు నల్లకుష్టు పొడలుముదలగుతీరనిరోగములపోగొట్టును దీన్నిచూర్ణముజేశి వుపయోగించుటకంటెకషాయముగా వుపయోగించడమందు అతికగుణమునిన్ని వుష్పపులుసుముదలగువాటినినివర్తించి పథ్యముగాభుజించునడ కలుగుగుణములకంటెపథ్యములేకభుజించడం వుత్తమమనిఅనేక పండితులుసిద్ధాంతపరచియున్నారు రెండువరహాలయెత్తు పరంగిచక్కను సన్నముగాచెక్కవక వరహాయెత్తు సీమరోజాపువ్వము

సుచేర్చి కషాయముంచి రెండుపూటలున్నతాగుచూరాగా యీలాగు నవకసంవత్సరమునకు వకమండలంత్రాగుచూరాగా మేహరోగములు యేవియున్నుచారదు యీగుణములన్నియు క్రొత్తగడ్డలకేతప్ప పాతగడ్డలకులేవు ॥వ్యా॥ అపత్యమువల్ల కాళ్లుచేతులు పట్లుకలుగును॥ ని॥ ఆవుపాలులోశుద్ధిచాయవలెను దీన్నిభుజించుటకు ఆరంబించునప్పుడేపత్యము ల్యాక అన్నియుచేర్చుకోవలశినది ఆరంభమునచేర్చని పదార్థములవెనుకచేర్చకూడదు ॥బ॥ గోయాకం అనుమాను॥ ❀

(పన్నీరు.)

స్వ॥ కాకయు చలవయగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము తకుటవరుచియగును ॥సౌ॥ పన్నీరునుత్రాగగా మెదడుకు కలీజానొత్తుకుశరీరమునకున్ను అతికచలవకలుగును హృదయము అదరడముమానును షర్బత్తులతోచేర్చి త్రాగుటవల్ల సంతోషమును అతికపరచును పన్నీరును వేడిజేశి లేతకాకయందుత్రాగగా రక్తవాతి రొమ్ము గొంతు యివియెండడం ముకుయందునీళ్లుకారడం కడుపునొప్పి కడుపుసంకటం గుండెకాయను అనుసరించిననొప్పులు వీట్లనుపోగొట్టును పన్నీరును అగ్రాణించగాను అలదుటవల్లను కాకసంబంధతలనొప్పి కన్నునొప్పి మైకం మూర్చ వీటినెల్లసుఖపరచును హృదయకమలమునకు మెదడుకుబలమిచ్చును॥వ్యా॥ ధాతునష్టమగును వెంట్రుకలు తెల్లనగును॥ని॥ తేనె కలకండ॥ ❀

(పాదరసము.)

పాదరసము అనేకదోషములు పొందియుండుటవల్ల క్రమముగా శుద్ధిచాయడమందు వాటిదోషములపోగొట్టుట దుర్లభముగావుంటున్నది లోనికియిచ్చు ఔషధములలోచేర్చి యివ్వకూడదనుటనున్ను వకతరుణమందు అవశ్యముగాయివ్వవలశినసమయమందు పైరసమును యేలాటి పక్వముచాయక అప్పటికుగాలోనికియివ్వవచ్చునని పైగా రాగిముదలగు తక్కువలోహములబంగారుజేయు పాదరసమును భస్మించి ప్రయోగించగా మానుష్యదేహమునకు హెచ్చుగుణములయిచ్చునగనుకదీనిమట్టు



కలోనికియివ్వవచ్చును అట్లుహెచ్చుగుణములేని పాదరసభస్మం మానుష్యశరీరమునకు అనేకదుగుణములనిచ్చునుగాన యేసమయమందునులోనికి యివ్వకూడదని బైటిశికిచ్చలకు పైక్రమములు అక్కరలేదని చాలినంతవుపయోగపరచవచ్చునని పూర్వీకులుచెప్పియున్నారు॥ ❀

స్వ॥ చలవయునీరునగును॥ ప్ర ॥ లేదు॥ సౌ॥ గుల్మముచాత అతికబాధపడునప్పుడు సాధారణముగాశుద్ధిచేశిన వకపలంపాదరసమును చంతములకుతగలక వకకాకివెదురు తుండును కుతికెదాకవుంచి అందు ఆరసమునువిడవగానే అపానద్వారముగా బైటవచ్చికడుపునొప్పిని పోగొట్టును వకశేరుపాదరసమును సాధారణముగా శుద్ధిజేశిబుడ్డిలోనుంచి అందు అరపడిమంచినీళ్ళుబోశి నోరుమూశివకవారమువుంచిపిమ్మట దినమున్నుకాలుఆశౌకుజలమెత్తిత్రాగి వేరేకాలాశౌకుజలం ఆబుడ్డియందు పోయవలెను యీలాగునత్రాగుచూరాగా సకలమేహరోగములు తీరును శుద్ధిచేశినవకపలంరసమును కాలుపడి ఆవుపాలులోనుంచికాచి పాలుమట్టుకువంచిత్రాగవలెను యీలాగునదినమున్న ఆపాదరసమునేపాలులోనుంచి కాచిత్రాగుచూరాగా ఆకలిన్ని ధాతుపుష్టిన్ని అతికమగును పాదరసభస్మముతో ములాంపండువిత్తులపప్పున్ను చేదుబాదాంపప్పున్ను చేర్చినూరి శరీరమందుపూయగా సొరిగజ్జి నవ్వ పొడలుముదలగునవి పోవును॥ వ్యా॥ నోరువుడికిపోవును వాతి కాళ్ళుచేతులుపట్లు కడుపునొప్పిముదలగునవికలుగును ॥ని ॥ శుద్ధిజేశిభస్మించి అయినాపచ్చిదిగానేత్రాగవలెను॥

(పాషాణము.)

స్వ॥ కాకయు గ్రావ్యామగును॥ ప్ర॥ అశుద్ధరుచియగును॥ సౌ॥ వ్రణములపూన్పును నూనెలోకాచిపూయుగా సొరి గజ్జి నవ్వముదలగువాటినిపోగొట్టును ॥వ్యా॥ విషమగును ॥ ని ॥ మేకముదలగు మృగములచర్మములనుబూడిద జేశినీళ్ళయందుకలిపిత్రాగవలెను ॥బ॥వకటికొకటిబదులగును॥

(ముద్దపందిరాయి.)

దీన్నియింగ్లీషువార్లు ౧౮౭౦ యోసంవత్సరమందు కనిబెట్టినారు

యిది ప్రమాణమందును రూపమందును చాయయందును జాజికాయవలె నేవుండును యిది ద్వీపాంతరములయందు న్ముత్పత్తియగుచున్నది॥

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ లేదు॥ సా॥. రససంబంధమగు రోగములను అజీర్ణం గుండెకాయ మూత్రతిత్తి వీట్లసంబంధమగురోగములను జన్ని విషములు వీట్లను పోగొట్టుటేగాక గుండెకాయకు మూత్రసంచికిన్ని బలముకలుగ జేయును దీన్నివుపయోగించువిధం వకపాత్రయందుయిరువై అయిదువరహాలయెత్తుముదలు యేబదివరహాలయెత్తు వరకుశుద్ధజలమువిడచి అందుయీరాయినితిన్నగావుంచి వకనిమిషముతాళి యెత్తగా ఆజలమందుచేదెరుగును సదరుజలమును రెండుపూటలులోనికియివ్వగా గుణముకలుగును శీఘ్రముగాచేదెక్కుటమంచి జాతిరాయి అగును కలకతాదేశమందు సైయెద్ మహంమదురజాకాన్ సాయబు అనువారు అరమనీదేశపువర్తకునివద్ద నాలుగువేలరూపాయలకు నాలుగు రాళ్ళుతీశినట్లుగాను అదిపైజెప్పినరోగములకు యిచ్చిపరీక్ష అయివున్నది వకరికిజన్ని సంభవించి స్మారకముల్యాకవుండినవక ఆడదానికియిచ్చి సౌఖ్యమైనదని గ్రంధకర్తవ్రాశియున్నారు॥ *

(బదినికలమొత్తగుణం.)

స్వా॥ శాంతమగును ॥ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును ॥ సా॥ వెలగబంక నల్లతుమ్మబంక మోదుగబంక తంగేడుబంక యివిమొదలగుబదనికెల కెల్లను వకేగుణమగును పేగులు రొమ్ముకుబలమిచ్చును అవుషధములకాకలశాంతపరచును బేది దగ్గు రొమ్మునొప్పి నురుగుదబ్బసంబంధమగువుండ్లు వీట్లకు వుపయోగపడును వీట్లను నెయ్యిలోవేచిచూర్ణముజేశి శుద్ధజలమందుయివ్వగా బేదికట్టును రక్తమూలం కుసుమరోగంముదలగురక్తముబడు రోగములపోగొట్టును వెలగబంకనుకోడిగ్రుడ్డు తెల్లజనలోకలిపినిప్పుతగిలిన పుండ్లకుపూయగామానును పన్నీరులోచాదికండ్లయందుంచకండ్లమోపుతీశి చల్లదనముకలుగును కలకండచేర్చిగట్టిగాకాచి వుంటజేశినోటియందు అణుచుకొనివచ్చుజలమును మ్రింగగా దగ్గుతీరును



కఫమును హరించును మోదుగబంకనుపాలులోవేశికాచి నెయ్యిచకెక్కరచేర్చి త్రాగగా ధాతుపుష్టిన్ని అందమున్ను కలుగునునడుమునొప్పి పోవును యిదిప్రసవించిన స్త్రీలకు మిక్కిలి వుపయోగమగును॥ అధోఅవయవములకు వుపయోగపడవు॥ బ॥ బాదాంబంక॥ బ॥ యేవియులేదు॥

(పీతరోహిణి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ వాయువులఖండించి బద్ధకములవదలించును చర్మమును మృదువుపరచి మెరుగుకలుగును దీన్నికషాయముంచి యివ్వగా కామాల కడుపునందుపీకుట మానును దీన్ని తేనెలో చాదిపూయగా శిబ్బెములు మొదలగు పొడలుపోవును దంతములనొప్పిమానును నస్యముచాయగా కపాలమును అనుసరించిన మైలలపోగొట్టును కండ్లయందుంచ కండ్లపొగను పోగొట్టును॥ వ్యా॥ గుండెకాయకుపనికిరాదు॥ ని॥ తేనె॥బ॥పసుపు॥

(మోదుగవిత్తు.)

స్వా॥ కాకయు చలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ దీపనముకలుగును వాయువ పిత్తరోగముల హరించును దీనిపప్పను శుద్ధిజేశి నెయ్యిపాలుచక్కెరజేర్చి లేహ్యముజేశి బిడ్డలకు యివ్వగా కడుపులోనుండువురుగులు చచ్చిబైటవచ్చును కడుపును శుద్ధపరచును॥ వ్యా॥ డోకుకల్గును వాతియగును॥ ని॥ నెయ్యిపాలు చక్కెర॥బ॥కురాసానివోమం॥

(భూచక్రగడ్డ.)

స్వా॥కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ వాయువుల ఖండించును రక్తబద్ధకముల వీడదీయును విషములపోనాడును కడుపునొప్పి కీలువాయువులు దగ్గు కామాల వాపు గుంజడం వీట్లకు వుపయోగపడును సికంజబీనులోకలిపి త్రాగగా వరసజ్వరములపోగొట్టును తేనెలోకలిపియివ్వ వూపిరికట్టు దినములుచెల్లిన దగ్గులపోగొట్టును పట్టువేయగా చేతులుకాళ్లు నమలడం మానును జెయి

తూక్ నూనెలోకాచిపూయగా ప్రక్కవాయువు శూల యివిమానును చెవికిపోయగా చెవినొప్పితీరును కాడిలోచాదిపూయగా వెంట్రుకలురాలడం మానును దీనితైలమునకున్ను యిదెగుణమగును ॥ వ్యా ॥ నురుగుదబ్బకు నీరుదారకు పనికిరాదు॥ ని॥ అనిసూక్॥ బ॥ అక్రాకారము అనగా అక్కలకర్ర॥

(పిల్లడుగువిత్తులు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువ రుచియగును॥ సా॥ ధాతువృద్ధియు శరీరపుష్టియు రక్తబద్ధకముల వదలించును యిదిన్ని వుల్లిగడ్డలవిత్తులు కారట్టువిత్తులు సమముగా చేర్చి మఱ్ఱిపాలు లేక అత్తిపాలులోనూరి పూటకు రెండువరహాలయెత్తు చొప్పున ఆవుపాలలోకలిపి యేడుదినములుత్రాగగా ధాతువృద్ధి స్థంబనం శరరీపుష్టికలుగును నడుమునొప్పితీరును॥ వ్యా॥ ఆసనమునకుపనికిరాదు॥స॥ రేగుపండు॥ బ॥ తుత్తివిత్తులు నేలతాటిగడ్డ కారట్టుగడ్డ॥ ✲

(పెద్దదురదగండివిత్తులు.)

స్వ॥ కాకయు చలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ ధాతువృద్ధికలిగి రొమ్మును నురుగుదబ్బను శుద్ధపరచును నీరుకట్టు రక్తచిక్కులనివర్తించును బద్ధకములవదలించును దీనిఆకునునూరిముక్కులోనుంచ రక్తపీనసములనిలుపును యోనియందుపూయ బైటవచ్చినయోని లోనికిపోవును గడ్డలమీదుపూయగా కరగగొట్టును వుప్పుచేర్చినూరి పిచ్చికుక్క కొరికిన పుండుకు పూయమానును జెయితూక్నూనెలోకాచి చెవినొప్పి వీపునొప్పికి పూయగా మానును తోకగోదుమపిండితోచేర్చినూరి పలహారముచేశిభుజించగా నురుగుదబ్బకుబలమిచ్చునుదీన్ని మేకపాలులోవేశికాచిత్రాగగా దగ్గు వాపు రొమ్ము సంబంధమగువ్యాధులుతీరును ధాతువృద్ధికలుగును తేనెలోచాదిపూయగా కోశమువృద్ధియగును బలముకలుగును పుక్కిళించ చిరునాలుకవాపుతీరును॥ వ్యా ॥ గుండెకాయకు పేగులకుపనికిరాదు॥ ని॥ వెలగబంక బాదాంబంక॥బ॥కిర్తుమానా॥



(యింగువ.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ జన్ని వాతరోగం శిరస్సును అనుసరించిన శీతలములు రక్తచిక్కులు కీలువాయువులు ప్రక్కవాయువలు పిచ్చికుక్కకాటు కాకియీడ్పు గొంతుకమ్మడం అజీర్నబేది పురుగులు జ్వరములు వీట్లకు వుపయోగపడును కోడిగ్రుడ్డు పసుపుజనలోచేర్చి వుపయోగించగా వరటుదగ్గులుమానును ప్రక్కనొప్పులుమానును బాలింతబోళం మిరియాలు వీట్లతోచేర్చియివ్వగా రక్తబద్ధకములవీడగొట్టును మంచినూనెలో చేర్చికాచి చెవియందుంచగా చెవినొప్పితీరును॥ వ్యా॥ కలీజా గోలకమున్ను తలమెదడుకుపనికిరాదు॥ ని॥ దాళిమ్మపండురసం॥ బ॥ జావ్‌రిష్॥ ✲

(బంగారు.)

స్వ॥ శాంతమగును ॥ ప్ర॥ శుద్ధరక్తము శుద్ధరుచియగును ॥ సా ॥ హృదయమునకుబలమిచ్చును ఆత్మవేడిమనుకాచును సంతోషము కలుగును భయం జంకు భ్రమ మనస్సునందుదిగులు మూలరోగం పిత్తం మడ్డిననుసరించినరోగములు గుండెకాయబలహీనం వీట్లనుపోగొట్టును దీనిరేకులను మంచిముత్యములతోచేర్చి తీగదాళిమ్మపండు పిప్పితో నూరి భుజించగా తెల్లకుష్టువు నల్లకుష్టువు పెద్దరోగం ముదలగు మేహరోగములతీర్చును కండ్లకువుపయోగించు ఔషధములతో చేర్చినూరి కండ్లకువుపయోగించ కండ్ల యావత్తు బాధల పోగొట్టును దీనిచేత వుంగరము మొదలగు అనేకఆభరణములుచేశి ధరించుకొందురు దీనికంబిచేత చెవిగులిమితీయగా చెవిపుండుకాదు దీన్నిప్రతిదినమున్ను చూచుచుండుటవల్ల వ్యసనముబాసి సంతోషము కలుగును యినుము రాగి పాదరసం గంధకం పాషాణములుచేర్చక బంగారుమట్టుకు భస్మముజేశి భుజించుటవల్ల ఆయుర్వృద్ధియగును దీన్ని కరకాయవలె జేశి రాత్రింపగళ్లు నోటనే వుంచుకొనుటవల్ల జ్ఞానపైత్యము తీరసిపిచ్చి నివర్తియగును॥ వ్యా॥ నీరుదారకు కారాదు॥ ని॥ తేన కస్తూరి॥ బ॥ కెంపు॥ ✲

(బేదానా.)

స్వా॥ శైత్యము చలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ దీన్ని జలమందు నానబెట్టి ఆగొజ్జును త్రాగగా గొంతుయండ శోషం రొమ్ముయెండడం కాకసంబంధదగ్గులు కడుపుమంట పిత్తకాక చేతులు కాళ్ళుమంటలు వీట్లను పోగొట్టును యండవేగములమాన్పును నిప్పతగిలినచోట పూయగా మంటలపోగొట్టును బొబ్బలులేవనీయ్యక జేయును దీన్ని నమలుటవల్ల దంతముల జిలపరింతలు గొంతు కమ్మటం మానును ॥ వ్యా ॥ దీపనముతగ్గి మందపరుచును॥ ని॥ చక్కెర షోపు ॥ బ॥ యిసుపోలువిత్తులు॥

(బంగారితంగేడు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరుచియగును॥ సా॥ నల్లకుష్టు తెల్లకుష్టు శిబ్బెములు పొడలు తిమురువాయువులు మొదలగు మేహరోగముల చక్కగాఖండించును సకలవస్తువుల విషముల పోగొట్టి విరుచును మేక యెద్దు మొదలగు మృగములయొక్క దగ్గుల పోగొట్టును దీని సమూలముతో మిరియాలుచేర్చి నూరి మ్రింగగా పాముచిషం తక్షణంతీరును దీనిపచ్చివేరుతో చందనమునుచేర్చిపూయగా పొడలుతీరును దీని ద్రావకమునకున్న యీ జేగుణం॥ వ్యా ॥ కాకఅతిశయించును॥ ని॥ నెయ్యి పాలు మాంసం॥ బ॥ మొగిలిపుష్పం॥ ❋

(పుదీనా.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా ॥ వాయువ కామాల వాపు విషకాటు రక్తచిక్కులు వీట్లను పోగొట్టును గర్భమునుజారునటుల జేయును వాతుల వెక్కిళ్ళను శాంతపరచును రొమ్మునన్నున్న గుండెసంచిలోనుండు మైలల పోగొట్టును దీనిరసమునకు మూడుభాగములు నిమ్మపండ్లరసము చేర్చి షర్బత్తుచేసి త్రాగగా ఆకలికలుగును అందుకొంత ఆవాలుచేర్చి లేపనము అతికపరచును వాయువరోగములహరించును ॥ వ్యా ॥ పేగులకుపనికిరాదు॥ ని ॥ ఖాదాంబంక॥ బ॥ అడవిపుదీనా॥



(పసుపుగడ్డలు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా ॥ నేత్రరోగములపోగొట్టి గుండెబద్ధకములపోగొట్టి కామాలవాపులనుదీర్చును గాయములమాన్పును దీనితోమునగాకుచేర్చి నూనెలోవాడ్చి గడ్డలకుకట్టగా శీఘ్రముగాపగలగొట్టును పసుపుపుష్పకారి గర్భవాతహారి దీనితోశొంటినిచాదికడుపుమీదుపట్టువేయగా కడుపుబ్బసమునుతీర్చును యిందుఅయిదు గ్రేన్లుమొదలుయిరువదిగ్రేన్లవరకు రెండు వారములకుయివ్వవచ్చును పసుపునుకాల్చిపొగబట్టగా జలుబుమొదలగు నీరులగ్రహించును॥ వ్యా॥ హృదయమునకుపనికిరాదు॥ని॥ నిమ్మపండ్లరసం తీగదాళిమ్మరసం ॥బ॥ పీతరోహిణి॥ ❋

(మానిపసుపు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా॥ వాయువలు రక్తచిక్కులనుపోగొట్టును దీనితోనల్లజిలకర శతకుప్పి వీట్లనుసమయెత్తుచేర్చి చూర్ణించియిందుకు మూడుభాగములు తాటిబెల్లముకలపి పూటకువకవరహాయెత్తు సోపుకషాయమందురుతుదినమునకు ముందుసుమారు మూడుదినములుమొదలురుతులైనమూడుదినములవరకు త్రాగవలెను యీలాగునమూడుమార్లుతీసుకోగా సూతకట్టు సూతికనొప్పిన్నితీరి గర్భముకలుగును ॥ వ్యా ॥ కాకఅతికయించును వాతి డోకు కనిపించును ॥ ని ॥ నిమ్మపండ్లషర్బత్తు నారదపండ్లషరబత్తు॥ బ॥ కూరపసుపు కుంకుమపువ్వు॥

(మాశిపత్రి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ వాయువులఖండించి నీరుబద్ధకములను రాళ్ళణచడమునుపగలగొట్టును గుండెసంచి పేగులందుండు మైలలపోగొట్టును రొమ్మునొప్పి దగ్గు కడుపుపద్రవము పేగులయందుండువాయువలు గున్మము వీట్లను పోగొట్టును దీనిబీజములకున్నయి జేగుణమగును॥ వ్యా ॥ గుండెకాయకుపనికిరాదు॥ని॥ కోడికూరవిత్తులు సల్లాతువిత్తులు॥బ॥ రుద్రజడవిత్తులు॥

(తవాక్షురి యిది అడవిమైనపపాలు.)

స్వా॥ కాకయుచలవయగును॥ ప్ర॥ మంచిరక్తము రుచిలేనిదగును॥
సా॥ స్త్రీలయొక్కమర్మస్థానమందుగలరోగములపోగొట్టి రొమ్మునొప్పుల
పోగొట్టును భోగమును అతిశయింపజేయును వీర్యవృద్ధికలుగును క్రిమి
రోగములపోగొట్టును దగ్గు గోళ వీట్లనుపోగొట్టును॥వ్యా॥లేదు॥బ॥ లేదు॥

(గోరంటిచెట్టు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ శుద్ధరక్తమును తకుటవరు
చియగును ॥సా॥ ముప్పదియేడున్నరవరహాయెత్తు పైవేరును నూటతొం
బైయేడున్నరవరహాయెత్తు శుద్ధజలమునుబోశి అయిదింటవక భాగము
గాకాచి త్రాగవలెను యీప్రకారముగా పెద్దరోగము ఆరంబమందు
వకమండలం త్రాగుచూరాగా పైవ్యాధితీరును దినములుచెల్లిన పెద్దవ్యా
ధిగలవారికి యింతకుమించిన మందువేరేలేదు యీకపాయమునుదినము
వకటింటికి పంద్రెండున్నరవరహాయెత్తువంతున ఫదిదినములుత్రాగగా
పడిపోయిన గోళ్ళున్ను పుచ్చిపోయినగోళ్ళున్నుకొత్తగా మొలుచును
కామాల రాళ్ళణచడం నీరుకట్టు రక్తచికుటలు నివర్తియగును కడుపు
లోమదించినపిండముల బైటవెళ్ళించును యిందు అరాపరకవరహాయెత్తు
త్రాగగాగున్మము వేరుతోతెగును నోరుపుకటళించ నోరు పుడుకెత్తి
యుండుట నోటివ్రణంమానును దీని ఆకునునూరిపూయగా పుండ్లుమెం
డిపోవును దీనిఆకును ఆముదపు అకురసములోనూరిపూయగా కాళ్ళనొ
ప్పులుమానును నెత్తియందుపూయగా కండ్లనొప్పిమానును దీన్నిమంచి
నూనెలోకాచి పూయగా వెంట్రుకలు పెరుగును దీనిపుష్పమునునూనెలో
కాచిపూయ కాళ్ళుచేతులనొప్పి నమలుట కీళ్ళనొప్పులు శిరస్సుసంబంధ
మగురోగములు మానును॥ వ్యా॥ గొంతుకు సురుగుదబ్బకు పనికిరాదు॥
వి॥బాదాంజంక యిసుబ్గోలువిత్తుల గోళ॥ బ॥ మరువం॥ *

(జోతిష్మతి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచి



యగును ॥సా॥ మెదడుకుబలమిచ్చి బుద్ధియున్ను జ్ఞాపకమున్ను జ్ఞానమును
కలగజేయును కీలువాయువులు కాళ్ళనరములగుంజడము నరములసంబం
ధమగురోగములను శిరస్సునుసంబంధించినరోగములను శైత్యములను పా
శ్వవాయువులను వీట్లగుణపరచును ॥ వ్యా॥ కాకశరీరమునకుపనికిరాదు॥
ని॥ బైటిచికిచ్చలకేగాక లోశికిచ్చలకు వుపయోగపడదు॥ *

(మురుదార్శింగు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము అశుద్ధరుచి
యగును ॥సా॥ వ్రణములయొకరి దుర్మాంసములకోశి శీగ్రముగామెండ
బెట్టును దీన్నికాడిలోనానబెట్టి శుద్ధిచాయగా తీవుకలుగును పిమ్మటదీన్ని
పొడిజేశివకపాత్రయందుంచి దీనికిసమయెత్తు వుప్పునునీళ్ళయందుకలిపిదా
న్నిపై రెండంగుళంబులు పైనవుండునటులబోశి దినమువకటికి మూడుతడవ
లుకలపవలెను యెనిమిదిదినములకు వకతూరిముందు జలమునుమార్చిక్రొ వే
రెజలమునువుంచవలెను యీప్రకారముచేయుచూరాగా నలువదిదినము
లలో తెల్లగా అగును దీన్నిశుద్ధజలమందుకలిపి కలిపివుంచ విషబేదుల పో
గొట్టును శరీరమందుపూయగా తామరలను దుర్వాసనలను చమట
యు సొరిగజ్జి దురదలనున్ను పోగొట్టును రోజాపూలనూనెలోకలిపిహృ
దయస్థానమందుపూయగా పైస్థానమును కాపాడును నిప్పుతగిలినపుం
డ్లనుగురుతుర్యాకమాన్పును శరీరమందురక్తముకట్టియుండుట కరగజే
యును కాడీ లేకజయితూన్నూనెలోకలిపి కండ్లయందుంచ కండ్లమైలల
పోగొట్టును యిందుకుసమయెత్తు గంధకముచేర్చికాడిలోనూరిపూయగా
బొబ్బలు కురుపులు నీరెక్కియుండడంమానును సున్నముచేర్చిపూయగా
తెల్లనైనచర్మమునలుపగును పాలులోకలిపిత్రాగ క్రిములుచచ్చును ము
రుదార్శింగువివరం గుణములు దీనిబహుదినములుగా వుపయోగపరచుచు
న్నారు యిదియెర్రగానైన పశిమెగానైననువుండును దిబ్బదిబ్బగాచేరి
యుండును జలమందుకరగదు చప్పడిగానుండును అంగటిసరుకులలో
యినుము తాంబ్రం మన్నువీట్లుకలశివుండుటకద్దు యిదిచేయుట శీసపు

యిసుకలో వెండియైనను బంగారైనను వుండును దాన్నియెత్తుటకు మూ సలోనుంచికరగునప్పుడు మురుదార్శింగు వుత్పత్తియగు చున్నది నీళ్ళ వేడిగాలి తగలగా కరిగి మురుదార్శింగు వుత్పత్తి కలుగును వుపయో గం మురుదార్శింగును నూనెతోచేర్చి ప్లాస్త్రిచాయబడును దీన్నిలోనికి వుపయోగపరచడములేదు॥ వ్యా॥ నీరుకట్టును కడుపునొప్పికలుగును స్వా సబద్ధకమగును యిందు రెండు వరహాలయెత్తు భుజించగా చంపును॥ని॥ వా తికియిచ్చి శరీరమునకు చలవచాయవలెను॥ ✻

(మాశికాయ.)

స్వ॥ చలవయు గ్రాహ్యమగును ॥ప్ర॥ శుద్ధరక్తము తకువరుచి యగును ॥సా॥ కుసుమరోగం విస్తీర్ణచమట గుహ్యమందుచమ్మ వీట్లను గ్రహించును దీన్ని చూర్ణమందు కోడిగ్రుడ్డుపచ్చజనను చేర్చియివ్వగా పే గులవుండ్లను పురాతనబేదులుగ్నుతీరును దీన్నిజలమందుచాది ఆసనద్వా రమందుపూయ అందుండువుండ్లుమానును పెద్దపేగుబైట రావడమును లోనికిగుంజును శరీరమందుపూయగా దుర్వాసనను పోగొట్టును కండ్లయం దుంచ కండ్లనీరుబందుజేసును కాడిలోచాదిపూయ శిబ్బెములు పొడలు మానును దీన్నికషాయముంచిపుకిలించ దంతములనొప్పితీరును యిగుళ్ల బలపరుచును దీనిబూడిదెరక్తప్రవాహమునునిలుపును మాశికాయగుణం నైనిప్॥ అనుతుంమెదకులములో ఆడతుమ్మెద అయినదిమాశికాయ మా శికాయచెట్టుచిగురును తూటుజేశి అందుగుడ్లువుంచును అప్పట్లోచిగురు లోనుంచిరసముకారును ఆరసముకాయవలెకట్టును గృడ్డుపగిలిపిల్లలుపె ద్దదై కాయలనురంధ్రముచేసుకొనిబైటవచ్చును కాయమీదుకనబడుద్వా రములకుకారణమిట్లున్నది కాయగుండుగాను బళువుగాను పైనమిట్టపళ్ళ ముగానుండుమాశికాయను అతిసులభముగా చూర్ణించవచ్చును వాసన లేదు వగరుగానుండును యిందుటానిక్ ఆసీడ్ గాలిక్ అనుసత్తువుంటు న్నది ద్వారములేనికాయలు మంచిగుణములకు సంకోచమగును వుపయో గం అతిసారబేది రక్తబేది శీతజ్వరం వీట్లకు వుపయోగమగును అయినను



ముఖ్యముగా నోరుపుకిలించుజలముగాను యింజెక్షనుగాను జేశి వుప యోగముచాయబడును తెలుపుకనివించిపడువారికి మాశికాయచూర్ణం ఛదిగురిగింజలయెత్తు దినమునకు రెండుమూడుమార్లు యివ్వవచ్చునుమాశి కాయచూర్ణమును ముకునస్యముచాయగా రక్తపీనసములుమానును అపిని వుమాత్తమొదలగునవి విషమించునటులభుజించినవారికి దీన్నియివ్వ గామందునువిరగగొట్టును నలువదిమూడుగురిగింజలయెత్తుయివ్వవచ్చును॥ వ్యా॥నురుగుదబ్బకున్నరొమ్ముకున్నకారాదు॥ని॥ బాదాంపిసును ॥బ॥ ద్రా క్షిమ్మపండుపైతోలు॥

(మిరియాలు.)

స్వ॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తముతకువరుచియ గును॥ సా॥ వాయువును శైత్యమును కఫమును హరించును దీపనముకలు గజేయును గుండెకాయగోలకు సంచికిన్ని బలము కలుగజేయును నేత్ర ప్రకాశముకలుగును దంతములనొప్పిని పోగొట్టును మిరియాలుయెండిన కాయలోసుండు మిరియాలతోలు తోపుడుచేసినందుకు తెల్లమిరియాల నిపేరు మిరియాలుకారముగాను వాసనగానువుండును మిరియాలయం దుండుసత్తుకు పైపిరీనుక్ అనిపేరు మిరియాలు మసాలలోచేర్చబడుచు న్నది దీనికిజ్వరమునుఖండించుగుణమువున్నది అవుషధములయందుగలదు గుణముల మిరియాలుమాన్పును ప్రమేహమునకు మిరియాలుయివ్వవ చ్చును దీన్ని ప్లాస్త్రిగాచేశి వెంగిలిశిబ్బెములకుచరమవచ్చునుమిరియాల సత్తు కొయినాకుబదులుగా విషసజ్వరములకు వుపయోగ పరచవచ్చును యిందుఛదిగురిగింజలయెత్తు యివ్వవచ్చును మిరియాల చూర్ణమందు అ యిదుమొదలు యిరువది గ్రేన్లవరకు యివ్వవచ్చును యింకాఅతికముగా ను యివ్వవచ్చును అగ్నిమందమునకు యివ్వవచ్చును॥ వాతిబేదులకుమిరి యాలమాత్రలు॥ మిరియాలు యింగువ ఆపిని దీన్నోసుకు యిరువదిగ్రేన్లుచే ర్చినూరి పంద్రెండుమాత్రలుజేశి యిందువకమాత్రను అరగంటశేపుకు వకమాత్రవంతునయివ్వగా వాతిబేదినిలుచు పర్యంతం యివ్వవలశినది ఏ

డుపడునాలుగువయసుగలవారికి అర్ధమాత్రయివ్వవలశినది బంగాళా దేశమునందు యీమాత్రలనువుపయోగించి అనేకులకు గుణమైనదిగాతె లియబడుచున్నది శీతజ్వరములకు యిరువదిగురిగింజలయెత్తు మిరియాలు యింగువ యేబదిగురిగింజలయెత్తు గచ్చకాయపప్పువకటి వీట్లను తేనెచే త చక్కగానూరి ముప్పదిమాత్రలుజేశి జ్వరములేనికాలమందు రెండు మాత్రలుచొప్పున దినమునకు రెండుమూడుపూటలు యివ్వవచ్చును బి డ్డలకువకమాత్రయివ్వవచ్చును శిబ్బెములు తామరలకు వకఅవున్సుమిరి యాలచూర్ణమును నాలుగుఅవున్సుల ఆవునెయ్యినందు కలిపి వుదయాస్త మయములుపూయుచూరాగా గుణమగును ప్రమేహమునకు ఫదిగ్రేన్లమి రియాల చూర్ణమును తేనెలోకలిపి రెండుపూటలు యివ్వాగా మానును॥ వ్యా॥ వుష్ణశరీరమునకు కారాదు॥ ని॥ నెయ్యి వెన్న॥బ॥ శొంటి॥

(ముత్యము.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము శుద్ధరుచియ గును॥ సా॥ శరీరఅవయవములకెల్ల బలముకలగజేయును సంతోషముక లుగును మడ్డిచేతకలుగు భయం జంకు వ్యసనం పిచ్చి వీట్లనుతీర్చును గుం డెకాయకు గుండెకు బలము కలుగును హృదయమును అనుసరించిన నొ ప్పులు నోటికంపు రాళ్ళబద్ధకం నీరుచురుకు కామాల విషపురుగులకుష్టు దగ్గులు వీట్లకువుపయోగమగును॥ వ్యా॥ నీరుదారకుపనికిరాదు॥ ని॥ పగ డం॥బ॥దీనిచిప్ప॥

(వెడురువుప్పు.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తకువవరుచి యగును॥ సా॥ హృదయము పొట్టసంచి వీట్లయందుండు వుష్ణములను పి త్తవాతులు రక్తబేది జ్వరం మూర్ఛ మూలం నోరుపొక్కడం వీట్లను స్వస్థపరచును శికంజబీనుతో చేర్చి త్రాగగా జంఉ గిలి వ్యసనమును పోగొట్టును బనఫ్షానూనెలోచాది కండ్లయందుంచ కండ్లప్రకాశము హె చ్చును॥ వ్యా॥ నురుగుదబ్బకుకారాదు ధాతునష్టపరచును॥ని॥ తేనె॥రుమీ మస్తకి॥బ॥చందనం॥



(మైనము.)

స్వా॥ శాంతమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ గడ్డలకరిగించును వుండ్లనార్చును దీన్నినూనెలోకరిగించి శరీరమందుపూ యగా సొరిగజ్జి తీటలనుపోగొట్టి మెరుగుబుట్టించును ఆవునెయ్యిలో కరి గిత్రాగగా రక్తవేగములు కడుపునొప్పి రొమ్మునొప్పి దగ్గుగొంతుకమ్మ డం వీట్లనుపోగొట్టును శారీరమును సుశారీరపరచును మైనతైలము నర ముల సంబంధవ్యాధులను వాపులు పాశవాయువుల పోగొట్టును॥వ్యా॥ దీపనమునణచును॥ని॥గోదుమపిండిరొట్టె॥బ॥అనుములపిండి॥ *

(ఏనుగదంతము.)

స్వా॥ శాంతమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తకువవరుచియగును॥సా॥ దంతం వకటింకాలు వరహాయెత్తు కలకండ రెండున్నర వరహాలయెత్తు యీరెండున్నుచేర్చి స్త్రీలుబైయిష్ట అయినదినము మొదలు మూడు లేక ఏడు దినములు భుజించగా నిలువని గర్భము నిలచి పిండోత్పత్తికలుగును [illegible]లాగుననే యేనుగమూత్రమునుత్రాగగాపైజెప్పినగుణముకలుగును॥

(రసకర్పూరము.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ అశుద్ధరక్తము అశుద్ధరుచి యగును॥ సా॥ యింగిలీకమునకు కలిగినగుణమే దీనికిన్నికద్దు దీన్ని గడ్డలు బొబ్బలుమొదలగు వ్రణములమీదు బైటికిచ్చులకు వుపయోగపరచవలె ను లోనికియిచ్చువిషయమందు విమర్శగాను పరిశుద్ధముగాక్రమముచొ ప్పున భాగపరచియివ్వాగా వాయువుల ఖండించుటకు దీనికిమించిన అవు షధములేదు బిడ్డలవ్యాధులకువిశేషముగాఖండించును పరిశుద్ధపరచుశక్తి లేనిపక్షమందు లోనికి వుపయోగించుటమానుట వుత్తమం॥ *

(రుమీమస్తకి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచి యగును॥ సా॥ ఆహారసంచిమొదలగు లోఅవయవములకు కాళ్ళు చేతు లుమొదలగు అవయవములకు బలముకలుగజేయును దీపనమును ప్రకాశిం

పజేయును వాయువు రక్తబేది రక్తవాతి కుసుమరోగం వీట్లనుపోగొట్టు ను వకటింకాలు వరహాయెత్తు మస్తకిని పొడిజేశి మువ్వాతికామూడు వీసాలు తెల్లచక్కెరకలిపి రాత్రినిద్రకు బోవుసమయమందు భుజించుతూ రాగా ఆహారసంచి పేగులు యిందులకలిగియుండు చెడుగుణముల పోగొట్టి సుగుణముకలగచేయును॥ వ్యా॥ నీరుదారకు పనికిరాదు॥ ని॥ బాదాంబంక॥

(రోజాపుష్పం.)

స్వా॥ శాంతమైన కాకయు సత్తగును॥ ప్ర॥ శుద్ధరక్తముతక్కువ రుచియగును॥ స్తా॥ బేదియగును వాతపిత్తనీరుల ఖండించును హృదయము నురుగుదబ్బ నల్లదబ్బ ఆహారసంచి గుండెకాయ ఆసనము బిడ్డసంచి పేగులు వీట్లకు బలముకలుగజేయును రక్తబేది మూచకిబుకా అను పైత్య రోగము రక్తవాతి తేపులు వీట్లనుపోగొట్టును వ్రణములదుర్మాంసముల పోగొట్టి మంచిమాంసముల పెంచును కండ్లమావు అతికపరచును దీనిబీజములనూరి భుజించ బేదికట్టును వ్రణములయందు పూయ యుండబెట్టును దీనితైలమునకు యిదేగుణమగును॥ *

(రేవల్ చిన్ని.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ స్తా॥ గడ్డలకరిగించును బద్ధకములపగలగొట్టును నీరుకట్టును రక్తచిక్కుల కడుపుబ్బసం వాపు కడుపుబాధ కామాల వీట్లను ఖండించును దీపనముకలుగజేయును రోజాపూలతోచేర్చి యివ్వగా రక్తబేదినికట్టును జ్వరం గుండెకాయ నీరుదారలో కలుగునొప్పులు మూలపవిత్రములు తీగ పొత్రం పుండ్లు చలిజ్వరములు వీట్లనుపోగొట్టును జావుతీష్ బంకపాయిజ్ ద్రాక్షపండు వీట్లయందుచేర్చియివ్వగా గున్మం రక్తవాతి గుణమగును కాబూల్ కరకాయ కారికూక సీమనల్లచౌశము వీట్లయందు కలిపియివ్వగా శిరస్సునుతాకిన మైలలు శీతలముచేతకలుగు తలనొప్పి పైత్యం వీట్ల వలెనుండు అనేకరోగములమాన్పును దీనిపాలుకున్ను పైజెప్పినగుణముల జేయుటయందు అతికబలముకద్దు కాడి లేక నిమ్మపండ్లరసములో చాది



పూయగా చర్మమును అనుసరించిన సకలతామరలు శిబ్బెములు బొత్తిగానశించిపోవును॥ వ్యా॥ దిగువఅవయవములకు పనికిగాదు॥ ని॥ వెలగబంక॥ రోజాపువ్వు॥

(రాజవర్ధనరాయి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ శుద్ధరక్తమును తక్కువరుచియగును॥ స్తా॥ హృదయమునుబలపరుచును సంతోషమునుకలుగజేయును వ్యసనమునుపోగొట్టును మడ్డినసుసరించిన వ్యాధులనున్ను పుండ్లు రక్తచిక్కులు నేత్రములఅనుసరించిన సకలరోగములపోగొట్టును దీన్నిభస్మముచేసియివ్వగా కుసుమరోగముల నాశపరచును॥ వ్యా॥ ఆహారసంచికి పనికిరాదు॥ ని॥ రుమీమస్తకి॥ బ ॥ కిలేఅర్మని॥

(లవంగపట్ట.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును । స్తా । వాయువులఖండించును ప్రధాన అవయవములకు ఆహారసంచికిన్ని బలమిచ్చును రక్తచిక్కులు నీరుకట్టు వాళ్ళబద్ధకం కామాల వాపు వీట్లనుపోగొట్టును పాలుకలుగును ఆత్మశక్తిని అదరించును పిత్తవాతులపోగొట్టును పంచభూతములశక్తిని అతికపరచును దీన్నినాలుక క్రిందవుంచుతూరాగా సత్తితీరును కాడిలోనూరి క్రిందికడుపులోపూయగా రక్తచిక్కులపోగొట్టును శరీరమందుపూయ గడ్డలుకరుగును ॥ వ్యా॥ నురుగుదబ్బకున్ను నీరుదారకున్ను పనికిరాదు॥ ని॥ రుమీమస్తకీ॥ బ॥ జటామాంజీ॥

(లవంగములు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును ॥ స్తా ॥ శరీరమందుగలరాజగు అవయవములకు బలముకలుగజేయును దీపనమున్ను ధాతువృద్ధిన్నిపుష్టిన్నికలిగించును వాతిదోషు పిత్తం వ్యసనం నోటికంపు పక్కవాయువు రొమ్మునొప్పులు ముదలగు శీతరోగములపోగొట్టును దీనిచూర్ణమందు తాటిబెల్లముకలిపి జ్యేష్ఠకాలమందు పూటకు వకవరహాయెత్తువంతునవాడుకగా భుజించగర్భముకలుగును రక్తచిక్కులపోగొట్టును లవంగం పలంవకటి రోజాపూగులేకవుజు

ఛాక్ దినసుకుపలం వకటి తమలపాకులు అరభాగం వీట్లనుచేర్చిద్రా వకముదించి భుజించుతూరాగా సంతోషముకలుగును ఆకలిఅతికమగును లోఅవయవములకు బలముకలుగజేయును వాతరోగములు కఠినమగు శైత్యరోగము ముదలగు సకలరోగములకున్ను సహాయమగును ॥ వ్యా ॥ పేగులకున్ను గుండెకాయకున్ను పనికిరాదు॥ ని॥ నల్లతుమ్మబంక॥బ॥ లవంగపట్ట జాపత్రి॥

(నల్లశీసశిందూరం.)

స్వా॥ కాకయు గ్రాహ్యామగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును ॥సౌ॥ దీన్నిరోజాపూల తైలములోకలిపిపూయగా వ్రణములదుర్మాంసములను దుర్గంధములను పోగొట్టి ఆరుచును నిప్పుచాతకాలిన పుండ్లనుమాన్పును వ్రణమునందువచ్చు నీరుముదలగువాటెని నిలుపును దీన్నిమేకక్రొవ్వునకాచగా పేగులవ్రణములఆరుచును ॥ వ్యా ॥ దీన్నిలోనికి వుపయోగించవిషమగును॥ ని॥ సీసతెలుపు॥ *

(వజ.)

స్వా॥ కాకయు గ్రాహ్యామగును ॥ ప్ర ॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును ॥సౌ॥ఆహారసంచికిన్ని గుండెనున్ను బలపరుచును కఫమును వాయువునుఖండించును దీపనమును హెచ్చించును పచ్చివజను తేనెలోచాదినాలుకమీదుపూయగా నాలుకమందమునుపోగొట్టును దీనికిసమంకుంకుమపువ్వుంచేర్చిగుఱ్ఱపుపాలులోచాది కడుమీదుపూయగా గర్భమును ఆదరించును దీనిబూడిదెను తేనెలోకలిపి నాలుకయందుపూయగా జాతిడోకును నిలుపును కషాయముంచిత్రాగగా బేదులకట్టును ॥వ్యా॥ మెదడుకు పనికిరాదు రక్తమును శోషింపజేయును ॥ని॥ శికకాంజబీను॥ బ॥ జిలకర

(బాలింతబోళం,)

స్వా॥ కాకయు గ్రాహ్యామగును॥ ప్ర॥ శుద్ధరక్తము తకువరుచియగును ॥సౌ॥ బేదియగును వాయువునుఖండించును కడుపులోమదించిన పిండములబైటబడునట్లుజేయును రక్తబద్ధకములనివర్తించును జేయితూక్ లేకమంచినూనెలోనూరికుడి అరకాలియందుపూయ అతిలేపనము కలు



గును గాయములమాన్పును దంతములనొప్పినితీర్చును ॥ వ్యా॥ నీరుదారకుపనికిరాదు॥ ని॥ తేనె॥ బ ॥ యర్రబాదాంబంక॥ *

(తోకమిరియాలు.)

స్వా॥ కాకయు గ్రాహ్యామగును ॥ప్ర॥ శుద్ధరక్తము తకువరుచియగును ॥సౌ ॥ కలీజాలోనున్ను పేగులయందు వృద్ధివించుబద్ధకములపగలగొట్టును నీరునుశుద్ధపరుచును రాళ్ళబద్ధకములపగలగొట్టును గుండెమట్టిగుండె ఆహారసంచి వీట్లయందుకలుగురోగములను తలనొప్పి బేదివీట్లనుపోగొట్టును వాయువునుఖండించును కంఠధ్వనిని శుద్ధపరుచును నోటికంపు నోటిపుండ్లు యిగుళ్ళనొప్పి వీట్లనుపోగొట్టును మేకనెయ్యిలోనూరిపూయ గడ్డలుపగులును దీన్నినమిలిపురుషకోశమందుపూశిభోగించగా భోగేచ్ఛఅతికపరచును॥ వ్యా॥ నీరుదారకుపనికిరాదు॥ని॥ రుమీమస్తకి॥ బ॥తోలంకలు అవంగపట్ట॥

(బిల్వపండు,)

స్వా॥ కాకయు గ్రాహ్యామగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తకువరుచియగును ॥సౌ॥ వాతపిత్తరోగములను జాతి డోకు మూలరోగం వీట్లనుపోగొట్టును ఆకలికలుగజేయును ధాతుపుష్టికలుగును ఆహారసంచికిన్ని పేగులకున్ను బలముకలుగజేయును ॥ వ్యా॥ మలబద్ధకమగును కాకదేహమునకు తలనొప్పికలుగును ॥ని॥ దనియాలు॥ *

(వెలిగారము.)

స్వా॥ కాకయు గ్రాహ్యామగును॥ ప్ర ॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును ॥సౌ॥ బంగారు వెండిముదలగులోహములకరిగించును గడ్డలనుమెతువుపరచును మూలవ్రణములమాన్పును దుర్మాంసములకరగజేయును పల్లునొప్పి యిగుళ్ళఅరగడం వీట్లనుపోగొట్టును వెలిగారమునుకలిపినజలమందు మంచియినుమును యఱ్ఱగాకాచికాక్షీ అద్ది మరిన్నియఱ్ఱగా కాచి మంచినూనెలోఅద్దగా పైయినుముకు కాంతగుణముకలుగును ॥ వ్యా॥ విషమగును లోనికిపనికిరాదు॥ *

(సురాకారం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచి యగును ॥సా॥ కఫహరమగును బద్ధకములవదలించును జలము మొదలగు పానముల చల్లజేయును బేదియగును యిందుపకభాగమున్ను నాలుగు భాగములు చక్కెరనున్ను చేర్చి భుజించగా నీరుకట్టువదలును నడుము నొప్పితీరును దీన్నికొంత భావనజేశియివ్వగా గుల్మములుమానును॥వ్యా॥ అతికకాకజేయును గుండెకాయకు గొంతుకున్నుపనికిరాదు॥ని॥బాదాం బంక॥బ॥యిందుప్ప॥

(మెంతులు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ప్ర॥ శుద్ధరక్తము తకువరుచి యగును ॥సా॥ సత్తులపక్వపరచును వాయువులనుఖండించును రక్తచిక్కులవీడదీయును నురుగుదబ్బకుబలమిచ్చును దీన్నిబాగావుడకబెట్టితేనెవిడచి కలికిభుజించుతూరాగా మలశుద్ధియగును పేగులశుద్ధపరచును రొమ్మునొప్పి దగ్గు మూలరోగం లోనుండుపుండ్లు వీట్లనుపోగొట్టును యిందుతోకూడా చింతపండు సీమ అత్తిపండ్లు ద్రాక్షపండు వీట్లను సమభాగముగాచేర్చికషాయముంచి తేనెకలిపిత్రాగగా రొమ్మునొప్పి వూపిరికట్టుతీరును దీన్నిపరచియావుపాక్ అనువెంట్రుకల బట్టుమాలికతోచేర్చికషాయముంచి నడుమునందుపూయగా ప్రసవవేదననుశాంతపరచును కడుపులోమదించినపిండమును రక్తమాంసములను శీఘ్రముగాబయలుపరచును దీన్నిసీమఅత్తిపండుతోచేర్చి నూరిపూయగా గడ్డలుపగులును పొడలుపోవును దీనితోబాదాంపప్పు గసగసాలు గోదుమనూకలు నెయ్యిపాలు చక్కెరచేర్చిలేహ్యముచేశిభుజించగా శరీరపుష్టికలుగును నడుమునొప్పిపోవును అందముకలుగును ॥ వ్యా ॥ మందమగును తలనొప్పిమైకముకలుగును॥ని॥శిక్కాంజబీను అనిసూక్॥ బ॥ ఆళివిత్తులు॥ ❀

(వెండి.)

స్వా॥ శాంతముచలవయగును గ్రాహ్యమగును ॥ప్ర॥ శుద్ధరక్తము తకువరుచియగును ॥సా॥ దీనిగుణమున్ను కెంపులగుణమున్నుసమమగును



హృదయమునకు బలముకలుగును సంతోషము వుత్సాహము అతికమగును వకవిధమగుపైత్యము భయం వున్మత్తరోగం దగ్గు వాయువు వాపు రాళ్ళబద్ధకం కఫం నోటికంపు వీట్లనుపోగొట్టును నేత్రప్రకాశముకలుగును దీనిరేకు లేకరాచినపొడి యేడువరహాలయెత్తు రసం వకవరహాయెత్తు తెల్లపాషాణము వకవరహాయెత్తునవాచారం వకవరహాయెత్తు వీట్లనుచేర్చి తెల్లగురిగింజలరసముచేత విడవకనాలుగుజాములునూరిబిళ్ళజేశియుండబెట్టి వకమూరపుటములోవుంచి యెత్తివుంచుకొని తేనె నెయ్యిలో వూటకురూకయెత్తువంతున రెండుపూటలు భుజించగా ధాతుపుష్టి లేపనం అతికమగును జీర్ణశక్తిఅతికమగును శీతలముల ఖండించును కఫముక్షయమునువారించును నెయ్యిపాలు మాంసం యివిచక్కగా భుజించవలెను। వ్యా॥ పేగులకుపనికిరాదు॥ని॥బాదాంబంక॥ ❀

(తెల్లగుగ్గిలం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా॥ రక్తచిక్కులపోగొట్టును గర్భమందు మదించిన పిండము లబయలుపరచును కపాలమునుశుద్ధపరచును మావుల్ అసలుతోచేర్చి భుజించగా కాకియీడ్పు వాపులు శ్వాసములు యివియన్నియు తీరును శిక్కాంజబీను లేక జలమందు కలిపిత్రాగగా శరీరమును శుష్కింపజేయును దీన్నిపొడిజేశి దంతశుద్ధి చేయగా దంతములనొప్పి తీరును చనుపాలలోచాది కండ్లయందుంచ కండ్లప్రకాశము కలుగును స్లాశ్రిచేశి పూయగా వ్రణములు అరిపోవును॥ ❀

(తెల్లపాయలు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ శుద్ధరక్తము తకువరుచియగును॥ సా॥ వాయువ రక్తచిక్కులు ఆహారసంబియొక్క కల్మషములు వీట్లపోగొట్టును గర్భస్త్రీలకు వుపయోగపడును దీన్ని నెయ్యిలో వేయించి భుజించగా స్త్రీలకుపాలుకలుగును కడుపునొప్పి రక్తచిక్కులు మూలపాత్రము అజీర్ణము వీట్లను పోగొట్టును దీన్నిపాలులో వుడకబెట్టికలికి చ

కెంఠర నెయ్యిచేర్చి లేహ్యముజేశి దినమున్ను పోకవకటి ప్రమాణము భుజించగా కీలువాయువులు కడుపుబ్బసం అజీర్ణములుగుణమగును ధాతువృద్ధికలుగును॥ వ్యా॥ పుష్టశరీరమునకుపనికిరాదు రక్తమునుసుండ బెట్టును॥ ని॥ ఆవునెయ్యి॥ బ॥ అడవివుల్లిగడ్డ॥

(వేపచెట్టు.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సొ॥ దీనినూనెలు వాతపిత్తరోగములను వాతిడోకు వీట్లను పోగొట్టును దీనిఆకుకు సొరిగజ్జి దురదలను పోగొట్టును దీని చిగురును మంచినూనెలోవాడ్చి పగలనిగడ్డలమీదువుంచికట్టగా త్వరలోపగిలిపోవును దీనిపైపట్టమొదలగువాటిని కషాయము లేక ద్రావకముగాదించిగాయమున్ను పుండ్లు వ్రణములు మొదలగువాటినికడగగా శుద్ధమగును క్రిములు చచ్చును దుర్వాసనలపోగొట్టును త్వరలోమానును దీని ముదిరినఆకులతో కొంతవుప్పిడిబియ్యమునుంచి ఆకులునలుగునటులదంచి అడును చెరిగివేశి బియ్యమునునల్లగావేచి జలముంచి చాతుర్భాగముగాకాచిదించి త్రాగుచూరాగా గ్రాణిమొదలగు సకలవిధబేదులున్ను మానును దీన్ని ముదిరినపట్టలోవుప్పువెత్తి సకలజ్వరములకున్నుయివ్వగా స్వస్థమగును దీనిసమూలమును అష్టభాగముగాకషాయముంచి నూనెలోచేర్చితైలముగాకాచిచరమగా యుండనిత్రణములువెండును॥

(గోడముళ్ళంగి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సొ॥ రక్తచిక్కులు నీరుకట్టు సుసుగుదబ్బను అనుసరించిన సకలరోగములనున్ను పురాతన దగ్గులు. వాపులు కామాల వీట్లను పోగొట్టును కడుపులోమదించిన పిండముల బైటికివెడలజేయును దీనిపసురులోచకెంఠరచేర్చిత్రాగగా శ్రీలకుకలుగుతెలుపు రొమ్మునొప్పులపోగొట్టును దీనిపసురు నాలుగు వరహాలయెత్తు జెయితూక్ నూనె మూడువరహాలయెత్తు శుద్ధజలము అరశేరు యీమూడున్నుచేర్చికాచి త్రాగుచూరాగా నీరు



దారయందు రాళ్ళుఅడ్డపడడం నివర్తియగును॥ వ్యా॥ గుండెకాయకు పేగులకుపొందదు॥ ని॥ బాదాంబంక॥ బ॥ అంజీతాక్ లేక పెద్దలవంగపట్ట॥

(గోయాకం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తకురువరుచియగును॥ సొ॥ రక్తచెరుపువల్ల సంభవించు తెల్లకుష్టం నల్లకుష్టం పెద్దరోగం మేహపొడలు మేహవ్రణములు కాళ్ళుచేతులుపగుళ్లు పట్లు రసమువడ్డి వీట్లయొక్క మురికిచేతకలుగు పక్కశూల పాశ్వవాయువులు నరములుగుంజడం మొదలగు వాటియన్నిటిని పోగొట్టును క్రొత్తగోయాకం మానితోపుడు లేక రంపంపొడి యిది అయిదుభాగములు క్రొత్తపరంగిచక్క చేర్చి యీరెంటికిన్ని అయిదుయెత్తులు పాతురా లేక గాజుబాక్ అనుమూలికెయొక్క ద్రావకములోకలిపి గట్టిగానుండు పింగాణి లేక బుడ్డియందుబోశి గాలిపోకుండాకారకు వేశి దినమునకు రెండుపూటలు కలియబెట్టి నలుపదిదినములు సూర్యపుటమందుంచి పక్వమైనపిమ్మటదాన్నివేరేబుడ్డియందువంచివుంచుకొని పూటకు వకరూపాయియెత్తుమొదలు వకటిన్నరరూపాయియెత్తువరకు యిరువదివొకదినముత్రాగగా పైజెప్పియుండురోగముల పోగొట్టును యిందుకు యేయొక్కసందేహమున్నులేదు॥ పత్యం॥ పులుసు వుప్పు పప్పుదినుసులు కూరాకు దినుసులు చల్లజలము వీట్లను నివర్తిచాయవలెను నెయ్యి పాలు మాంసం యివి చేర్చుకోవలెను మరియేదిన్ని పనికిరాదు॥

(గోరోజనం.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ శుద్ధరక్తము తకురువరుచియగును ॥ సొ॥ వాయువ జలదోషం రాళ్ళణచడం నీరుకట్టు రక్తచిక్కులు వీట్లనుపోగొట్టును దీన్నిచనుపాలలోనానబెట్టి నేత్రములయందుంచ ప్రకాశముఅతికమగును మైలలకోయును పుమిషమందు చాదిపూయగా తెల్లకుష్టు నల్లకుష్టు ముదలగుపొడలు పొత్రములు పుండ్లు వీట్లను పోగొట్టును కొత్తమిరిఆకురసమందు చాదిపూయగా శరీరస్వభావముకలుగు

సూ వుండ్లుమానును యీబ్బముళ్ళంగిరసములోచాది నేత్రములయందుపూయు నేత్రములందుండి నీరుకారడంమానును తమలపాకులరసమందు చాది బిడ్డలకుపోయగా జలదోషములుమానును యిందు రెండుగురిగింజలయెత్తుచక్కెరపాగులోకలిపి త్రాగి పక్షిమాంసముల భుజించుచూరాగా బలహీనమైనదేహముల బలముకలిగి యినుమువలెఅవును శరీరముపెంపగును గోరోజనం ఆవు లేక వృషభముయొక్కపిత్తసంచిలో వుద్భవించును వకవిధమగురాయి యిది యెల్లప్పుడు వకసంచిలో అణగివుండును యిరువదిమూడు చింతగింజల ప్రమాణముగావుండును చాయపసుపువన్నెగావుండును బాలవైద్యశికిచ్ఛలకు యిదిమిక్కిలి వుపయోగకరమైనది వక ఆవగింజప్రమాణము తమలపాకుల రసమందైనను చనుపాలులోనైనను జ్వరము జలుబు మాంద్యం మొదలగు రోగములకు యిచ్చుటకద్దు॥ గోరోజనమాత్రలు చేయుపద్ధతి ॥ గోరోజనం కుంకుమపూ కర్పూరం ఏలంకలు లవంగం గోష్టం జాజికాయ అక్రాకారం దినుసుకు కాలుపలం దీన్ని చందనకట్టె కషాయమందు వెన్నవలెనూరి గురిగింజప్రమాణము మాత్రలుజేశి నీడనుయెండబెట్టి వుంచుకొని రసశింధూరం అభ్రకశింధూరం యివిచద్దవి గనుక తోయడమాయను చంపకపుష్పకషాయము కుంకుమపూకషాయము నిమిత్తములేదు వైద్యరత్నసురుక్కము యింగ్లీషు వైద్యములో గోరోజనము అప్రయోజనమైన సరుకనుచున్నారు॥ వ్యా ॥ కాకిదేహమునకుకారాదు॥ ని॥ బాదాంబంకః॥ బ॥ బాద్‌జహర్॥

(నొచ్చిచెట్టు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము ఆశుద్ధరుచియగును॥ సొ ॥ వాయువయు రసనంబంధమగురోగములను రక్తచిక్కులను పాముముదలగువిషములపోగొట్టును దీనిపసురునుపట్టువేయగా గడ్డలుకరుగును వాపులుతగ్గును శీతలముచాతకలుగు తలనొప్పినరములుగుంజడం యీడ్పులుమానును యింటిలోచిలకరించగా విషజంతువులుపారి



పోవును దీనిపండుటాకులనూరిపట్టువేయ అండవాయువులుపోవును॥ వ్యా॥ గుండెకాయకుపనికిరాదు యింద్రియనష్టమగును ॥ ని ॥ వెలగబంక॥ బ ॥ షహదానా॥

(వాయువిళంగం,)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును ॥సొ॥ మెదడు గుండెముదలగుసకల లోఅవయవములకు బలముకలుగజేయును దీపనమును వృద్ధిజేయును బద్ధకములవీడదీసును తేపులకలగజేయును దీన్నిజెయితూన్ నూనెలోచాది తేలుకుట్టినచోటుచరమగా తక్షణంజిల్లుమనిపోవును॥ వ్యా॥ గొంతునొప్పికలుగును ॥ ని ॥ జెయితూన్‌నూనె ॥బ ॥తోకమిరియాలు॥

(సలాహి.)

యిదిపర్వతములయందు వాసముజేయు చెట్టుమేశే తెల్లమేకలకు మదమెక్కి బండల మీందుపదజలముకారును అదినానాటజేరి బండికీలువలెనుండును॥

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ప్ర॥ శుద్ధరక్తము అతిరుచియగును ॥సొ॥ అతికముదికిబాత శరీరమందుచెడిపోయిననాల్గువిధములగు సత్తులను శుద్ధపరచును దీన్నిప్రతిదినమందును వకవరహాయెత్తువంతున శిక్కంజబీనుతోకలిపినలువది దినములుత్రాగగా గుల్మరోగములు పెద్దవ్యాధిమొదలగుఅనేకరోగములపోగొట్టుచుగడ్డలపగలగొట్టునుకరగనున్నజేయును॥

(సాజీరా.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును ॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును ॥సొ ॥ వాయువ వుబ్బసము రక్తచిక్కులు నీరు అణచడం అజీర్ణముకడుపునొప్పి వాతస్వాసం గుండెకాయలోనునీరుదారలోను వుత్పత్తియగునటువంటి మైలలపోగొట్టును ఆకలినిన్నితేపులను కలగజేయును శరీరముస్థూలించును॥ వ్యా ॥ సుముగుదబ్బకుకారాదు ॥ ని ॥ బాదాంబంక॥ బ॥ అనిసూన్ జీలకర

(పత్రి.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును కొందరు కాకి చలవయందురు॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సొ॥ దీనిలేతపిందెలు చిగురు పి

టిరసము త్రాగగా కుసుమరోగములుమానును యిందుచక్కెరచేర్చి షర్బత్తుచేసి ప్రాతకు రెండుపలాలు త్రాగగా పిత్తపైత్యమునుపోగొట్టును గర్భోత్పత్తికలుగును శరీరపుష్టికలుగును దీని ఆకురసమును ప్రాతకు ఆళాకువంతున త్రాగగా అతిసారబేదులనిలుపును దీనిపసురులో రోజాపూలనూనెనుకలిపిపూయగా కాళ్ళువేళ్ళయందుకలుగునొప్పులపోగొట్టును దీనికషాయమందుకూర్చుండ లేకకాళ్లుకడగగా గర్భసంచివాడియుండుటపోయి పుష్టియగును దీన్నికుంభశాకముపట్టగా జలదోషమునివర్తియగును దీనిబూడిదెను వ్రణములమీదుచల్లగా రక్తమువచ్చుటనిలుచును యెండగొట్టును యెండినపత్తికాయ్యను చెవియందుదోపి బైటవుండు కాయ్యఅంత్యమందుకాల్చగా చెవియందుండుమురికినిన్ని సకలరోగములనున్నుపోగొట్టును దీనిపప్పును వృష్ణశరీరమునకు శిక్కంజబీనులోను శీతలశరీరములకు లవంగపట్టలోనుయివ్వగా అధికబలమును కలగజేయును ధాతువృద్ధి అధికమగును దీనిపప్పు పప్పుతైలం లేతపిందెలయందుచేయు షర్బత్తు వీట్లకన్నిటికిన్నివకేగుణమగును॥ ❃

(సాన్ పిరాన్.)

స్వా॥ కాకయూ చలవయగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియౌగును॥ సా॥ సాన్‌పిరాన్ మానిపట్ట మిక్కిలిదప్పముగు కఫముల తెంచును దప్పముగునీరును తేటపరచును మలమునువదులుజేయును వాపులకరగజేయును చమటకలగజేయును పేగులయందుండు బద్ధకములనివర్తిజేసిబలపరచును మూత్రకకట్టులను నీరుకట్టులను నివర్తించును కడుపులోని పురుగులనివర్తిజేయును దంతములబాధను నివర్తిజేయును సాన్‌పిరాన్‌మాని కషాయమును శ్వాసరోగము మొదలగురొమ్ముకు సంబంధమగురోగములకు జలదోషంపీనసం వీట్లకు నిశ్చయముగావిరుగుడుగాచప్పబడి వుంటున్నది జొనసీళ్ళకుసమముగు మంచినీళ్ళనుకాచి అందుసాన్‌పిరాన్‌పట్టతో కూడాలవంగపట్టనుచేర్చి నానబెట్టి త్రాగగా పీనససంబంధమగు సకల సీరుకారెడువ్యాధుల వేరుతో తెంచును యెనిమిది లేకపదహారువరహాయెత్తుసాన్‌పిరాన్ మానిదుమ్మును ముప్పాతిక లేకవకపడిమంచినీళ్ళలోనానబెట్టి వాకొక్కగ్రుక్క నోటవుంచుకొని త్రాగుచూరాగా కీలువాయువులువట్లు చడ్డజ్వరములు వీట్లనుపోగొట్టును చమటకలగజేయును॥ వ్యా॥ కాకశరీరమునకువొప్పదు గనుక మిక్కిలిజాగ్రతతో ప్రయోగించవలెను॥



(సీమసుగంధపాలవేరు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ సా॥ వాయువులఖండించి నీరునువృద్ధిజేయును చమటకలగజేయును పుత్తెయొక్క చలవచాతకలుగు అనేకరోగములఖండించును దప్పమగునీరులకరిగించును రొమ్ము గుండెనంచి గుండెకాయ కలీజా నీరుతిత్తి వీట్లయందుకలుగురోగములపోగొట్టును తుండ్లుగాకోశిన సీమసుగంధపాలవేరు నూటరెండువరహాలయెత్తు మంచినీళ్ళు అరపడి దీన్నిరెండుగంటలశేపు లేతకాకలోనుంచి పిమ్మట వేరును పిండియెత్తిమరిన్ని వేరును నలియగొట్టి పైకషాయమందుంచి కాలుపడిగా కాచిచక్కగాపిండివడియగట్టి దినమునకు అర్ధ ల్యాక వకఆళాకు త్రాగగా కీలువాయువులు నడుమునొప్పులు నీరెక్కయుండడం తేపులు కంఠమాల వసూరులయొక్కవిపత్తులు మేహతలనొప్పి రాత్రులయందుకలుగునొప్పులు వీట్లనుపోగొట్టును జీర్ణమును అధికపరచి ఆకలికలగజేయును పురాతనకఠినరోగములపోగొట్టును ముఖ్యముగారక్తమును శుద్ధపరచును మేహముచాతపుచ్చి బలహీనపడినయముకలనుబలపరుచును సొరిగజ్జి పొడలుమొదలగు చర్మసంబంధమగురోగములపోగొట్టును వసూరికనిపించియుండు వారితల్లితండ్రులవద్దను దాదులయందును చేరివుండు బిడ్డలయొక్క భోజనముతో సీమసుగంధపాలవేరుపొడినిచేర్చుతూరాగా వసూరిబాధ అంటదు॥ వ్యా॥ కాకదేహమునకువొప్పదు॥ని॥ బాదాంనెయ్యిఆవుపాలు॥ బ॥ నాటుసుగంధపాలవేరు దీన్నియింగ్లీషులోసాస్ పెరలా అనిపేర్లు దీన్నిసారసవేరనిమనభాషాంతరమందువాడుకొందురు॥ ❃

(అత్తిపత్తాకు.)

స్వా॥ చలువయు నీరగును ॥ ప్ర ॥ శుద్ధరక్తము శుద్ధరుచియగును ॥ సా॥ గాలిని ఖండించి సత్తులపక్వపరచును బద్ధకములపగలగొట్టును రక్తచెరువులనుదిద్దును రక్తచెరుపుచాత కలుగురోగములహరించును పిత్తరోగములతీర్చును దీనిపసురును ఆరని వ్రణములు పొరలుబోయిన వ్రణముల యెండగొట్టును రవికటకరాశియందుండునపుడు స్నానముజేశి పరిశుద్ధుడై పైచెట్టుయుండు స్థానమునకు వెళ్ళిమధురవస్తువులనైవేద్యమిచ్చి పరంగిసాంబ్రాణికిసమమగు శనిగ్రహసంబంధమగు వస్తువుల ధూపమిచ్చి తనయొక్క నీడను చెట్టుమీదు తగలక వేరులో వీడదీశి నీడనుయుండబెట్టి చంద్రుడుకటక రాశికివచ్చినపుడుకొట్టి వస్త్రకాయము జేశి వకమిరపగింజప్రమాణ చూర్ణమును అప్పుడుపిండిన ఆవుపాలలోకలిపి (మంత్రము॥ తూలఅమృత తూలపనలాతానరనమోనమోసువా) అనుమంత్రమును యేడుమార్లువుచ్చరించి ధ్యానించి త్రాగవలెను యీలాగున వకవారముత్రాగగా మద్దీ ఆనుసరించిన సకలరోగములను సకలచలిజ్వరములను సకలద్వంద జ్వరములనున్ను పోగొట్టును రెండోవారముత్రాగగా మూలభగంద్ర రోగములను పొరలుబోయిన వ్రణములు కామాల వీటివలెనుండు అనేకరోగముల పోగొట్టును మూడువారములుత్రాగగా పెద్దరోగం కుష్ట పొడలు కుష్టుపుండ్లు యింకుతోచేరిన అనేకరోగములఖండించును దీన్నిదినమున్ను త్రాగుచూరాగా ఆత్మశక్తి అధికమగును దీన్ని హిందూశాస్త్రమందు అతిరహశ్యముగా వుంచియున్నారు యిందువ్రాశియుండు మంత్రమును పారశీభాషలో వ్రాయబడియుండినందువల్ల వుచ్చరించు బేదములు కలిగివుండును గనుక తెలిశినవారివద్ద దిద్దుకోవలయును॥

(సర్పము.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా॥ శరీరమునుబందుపరచును నీరునుపీల్చును పాముక్రొవ్వును కాటుకబెట్టునట్టు కండ్లయందుంచుకోగా కండ్లమెరుపు నీరుముట్టడం కండ్లపిసి కండ్లపటలములు వీటినిపోగొట్టును చూపుతేటయగును నడుమునందుపూయగా నడుముపట్టుతీరును పాముతనుగా విడచినబుసను కడుపులోగాని నడుమునందుగాని కట్టగా శీఘ్రముగాప్రసవమగును పైబుసనుపొడిజేశియైనను బూడిదెజేశియైనను చరమగా దురదమానును వెంట్రుకలుమొలుచును పైబుసను అంగవస్త్రమువలె పైనవేసుకోవడముచే కచ్చగాకట్టుకొనుటచాతనున్ను పాండు నీరెక్కియుండడం యివిమానును నీరునుదించును పైబుసపొడియును మడియంద్రకాయపొడినిన్ని యీరెండున్నుచేర్చి తెగిపోయిన నరములమీదు వేయగానరములు మిళితమైయెండిపోవును పొడినిరుద్దగానరములు బలపరుచును కండ్లయందుతగిలినగాయములకువేయగా త్వరలోయెండిపోవును పైబుసపొడినిక్రొత్తగాయములకువేయగా మూడుదినములలోమానును పైదాన్నికషాయముంచి శిరస్సులోపూయగా పేన్లుచచ్చును చెవియందుంచ చెవినొప్పితీరును కండ్లుకడగగా కండ్లనొప్పులుతీరును నోరుపుక్కిళించగా దంతములనొప్పితీరును పాముకరచినకాటులోపామునునలియగొట్టికట్టగాను పాముపిచ్చును చరమడముచాతనున్ను విషమునాశమగును పాముతోలునుతీశి తలతోకపేగులు తీసిపారవై చికడిగియుండబెట్టి కొట్టివస్త్రకాయముజేశి అరవరహెత్తుముదలు వకవరహాయెత్తువరకుసారాయిలో ల్యాకలవంగపట్టకషాయములో కలిపిత్రాగగా శెలదివిషం పాషాణవిషం కుష్టువులవిషం జ్వరములు పైశాచజ్వరములు యివితొలగును చమటనుకలుగజేయును చర్మనీరునుదించును రక్తమునుశుద్ధపరచును పాముకలీజాను యెండబెట్టిపొడిజేశి సారాయలేక లవంగపట్టకషాయములోనైనను త్రాగగా ప్రసవవేదనలనుపోగొట్టి శీఘ్రములో ప్రసవమగును పామైనది సౌఖ్యమును నిలకడపరచడమునకున్ను ఆయుర్దాయమును వృద్ధిజేయుటకున్ను అత్యాశ్చర్యమైన అవుషధముగావుంటున్నది॥

(తేలు.)

స్వా॥ చలువయు గ్రాహ్యమగును॥ ప్ర ॥ శుద్ధరక్తము అశుద్ధరుచియగును ॥సా॥ పాశ్చవాయువులచాత నరములుసళ్ళిపోయినయెడల చే

తులుకాళ్ళయందునరములులేనిచోట తేలునుకుట్టినటులచాయగా పాశ్వవాయువపూనును తేలునుయుండబెట్టిదానికొండెనుతీశి పారవైచితక్కినవాటినిచూర్ణించి ఛవలమెత్తుముదలు అరవరహాయెత్తువరకు భుజించగా నీరునుడించును మట్టియందుండికలుగు యేలిగపాములవలెనే గుండెకాయలోను వృచ్ఛతిత్తిలోను కలుగుఱుసుకను బైటికివచ్చునటుల జేయును దుర్నీరులపోగొట్టును చమటకలగజేయును తేలుకుట్టినందుకు తేలునుసలిపిరుద్దగా విషముతక్షణంపోవును చేదుబాదాంనూనెలో అనేక తేళ్ళను ప్రాణముతోపట్టివేశినానబెట్టివుంచుకొని లోనికివుపయోగించ కడుపునొప్పి రాళ్ళనడచటం యివితీరును గుండెకాయవుండుచోటున వుత్పత్తియగురాళ్ళను బైటికివెడలజేయును మూత్రసంచివుండుచోటున ప్రాయగా నీరునుదించును పైతైలమైనను వుల్లిగడ్డనుకాల్చిసూరి పైతైలమందుచాదిమైనను కోశమందుప్రాయగా నీరుకట్టుతీరి నీరుతక్షణమేదిగును పైతైలమును తేలుకుట్టినచోటప్రాయగా విషముదిగును పైతైలముతో తీపుబాదాంనూనెనువెచ్చజేశి అర్ధభాగముచేర్చి ఒకటిరెండుచుక్కలుచెవులందువిడవ తక్షణంచెవినొప్పి అతిఆశ్చర్యముతోమానును ఒకరతిబాదాంనూనెలో ఛడితేళ్లు ప్రాణముతోపట్టివేశి అందుతోచేవలెచిన్ని తుంగగడ్డలు దొండవేరుపట్టి జెంతియానా దినుసులువకవరహాయెత్తుకొట్టివేశి వకవారముయెండలోబెట్టి పిమ్మటప్రాయగా పార్శ్వవాయువులు కుంటివాతము కీలువాతపుపొలుముదలగువాయువరోగములపోగొట్టును॥

## పచ్చకప్ప.

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము శుద్ధరుచియగుగును ॥సో॥ పచ్చకప్పయొక్కమాంసమును పుష్పనూనె లేక వెన్నతో భుజించ సకలపాములవిషములుతీరును చారుచేశిత్రాగగా హస్తిజ్వరం క్షయం పురాతనరోగములు తీరనివగ్గులు యివిమానును శరీరపుష్టికలుగును నిద్రబట్టును చలవయగును పైకప్పను ప్రాణముతోబట్టుకవచ్చి రాచగడ్డలమీదవుంచి ప్రాణముపోవుపర్యంతంకట్టివుంచగా పైవిషమునుపోగొట్టు



ను పట్టుపోవును వ్యాధినిఅణగగొట్టును కడుపుమీదకట్టగాపీడించుటమాన్పును పీకడంమానును పైకప్పనుజలమందైనను కాడియందైనను కషాయముంచిపుక్కిలించ దంతములనొప్పితీరును వైయ్యాశి అని ఆడ యీనెలలయందువకనెలలో నలువదిపచ్చకప్పలను బట్టికడుపుచించి లోనుండుకలిజాను మెత్తి గోసుకురాకునుపైపరచి క్రొత్తచట్టిలోనుంచి సన్నమంటచాత తడియెండినతర్వాతపొడిజేశి ఆరుభాగములుజేశి కటకరాశిలోసూర్యుడు ప్రవేశముచేయుదినమందు ప్రథమభోజనమునకుముందు వరకడుపున వకభాగమునుసారాయిలో కలిపిత్రాగగా యిందుపైయేమిన్నితాగకబక్షించక అయిదుగడియలకుతర్వాత భోజనంచేయవలెను సాయంకాలం భోజనమైనతర్వాత మరివకభాగమును భుజించవలెను యీలాగున యితరనాలుగుభాగములమరుదినం ముదలుమూడుదినములు భుజించ తీరనికాకియీడ్పు కుండేటియీడ్పు ముదలగుసకలవలులనున్ను పోగొట్టును పచ్చకప్పగుడ్లనుచూర్ణముగా గోరుచుట్టు కంఠమాల కాలినపుండ్లు ముదలగునవితీరును మలద్వారమందుంచ మూలరక్తమునిలుచును పచ్చకప్పను బూడిదజేశి గాయములు రక్తసిసం రక్తమూలం ముదలగువాటిపైవేయగా మానును॥

## (పాముచేప లేక మలుగు.)

స్వా॥ కాకయు శైత్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము శుద్ధరుచియగును ॥సో॥ మలుగుచేపనుభుజించువారికిధాతుపుష్టి అతికముగకలుగునుగాలినిఖండించును నడుమునొప్పిమానును నడుముబలముకలుగును వృద్ధులకుస్వభావముగాకలుగు చలవనుశమనపరచును దీనిక్రొవ్వు గాయము గజ్జిముదలగుప్రణములమాన్పును వెంట్రుకలులేనిచోటునచరముగా వెంట్రుకలుమొలుచును పైక్రొవ్వునుకరిగించి చెవియందువిడవగా చెవిటితనంవిడచును దీన్నిచరుసుటవల్ల మూలవ్యాధితీరును పైచేపతలనుకోశిరక్తముతోవులిపర్ణమీదవుంచికట్టగా వురిపుర్లుమురిగిపడును యెండిపోవును పైచేపరక్తమునువుడుకు ఆరకముందుసారాయియందు కలిపిత్రాగగా గు

స్మ మొదలగు కడుపునొప్పులు మానును పైచేపయొక్క కలిజాలోనుండు పిత్తసంచితోకూడా వకచట్టిలో లేక రాతి పెలపొయ్యిలో తడిల్యాక వేచి పొడిజేశి సారాయిలో కలిపి వకగుక్క త్రాగగా ప్రసవవేదనల మాన్పి సుకప్రసరము కలుగును పైచేపయొక్క తోలును కీలుపొర్లినచోటున చుట్టి కట్టగా గుణమగును చర్మము తోలు దెబ్బచాత జారిపోయిన చోటనుంచి కట్టగా చర్మము మడువుల్యాక యెండిపోవును పైచేపయొక్క తోలును పచ్చిగానైనను యెండబెట్టియైనను వుప్పువుంచియెండబెట్టియైనను నిప్పుమీద నుంచిపొగబట్టగా మలద్వారమునందు పెద్దపేగు బైటవచ్చినదిన్ని స్త్రీలకు గర్భపేగు బైటికివచ్చినదిన్ని లోనికిగుంజుకొనును॥ ✽

(తేరకప్ప.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ అశుద్ధరక్తము అశుద్ధరుచియగును॥ సా॥ పైకప్పను ఆడిమాసమందుబట్టి తలనుకోశి కడుపులోనుండు వాటినితీసి పారవైచి నీడను యెండబెట్టి సన్నగా పొడిజేశి ఆరుల్యాక యేడున్నరగురిగింజల యెత్తు చూర్ణమునకు సమభాగము చక్కెర చేర్చి యివ్వవలెను యీలాగున మూడుల్యాక నాలుగుదపాలు యివ్వగా నీరెక్కియుండడం పొందు యివి రెండునునిరాశనుపొందినిలకడనువిడచి ఆశ్చర్యముగా నిశ్శేషమైవదలిపోవును వేగమైనమందుగనుక మూడుల్యాక నాలుగుదినముల మద్యవిడచి యివ్వవలశినది పైకప్పనుయెండబెట్టి అంటుండు విషముపోవునటుల కాడిలో కొంచంనానబెట్టి పిమ్మట రాచపుండుమీదవుంచికట్టగా సుఖముగాకలిగి యెండిపోవును దీన్నికట్టివుంచగాలిచాతకలుగు చెడుగుణములు మానును పైకప్పను చెవివెనుకబెట్టి కాకయెక్కువరియంతంచేతులచాతగట్టిగా బట్టుకొనియుండివాన్ని చంకలో బెట్టుకొన్నాను మెడలమందు వ్రేలాడునటులకట్టి వుంచుకొన్నానురక్తహీనసముతప్పకవదలిపోవును పైకప్పచూర్ణమునైనను కాల్చినబూడిదైననుచల్లగా రక్తప్రవాహమును నిలుపును పైకప్పబూడిదెను గుద్దలో వేశ్త అయినను పైకప్పనుయెండబెట్టియైనను హృదయస్థానమునకుతగులు



నటుల గొంతునకట్టివుంచ ప్రసవముచేత నీరుసంచిరొక్క నోరుచినిగిని లవకవచ్చు జలబాధను నిశ్చయముగా ఆటంకపరచి నిలుపును పైకప్పను యెండబెట్టి పొడిజేయుటకన్నను బూడిదజేయుటే వుత్తమము వకటిన్నరరతిజెయితూకమున్నా నెలో మూడు లేక నాలుగు పైకప్పలను ప్రాణముతో వేశి వకగంట శేపు వుడకబెట్టి పిమ్మట వంచి వుంచుకొని చరమగా ముఖమునందుగల చుక్కలు తామరలు పొడలు మరకలు మొదలగునవి మానును యెండని వ్రణములు యెండిపోవును॥ ✽

(వెదురు.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తముతక్కువరుచియగును॥ సా॥ వాయువులు రక్తచిక్కుల పోగొట్టును పైచెట్టు ఆకును కొట్టి ముల్లుపొడిచినచోటవుంచి కట్టగా ముల్లు వెలుపలికి వచ్చును దీని ఆకుపసురుతో కాడిచేర్చి వుంయగా నడుమునొప్పి మానును తేనెచేర్చి త్రాగగా దగ్గుగుణమగును వెదురుపైబొరడుతో నల్లజిలకర పసుపుచేర్చి కషాయముంచి తాటిబెల్లంచేర్చి త్రాగగా ప్రసవించిన స్త్రీలయొక్క కడుపులోని చిక్కులను నివర్తిచేయును దీనిబూడిదెను వ్రణములమీదచల్లగా వ్రణములు మానును పల్లుతోమగా దంతములు ప్రకాశమగును దీనిఆకుపైనుండు మంచునీళ్ళను కండ్లయందుంచ కండ్లయెరుపు మానును కండ్లుచలించుట మానును॥ వ్యా॥ నురుగుదబ్బకుకారాదు॥ ని॥ బాదాంబంక॥ ✽

(ఆరుద్రపురుగు.)

స్వా॥ చలవయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తముతక్కువరుచియగును॥ సా॥ ఆరుద్రపురుగు చూర్ణమును తేనెచేతనూరి వక వారము భుజించగా కుసుమరోగము మానును వ్రణములయందుపూయగా యెండిపోవును కాడిలోనూరి వకవారము త్రాగగా గర్భముధరించుట నిలుచును యిరిగిన యెముకలను కలియజేయును దీనిపొడిని మూలమందుచల్లగా మూలవ్రణములు మానును దీన్ని యెఱ్ఱపట్టుతో ముడివేశి మెడనుకట్టగా తీరని జ్వరములు తీరిపోవును దీనికషాయమును తలలో చరమగా పేన్లుచచ్చు

ను తెలవెంట్రుకలు పెరుగును దీని ప్రాణముతో బట్టి మంచి బెల్లములో పొదిగి వకవారము మ్రింగగా వక పేట్ర మ్రింగవలశినది యిట్లు మ్రింగగా వక సంవత్సరమువరకు ధాతువృద్ధి అతిశయముగానే నిలుచును॥ ఖ॥ స్తంభము॥

(రాళ్ళ దినుసులు.)

భూమియందు రాళ్ళు అనేక దినుసులుగా వుంటున్నది అందు తెల్లరంగుగల రాళ్లు చలవయు లేక సత్తుగలదనిన్ని యెఱ్ఱరంగుగల రాళ్లు కాక లేక గ్రాహ్యమనిన్ని పసుపురంగుగలరాళ్లు పిత్తముగలదనిన్ని నలుపు లేక పంచరంగుగల రాళ్లు చలవయు గ్రాహ్యగుణము కలిగినదనిన్ని చెప్పబడియుంటున్నది వాట్లవివరములు॥ ✻

(హిజరుంనబియోను రాయి.)

హిజరుంనబియోనురాయి కొంత మెరుగుగాను జలమునుంచి చాపగా పాలువలె తెలుపుగానుండును దీన్ని అప్రమాణముగానైనను లేక శుద్ధజలమందుచాది త్రాగగా రక్తవాతి కుసుమరోగం వీట్లను పోగొట్టును గుండెకాయలోను మూత్రసంచిలోను వుత్పన్నించు రాళ్ళను కరిగించును కడుపులో నిత్రవణముల మాన్పును కేంద్ర బంధించ నీరుపుట్టును నివర్తించును పట్టువేయగా వాపులను బొబ్బలనున్ను కరగగొట్టును॥ ✻

(హిజరేఅస్పలి.)

హిజరేఅస్పలి అనురాయి కొంచెం తెలుపుగాను చాదగా పసుపురంగుగానుండును యిది పుండ్లను మాన్పును॥ ✻

(హిజరుల్‌యేహూదాత్.)

హిజరుల్‌యేహూదాత్ అనురాయి యూదిరంగుగాను కొట్టిగడ్డలవలె వకవిధమైన ప్రమాణముగాను వుండును యిదిగుండెకాయలోను మూత్రవిత్తిలోను కలుగుచున్నటువంటి రాళ్ళను నాశము చేయుటయేగాక అట్టిచోటునవుండు పుండ్లను మాన్పును. ✻

(చంద్రకాంతరాయి.)

కిజరుల్‌మకర్ అనురాయే చంద్రకాంతరాయి యిది తెలికెగాను



కొంత తెలుపుగా నుండును యిది కాంతను యినుమును యీడ్చునటుల వెంటనిగ్రహించును దీనికి పౌర్ణమికాలమందు ప్రకాశమును తుల్యమును అతిశయించివుండును యిదికాకియీడ్పులకున్ను కిబుకా అను హృదయమునందుకలుగు అదరుపాటులకున్ను రక్తవాతి వీట్లను పోగొట్టును దీన్ని నల్లవస్త్రమునందుంచి ముడిబెట్టి వుంచుకోగా వశీకరమగును॥ ✻

(హిజరేసప్వాక్.)

కిజరేసప్వాక్ అనురాయి ఫళింసుగాను తెల్లనై తళతళమనిన్ని వుండును అయితే మృదువుగానుండును యిదిరక్తవాతి గుండెసంచిని అనుసరించిన వుష్ణం మోహవికారం వీట్లను త్వరలో పోగొట్టును॥

(హిజరేకలవ్.)

కిజరేకలవ్ అనురాయిని కుక్కలు చూచెనేని నోటనెత్తుకొని దూరమునందు తీసుకొనిపోయి పారవేయును దీన్ని యిద్దరి మధ్యవేయగా వకరికొకరికి విరోధము కలుగును॥ ✻

(హిజరేసజాయి.)

కిజరేసజాయి అనురాయి నల్లగాను దుర్వాసనగలదిగాను వుండును నిప్పులో కాల్చగామండును నీళ్ళు చల్లగా జ్వాలకలిగియుండును నూనెను చల్లగా చల్లారును దీన్ని కుళిశము గాకట్ట కాకియీడ్పు గర్భనొప్పి దుష్టస్వప్నముల యొక్క దుర్భాగ్యము యివిమెల్లయు బాపును దీన్నియింట పాతిబెట్ట విషజంతువులు పారిపోవును॥ ✻

(హిజరేయేమోయారాబి.)

హిజరేమోయారాబి అనురాయి దంతమువలె వుండును దీని వివరములున్ను అనగా వుపయోగములు రక్తవాతినిమాన్పును దంతములయందురుద్దగా దంతములు శుద్ధమగును యిగుళ్ళను బలపరచును॥ ✻

(సంకేబిసాక్.)

సంకేబిసాక్ అనురాయి యెఱ్ఱగాను నల్లగాను ప్రకాశముగానున్నువుండును యిందు కత్తిమొదలగు ఆయుధములరుద్దగా పదునుకల్గి

ను దీన్ని జలమందుచాది చరమగా వెంట్రుకలురాలుట మానును కటము లను వాలనివ్వక బిగువుపరచి గట్టిజేయును రక్తచిక్కులపోగొట్టును కండ్లయందుంచ తెల్లపొరలహరించును దీన్నియినుమునచాది శిరస్సున పూయగాతలవెంట్రుకలు బిగువుతోపెరుగును యిందువకవరహామెత్తును కాడిలోచాదిత్రాగగా కామాల కాకియిాడ్పు యివిమానును దీన్నిరాగియందుచాది పట్టువేయగా గడ్డలుపగులును జెయితూక్ను సెలో చాది నిప్పుతగిలినవుండ్లకు వేయగా యెండిపోవును కండ్లయందు చరమగా పొరలనున్ను మరికిన్నితీశివేయును దీనితో వెలిగారంచేర్చి కాడిలోచాదిపూయగారాచవుండు కంఠమాల మొదలగువ్యాధియగువ్రణములపోగొట్టును॥

(హిజరుల్‌హాయ్యా - యిదివిషరాయి.)

హిజరుల్‌హాయ్యా॥ అనురాయి నలుపుగాను పసుపుగాను బూడిదెరంగుగాను మూడుతెల్లగీరలుగాను వుండును దీన్నిపాముకరచినచోటువుంచగా విషమునుపీల్చుకొనును పిమ్మట యీరాయినిపాలులో వేశివుంచనివిషముకక్కివేసును॥

(పాతనా.)

పాతనా అనురాయి మబ్బుమెరుపుగాను కందిపప్పుచందముగాను జలమందుచాదగా యెఱ్ఱగానుండును యిందు అయిదుగురిగింజలయెత్తును జలమందుచాదిత్రాగగా కుసుమరోగము మూలరక్తము మొదలగురక్తమును కలగజేయు వ్యాధులనెల్లను పోనాడును రక్తము చూపించు వ్యాధులకు దీనికిమించిన అవుషధము వేరేలేదు పగిలి విరిగిపోయిన యింద్రియమును గట్టిపరుచును నీరుకట్టును నివర్తించును కడుపునందు కలుగు శాఖలనుపోగొట్టును కఫము దగ్గులపోగొట్టును కోడిగ్రుడ్డుతెల్లజనలోచాదిచరమగా కండ్లవాపుమానును నిప్పుచేతకలిగినవుండ్లను మాన్పును. చనుపాలలోచాది కండ్లయందుంచ కండ్లనొప్పి కండ్లమంట మొదలగు నేత్రరోగములపోగొట్టును కొత్తమిరిఆకురసమునందు చాదిపుయ్యగామూలమందు కలుగువుండ్లు గ్రంధి యోనిద్వారము వుదుకెత్తియుండుట మొదలగునవిని పోగొట్టును॥ ❋



(మకర్ యిది బంగారువన్నెచూచురాయి.)

యీరాయినల్లగాను దళముగావుండును దీనిమీదు నోటిచేశపూచగా కుంకుమవాసనవచ్చును బంగారు వెండిని రాచిచూడగా వన్నెతేలును చనుపాలులోచాది కండ్లయందుంచ మైలనుకోయును॥

(హిజరుత్త్రీక్ యిది కోడిరాయి.)

యీకోడిరాయి మబ్బుగప్పినతెలుపుగావుండును యిదిపుంజుకడుపులోను అనుములప్రమాణముగావుండును దీన్నిపుకిటియందుంచ తాపమణుగును కుళిశముగాచేశికట్టుకొనగా జంకును పోగొట్టును॥

(పావురపురాయి.)

యీరాయి చీకటిప్రకాశము కలిగివుండును యిదిపావురముయొక్క గూటిలోవుత్పత్తియగును దీన్ని జలమందుచాది పట్టువేయగా యోనిపుట్టరాచపుండు మానును॥

(చేపరాయి.)

యిది అతికగట్టిగాను తెలుపుగానువుండును యిదిమత్స్యముల శిరస్సునందుండును దీన్ని జలమందుచాది త్రాగగా రాళ్ళుణచడమును పోగొట్టును కండ్లయందువేయగా పొరలతీసును॥

(దుప్పికొమ్ము.)

స్వా॥ కాకయు గ్రాహ్యమగును॥ ప్ర॥ శుద్ధరక్తము తకుర్వరుచియగును॥ సే॥ దుప్పికొమ్ముకాల్చినభాగ్గ వకటింకాలువరహామెత్తు కతీరా వకటింకాలువరహామెత్తు యీరెంటినిన్ని పొడిజేశి చేర్చి భుజించగా రక్తపీనసం అతిచారబేది స్త్రీలకుకలుగుతెలుపు వీట్లను పోగొట్టును గున్మము కామాల పేగులు మూత్రసంచి వీటిని అనుసరించినరోగములకు అనుగుణ్యమగును అవుషధములతోచేర్చి యివ్వగా పైరోగములు త్వరలో మాన్పును పైకొమ్మును తుల్యమగునట్లు పుటముంచి జలమందు శుద్ధిజేశి యెండబెట్టి కండ్లయందుకాటుకవలె వుంచుతూరాగా కండ్లపటలములు తీరును జలముముట్టడం వుండు మొదలగునవి గుణమగును శుద్ధిచేయకవుం

డు భస్మమును కాడిలోచాది తెల్లకుష్టువు నల్లకుష్టువులమీదుపూశి చమటబట్టువరకు యెండలో కూచుండ స్వాస్తమగును ఆవునెయ్యిలో కలిపి కాళ్ళుచేతులు పగలడమందుపూయ పగుళ్లుమానును అరవరహాయెత్తుతినగా మట్టిగుండెకాయను అనుసరించిన రోగములు మానును దంతములుతోమగా దంతములుబిగియును దిగువకడుపు లేక స్థనములమీదు పట్టువేయగా రక్తచికుక్కలగుణపరుచును కాడిలోచేర్చి వుడకబెట్టి నోరుపుక్కళించ దంతములజిలపోవును పైకొమ్మును పొగవేయగా విషజంతువులు పారిపోవును రక్షాబంధనముచేయ ప్రసవవేదనల పోగొట్టి సుకప్రసవమగును జలమందుచాది మూడు మిరపగింజల ప్రమాణము భుజించి వీపున పట్టువేయ వీపునొప్పిమానును దీనిక్రొవ్వునుకరిగిపూయగా వలుల పోగొట్టును దీని రక్తమునందు నెయ్యిచేర్చక సుండిన వకటింకాలువరహాయెత్తు భుజించ పురాతనబేదులను పోగొట్టును పేగులందుగల వ్రణములమాన్పును దీనిరక్తమును పచ్చిగానైనను సుండకాచినైనను రెండున్నరవరహాయెత్తు భుజించ ఆయుధములచేత శరీరమునందు ప్రవేశించియుండు విషముల విరగజేయును రొమ్మెముకలయందుండు మూలగను పూయగా కుంటులపోగొట్టును కోడిగృడ్డుపసుపు జనకు యిదేగుణమగును దుప్పియొక్క యెముకలు తోలు మాంసం తోక మొదలగు వాటిని వేరువేరుగానైనను కలసినైనను బొగ్గుజేశి సారాయయందుకలిపి దిగువకడుపులో తొడ తొడలసందు మొదలగు స్థానములయందుపూయగా అలవిలేని లేపనముకలుగును పైజంతువయొక్క కండ్లయందుకలుగు పిశి సకలవిషములనున్ను పోగొట్టును బిడ్డపుట్టినతోడనే పాలుతాగకమునుపు పైపిశిని వడ్లగింజయెత్తు చనుపాలులోచాది బిడ్డలకు పోయగా అట్టిశిశువుయొక్క ఆయుష్పర్యంతం విషజంతువులు సమీపమందు చేరదు యీ జంతువకోశమును యెండబెట్టిపొడిజేశి వకటింకాలువరహాయెత్తు భుజించ మంచిపాముviషం రాళ్ళబద్ధకం వీట్లనివర్తించుచును లేపనములకుతగిన లేహ్యాములయందుచేర్చి భుజించగా లేపనముఅతికమగును పైదానియొక్క కోశము చర్మము యెముకలు కొమ్ము మొదలగువాటిని రక్షాబంధనముజేశి భుజమందుధరించగా పాముముదలగు విషజంతువులు దగ్గిరచేరవు పైజంతువయొక్క పాలులో జేశిన జున్నుగడ్డ ధాతువృద్ధికలుగజేయును దీన్నిచాది రుతుస్థానమునకు వెనుక మూడుదినములు తాళి భగమునందు మూడుదినములుపూయగా గొడ్డగును॥ వ్యా॥ పైజంతువయొక్క కోశమును తినుటవల్ల లాగిరి కలుగును ॥ ని ॥ బాదాంబంక ఆవునెయ్యిలోకలిపి త్రాగడమున్ను తేనెనుకాచిత్రాగివాతియెత్తడమున్ను పీల్హాజరాయనుమందును రెండుటాంగులు ముదలు అరవరహాయెత్తు వరకు సారాయిలోకలిపి త్రాగడమువల్లనున్ను స్థావిందుక్ అను బీజములయొక్క పప్పును తినడమగును॥ ❀

(ఊరిపిచ్చిక.)

స్వా॥ కాకయయు గ్రాహ్యామగును॥ ప్ర ॥ శుద్ధరక్తము తక్కువరుచియగును॥ గు॥ వూరిపిచ్చికమాంసము మలమునుసళ్ళించును గాలికలగజేయును శరీరమును స్థూలింపజేయును వుబ్బి సళ్ళిన శరీరములను గట్టిపరచును బలముకలుగజేయును ధాతువుల పోషించుటకున్ను యింద్రియము కలగజేయుటకున్ను లేపనముకలుగజేయుటకున్ను యిందుకు సమమైనది యేవియున్ను లేదు పక్కవాయువు పకరుశూల యీడ్పు మహోదరం కామాల ముదలగు వాటికిన్ని కలీజా గుండెకాయ వీట్లబలహీనమునకున్ను ధాతునష్టమునకున్ను మంచి ఆహారముగా వుంటున్నది దీనితోలు మందము కలగజేయును వూరిపిచ్చిక సంభోగము చేయుకాలమందు పట్టి తలమెదడునుయెత్తి బాదాంనెయ్యిలో వేచితినగా అమితమగువీర్యవృద్ధిని కలగజేయును వూరిపిచ్చికయొక్క పిల్లలతో కోడి గృడ్డుయొక్క పసుపుజననుచేర్చి జెయితూన్ నూనెలో వేయించితినగా శ్రీలుజంకించునటువంటి వీర్యావృద్ధి కలుగును వూరిపిచ్చిక గుడ్డుకు యిదేగుణమగును పైపిచ్చికమెదడునుయెత్తి కోడిగుడ్డు పసుపుజనచేర్చి తినుటయందు యిదేగుణమగును వూరిపిచ్చిక మెదడునుయెత్తి సారాయలోచాదిత్రాగి భ

గమందునప్పూయగా అతిశీఘ్రముగా గర్భోత్పత్తియగును గొడ్డురాలికున్ను బిడ్డలుకలుగును పిచ్చికమాంసమందు అత్యుష్ణముఫుండుటవల్ల వుల్లిగడ్డలను అతికముగాచేర్చివేచి దాళిమ్మపండ్లరసము లేక సిక్కంజబీనుతో భుజించ కాకను చల్లజేయుటయేగాక శీఘ్రముగా జీర్ణమగును పిచ్చికరక్తమును ఆదన్ అనుపప్పు పిండిలోకలిపి బిళ్ళజేసి యెండబెట్టి వుంచుకొని తేనెలోచాది కోశముయొక్క అంత్యమందుఅనగా కొననుప్పూశి స్త్రీసంచారముచేయగా స్త్రీలు తనువుమరచివుందురు పైరక్తమును కండ్లయందుంచ కండ్లపటలముల పోగొట్టును పిచ్చికమలమును వుమిచేత చాది గడ్డలపైపూయ పగిలిపోవును పైదానియెముకలు పేగులను పనికిరాదు గనుక యెముకలను తోశివేయవలెను దీనిబొచ్చును కాల్చిన బూడిదెను దేనియందైనను చాది గడ్డలమీదు వేయగా గడ్డలుకరుగును పైదాని మలద్వారమువద్దబొచ్చును తీశివేసి చెవిరంధ్రమందు దానిమలద్వారమును వుంచ తత్క్షణం చెవినొప్పి తీరును పైదాని తలవినహా తక్కిన చోటన్నుండు బొచ్చును తిన్నగాతీశి ప్రాణముతో కాలిలో దారముగట్టి తేనెగూటిలోకట్టివుంచి తేనెటీగెలు కుట్టికుట్టి చచ్చిన తర్వాత మంచినూనెలో వుంచి నల్లగా అయినతర్వాత సదరునూనెను వడిగట్టివుంచుకొని పురుషకోశమునందు పూయుచూరాగా కోశముయొక్క వంకర చక్కనై అతికబలము కలుగును పూరిపిచ్చికె వుప్పాచులకు అనగా యెండినమాంసమునకు నిలువని బేదులు నిలుచును॥ వ్యా॥ కాక శరీరమునకు వుపయోగపడదు॥ ని॥ పుల్లదాళిమ్మపండ్లు శిక్కంజబీను॥ ✽

ప్రథమమందుచెప్పియుండు దుస్స్వభావసత్తులయొక్క బేధముల పోగొట్టుటకు హేతువను దిగువవ్రాయబడు వస్తువులుయావద్విశిష్టములున్ను యీవస్తుగుణరత్నాకరమందు అణగియుండువాటిని అచ్చటచెప్పబడియుండుటవల్ల కావలశినకాలమందు వెదకుటకు అలవిగాకయుండునని పరోపకారముగా వెదకి శోధించిచేర్చబడ్డది॥ ✽



ప్రథమం మొహాదిలా అనగా శాంతపరచుట మొహాదిలాత్ అనునది సత్తుల వివరములయొక్క వికల్పములపోగొట్టి స్వభావస్థానముల యందు నిలుపదగినదియగును॥ ✽

{రక్తముయొక్క వృద్ధినిన్ని బలహీనపరచుటయును శాంతముచేయువస్తువులు.}

కాశినివిత్తులు పైకూరాకు పల్కేకాహూ పచ్చికొత్తమిరిఆకు సీమరోజాపువ్వు వున్నాప్ చందనం పాతురా బోడితరం నిమ్మపండ్లు ఆలుబకరా బ్రహ్మదండవేరు వేపాకు వేపపూలు కారట్టుగడ్డలు తామరపువ్వుం గులేబనఫ్షా సికంజబీనేసాదా యిట్టిచలవయగు పదార్థములన్నియు రక్తవృద్ధియు రక్తమునుబలహీనపరచుటకు శాంతముజేయునటువంటివగును రోజాపువ్వమందు కాడలు విత్తులనున్నుతోశి దళములమాత్రము అవుషధములయందు వుపయోగపరచవలెను॥ ✽

{రక్తమందమునున్ను చెరుచుటయును శాంతపరచుపదార్థములు.}

సికంజబీనే అసలీ మావుల్ అసల్ మావుల్వుజాన్ పులుపుషాతురా సోపు నిమ్మపండ్లు పులుసుగలపదార్థములు మజ్జిగ నిశాంతపరచును మురిగిపోయినరక్తమునున్ను రక్తదప్పమునున్ను శాంతపరచునవియగును॥

(పిత్తవికల్పమును శాంతిపరచువస్తువులు.)

యిసుపోలువిత్తులు బేదానా గోళికూరాకువిత్తులు కాశినీవిత్తులు తోకుమేకాహూ దోసవిత్తులు ముండ్లదోసవిత్తులు పచ్చికొత్తమిరిఆకు చందనం కర్పూరం వీటిగుణములగుపదార్థములున్న గుల్ నేకాపూల్ ఆలుబకరాపండ్ల షర్బత్తు నిమ్మపండ్లషర్బత్తు తామరపూలషర్బత్తు చందనషర్బత్తు గులేబనఫ్షాషర్బత్తు యిట్టువంటి అవుషధములు పిత్తవికల్పములశాంతపరుచునటువంటివగును॥ ✽

(రసముయొక్క వికల్పములశాంతపరచువస్తువులు.)

సోపు అనిసూన్ అతిమధురం జిలకర లవంగపట్ట యేలకాయ

యలు జటామాంజి నల్ల జిలకర ద్రాక్షపండు తొక్ మేవ్ కిత్తుమీ చిన్నతు త్రివిత్తులు వీటిగుణములుగల పదార్థములున్ను మహాజూనే పాలాసిపా మహాజూనేజంజబిల్ మహాజూనేశీర్ జవారిషేజాలినూస్ వీటిగుణములు గల అవుషధములున్ను రసవికల్పముల శాంతపరచునవియగును మహాజూన్ అనునవి జవారిష్ అనునవి లేహ్యాము॥ ❋

(మడ్డియొక్క వికల్పమును శాంతపరచువస్తువులు.)

సిపిస్థాన్ గవుజుబాన్ అతిమధురం ములాంపండువిత్తులు శీమ అత్తిపండు ద్రాక్షపండు అబ్రిషూన్ వీట్లగుణములుగల పదార్థములున్ను సికంజబీనే అబ్రిషూనే అనోష్దార్ మహాజూనేసూరాతు యాకూత్తేపూ అల్సీనా ముబర్రేతిబక్ష్మా షరాపేగౌజుబాన్ షరాపేబాలజ్కూ వీట్లగుణములుగల అవుషధములు మడ్డియొక్క వికల్పమును శాంతపరచునటువంటిది అనోష్దా॥ర్ అనునవి భోజనమునకుముందైనను వెనుకైనను ప్రతిదినమున్ను భుజించులేహ్యములు యాకోత్ అనునది కెంపులుచేర్చినలేహ్యాము॥ ముఫరాత్॥ అనునది ॥ వుచ్చాహముకలుగజేయు లేహ్యాము॥ షరాష్॥ అనునది పానము॥ ❋

మొహాదిలాత్ లేకశాంతపదార్థములు మరికిచేరక యుండగా లివాన మంచుముదలగు కాలభేదములు ఆహారభేదం పాకభేదం ముదలగువాటివల్ల శీఘ్రముగా నాలుగు స్వభావసత్తులకు కలుగు వికల్పముల పోగొట్టి వాటివాటి స్వభావసత్తులుకలుగు వాటిస్వభావచోటునవుంచునటుల జేయును కనుక పైజెప్పబడియుండుపదార్థముల ప్రత్యేకముగానైనను చేర్చి అయినను తగుమైనటుల వుపయోగించవలెను యివిమలమునువదలించును॥ ❋

(మంజీజాత్ పక్వపరచుట.)

మంజీజాత్ అనునది మైలలుచేరివికల్పించినదుస్వభావసత్తులను విభజించి పక్వపరచునటువంటిదగును॥



(పిత్తమును పక్వపరచుకషాయము.)

వున్నాన్ యేడు గులేబనఫ్షా తామరపూలు షాత్తురా దినుసుకు రెండువరహాలయెత్తు కొట్టినకాశినివిత్తులు మూడువరహాలయెత్తు కాశినివేరుకొట్టినది రెండువరహాలయెత్తు రోజాపూలు రెండువరహాలయెత్తు వీట్లను వకటిగాచేర్చి త్రాగునటువంటిప్రమాణమునకు మూడింతలుజలమువిడచి మూడింటికివకభాగముగాకాచిదించి త్రాగవలెను లేక త్రాగునంతజలంవిడచి అరువదిగడియలునానబెట్టి త్రాగవలెను లేకవస్తువులయొక్కసారమంతయు దిగవలశియుంటె అరువదిగడియలునానబెట్టికాచవలశినది అయితేకషాయముంచడమందు అతికకాకకలుగును గనుక వుష్ణదేహమునకువొప్పదు యీకషాయముతోకూడా శికంజబీను తురింజబీన్ ముదలగు పిత్తశాంతివస్తువులచేర్చి త్రాగవచ్చును యిందుచెప్పియుండు వస్తువులయొక్క ప్రమాణములు మధ్యప్రమాణములను మధ్యవయసుగలవారికేయగును చిన్నవయసుగాను సుషిక్కించియుండు వారికిన్ని తక్కువపరచి స్థూలదేహమునకు వయసుముదిరినవారికి హెచ్చించి చేర్చుకొనుటయేగాక వస్తువుల అతికముగాను చేర్చవచ్చును వుష్ణశరీరముగలవారికి శాంతమగువస్తువులను చేర్చవచ్చును శుద్ధపిత్తం మూడుదినములలోను ద్వందపిత్తం అయిదుదినములలోనున్ను పక్వమగును యింతకుపైగానున్ను యివ్వవచ్చును॥ ❋

(రసమును పక్వపరచుకషాయము.)

బీజములులేని ద్రాక్షపండు పదసకొండు నలియగొట్టినసోపు రెండువరహాలయెత్తు మూడు వరహాలయెత్తు పైతోలు చీవిన అతిమధురం మూడువరహాలయెత్తు నలియ గొట్టినవి షికాయి రెండువరహాలయెత్తు అయిదు వరహాలయెత్తు పరశియావుషాన్ అయిదు సీమఅత్తికాయలు మూడువరహాలయెత్తు రోజాపూలు వీట్లనుముందువలె కషాయముంచి యేడువరహాలయెత్తు మంచిగుల్కందుచేర్చి త్రాగవలెను యిందుతో రెండుతోలాలు శికంజబీనుచేర్చగా మిక్కిలిమంచిది దగ్గువుండెనేనిచేర్చ

కూడదు పిత్తముకలశిమించిన రసమునకుపిత్తశాంతివస్తులచేచుకోవలశినది సనగలనువుడకబెట్టి రసమునకున్నుమడ్డికిన్ని పురాతనజ్వరములకున్నుమిక్కిలిమంచిది క్రొత్తజ్వరములకుపనికిరాదు రసమునుశాంతపరచువస్తువులను ముంజీజాలేక శుద్ధరసం అయిదులేక తొమ్మిది దినములలో కలశినరసం తొమ్మిదిదినములకు అతికముగానున్ను పక్వమగునుగనుక తగుమైనటుల హెచ్చుతక్కువగా త్రాగవలశినది॥

(మడ్డినిపక్వపరచుకషాయము.)

శిపిస్తా యిరువదివున్నాప్ పది రెండువరహాలయెత్తు గాజుబాక్ రెండువరహాలయెత్తు బాతురంజబోజా మూడువరహాలయెత్తు అతిమధురం వుస్తుకతూమ్ రెండువరహాలయెత్తు రెండువరహాలయెత్తు పరశియావుషాక్ రెండువరహాలయెత్తుసోపు రెండువరహాలయెత్తుషాతురా వీట్లను ముందువలె కషాయముంచి కలకండ తురింజబీక్ గుల్కందు వీట్లయందువకటిచేర్చి త్రాగవలెను యిదిశుద్ధమడ్డికి అగునది మడ్డితోకూడా మాడినసత్తులుచేరి వుండుటకు ఆయాసత్తులకు చెప్పియుండబడిన వస్తువులకలిపిచేర్చుకోవలశినది కలుపుకోవలశినది మాడినవియనగా అతికకాకచాత సత్తులుసుండి శుష్కించి దప్పమైనదియగును యిదిహెచ్చుతక్కువ పదునైదుదినములలోపక్వమునకువచ్చును కటినముగావుండునెడ రెండుమూడుపరియాయములు ప్రయోగించవలెను॥

(వేరు.)

పదివరహాలయెత్తు నల్లకరకాయబొబ్బరఅయిదువరహాలయెత్తు పిస్పాయేజ్ తొమ్మిదివరహాలయెత్తు అబ్దిమూక్ సూరత్తుతంగేడు వుస్తుకతూమ్ దినుసువకటికి యేడువరహాలయెత్తు గులేసురుక్ నాలుగువరహాలయెత్తు గాజుబాక్ బాతురంజబోయా దినుసుకు తొమ్మిదివరహాలయెత్తు అనిసూక్ సోపు కటుకురోహిణిదినుసుకు రెండువరహాలయెత్తు తిరుపుతేన్ సపేద్ వకవరహాయెత్తు శొంటి అరవరహాయెత్తు వీట్లను మునుపటివలె కషాయముంచివడిగట్టి కాశీకూక్కిజరే అర్మనీకిజరే లాజవర్తునల్లవుప్పు దినుసుకు రెండుటాంకులు వీట్లను పొడిజేసి వుంచి త్రాగవలెను యిది మడ్డినీరునుదించును దీనితోకూడా యేటిపుచ్చకాయ కొండను నీపరేసోకోత్తరి వీట్లను కొంచం చేర్చుకొనగా బేది అతికమగును అబ్దిమూమును గుడ్డలోమూటగట్టి కషాయమందుచేర్చికాచి పిమ్మట మూటనుపిశికియెత్తి పారవేయవలెను యేకషాయమందైనను అబ్దిమూమును యీలాగుననే చేయవలశినది॥

ముంజీజాత్ లేక పక్వపరచువస్తువులు మైలలుచేరి వికల్పమైన దుస్స్వభావసత్తులను బయలుపరచుటకొరకు వాట్లనువిభజించి చేర్చుటయేకాక మలమునుదించును దిన్నిమూస్కిలాత్ లేక బేదికియిచ్చుటకు మునుపు యివ్వవలశినది దుస్స్వభావసత్తులయొక్క వికల్పవివరముల ముఖపాఠమందు చూడవలెను॥

## లగుబేదివిధులు.

(లగుబేదిపదార్థములు.)

రుమీమస్తకీ రేలచింతపండు కాశినికూరాకు కాశినివిత్తులు కోడికూరాకువిత్తులు దోసవిత్తులు కాచికూర కాచికాయ సోపు గుల్కందు శీర్కిష్ తురింజబీక్ వున్నావ్ శిపిస్తా గులేబనప్షా విత్తుద్రాక్ష గాజుబాక్ యిట్టివస్తువులు లగుబేదికరమగునది॥

(లగుబేదియోగములు.)

రుమీమస్తకీ వకవరహాయెత్తు తెల్లచక్కెర మూడువరహాలయెత్తు వీట్లనుచూర్ణించి భుజించబేదియగును॥ రేలచింతపండు వేనీళ్ళలో లేక పన్నీరులోకలిపి వడిగట్టి ఆవునెయ్యి లేక బాదాంనెయ్యిచేర్చి త్రాగవచ్చును కాక అతిశయముగావుండునెడ కాశినికూరాకుపసురు లేక కాశినివిత్తులు కోడికూరాకువిత్తులు దోసవిత్తులు మొదలగువిత్తులనునూరి అప్పుడుపిండినపాలులో కలిపి త్రాగవలెను పేగులయందు వాపువుండెనేని కాచికూరాకుపసురును పొంగబోశి అనగా విరచి చేర్చి త్రాగవలెను ముంజీజుచేర్చి వుండవలెనంటె సోపునునూరి పిండినపాలుని గుల్కందును

న్ను చేర్చిత్రాగవలెను శిర్కిష్తను తురింజబీనును చేర్చి త్రాగగా మ
లంచకట్టగా దిగును రేలచింతపండు పరిమెళమునుపోగొట్ట పన్నీరుపసో
పు వుర్ నావ్ శిపిస్తాక్ గులేబనబ్బా విత్తు బ్రాతుపండు గౌజుబాక్ వీట్ల
వలెనుండు కషాయములందు చేర్చి త్రాగగా దానిపరిమెళముపోవుసుకా
క అతిశయించి వుండునపుడు కషాయములందు యివ్వకూడదు పేగుబల
హీనులకున్ను గర్భస్త్రీలకున్ను వార్ధకులకున్ను బాదాంనెయ్యి లేక ఆ
వునెయ్యి చేర్చక యివ్వకూడదు అయితె పాలుతాగేబిడ్డలకు నెయ్యి
చేర్చపనిలేదు రేలచింతపండును శరీరపుష్టియును బలాఢ్యులకున్ను పద
హారువరహాలయెత్తువరకు యివ్వవచ్చును అంతకుమించి యివ్వకూడదు
రేలచింతపండు చేర్చినందుకు ములయనేమిబరక్ అనినామము మంగళక
రమని అర్ధము॥ ❀

❀ ములయనాత్ లేక లగుబేదివస్తువులు తడిసంచిలోనున్న పేగుల
యందున్ను వీటిసంబంధములగు చోట్లయందుండగల మైలల దించును
యిందుచేత శరీరమందు వకతకుట్ వయును రానేరదు యిదిగర్భస్త్రీలు
మొదలు శిశువులపర్యంతం సకలశరీరములకున్ను వొప్పతగినది జ్వరము
లయందున్ను వాపులయందున్ను యివ్వవచ్చును ముంజీజాత్ లేక పక్వ
పరచు వస్తువులే యిందుచేర్చి వుండుటవల్ల మునహీ లేక బేదియోగ
ములందు చెప్పబడియుండుటవలె ముజీజ్ యిచ్చినతర్వాత యివ్వవలెన
నుటయు పదేపదే యివ్వకూడదనుట యిందుకులేదు అయితే ముంజీజ్
యిచ్చుటవల్లతప్పులేదు॥ ❀

## ముసలీలాత్ బేది.

ముసలీలాత్ అనునది దుస్వభావసత్తులదించునది
పిత్తమునుపోగొట్టు బేదివస్తువులు.

పసుపుకరకాయతోలు చింతపండు తురింజబీన్ గులేబనబ్బా మ
హాముదా షాతురా ఆల్బఖరా గోజాపురా సీర్కిష్త్ శినామక్కి కసూ
స్విత్తులు రేలచింతపండు అబ్సందీక్ లవ్లావ్ సిపర్ వీటి గుణములగు



వస్తువులు పిత్తనీరులదించునవియగును వీట్లయందు మహాముదాను శుద్ధిచే
యక చేర్చబడదు యిందుకొన్నిశక్తితక్కువై యిన్ని కొన్నిటికి శక్తిహె
చ్చైయిన్ని వుండుటవల్ల వకేవస్తువగానైనా చేర్చి అయినను యుక్త
ప్రకారము ప్రయోగించవలెను॥ ❀

## (ద్వందపిత్తములనివర్తించు బేదియోగం.)

పసుపుకరకాయతోలు ఆరువరహాలయెత్తు ఆలూశియా పదునై
దు సిపిస్తాక్ యిరువది షాతురా శినామక్కి దినుసుకువకవరహాయెత్తు
మూడు వున్నావ్ కాశినివిత్తులు దినుసుకు రెండువరహాలయెత్తు కసూస్
విత్తులు వకటిన్నరవరహాయెత్తు షీర్కశ్త్ లేక తురింజబీన్ లేక రెండు
న్ను పదివరహాలయెత్తు గుడలు పదిమోనువరకు తగుమైనటుల చేసు
కోవలెను బేదిచక్కగాకాదనితోచునెడ రేలచింతపండును చేసుకోవల
శినది కషాయముగానైనా నానబెట్టిఅయినా త్రాగవలెను యిదిద్వంద
పిత్తనీరులదించును రేలచింతపండును చేర్చితే బాదాంనెయ్యి లేక బన
ఫ్షానూనెను వకవరహాయెత్తు చేసుకోవలశినది వకేసత్తునే దించునటు
వంటిబేదిలేదు అయితేపిత్తనీరును అతికముగా బైటికివెళ్లజేయుటచాతపి
త్తబేదియనిన్ని రసనీరును అతికముగా బయలుపరుచుటచాత రసమునుపో
గొట్టుబేదియనిన్ని మడ్డినీరును అతికముగా దించుటచాత మడ్డినినివర్తించు
బేదియనిన్ని చెప్పబడును జ్వరఆరంబమందు కరకాయ బేదికియ్యకూడ
దు యెందువల్ల అనగా గుండెకాయను అనుసరించిన నీరును పీల్చును గ
నుక రెండువారములుతాళి యివ్వవచ్చును యివ్వవలెఅనుసమయమునసం
భవించెనేని బాదాంనూనెలోకలిపి బేదానా యిసుబ్గోలువిత్తులు మొదట
గుబీజముల గోజ్జులయిందైనను గుండెకుబలమిచ్చువస్తువులయొక్క కషా
యమందైనను చేర్చియివ్వగా చెరుపుచాయదు॥ ❀

## (రసమునునివర్తించు బేదివస్తువులు.)

సీమతెగడ తెల్లగంటెనవిత్తులు యేటిపుచ్చకాయకండకారికూన్
అబ్బులీములూక్ వస్పాజ్ సురంజాక్ రేవల్చిన్ని శొంటి సైసాషి అ

ముదపునూనె రేలచింతపండు నల్లజీలకర హాప్పీహయారిజ్ అక్కందరియూక్ మాకిజ్హజ్ కిల్మూల్ క్కసక్ తానా సిక్కాయి వీటిగుణములుగలపదార్థములు రసనీరునుదించును॥ హావ్ అనునది మాత్ర॥

(ద్వందరసనీరులనివర్తించు బేది.)

అయారిజపక్రా తిరుపూదెసపేద్ అప్పునిల్ దినుసుకు వకవరహాయెత్తు కారిక్కూక్ అనిసూక్ దినుసుకు అరవరహాయెత్తు యేటిపుచ్చకాయకండ యిందుప్పు దినుసుకు వకటాంకు వీట్లనునూరి సోపునూరిననీళ్ళలో కలిపిత్రాగవలెను యిదిద్వందరసమునుదించు బేది కారిక్కూనునుదంచకుండాపిశికివస్త్రకాయము చేసుకోవలశినది॥ ❋

{ రసమునుసంబంధించినజ్వరములకున్ను పురాతనదగ్గులకున్ను యిచ్చునటువంటిబేది. }

వున్నాప్ సిపిస్తాక్ దినుసుకు యిరువది సాపాయేకషుక తామరపుష్పం బనఫ్షా పరశియావుషాక్ సోపు దినుసుకు మూడువరహాలయెత్తు విత్తులుయెత్తిన ద్రాక్షపండు పదునైదు యెండినసీమఅత్తికాయ యేడు పైబొరడుతీసినఅతిమధురం నాలుగువరహాయెత్తు వీట్లను మూడురతులజలమందువుంచి వకరాతికికాచిదించివడిగట్టి రేలచింతపండు గుల్కందు తురంజబీన్ దినుసుకు ఫదివరహాలయెత్తుచేర్చి కలపెట్టి వడియగట్టి బాదాంనూనె వకవరహాయెత్తుచేర్చి త్రాగవలెను యిది రససంబంధమగు జ్వరములనున్ను పురాతన దగ్గులనున్ను పోగొట్టును॥ ❋

(చూర్ణము.)

తిరుపూడేసపేద్ దీనికొట్టి వస్త్రకాయముజేశి బాదాంనూనెలో పిశికినది మూడువరహాలయెత్తు శొంటిపొడి వకవరహాయెత్తు నంమకేసుపేద్ అరవరహాయెత్తు వీట్లనుచల్లజలమందుచేర్చి త్రాగగా బేదియగును యిదిన్ని రససంబంధమగు జ్వరములనున్ను పురాతనదగ్గులనున్ను పోగొట్టును వుప్పుకుబదులుగా తెల్లచకెరను రెండురూపాయలయెత్తు జే



సుకోవచ్చును రుమీమస్తకినిన్ని జేచుకోవచ్చును వుప్పున్నతిహ్వుస్తున్ను శేరవిహిందులను వేడినీళ్ళతో భుజించవచ్చును॥ ❋

మడ్డినినివర్తింజేయు బేదివస్తువులు.

నల్లకరకాయతోలు కాబూల్కరకాయతోలు నెల్లివగురు నేలతంగేడు సూరత్తుతంగేడు అబ్జిమూక్ వుస్టుకుతూస్ పాలజ్గు హాజరేలాజవర్త్తు హాజరేఅర్మని వీట్లగుణముగలవస్తువులు మడ్డినీరుల్లదించును॥

(మడ్డినినివర్తించు బేది.)

హయారిజ్ బకీరా అయిదువరహాలయెత్తు అబ్జిమూక్ ఫదివరహాలయెత్తు శుద్ధిజేశిన హాజరేలాజవర్త్ యేడువరహాలయెత్తు హాజరేఅర్మని తొమ్మిదివరహాలయెత్తు సక్మునియా యేటిపుచ్చకాయకండ కటుకరోహిణి దినుసుకు రెండువరహాలయెత్తు జటామాంజిఅనిసూక్ దినుసుకు వకవరహాయెత్తు వీట్లను కారపిస్ విత్తులపాలులోనూరివకబేదికి రెండున్నరవరహాయెత్తు భుజించ బేదియగును యిదిమడ్డినీరులదించును॥

(వేరుశుద్ధమడ్డికి.)

నల్లకరకాయతోలు పిస్పాయేజ్ దినుసుకు అయిదువరహాలయెత్తు అబ్జిమూక్ తొమ్మిదివరహాలయెత్తుతంగేడు వుస్తుకుతూస్ దినుసుకు యేడువరహాలయెత్తు గుల్సురుక్ నాలుగువరహాలయెత్తు గాజుబాక్ షాతురంజిబోయా దినుసుకు మూడువరహాలయెత్తు అనిసూక్ సోపు దినుసుకు రెండువరహాలయెత్తు కటుకరోహిణి రెండుటాంకులు తిరుపుదేసుపేద్ వకవరహాయెత్తుశొంటి అరవరహాయెత్తు వీట్లనుకషాయముంచివడిగట్టి కారికూక్ హాజరేఅర్మని హాజరేలాజవత్ నల్లవుప్పు దినుసుకు టాంకలురెండు వీట్లను పొడిజేశి చేర్చి త్రాగవలెను॥ యిది శుద్ధమడ్డిజలమునుదించును యేటిపుచ్చకాయకండను సిపదేస్తోత్తరి వీట్లను కొంచంచేచుకొన్నను అతికబేదియగును॥ ❋

❋ ముసకిలాత్ లేక బేదిపదార్థములు శరీరములో వ్యాపించి

ఘుండునరములయందుండు దుస్స్వభావసత్తులను విభజించిచిదించును అం
దుచాతకాక అతిక్రమించి శరీరమునకు బడలికకలుగును గనుక గున్మరో
గమువలె ముఖ్యకారణమొల్యాకయు అలాగునకారణములువుం డెనేని సం
వత్సరమునకువకతూరికిపైయిచ్చునప్పుడు ముంజీజ్ యివ్వకయు బేదికియి
వ్వకూడదు అయితేత్వరలోయివ్వవలె నసుకాలమందు ముంజీజ్ యివ్వ
వలశినదానిన్నిరాత్రిపగలు వాన మంచు అనుకాలభేదములచూడవలశిన
అక్కరలేదు బేదిమందుకషాయముగా లేక నానినవిగావుండెనేని దాని
మీదు వేడిజలంత్రాగకూడదు అట్లుత్రాగితేబేదికట్టును కడుపునొప్పికలి
గితేకొంచంవేనీళ్ళు త్రాగవచ్చును మాత్ర లేకచూర్ణముగావున్న పక్షే
మందు వేనీళ్ళు అగత్యంత్రాగవలెను అదిబేదికివుపద్బలముచేయును బేది
అగుచున్నసమయమందు చల్లటిజలంత్రాగకూడదు దాహముండునెడ
క్రొత్తగాచేదినచల్లజలం కొంతకొంత గాత్రాగవచ్చును కాకదేహము
గావుండునెడ తాపముఅతికముగావుండునెడ చల్లటిజలంత్రాగవచ్చును
రోజాపూలషర్బత్తుకున్ను దంతిబీజము తెగడకున్నువుప్పుచేరిన ఔషధ
ములకున్నుచల్లనిజలం అగత్యంత్రాగవలెను వేనీళ్ళు బేదినికట్టును వెగటు
వల్లవాతియగు స్వభావముగలవారికి మాచేతికిపైన వస్త్రముచాతకొం
తగట్టిగాకట్టి ముక్కుబట్టుకొనిత్రాగవలెను పిమ్మటనోరుపుక్కిళించవ
లెను అంతకుపై పుదీనాలేక తమలపాకునమలగా వాతికానేరదు యే
లంకలునములుట నిండామంచిది యిందుచాతనిలువనిపక్షమందు ముందు
వాతికియిచ్చి వెనుకబేదికియివ్వవలశినది బేదికితీసుకున్నతర్వాత గాలిత
గలకుండనున్ను నిద్రచాయకయున్ను వుండవలశినది కితిమీ విత్తులనుజల
మందుచేచిడకాచి లేతగాచల్లాచిడ చేతులుకాళ్ళుశుద్ధిచాయుడమువల్ల
నుద్వారమునకు మంటకాకతగలదు బేదిమందుతిని బేదికాకపోతె అదిన
పేముల్కి బేదిమందువివకూడదు యివ్వకూడదు బేదికాకతొందరకలిగనేని
ఇసబద్వారా షాషా అనువత్తియెక్కించుట చాతనున్ను వుపాయముల



చాతనన్నుమలమునుబైటవెళ్ళునటులచాయవలశినది లేక ఆలుబకరాపం
డ్లు చింతపండు రేలచింతపండు యిందులవకదినుసును కలిపిపిశికివడిగట్టి
కలకండ తెల్లచక్కెర తురింజబీన్ యిందులవకటిచేచిడత్రాగగా బేది
యగును లేక పళవరపాయొత్తు రుమీమస్తకినిపొడిజేశి వేనీళ్ళలోయివ్వగా
మలమునుచక్కగాదించును బేదిమందుకఠినముగావుండి బేదిగాకుండాపై
కముకలిగిప్రజ్ఞమరచివుండెనేని తక్షణంవాతికియివ్వవలశినది వాతియు
నుకానిపక్షమందు రక్తముతీయుటకు యుక్తముగావున్నపక్షమందు పా
సలీహాకహాల్ అను నరమునుపొడిచి రక్తమునుతీయ్యావలశినది యిందు
చాత త్వరలోసుగుణమగును అతికబేదిఅయ్యి పేగులయందును ఆహార
సంచిలోనున్ను అతికకాక మెక్కబడలికకలిగనేని బేదానా యిసుబోలు
విత్తులు వీట్లరెుక్కజాగును యివ్వవలశినది తక్షణంశాంతమగును సుకు
మారదేహమునకు రుద్రజడబీజములను నానబెట్టిపస్నిరు కలకండచేచిడ
యివ్వగా శాంతమగును రెండుగడియలకుపిమ్మటస్వల్పమగు ఆహారము
యివ్వవలెను బేదిచక్కగా అగునటుల బేదిమందుయివ్వవలెను లేనంతట
రక్తముపొడచితీయుటయందు చాలినంతరక్తము తీయ్యనందువల్ల శబ్రక
లుగును బలవంతులుగావుండు పక్షమందు మరుదినమందున్ను బేదికియివ్వ
వలశినది యిందుచాతసత్తులుచక్కగా ప్రకాశించును బలహీనముగావుం
టే శరీరమువెండిపోకుండా వకటిరెండు దినములుతాళి వుపాయమగు
బేదికియివ్వవలశినది బేదినిలువక అయ్యేనేని పెరుగు మజ్జిగ గంజినీళ్ళ అ
న్నంయివ్వవలశినది నిలుచును అతికకాకయు జ్వరమువున్నపక్షమందు
రుద్రజడబీజములు కోడికూరవిత్తులు దోసవిత్తులు వీట్లను వేచిపొడిజేశి
యివ్వగానిలుచును పిత్తముమొదలగు మూడుసత్తులుచేరుటయేగాకరక్త
మునకుస్వభావముగా వికల్పములేనందువల్లనున్ను పైసత్తులనువిభజించి
దించుటయే రక్తమునకుశికిచ్చగావుండుటవల్లను ములయక్ మొంజీజ్
ముసహీల్ అనుమూడువిధశికిచ్చలును రసమునకువిధించలేదు॥

{ బేదికాని పక్షమందు ఆసనమందు వుపయోగించువత్తి. }

(గుల్మమునకున్ను జ్వరమునకున్ను వత్తి.)

గులేకనర్భా రెండువరహాలయెత్తు గులేకిత్మి మూడువరహాలయెత్తు శీనామక్కి అయిదువరహాలయెత్తు యిందుప్పు వకవరహాయెత్తు రేలచింతపండు నాటుచక్కెర దినుస్సుకు ఫదివరహాలయెత్తు వీట్లనుచేర్చి నూరి వత్తిచాయవలెను॥ ❋

{ మకుూను బేదికితీసుకొని బేదికాకవుండువెడ సూక్ష్మముగా మలమునుదించువత్తి. }

తురింజబీన్ అరవరహాయెత్తు చవుకారము అనగాసబ్బుకితుమీ వుప్పు దినుసుకువరహాయెత్తు రెండు చక్కెర వరహాయెత్తు అయిదు వీట్లనుముద్దువలెచేసుకోవలశినది॥ ❋

(మరివకవిధం.)

చవుకారమునువత్తిజేశి ఆముదమున్నుల్యాకరోజాపూల తైలమును చరిమిఆసనమందుదోపివుంచఅతిశీఘ్రముగామలమును బైటికివెళ్లజేయును॥

(చిన్నబిడ్డలకున్ను వార్ధీకులకున్ను వత్తి.)

తేనెమైనం రెండువరహాలయెత్తు వుప్పు పూరేఅర్ మని దినుసుకు అరవరహాయెత్తు వీట్లనుచేర్చివత్తిజేశి ఆముదంసరిమి ఆసనమందుదోపివుంచ మలమును వెలుపలికిదెచ్చును॥ ❋

షాఫా లేక వత్తిఅంయినది మలబద్ధకమును అతిశీఘ్రముగా వెడలునని వుంటున్నది గనుక మలబద్ధము కలుగునపుడు లగుబేదిమందులయిచ్చి మలమును బయలువెడలునటుల జేయునటువంటి కాలతామసమునకు చోటుల్యాకయున్ను పైమందులనుయిచ్చుటకు అలవిగాక ఆసూదిచేయుటకుల్యాకయు వుండునపుడు మిక్కిలి వుపయోగమైనదిగా వుంటున్నదిఆ సూదిచేయుటమిక్కిలిసుఖముకలుగజేయునటుల వున్నప్పటికిన్ని యీదేశమునందు వాడుకలేనందుచాత అందుకుసమమైన షాఫా లేకవత్తిమట్టుకు

ఇచ్చుటచెప్పబడినది వత్తిని వారివారిహస్తముచాత అరంగుళీములనిడువు వుండవలశినది దానిపదేపదే వుపయోగించుటచాత మూలరోగమునకు ఆస్పదమగును॥

(వాతులకు.)

శిక్కంజబీనే అసలి పంద్రెండున్నరవరహాయెత్తుయిందుప్పు రెండున్నరవరహాయెత్తు ముల్లంగిగడ్డరసము పదహేడున్నరవరహాయెత్తువీట్లనుచేర్చి వేడినీళ్ళలో కలిపి త్రాగగా వాతియగును॥ ❋

(మరివకవిధం.)

యెండినచిల్లపండుపైతోలు లేక యెండిన మంగకాయలోనుండు కెండను ఆరుమాషాలు మొదలు యెనిమిది మాషాలవరకు పొడిజేశి వేడినీళ్లలో కలిపి త్రాగగా వాతియగును॥ ❋

ముక్కి లేక వాతిమందు యిచ్చుటకు ముందుదినం అల్పమైనభోజనము భుజింపవలెను వాతదేహమునకు వాతిమందు వేరుగా వైద్యులు యివ్వవలశినది వృష్ణశరీరమునకు అల్పమైన వుద్దులగంజి లేక బియ్యపుగంజియిచ్చి కొంతసేపటికి వెనుక వాతిమందు యివ్వవలసినది శరీరమందు అతికకాక లేకయును సుఖమున్ను లేక వున్నపక్షమందు అత్తరు మొదలగు వాసనద్రవ్యముల శరీరమందు పుయ్యవలశినది వాతి చక్కగా కానిపక్షమందు మూడుదినములు చల్లనీళ్ళస్నానము చేయించి పలువిధములగు భోజనాదులున్ను క్రొవ్విన వేటమాంసము చేరిన భోజనములు భుజింపజేశినతర్వాత వాతిమందు యివ్వవలెను చల్లనిగాలి వీచునపుడు కాకజేయు స్థళమునందు వుండవలెను వాతిఅవునపుడు కండ్లమీదు వస్త్రము కట్టివుంచవలెను నిగిడికూచుండి నడుమును వకరుబట్టునటుల జేశికొని వాతిచాయవలెను నిలుచుకొని వాతిచేస్తె మైలల చక్కగా తెచునని చెప్పెడివారున్నుకద్దు వకదినమే వాతికియివ్వకూడదు మరుదినమున్ను యివ్వవలశినది అట్లుకూడని పక్షమందు వకదినముతాళి యివ్వవలశినది వుష్ణకాలముగానున్ను వుష్ణదేహముగానున్ను వున్నపక్షమందు వాతి అయినతర్వాత చల్లజలముచాత ముఖమును కడుగుకొని వేడిజలం లేక కా

డినీళ్ళుకలశిన శిక్కంజబీనేక్ కంది వీట్లచాత నోరుపుక్కిళించవలెను చల్లనిశరీరముగలవారికి వేడినీళ్ళచాతనే ముఖముకడగవలెను వేనీళ్ళు లేక శిక్కంజబీనే అసలీ వీట్లచాత నోరుపుక్కిలించవలశినది వెనుక అగరుచక్క మిసాకిల్ వకటి లేక రుమీమస్తకీ వకవరహాయెత్తు పొడిజేశిచక్కెరకలిపి చెరుకురసములో లేక ఆపీల్‌పండు రసములో త్రాగవలేను వెనుక గుల్‌కందు యిత్త్రీపులేసకీల్ అను లేహ్యాముచేచ్చి ముందువలెత్రాగవలెను కడుపునొప్పి లేక సంకటము కలిగితే క్రొవ్వి గొప్పగానుండు పుంజుకోడిసూపును త్రాగగా తీరును వెక్కిళ్లు కలిగనేని వేడిజలమును కొంచము కొంచముగా త్రాగుటవల్లనున్ను తుమ్మువచ్చునటుల జేశినాను నివర్తించును రొమ్మునొప్పి ప్రక్కనొప్పి కడుపుబ్బసం యివికలిగెనేని రోగనేగుల్ రోగనేబాపూనా వీట్లవలెనుండు తైలములచరిమి వేడి జలముచాత వొత్తడముంచగా నివర్తియగును ఆహారసంచిలో మురికి హెచ్చుగావుండెనేని అదిబైటవచ్చుపర్యంతం రెండుమూడుమార్లు వాతికి యివ్వవచ్చును విషమగు అవుషధములు తినియుండునెడ పాలు నెయ్యి చేచ్చి త్రాగివాతియెత్తవలెను కాడికలకండ చేచ్చికాచినదాని శిక్కంజబీనును అసలీయని చెప్పబడును యింద్రిబలేసకీర్ అనునది లగువైన త్రిఫలలేహ్యము రోగనేగుల్ అనునది రోజాపూలతైలం రోగనేబాబూనా అనునది చామంతిపూలతైలం॥

## నీరుబేదులు.

శరీరమందుండు మురికిని నీరుద్వారాడించునది

(శాంతమగునీరుబేదివస్తువులు.)

కాశినివిత్తులు దోసవిత్తులు గోళికూరవిత్తులు గెరికేవేళ్లు పల్లేరు విత్తులు పల్లేరువేళ్లు కాచికాయలు చిరికూరాకు మొదలగు వస్తువులు నీరుబేదికి వుపయోగమగునది చల్లటిపదార్ధములు॥ ❋

(వుష్ణమగు నీరుబేదిపదార్ధములు.)

సోపు కాల్‌పిన్ అనిసూక్ శతకుప్పి వోమం అనాసపువ్వు లవం



గపట్ట సదాపాకు సూపా కేలకాయపైతోలు పెద్దలవంగపట్ట పరశియావుషాక్ భూచక్రగడ్డ కుంకుమపువ్వు ఆసరూక్ జటామాంజి నల్లజిలకర పుదీనా సనగలు నానబెట్టిననీళ్లు మొదలగునవి నీరుబేదియాగు వుష్ణపదార్ధములు॥ ❋

శరీరమందుగల నరములయందు వ్యాపించియుండు మైలలను నీరుబేదిచాత పోగొట్టడం మిగులమంచిది మైలలు అధికముగావుండునెడ బేదికియివ్వకుండానున్ను లేక రక్తముపొడిచి తీయ్యకయును నీరుబేదికి యివ్వకూడదు గుండెకాయలోనుండు మురికి పైభాగమునందు వుండెనేని నీరుబేదికి యిచ్చుట మిగుల మంచిది క్రిందిభాగమునందు వుండెనేని బేదికియిచ్చుటమంచిది బేదిచాతనున్ను నీరుబేదిచాతనున్ను చమట అతిశయించుటనిలుచును చమటచాత బేదినీరును కట్టును నీరుబేదివల్ల లోనుండు మురికితెగును సత్తుననుసరించిన రోగములకు మట్టుకు నీరుబేదికి యివ్వవచ్చును గనుక కీలువాయువ పక్కవాయువ నీరెక్కియుండుట యివినీరుబేదివల్ల తీరునని నిశ్చయించి వుంటున్నది ముంజీజ్ యివ్వక నీరుబేదికి యివ్వకూడదు॥

(జలగలువిడచుట.)

కారణముల్యాకయును పంద్రెండు వయసుకుముందున్ను అరువదివయసుకుపిమ్మటయును చతుర్దశి పౌర్ణమియందును స్నానముచేశినతర్వాతయు జలగలు విడవకూడదు అయినారక్తము గొజ్జయివుండునేని స్నానముచేశిన వకగంటఅయినతర్వాత విడవవచ్చును ప్రథమ ద్వితీయ్యములయందు వుదయంమొదటిజామునందు జలగలువిడచుట మంచిది మైలలువకేచోటుననిలచి వాచివుండినప్పటికిన్ని నరమునుపొడిచి రక్తముతియ్యక జలగలు విడచుటయందు భయములేదు నరమునుపొడ్చి రక్తముతీయుట ఆవశ్యకముగావుండినప్పటికిన్ని యీదేశమందు వాడుకలేనందున దీన్నిగురించి చెప్పలేదు॥ ❋

❋ సకల రోగములనున్ను రోగనిధాన గురుతులచేత యిట్టిరోగమని తెలశికొన్నమీదు దిగువచెప్పబడు గురుతులచేతనున్ను మూత్రగురుతులు

ధాతువ మొదలగు వాటివల్లనున్ను యిట్టిసత్తును అనుసరించి వున్నదని గ్రామి నైదున చెప్పిన పద్ధతికి స్వభావసత్తులకు త్వరలో కల్పించిన వికల్పములు సంభవించినటుల వుండెనేని మొహాకిలాత్ లేక శాంతవస్తువులను ముందుగాయిచ్చి శాంతపరచవలశినది దుస్వభావసత్తులయొక్క వ్యాపాయమగు వికల్పముగాను వుండెనంచియొక్కయు దానిననుసరించిన చోటులనున్ను చేరినవిగావుండెనేని మునిజాత్ లేక వుపాయబేదులమందు యివ్వవలశినది లేక ముక్తే లేక వాతికి యివ్వవలశినది వికల్పసిత్తగు స్వభావసత్తులు నరములయందు చేరిన్ని ప్రవేశించి వుండెనేని మున్జీజాత్ లేక పక్వపదార్థములు ముందుగా యిచ్చి విభజించి దించవలశినది పై సత్తులు నరములయందు యెక్కివుండెనేని మున్జీ లేక పక్వపరచునదియిచ్చి మునహిల్ లేక బేదికిన్ని యివ్వవచ్చును ముదిరాత్ లేక సీరుబేదికిన్ని యివ్వవలశినది యిట్లు క్రమప్రకారము ముందు యిచ్చిన వెనుక ఆయారోగములకుతగ్గ అవుషధముల యివ్వవలశినది అందుచేతరోగములు శీఘ్రముగా స్వస్తమగును అటువలె మొహదిలాత్ లేక శాంతపదార్థములు మొదలగు వాటిని క్రమప్రకారం ముందుగా యివ్వక ఆరంభమందె అవుషధముల యిప్పించితే రోగములుతీరక అవుషధములు వ్యర్థమగును యిదేయూనాని వైద్యశాస్త్రమునందు చెప్పబడియుండు. శికిచ్చలయొక్క ఆరంభక్రమములు॥

నరమును పొడచి నెత్తురుతీయడము ఆసూపుచేయుట మూత్రపరీక్ష మొదలగునవి యిక అచ్చువేయబడును హాశ్వసిదేవతులయొక్క ఆయుర్వేదమందు తేటబడ చెప్పియుంటున్నది॥ ❀

(పైగజెప్పిన దుస్వభావసత్తులయొక్క గురుతులు.)

శరీరమును పోషించుటకు ఆధారమైన సత్తులు నాలుగగును అవి యెవియనగా రక్తము పిత్తము రసం లేక శ్లేష్మం మద్దీ లేక వాయువు వీట్లయందు రక్తము కాకతోసత్తున్ను పిత్తం కాకతో గ్రాహ్యమగును॥ రసం చలవతో సిరున్ను మద్దీ చలవతో గ్రాహ్యమునున్ను యివి స్వభావ



గుణములుగాపొందియుంటున్నది యిదిగాక వాయువనివకటికద్దు అదినాలుగువిధములగుసత్తుల అనుసరించి పైనముఖలెచల్లటి ఆవిరిగావుంటున్నది విశేషముగామద్దీ యందును రసమునందుండియే వుత్పత్తియగుచున్నది యిదివుత్పత్తియగుటకు కారణమైన సత్తులయొక్క గుణములనేపొందియుంటున్నది యీసత్తులయొక్క హెచ్చుతక్కువలవల్ల సకలరోగములున్ను వుత్పత్తియగుచున్నదిఅది అవుషధములవల్లగాకతీరదు అట్టిసత్తులయొక్క గురుతులు పలుమారుసత్తుల స్వభావగుణములయొక్క చర్యలనుప్రధమందువిశదపరచివుంటున్నది అచ్చటచూడవిశదమగును॥ ❀

(రక్తం లేకపిత్తకాకయొక్క గురుతు.)

అతిదాహం మంటమెత్తుట కండ్లు ముక్కు మూత్రం మలం చర్మం యివియెరుపెక్కి లేక పసుపువన్నెకలిగివుండెనేని చల్లదనమును ఆశ్రయించుటకు యిష్టముకలుగుట యిది స్వభావరక్తం స్వభావపిత్తం వీట్లనుఅనుసరించిన కాకయొక్క గురుతుకలుగును॥ ❀

(రక్తవృద్ధివల్లకలిగినకాకగురుతులు.)

తలబరువిచ్చుట ఆవలింతలు తేపు తలమెదడుయెండడం నాలుకయెండడం సోమరితనం నోరుతీపెక్కడం కండ్లు నాలుక జలోబాధ చర్మం సొరి గజ్జి గడ్డలు బొబ్బలు యిగుళ్ళయందును ముక్కునందును రక్తమువచ్చుట అశక్తి అవయవములునొచ్చుట ధాతువ పరముగా నడుచుట యివియల్లను రక్తవృద్ధివల్లకలుగుకాకగురుతులగును॥ ❀

(పిత్తవృద్ధివల్లకలుగుకాకగురుతులు.)

కండ్లు ముక్కు మూత్రం చర్మం యివిపసుపువన్నెకావడం అతితాపం నోటియందు చేదుపుట్టడం నోరుయెండడం కండ్లమంటచూపుమందం తలతిరుగుట ముక్కుయెండడం ఆకలిమందం అరోచకం వాకరితిమురు శరీరమునువిరుచుకోవడం ధాతువపరుగెత్తుట యివియన్నియు పిత్తాధిక్యమువల్లకలిగినకాకగురుతులగును॥ ❀

(రక్తసత్తుగురుతు.)

అవయవములకునిస్సత్తువ మడ్డియొక్కచలవగురుతులుచెప్పియుం నగురుతులకు విరోధములగు గురుతులు యిదిరక్తసత్తుగురుతంని యెరుగదగినదగును॥ *

(రసం ల్యాక మడ్డియొక్కచలవగురుతులు.)

దాహముపైయిచ్చ మంట కండ్లు ముక్కు మూత్రము మలం చర్మం యివినలుపెక్కి లేక తెలుపెక్కుట యిది స్వభావరసం లేకమడ్డియొక్కచలవగుణమగును॥ *

(రసవృద్ధివల్లకలుగుచలవయొక్కగురుతు.)

ఆహారలోభం అజీర్ణం మలవృద్ధి అతినిద్ర సోమరితనము కాళ్ళయందుచమటపుట్టడం అత్యుష్ణమునుకోరుట శరీరము తెలుపెక్కుట చర్మముచల్లనైనసళ్ళుటయు అతిమృదువగుట పులితేపు యింద్రియబలముతగ్గడం నోటియందునీరుకారడం ముక్కునతేటయగునీరుకారడం యిది రసవృద్ధియగుచలవగుణమగును రసముయొక్కనీరుకు యిదెగుణమగును॥

(మడ్డిఅతిశయమువల్లకలుగుచలవగురుతు.)

శరీరముచిక్కుటతో నలుపెక్కడం రక్తముసుండుట కడుపునొప్పి అబద్ధఆకలి సోమరితనం గోకడం యుండడం కడుపుబ్బడం మూత్రమునూనెవలెదిగడం మూలరోగముకలగడం కీళ్ళనొప్పికలగడం అతియోచన పిత్తప్రాబల్యమునకు చెప్పియుండువిరోధమైనగురుతులు యిదిమడ్డియొక్కవృద్ధివల్లకలిగిన చలవగురుతులగును మడ్డియొక్క గ్రాహ్యమునకున్ను యిదేగురుతులగును॥ *

(మడ్డిల్యాకపిత్తముచాతకలిగినగ్రాహ్యగురుతులు.)

శరీరముచిక్కడం. యెండినట్లుండడం శరీరబిగువు శరీరముయుండడం. యిదిస్వభావమడ్డి ల్యాక పిత్తగ్రాహ్యగురుతులగును॥

(మూత్రగురుతులు.)

మూత్రము శీఘ్ర అత్తిపండురంగుగావుండునేడ రక్తముచాతను దాళిమ్మపండు ల్యాక తీగదాళిమ్మపండు రంగుగావుండెనేని పిత్తముచాతఅనిన్ని కుంకుమపువ్వురంగుకలిగి యుండెనేని లేక లేతయర్రగావుండెనేని రసముయొక్కగురుతు అనిన్నినల్లరక్తమువలె ల్యాక ఆకాశరంగుగావుండెనేని మడ్డియొక్కగురుతుఅనిన్ని యర్రగావుండెనేని రక్తవేగముయొక్కగురుతుఅనిన్ని పసుపురంగుగావుండెనేని పిత్తము అతిశయించినగురుతనిన్ని తెల్లగావుండెనేని రసముఅతిశయించిన గురుతనిన్ని నల్లగావుండునేనిమడ్డిఅతికమైనగురుతనిన్నియెరుగదగినది॥ *

(సాధ్యగురుతులు.)

రోగస్తునికి బుద్ధి మాట కండ్లచూపు నిద్ర రుచిఆకలి వీట్లయందుతక్కువల్యాక సాధారణముగావుండునేని సాధ్యగురుతులనియెరుగదగినది॥

(అసాధ్యగురుతులు.)

పైజెప్పియుండుసాధ్యగురుతులకు విరోధమగు గురుతులును కండ్లయందొకటి చిన్నదిగానైనను మూశియుండునటులయుండుట నెత్తిచర్మముయీడ్చుకొనియుండడం చెవులువ్రేలాడునటులవుండడం కదలడం ముక్కుకొనహెచ్చి రంధ్రములు బిగువుగావుండడం అణగివుండడం రొమ్మునందును వీపునందును అత్యుష్ణమువుండడం నెత్తియుకాళ్ళను చల్లనైవుండడం త్వరితముగా వూపిరివిడవడం ముఖముపసుపురంగుగావుండడం చూపుమందించుట యిట్లుండుటయును జ్వరరోగమందు మూత్రమునలుపుకావడం అసాధ్యగురుతులగును యీగురుతులనుచూచినవుడు శికిచ్చలోనుండి నివర్తించుకోవడంవైద్యులకువుత్తమం॥ *

(రక్తచిక్కులపోగొట్టువస్తువులు.)

పెద్దలవంగపట్ట సన్నలవంగపట్ట నల్లజిలకర జసుక్ వాయువిళంగాలు సీమచామంతిపువ్వు కోష్టం తోకమిరియాలు పాశియావుషాక్ పర్షియాక్ జెంతియానా వోమం సదాపాకు తుంగగడ్డలు కుంకుమపువ్వు అసరూక్ కర్పిన్ అడవిపుదీనా బాలింతబోళం యింగువ మిరియాలు జిలకర అబ్సంథిక్ అబ్దిమూక్ జటామాంజి కారికూక్ నల్లసనగ

లు పనగలునానినజలం మొదలగువస్తువులు మూత్రకట్టులనున్న రక్తచిళిక్కులమన్న పోగొట్టును॥ ❀

(తలమెదడుకుబలమిచ్చువస్తువులు.)

ఘుంచిముత్యం నెల్లికాయ తానికాయ అంమ్రూతుపండు రోజాపువ్వు పన్నీరు నారదబ్బిపండు ఓంకుక్‌పప్పు తుంగగడ్డలు అల్లం జటామాంజి అగరుచక్క అంబర్ కస్తూరి లవంగం వాయుశీలంగాలు సొరవిత్తులు చందనం బాదాంపప్పు పత్సులమాంసం మేకతలమెదడు తెల్లమేకపాలు మొదలగువస్తువులు తలమెదడుకుబలముకలుగుజేయునవి॥

(హృదయమునకుబలమిచ్చువస్తువులు.)

అమ్రూతుపండు దాళిమ్మపండు కోరాపట్టు నెల్లికాయ తీగదాళిమ్మపండుపైతోలు నిమ్మమొగ్గలు చింతపండు చందనం షెదురుప్పు కిలేఅర్మని కిలేమగుదూం ముత్యం పగడం కర్పూరం గౌజుబాక్ కొత్తిమిరి రోజాపువ్వు నారదపండు యిఖ్‌దామరపూలు కెంపు రాజవర్ధనరాయి బంగారు వెండి పాలంగు బాదుర్యూజ్ కరకాయ వుస్తుకుతూహ్ బహమక్‌సురూక్ బహమక్‌సుపేద్ జేతువర్ కిచ్చిలిగడ్డలు తుంగగడ్డలు పెద్దలవంగపట్ట జటామాంజి షకాకుల్‌మిసరి పిరంగుమిషక్ అగరుచక్క అంబర్ యేలక్కాయలు సన్నలవంగపట్ట కుంకుమపువ్వు పగడం తాంబూలం కహారూబా సీమఅత్తిపండు యేలంకలు కస్తూరి కత్తిగాతాళిశపత్రి లవంగం పిస్తాపప్పు మొగిలిపువ్వు ద్రావకం మొదలగువస్తువులు హృదయమునకుబలమిచ్చునవియగును॥ ❀

(గుండెకాయకుబలమిచ్చువస్తువులు.)

అప్‌సందీక్ జాజికాయ కిచ్చిలిగడ్డ తుంగగడ్డలు లవంగపట్ట అసరూక్ పిస్తావిత్తులు రుమీమస్తకీ యేలక్కాయలు అగరుచక్క బాతురం జటోయా ద్రాక్షపండు కాశినివిత్తులురోజాపువ్వు జరీష్ నిషాస్తా దాళిమ్మపండు పాతనీళ్ళుమొదలగువస్తువులు గుండెకాయకుబలమిచ్చునవి॥



(ఆహారసంచికి బలమిచ్చువస్తువులు.)

నెల్లికాయ దాళిమ్మవిత్తులు తానికాయతోలు సమాక్ అనపపండు నిహి అనుపండు వెదురుప్పు రోజాపువ్వు కరకాయ మురబా అసరూక్ మిరియాలు లాటిపిట్టలపాలు నేరేడుపండు తీగదాళిమ్మపండు పైతోలు పాలంగు జాజికాయ సన్నలవంగపట్ట కిచ్చిలిగడ్డ అష్నా తుంగగడ్డలు పెద్దలవంగపట్ట లవంగం యేలక్కాయలు రుమీమస్తకి పుదీనాఅగరుచక్క పెట్టెకోడి లేక పుంజుయొక్క రాతిపేగు మొదలగు వస్తువులు ఆహారసంచికి బలమిచ్చునవి॥ ❀

(దీపనమునకుబలమిచ్చువస్తువులు.)

నిమ్మపండ్లరసము పైపండుతోలు మిరియాలు సిక్కంజబీన్ సపేద్‌జవి జరీష్ కాడి రుమీమస్తకీ నల్లజీలకర యిందుప్పు యేలక్కాయలు ఆంబపాలు శుద్ధజలం మొదలగువస్తువులు దీపనశక్తి కలుగజేయువస్తువులు.

(ఆహారసంచికిబలముతగ్గించువస్తువులు.)

గడ్డలచినుసులు రేగుపండ్లు ఆళివిత్తులు పెండ్లిగుమ్మడికాయ విత్తులు అపుపదార్థములు పెద్దపెసలు టెంకాయపాలు పాతజొన్నగడ్డ నల్లనువ్వులు గంజి ఆదస్ అనుపప్పు వేడిజలం రుచియగుపలహారములు నెయ్యి మొదలగు మలమును వదులుజేయు పదార్థములు.

(దంతములకుబలమిచ్చువస్తువులు.)

ధాతుదాళిమ్మపుష్పం పటికారం దుప్పికొమ్ముకాల్చినబొగ్గ దాసనపొడి కరకాయతోలు వక్కలు అకలకర్ర సమాక్ అనుపండు జీలకర పన్నీరు తుంగగడ్డలు మాశికాయ రుమీమస్తకీ యేలంకలు మిరియాలు అన్నబేది వెదురుప్పు జీడివిత్తులు యెముకలుకాల్చినబొగ్గు మసుపుకరకాయతోలు యినుము రాగిపొడి రోజాపువ్వు నశ్యం పొగాకుకాల్చినబొగ్గు సందరస్ తెల్లగుగ్గిలం అనాస్‌పువ్వు పసుపుగవ్వలు భూచక్రగడ్డ ముత్యం పొగడపట్ట దరిశెనపుచెట్టువిత్తులు సముద్రపు నురుగు చింతవిత్తులు

బాలింతబోళం కాకివెదురువేరు పగడపుతీగె మొదలగు వస్తువులు దంతములకుబలమిచ్చునవి॥ ❋

(దంతములకుకానివస్తువులు.)

లొటిపిటలపాలు పుల్ళంగిగడ్డలు మంచుగడ్డ పెట్లుప్పునీళ్లు పులుపుపదార్థములు అతికాకవస్తువులు భుజించుట లేక భుజించిన తత్క్షణం చల్లజలముత్రాగుట మిక్కిలిజిల్లు పదార్థములు పాదరసం వడిగండ్లు మొదలగునవి దంతములకు బలహీనముచేయునవి॥ ❋

(కండ్లకుప్రకాశమునుయిచ్చువస్తువులు.)

నెల్లికాయ పసుపుకరకకాయతోలు బాదాంపప్పు సోపు ముత్యపుచిప్పకాల్చినబూడిదె కోరాపట్టుకాల్చినబూడిదె సురుమా కహరూబా బంగారు వెండి మిరియాలు కస్తూరి కుంకుమపువ్వు ముత్యపుభస్మం మొదలగువస్తువులు కండ్లప్రకాశమును అతికపరచునవియగును యీమందులను బంగారిపుడకచాత లేక నల్లసీస పుడకలచాతనున్ను వుపయోగపరచదగినది.

(కండ్లప్రకాశమునుతగ్గించువస్తువులు.)

గోసుకూరాకు కావిరిసల్లాతుకూరాకు మసూరిపప్పు కందనాయనుఆకు రసపొగ పాషాణాదులపొగ అతికముగా భుజించుట అతిస్త్రీసంచారము వల్లనున్ను యింద్రియమును అణచడము వల్లనున్ను కండ్లప్రకాశముతగ్గించును.

(ధాతువృద్ధికలగజేయువస్తువులు.)

మెట్టముళ్ళంగిగడ్డలు కారట్టుగడ్డలు ముళ్ళంగిగడ్డలు వుల్లిపాయలు నల్లమేకపాలు ఆవుపాలు నెయ్యి పాలన్నము పాయసము ఖర్జూరకాయ బాదాంపప్పు బిందూక్ పప్పు హాప్పేసమనా పిస్తా షల్కూజాఅను పప్పులు సాలక్ మిసరి షక్కాకూల్ మిసరి బొజితాక్ మిసరి నల్లజిలకర పల్లేరుకాయలు బహామక్ సపేద్ దూదరిసురూక్ దూదరిసపేద్ పొట్టుతీశిననువ్వులు జర్ తాలూఅనుపండు నేలతాటిగడ్డ నీరుగుబ్బిగడ్డలు అక్కలకర్ర రూమీమస్తకి తోక్ మేపియాజ్ తోక్ మేకజర్ తోక్ మేషల్కం తోక్ మేకందనా లవంగపట్ట పిప్పళ్లు అల్లం శొంటి అస్గా అసరూక్ కిచ్చిలిగడ్డలు



పాక్కీలా కార్బాగివిత్తులు యిసపచిట్టం రగుమాలు షక్కల్ కోర్ సంవత్సరమునకు పైబడనిక్రొవ్విన వేటమాంసం క్రొవ్వినపుంజుకూర పూరేడుకౌజు క్రొత్తగాబట్టిన మంచినీళ్ళచేపలు కోడిగ్రుడ్డు పూరిపిచ్చిక దీనితలమెదడు గసాలు వెండి బంగారు యివిమొదలగు వస్తువులు శుక్లమును వృద్ధిజేయునవియగును॥ అవ్ అనునది విత్తులు॥ తోక్ అనునవి విత్తులు॥

❋ ముదిరాత్తె హైజుమొదలు ముకువ్యాత్తె పావరకు చెప్పియుండు వాటియందు ప్రత్యేక ప్రత్యేకముగాగాని అన్నిటినిన్ని చేర్చిగాని కషాయముగాగాని లేహ్యముగాగాని చూర్ణము షర్బత్తు మొదలగు అవుషధములుగాగాని రోగములకున్ను శరీరములకున్ను తగుమైనటులచేశి వుపయోగించ వాటివాటికిచెప్పబడియుండు గుణములనిచ్చును. ❋

(ధాతువనునష్టమునుగురించి.)

ఆహారములందుండి వెడలివచ్చుసత్తు అన్నరసమగును ఆయన్నరసమందుండి వెడలినసత్తు రక్తమగును ఆరక్తమందుండి విభజించినసత్తే శుక్లశ్రోణితములగును ఆశుక్లశ్రోణితమువల్లనే ఆయుర్వృద్ధి సంతానవృద్ధి బలం కాంతి స్ఫురత్తు శరీరదారుఢ్యం యివిమొదలగు వాట్లకు ఆధారముగావుంటున్నది ఆశుక్లశ్రోణితములయందుండి వెడలునటువంటి ఆవిరివల్లనే వృద్ధాపనము మొదలగు సురతగురుతులుకలుగును ఆలాగుననేఆహారజీర్ణకాలమందు ఆహారసంచియందుండు ఆవిరి వెడలుటచాత పైగురుతులు అల్పముగాకలుగును అదిబిడ్డలుమొదలగు యావత్ప్రలకున్ను నిద్రయందుచూడవచ్చును అయితే పైశుక్లశ్రోణితములు తల మెదడు హృదయం గుండెకాయ కలీజా అను రసఅవయవములు బలముతగ్గిన్ని పలహారములవల్ల బలహీనపడునపుడు పైఆవిరి వెడలదు అందుచాత వృద్ధాపనము మొదలగు గురుతులువుండవు అయితే పైజెప్పిన ఆహారజీర్ణఆవిరి అయినది శుక్లనరములందు ప్రవేశించునపుడు పైగురుతులు చిహ్నములు కలుగును అదిభోగించునపుడు బడలికయును కుక్షుటసైర్యోగమగును యీవిషయములను తెలుసుకోల్యాక అవుషధములభుజించి కాకను అతిశయిం

వైజేసుకొని పలువిధరోగములపొంది శుక్లబలహీనమును పోగొట్టుటకు బహులుగా మరిన్నిబలహీనపడి నిరాశనుపొందక తమతమశక్తులను తామే తెలిశికొని దిద్దుకొని సంతోషించునటుల వైద్యవ్యవహార కారణముల ననుసరించిన గురుతులనున్ను వాటిని పోగొట్టుకొను నటువంటి సాధకములనున్ను యీదిగువ సూక్ష్మముగా వ్రాయబడియున్నది॥ ❀

(హృదయబలహీన ధాతునష్టగురుతు.)

హృదయముయొక్క బలహీనమువల్ల శుక్లముయొక్కశక్తి తక్కువైనను సంభోగమునకు యత్నించుగురుతులు వకటితోనొకటి సందించునపుడు వాలిపోయి శుక్లము బైటికి వచ్చివేసును॥ యిందుకు కొత్తమల్లి కూరాకుపసురునందు కలకండచేర్చి వుదయమందు త్రాగివచ్చుటవల్లనున్ను రెండురూకలయెత్తుముత్యమును పన్నీరుచాతనూరి పైపసురులో కలిపి కలకండచేర్చి త్రాగుటవల్లనున్ను నోష్టారుముప్రా వేలూరుఅను ముత్యముచేరిన లేహ్యములను భుజించుటవల్ల హృదయమునకు బలము కలుగును వస్తువులుచేయుటవల్ల హృదయమునకు బలముకలిగి ధాతునష్టము నివర్తియగును॥ ❀

(తలమెదడుబలహీనమువల్ల ధాతునష్టగురుతులు.)

తలమెదడుయొక్క బలహీనమువల్ల శక్తితగ్గిపోవునేని ధాతువృద్ధికలిగివుండిన్ని భోగించుటకు యిచ్ఛల్యాకనే వుండును కొంతసమయమందు యిచ్ఛవున్నప్పటికిన్ని అతిశీఘ్రముగా శుక్లము బయలుపడును యిందుకు మేకమెదడును ఆవునెయ్యిల్యాక బాదాంనెయ్యిలో వేచి దినమున్ను భుజించడముతో బాదాంనెయ్యిని దినమున్ను శిరస్సున వ్రాసుకొనుట చాత తలమెదడుకు బలముకలుగును వస్తువులచేయుటవల్లనున్ను మెదడుకు బలముకలిగి ధాతునష్టమును నివర్తిచేయును॥ ❀

(నల్లగుండెకాయబలహీనమువల్లధాతునష్టగురుతు.)

నల్లగుండె బలహీనముచాత యింద్రియశక్తి తగ్గునెడల అతిశీఘ్రముగా యింద్రియము బయలుపడును గాక సంభోగమైనతరువాత అవ్వో



భునసునుంచి లేచుటకుశక్తిల్యాకపోవును యిందుకు కారట్టుగడ్డను నిప్పులందువాడ్చి రసముపిండికలకండచేర్చి త్రాగుటవల్లనున్నుఆగడ్డనే యేవిధముగానైనాను కూరలుగానున్ను పలహారరూపముగానైనాను తీపుచేర్చి అయినను పక్వపరచిభుజించుటవల్లను పులావ్ కిచ్చిడి వీట్లనుభుజించుటవల్లను నల్లగుండెకుబలమునిచ్చువస్తువులచేర్చుటవల్లను దిగువచెప్పినటువంటి లేహ్యమును వకొక్కపూటతినుటవల్లను గుండెకుబలముకలిగి ధాతునష్టముతీరును॥ లేహ్యావిధి॥ కారట్టువిత్తులు శేరుఅర వుల్లిగడ్డవిత్తులు శేరుకాలు జాజికాయ లవంగం అసంగపట్ట తోకమిరియాలు శొంటి పిప్పళ్ళు మిరియాలు దినుసువకతోలా వీట్లను తేనెచేర్చి లేహ్యముచేశి భుజించవలెను॥ ❀

(గుండెకాయబలహీనమువల్లధాతునష్టగురుతు.)

గుండెకాయబలహీనమువల్ల శుక్లశక్తితగ్గునేని సంభోగమునకు యత్నించునపుడు భయంకరమగువక శబ్దమైనది అకస్మాత్తుగాబుట్టిఆశబ్దము తనచెవికివినిభయముకలిగి కోశముశోషించిపోవును యిందుకుజలమందు॥ సియాందానా సిప్పందాక్॥ వీట్లరెంటినిన్నిసమముగావొత్తిజలమందు కడిగి నీడనుయెండబెట్టి నెయ్యిలోవేచి తేనెతోకలిపి పూటకువకవరహాయెత్తుచొప్పున నలభైదినములవరకుభుజించగా గుండెకాయకుబలము కలుగును వస్తువులుచేయుకొనుటవల్లనున్ను గుండెకాయకు బలముకలిగి ధాతునష్టమును పోగొట్టును॥ ❀

(నరములబలహీనమువల్లకలుగుధాతునష్టగురుతులు )

నరములయొక్క బలహీనమువల్ల శుక్లశక్తితగ్గునెడల ప్రజాపతి వంకరవంకరగా అర్ధబిగువుగావుండును గాక, వృద్ధాపసంల్యాకనేవుండును శుక్లము అతికముగా నీళ్ళై తెలుపుగానుండును ప్రజాపతి ఆదిశుష్కించి అంత్యముస్థూలించివుండును యిందుకు మహాజానెక్ మవీ సూబ్ అతీత్ ధరాపేపంజాప్ అను ఔషధములభుజించుటవల్లను అక్రాకార

మునుపొడిజేశి సంపంగినూనెలోకలిపిన్ని మూళ్ళంగివిత్తులను నూనెలోకాచిన్ని దినమున్ను ప్రజాపతికిచరిమిరుద్దుటవల్లను నరములకు బలముకలిగి ధాతునష్టమువిడచిపోవును॥ ❀

(అతికకాకనుఅనుసరించినధాతునష్టగురుతు.)

అతికాకఛాత శక్తితగ్గినేని వృద్ధాపనమున్నుభోగమున్ను తగ్గిపోవును శుక్లముఅతికముగావచ్చును పసుపువన్నెగాను నీళ్ళవలెవుండును శుక్లముబైటవచ్చిన వెనుకమంటకలుగును యిందుకు లుపేకాపీర్ మహాజూనేపుసూరిషర్ బత్తేకాశిని వీట్లనుభుజించగాధాతునష్టంనివర్తియగును॥

(అతికచలవగ్రాహ్యముచాతకలుగుధాతునష్టగురుతు.)

శరీరమందుచలవగ్రాహ్యము అతిశయించినందునయింద్రియశక్తితగ్గునేని యింద్రియమున్నులేపనమున్నుతగ్గివుండును దీనికి క్రొవ్వినవుంజుమాంసంవేచి గోదుమరొట్టెలతో ప్రతిదినమున్నుభుజించగాను పాలంన్నముపాయసం పాకాగుల్‌మిసరి కారట్టుగడ్డ వీట్లయొక్కమొరబాలు బాదాంపప్పు టెంకాయ పిస్తాపప్పు బిందుక్‌పప్పు వీట్లను దినమున్ను భుజించుటయేగాక మాంసపదార్థములందు శొంటి లవంగపట్ట జాజికాయ జాయత్రి వీట్లను చేర్చిభుజించుటవల్లను హాబుల్‌బాక్ అనుబీజమునుకషాయముంచిత్రాగుటవల్లనున్ను పైధాతునష్టంబాయును॥

(అతికకాకగ్రాహ్యముచాతకలుగుధాతునష్టగురుతులు.)

కాకగ్రాహ్యము అతికమైనందువల్ల యింద్రియశక్తితగ్గునేని భోగంలేపనం అతికమైయింద్రియముతగ్గిబైటవచ్చును యిందుకు తీగద్రాక్షపండు సీమఅత్తిపండు తీపుదాళిమ్మపండు ములాంపండు యివిమొదలగుఫలములదినుసులున్నుగుల్‌కందు నెల్లికాయ సారకాయ తీగదాళిమ్మకాయ సీమరేగుపండు వీట్లవలెనుండు ఫలములమొరబాలున్నుకోడికూరాకుచుక్క కూర పులిచింతాకు మొదలగునవియును వేటతలమాంసం కొరదలు కొం‌మీనుచేప యిసుకదంత్తులు మొదలగుమంచినీళ్ళ చేపలున్నుచక్కె



రచేర్చికాచిన పాల్‌దావుల్‌పసల్ అనువుల్లిగడ్డలవర్గబత్తున్ను యివిమొదలగువాటినిభుజించగా ధాతునష్టంనివర్తియగును॥ ❀

పురుషులకుశుక్లమనిన్ని స్త్రీలకుశ్రోణితమనిన్ని చెప్పబడుశుక్లధాతువవళ లేయగుటవల్ల ధాతునష్టమనునది పైయిరువర్గలకున్ను కద్దువొప్పును॥

(అతికచలవసత్తుచాతకలుగుధాతునష్టగురుతులు.)

శరీరమందు చలవయు సత్తున్నుఅతిశయించి శుక్లశక్తితగ్గునెడల భోగముతగ్గి యింద్రియమునీళ్ళైఅతికముగాబైటపడుటయేగాక వృద్ధాపనమున్నుతగ్గిపోవును యిందుకు సర్‌జానియా సరవూని యిత్తిరీబలేకపీర్ లుపూపేర్‌పిక్ మహాజూనే లూలువిమహాజూనే కుసయత్‌సాలుం మొదలగులేహ్యములు అల్లంమొరబా యివిభుజించుటవల్లను అర్ధభాగముగా వుడకబెట్టినకోడిగ్రుడ్డుతో లవంగంలవంగపట్టచేర్చి పూరేడుకొంజు వూరిపిచ్చిక పావురము వీట్లమాంసమందు అల్లం మిరియాలు లవంగపట్ట సాజీరా ఆవాలు లవంగం తోకమిరియాలు వోమం జిలకరసనగపప్పు మొదలగువాటిలోవకటిచేర్చిపాకముజేశిభుజించుటవల్ల ధాతునష్టమునివర్తియగును॥ ❀

❀ పైగజెప్పినగురుతులచక్కగా తెలుసుకొని వాటివాటికిచెప్పబడియుండు అవుషధములందు వారువారి శరీరమునకు అనుకూలమైనద్భుజించి ధాతునష్టమును నివర్తిచేసుకొనవచ్చును॥ ❀

(ధాతునష్టమునకుచూర్ణం.)

షకాకుల్‌మిసిరి షాజితాక్‌మిసిరి సురంబాక్‌మిసరి రుమీమస్తకీ వీటినిసమయెత్తుతూచి చూర్ణముజేశి యిందుకు సమయెత్తుకలకండపొడిజేశిచేర్చి నిత్యంవకతోలాయెత్తు ఆవుపాలులోరాత్రియందు నిద్రకుబోవుసమయమందు త్రాగుచూరాగా ధాతుపుష్టికలుగును స్త్రీసత్యం ఖండితముగావుండవలెను॥

(మరివకవిధం.)

సాలామిసరి తోలా అయిదు బహామక్‌షురుక్ బహామక్‌సపేద్

దినుసుకు తోలాలు మూడు సురంజాన్ మిసరి తోలా వకటి కలకండ తోలాలు నాలుగు వీట్లనన్నిటిని చూర్ణించి ఆవుపాలులో వకతోలా వేశి శెయ్యకు పోవుమునువు త్రాగి గంట శేపు తాళి శయ్యకుపోవలశినది యీలాగున ప్రతిదినమున్ను త్రాగవలెను శ్రీపత్యం వుండవలెను॥

(మరివక విధం.)

సాలామిసరి వరహా యెత్తు రెండు రుమీమస్తకి వకవరహా యెత్తు కలకండ మూడువరహాల యెత్తు వీట్లను చూర్ణించి పూటకు రెండువరహాల యెత్తు చొప్పున ఆవుపాలులో చేర్చి కలిపి త్రాగవలెను యీలాగున ప్రతి దినం త్రాగి శ్రీపత్యం కొంతకాలం వుండవలెను॥

(మరివక విధం.)

కుంకుమపువ్వు జాజికాయ జాపత్రి లవంగం వీట్లను సమయెత్తుగా తూచి చూర్ణించి సమం తెల్లచక్కెర చేర్చి పూటకు రెండువరహాల యెత్తు ఆవుపాలులో కలిపి శయ్యకుపోవడమునకు మునువు త్రాగి గంట శేపు తాళి శయ్యకుపోవలశినది యిట్లు యిరువది దినములు శయ్యాపత్యముగా నుండి త్రాగుచూరాగా ధాతునష్టముచాత కలుగుమనో దుఃఖములు మాని సంతోష సరససల్లాపము కలుగును॥

## అవుషధపద్ధతులు.

(సికంజబీనే సాదా.)

మంచిసీమ కాడి వకరతి కాలురతి కలకండ పన్నీరు పలాలు రెండు కలకండను పొడి జేశి పదునుగా వచ్చు సమయమందు కాడిని కొంచను కొంచముగా విడచి పిమ్మట పన్నీరును ముందువలెనే విడచి కలియబెట్టి పదునుగా దించి సీసాలో వుంచుకొని పూటకు వకతోలా పుచ్చుకోవలెను యిది పిత్తమును పోగొట్టును దాహమునణచును ఆకలి కలగజేయును నీరును పోగొట్టును వుష్ణజ్వరములు పోగొట్టును గడ్డలపగలగొట్టును వుష్ణశరీరమును కు పొందియుండును రక్తవాతిముదలగు రక్తరోగములపోగొట్టును విషములపోగొట్టును॥



(సికంజబీనే అసలి.)

వకపాలు కాడిన్ని రెండుపాళ్లు తేనె చేర్చి పదునుగా కాచి దించి బుడ్డిలో వుంచుకొని ముందువలెనే త్రాగగా జలదోషములు మొదలగు శ్లేష్మరోగములు నివర్తించును రక్తమును శుద్ధపరచును॥

(శిక్కంజబీనె వుసూరి పారీత్.)

కాశినివిత్తులు కాశినివేరు దినుసుకు యేడువరహాల యెత్తు కోడి కూరవిత్తులు తోక్ మేకియారాయిన్ దినుసుకు అయిదువరహాల యెత్తు వీట్లను నలియగొట్టి వకటిన్నర పడి జలమందు చేర్చి చాతుర్భాగముగా కాచి వడియగట్టి నాలుగింట వకభాగము కాడి చేర్చి వకరతి కలకండ చేర్చి పదునుగా కాచి దించి బుడ్డిలో వుంచుకొని ముందువలె త్రాగగా యిదిగుండెకాయను బట్టిన బద్ధకముల పోగొట్టును నీరుదించును వాపులదించును వుష్ణజ్వరముల శాంతపరచును దాహమునణచును పారీదు అనునది చలవయనబడును తోక్ మేయారయిన్ అనునది రెండువిధములగు దోసవిత్తులు అనబడును॥

(శికంజబీనే వుసూరి.)

కాశినివిత్తులు కార్పిన్ సోపు అనిసూన్ దినుసుకు అయిదువరహాల యెత్తు సోపువేరు కార్పిన్ వేరు దినుసుకు రెండువరహాల యెత్తు వీట్లను చేర్చి ముందువలెకషాయము చేసి వడిగట్టి కలకండ చేర్చి పదునుగా కాచి దించి వుంచుకొని ముందువలె త్రాగవలెను యిది గుండెకాయ ఆహారసంచి నీరుదార వీట్లయొక్క బద్ధకముల పగలగొట్టును కడుపును శుద్ధి చేయును వాయువుల దించును తాపముల నణచును॥ పార్ అనునది కాకయనునది॥

సికంజబీనులనేమందును జలమునందే చేర్చి త్రాగవలెను జలము చేర్చక త్రాగకూడదు కాడిని హెచ్చించుటచాత కారముకలిగి వుండునటులనున్న కలకండ అతికముగా చేర్చుటచాత శాంతమై సుగుణమును కలగజేయును॥

(షర్బత్తేవున్నాబ్.)

సీమఅడవిరేగుపండ్లను ఒకక్రొత్తబానలోవేశి ఆదిమూయునట్లుల శుద్ధజలమువిడచి నానబెట్టిపిశికి వడియగట్టుకొని అందుపైపండ్లకు రెండుభాగములు చక్కెరచేర్చి పదునుగాకాచి బుడ్లయందుదింపివుంచుకొని పూటకు ఒకవరహాయెత్తుమొదలు రెండువరహాలయెత్తువరకు త్రాగవలెను॥ యిందుచాత సారి గజ్జి దురద గడ్డలు బొబ్బలు ముఖమునందుఅల్లుతామరలు శిబ్బెములు రొమ్మునొప్పి వీట్లను పోగొట్టును రక్తవృష్ణములపోగొట్టును॥

(షర్బత్తెఅంజీర్.)

సీమఅత్తిపండు రతిఒకటి సనగలు రతిఅర వీట్లనుచేర్చి యిందులో అయిదురతులనీళ్ళుబోసి చిమడ వుడకబెట్టి పిశికి వడగట్టికొని యిందు లవంగపట్ట నల్లజిలకర లవంగం జటామాంజి దినుసుకుఒకవరహాయెత్తు కుంకుమపువ్వు అరవరహాయెత్తు వీట్లను ముందువలెకొట్టి సన్నటి వస్త్రమందు మూటగట్టి అందువేశి మళ్ళిన్నికాచి పైమూటను చక్కగాపిశికి పిండిపిప్పినిపారవైచి ఆకషాయమందు ఒకరతితేనెవిడచి పదునుగా కాచివుంచుకొని పూటకుఒకతోలామొదలు రెండుతోలాలవరకు త్రాగవలెను యిందుచాత గుండెకాయలోనున్న మూత్రసంచిలోనుండు దుర్గుణముల పోగొట్టి బలము కలుగజేయును ధాతుపుష్టిని అతికపరచును నడుమునొప్పుల మాన్పును॥

(షర్బత్తెకజర్.)

కారట్టుగడ్డలరసం ఒకరతి తేనె రెండురతులు వీట్లనుచేర్చి పదునుగాకాచిదించి వుంచుకొని పూటకు ఒకతోలా త్రాగవలెను॥ దీనిచాత నడుమునొప్పిపోవును నడుముకుబలము కలుగజేయును ధాతుపుష్టికలగజేయును యిందుతోవుల్లిగడ్డలరసం వుల్లిగడ్డలవిత్తులు మునగపూలుమొదలగు ధాతువృద్ధి పదార్థజాములు కలిపిచేయువారున్నకద్దు॥ ✽

(షర్బత్తెనిలూపర్.)

నీడలోకొంతయెండిన తామరపూలరేకులుఒకశేరు దీన్నినాలుగుశేర్లు శుద్ధజలమందు అరువదిగడియలునానబెట్టి చాతుర్భాగముగా కాచిదించి పిశికివడిగట్టి రెండుశేర్ల తెల్లచక్కెర అందుంచి పదునుగాకాచి శీసాలోవుంచుకొని పూటకు ఒకతోలామొదలు రెండుతోలాలవరకుత్రాగుచూరాగా యిందుచేత కాకసంబంధమగు తలనొప్పులున్ను పిత్తజ్వరములు దగ్గు రొమ్మునొప్పి పక్కశూలలమొదలగు రోగములుమానును॥



(షర్బత్తెగులేబనఫ్షా.)

ఒకశేరుగులేబనఫ్షాపుష్పముల పైతామరపూలవలెనే అన్నివిధములున్ను సాంగోపాంగముగా షర్బత్తుచేశివుంచుకొని పూటకు ఒకతోలామొదలు రెండుతోలాలు వరకు త్రాగవలెను యిందువల్ల తలనొప్పి కండ్లనొప్పి గుండెకాయసంబంధమగు వ్యాధులున్ను రొమ్మునొప్పి శూలజ్వరం దగ్గు వీట్లను పోగొట్టును రొమ్ముయందుండు కఫములపోగొట్టును మలమునుచక్కగాతోసును కడుపులోనుండుదుస్స్వభావసత్తులపోగొట్టును॥

✽ షర్బత్తులను శుద్ధజలమందైనను పన్నీరునందైనను కలిపి త్రాగవలెను అప్పటముగా యెట్టికాలమందైనను యేసమయమందైనను త్రాగకూడదు ఒకసమయం వైద్యుల అభిప్రాయము చొప్పున నడవదగినది॥

(మావుల్అసల్.)

మంచితేనే ఒకపాలు శుద్ధజలం అరుపాళ్ళు యీరెంటిని చేర్చికాచి నురుగుయెత్తిపారవైచి మూడింటఒకభాగముగాకాచిదించి వడిగట్టి పూటకు రెండుగరిటెలు త్రాగవలెను యిదివులిచిపోవును గనుక ప్రతిదినం కాచుకోవలశినది యిది అవయవములకు సత్తుకలగజేయును నీరుబిగువుగా దిగుటను మాన్పును నీరుదారలయందు నీరుసంచిలోను కలిగెడు వ్రణములమాన్పును ఆహారసంచికి బలముకలుగజేయును దీపనమును వృద్ధిజేయును శ్లేష్మరోగములను కీలువాయువులను పోగొట్టును॥ ✽

(మావుల్పసల్.)

ఒకభాగం వుల్లిగడ్డలరసం రెండుభాగములు తేనెచేర్చికాచి తేనెపాకము వచ్చినతోడనే వడిగట్టి శీసాలోవుంచుకొని పూటకు ఒకతోలామొదలు రెండుతోలాలవరకు త్రాగుచూరాగా యిందువల్ల అతికాక

అతిగ్రాహ్యమువల్ల కలుగు ధాతునష్టముల పోగొట్టి ధాతుపుష్టి కలుగజేయును॥

(మావుల్ వుసూల్.)

సోపు కర్పిన్ కాశిని వీట్లవేరుపట్టనున్న సోపు కార్ఫిస్ విత్తులు కాశినివిత్తులు వీట్లను సమయెత్తుగా చేర్చి కషాయముంచి త్రాగగా రసమును మడ్డిని అనుసరించిన కీలువాయువులు పాదమందును పాదముల వేళ్లయందును కలిగెడునొప్పులు యీడ్పులు మానును యిందుతో సీమ అత్తిపండు ద్రాక్షపండు తేనె వీట్లను చేర్చి పుచ్చుకోగా మిక్కిలి గుణములు కలుగును॥

(మత్ పు మెక్ బనష్షా.)

గులేబనష్షా ఆరురూకలయెత్తు అతిమధురం అయిదు రూకలయెత్తు పరశియావుషాక్ వుస్తుకుతూస్ దినుసుకు రెండురూకలయెత్తు ద్రాక్షపండు యేడురూకలయెత్తు పన్నీరుపూలు నాలుగురూకలయెత్తు కలకండ వకతోలా వీట్లను చేర్చి మూడింటవకభాగముగా కాచిదించి రెండుపూటలున్ను త్రాగగా జలదోషం దగ్గు జ్వరం యివిమానును॥ మత్ పుక్ అనునవి కషాయము॥

(మరివకవిధం.)

గులేబనష్షా కాశినివిత్తులు పన్నీరుపుష్పం దినుసుకు పంద్రెండువరహాలయెత్తు ఆలుబకరాపండ్లు అయిదు స్పిస్తాక్ యేడు వీట్లను చేర్చి కషాయముంచి మూడింటవకభాగముగాదించి చక్కెరచేర్చి త్రాగగా పిత్తమువల్ల కలిగిన జ్వరమున్ను తలనొప్పిన్ని తీరును॥ ✻

(అరక్కె కజర్.)

ముదిరినకారట్టుగడ్డలు వకరతి మెంతులు రెండుపలాలు పైగడ్డలలో నరములుతీశివేశి చిన్నచిన్నవిగాకోశి పైమెంతులతో చేర్చి స్రొత్తకుండలోవుంచి నాలుగురతులనీళ్ళుబోశి కుండనోటికి చట్టిమూశి చీలమన్నుజేసి సన్నమంటలోనుంచి చిముడేలాగునవుడకబెట్టి పిమ్మట బాగాపిశికివడిగట్టి యిందుకు నాలుగింటవకభాగం తేనెచేర్చి అందుయూదరిసురూక్ యూదరసపేద్ దినుసుకు అయిదువరహాలయెత్తు జాజికాయ జాపత్రి దినుసుకు యేడువరహాలయెత్తు సన్నరాష్టకం లవంగం దినుసుకుమూడు



వరహాలయెత్తు వీట్లనుచూర్ణించిచేర్చి నోరుమూశి యెండయందుంచివుతిచినపిదప బాటయందు చేర్చి ద్రావకముదించి పూటకు వకవరహాయెత్తుమొదలు నాలుగువరహాలయెత్తువరకు రెండుభాగములువల్లజలముందు చేర్చి త్రాగగా గుండెకాయకున్ను నడుముకున్ను బలము కలుగజేయును నడుమునొప్పులమాన్పును అమితమగు ధాతుపుష్టి కలుగజేయును అరిక్క అనునది ద్రావకం॥ ✻

(అరరిక్ కెక్ సోపుసీని.)

పరంగిచక్క ముప్పైయేడున్నరవరహాయెత్తు గులేగాజుబాక్ బాతురంజబోయా చందనపొడి దినుసుకు అరువదిరెండువరహాలయెత్తు పన్నీరుపుష్పం చేవమాను తీగదాళిమ్మపండుతోలు షకాకుల్ మిసరి దినుసుకు షష్టివరహాలయెత్తు అవంగపట్టె జటామాంజి దినుసుకు ముప్పైయేడున్నరవరహాలయెత్తు తుంగగడ్డలు సురంజాక్ షాసిజైహిందీ సాలక్ మిసిరి అగరుచక్క దినుసుకు పంద్రెండున్నరవరహాలయెత్తు బహమన్ సురుక్ బహమక్ సపేద్ దినుసుకుయిరువది అయిదువరహాలయెత్తు రుద్రజడఆకు యెండినపుదీనాఆకు దినుసుకువకపిడికెడు పన్నీరుపువ్వు నన్నూటయేబది విత్తుతీసినద్రాక్షపండు మున్నూటడెబ్బది అంబర్ మూడుమూకాలువరహాయెత్తు వీట్లనుకొట్టిబాలలోనుంచి యిందులకు ఆరుభాగములు శుద్ధజలమునుంచి ద్రావకముదించికొని పూటకు రెండుతులముల ద్రావకముతో పాలుచక్కెరచేర్చి రెండుపూటలున్ను భోజనమునకుపిమ్మట త్రాగవలెను యిందువల్ల సకలమేహరోగములును పోగొట్టుటయేగాక దేహపుష్టిన్ని ధాతుపుష్టిన్ని కలుగును॥ ✻

(శర్ సేతపాషీ రేములయక్.)

వెదురుప్పు పన్నీరుపువ్వు నిషాస్తా కోడిసూరవిత్తులు అతిమధురంపాలు దినుసుకు అయిదువరహాలయెత్తు దనియాలు నాలుగువరహాలయెత్తు బాదాంబంక తామరవిత్తులు సొరవిత్తులు దోసవిత్తులు ములాంవిత్తులు వీటిపప్పులు దినుసుకుమూడువరహాలయెత్తు చందనం పదనొకండు

వరహాలయెత్తు పంగ్గూవిత్తులు లేక బేదానావిత్తులు నానబెట్టినగోజ్జులో నూరివడియములు జేశి నీడనుయెండబెట్టివుంచుకొని ప్రాతఃకువకవరహాయెత్తుమొదలు రెండువరహాలయెత్తువరకు భుజించవలెను. యిందుతోకూడా ఆరుగురిగింజలయెత్తు కుంకుమపువ్వును మూడుగురిగింజలయెత్తు కర్పూరమునుచేర్చగా మిక్కిలిమంచిది యిందువల్ల వుష్ణజ్వరములున్నుద్వందజ్వరములు శల్యహరజ్వరములు వార్ధీకులకుకలుగు హస్థిజ్వరములు వసూరి నీరుచురుకు అతిదాహం వేడిమి రొమ్మునొప్పి పక్కశూల వుష్ణతగ్గులు వుష్ణముచాతకలుగుపక్కవాయువులు కాకచాతకలుగు గడ్డలు బొబ్బలు వీట్లనుపోగొట్టును యీవిధియందు తొమ్మిదివరహాలయెత్తు రంధ్రములేనిముత్యముల పన్నీరుతోనూరిచేర్చుకోగా ॥ కుర్ సేతపాషీరేలూలని చెప్పబడును॥ కుర్ సే అనునదివడియం॥

(కుర్ సేకాపూర్.)

దోసవిత్తులు ములాంవిత్తులు వీట్లపప్పు బేదానా యివిదినుసుకు అయిదువరహాలయెత్తు పన్నీరుపువ్వు అతిమధురపాలు వెదురుప్ప దినుసుకుమూడువరహాలయెత్తు వెలగబంక చందనం నిషాస్తా దినుసుకురెండువరహాలయెత్తు సోపు సూరత్తుకర్పూరం దినుసుకు వకవరహాయెత్తం వీట్లనుచేర్చి శుద్ధజలముచాతనూరి వటకములుచేశి నీడనుయెండబెట్టివుంచుకొని ప్రాతకు అరవరహాయెత్తుమొదలు వకవరహాయెత్తువరకుభుజించవలెను యిందుచాత గుండెకాయను అనుసరించిన రోగములున్ను వుష్ణజ్వరములున్నునివర్తియగును కామాలరోగములచక్కగాఖండించును॥

(కుర్ సేవులేకపీత్.)

పన్నీరుపుష్పం కతీరా నిషాస్తా సోపు వెదురుప్ప కుంకుమపువ్వు అతిమధురం సౌరవిత్తులపప్పు దోసవిత్తులపప్పువీట్లనుసమయెత్తుగాచేర్చిసోపుకషాయమందునూరి వటకములుజేశి నీడనుయెండబెట్టివుంచుకొని ప్రాతఃకువకవరహాయెత్తుభుజించవలెను॥ యిందుచాత ॥ రసమునుపు



డ్డినిన్ని సంబంధించిన సకలజ్వరములను పోగొట్టును॥ కపీర్ అనునది ॥ మహా అనుట విశేషపదము.

(కుర్ సేకులేసకీర్.)

పన్నీరుపుష్పం ఆరువరహాలయెత్తుజటామాంజి అయిదువరహాలయెత్తుఅతిమధురపాలు వకవరహాయెత్తు వీట్లను సోపుకషాయముచాతనూరి వటకములుజేశి నీడనుయెండబెట్టివుంచుకొని ప్రాతకు వకవరహాయెత్తుభుజించవలశినది యిందుచాత కడుపునొప్పి శ్లేష్మజ్వరములు కడుపునందుండుగడ్డ వీట్లనుపోగొట్టును॥ సకీర్॥అనునది సులభము అనునది॥

(కుర్ సేకష్నకష్.)

హాస్తకాయ గసగసాలు దినుసుకు పదివరహాలయెత్తు గులేలాలాఅయిదువరహాలయెత్తు పసూరిల్ పంజ్ మూడువరహాలయెత్తుఅతిమధురపాలు నిషాస్తా దినుసుకురెండువరహాలయెత్తు వెలగబంక చాదాంబంక దినుసుకువకవరహాయెత్తు లవంగపట్టఅరవరహాయెత్తువీట్లనుచేర్చి కీర్నివిత్తులనునానబెట్టి మంచిజలమందునూరి వటకములుజేశినీడనుయెండబెట్టివుంచుకొని ప్రాతకువకవరహాయెత్తుభుజించగా యిందుచాతజలదోషం రొమ్ముపడిశం గొంతుకమ్మడం వుబ్బసంమొదలగు శ్వాసరోగముల పక్కయెముకలనొప్పి రొమ్ముఅణచడం యివియెల్లమానును॥

(సుబూం బేకందరి.)

కోడికూరాకువిత్తులు వ్రాత్తేక్ కాంహిల్అసరూక్ రుమీమస్తకీ సూరత్తుకరకాయతోలుపిరంజిమిషక్ నార్ మిష్కూ జిరేకిల్ మాని లవంగపట్ట తవాలా మిరియాలు శొంటి జాజికాయ యేలకాయ కర్పూరం దాళ్ళిమ్మవిత్తులు దినుసుకురెండువరహాలయెత్తుఅంబర్ కస్తూరి దినుసుకువకవరహాయెత్తు కలకండ యిరువదివకవరహాలయెత్తుపైసరుకులచూర్ణించి వస్త్రకాయముజేశివుంచుకొని ప్రాతకురెండువరహాలయెత్తుభుజించవలెను యిందుచాత ఆహారసంచికిబలమిచ్చును కాంతికలుగును జీర్ణశక్తినివృద్ధిజేయును సంతోషమునుకలుగజేయును పుష్టములశాంతప

రుచును భక్షుం సందేహం మరువు నోటికంపు శరీరమందు దుర్వాసన వీట్లనెల్లపోగొట్టును॥ సుబేబు అనువది॥ చూర్ణము॥ ❀

(సుబూబేదీక్.)

యిసుపోలువిత్తులు రుద్రజడవిత్తులు కోడికూగాకువిత్తులునిషా స్తా వేచినవెలగబంక గులేఅర్ముని వెదురుప్పు వేచినచుక్కకూరాకు విత్తులు వీట్లనుసమతూనికెగాయెత్తి చూర్ణించివుంచుకొనిప్రాటకు వక టిమొదలు రెండువరహాలయెత్తువరకు భుజించుతూరాగా పిత్తబేదులు రక్తబేదులుఅతిశీఘ్రముగాపోగొట్టును కోడికూరాకువిత్తులనగా తత్తా లమందు పప్పుకూరాకువిత్తులని వాడుకగాచెప్పుచున్నారు॥

(సుబూబేరేవంద్.)

రేవల్చిన్ని రెండువరహాలయెత్తం హాప్పేవసల్సాక్ అగరుచక్క విస్తావిత్తులపైతోలు లవంగం పన్నీరుపువ్వు దనియాలు సోపు దినుసుకు వకవరహాయెత్తం వీట్లనుచూర్ణించివుంచుకొని వుదయమందుమూడు రూ కలయెత్తుభుజించవలెను యిదిపిత్తజ్వరమున్నువాతజ్వరములనున్నుపురా తనజ్వరములనున్నువావు నీరెకక్కడం వీట్లనుపోగొట్టును॥ ❀

(సుబూబేకార్నజ్.)

ఆవుపాలులోవుడకబెట్టియెండబెట్టిన యేనుగపల్లేరు వరహాలయె త్తుపంద్రెండు గసగసాలు వేచినసనగలు దినుసుకు మూడువరహాలయె త్తు కురాసానివోమం నిషాక్త్తా నూవులు కాశినివిత్తులు కిలేఅర్మని దాతుదాళిమ్మపుష్పం దినుసుకు వకవరహాయెత్తు కహరూబా వెదురు ప్పు ముళ్ళంగివిత్తులు దినుసుకు అరవరహాయెత్తుతంమూల్ అక్వయిక్ కుంకమపూ దినుసుకు కాలువరహాయెత్తం కార్నజ్ నాలుగువరహా లయెత్తం వీట్లకు నాలుగుయెత్తులు తెల్లచక్కెర చేర్చి చూర్ణముగా వుంచుకొని ప్రాటకు అరతోలా భుజించగా నీరుచురుకు తెలుపు వీ ట్లను పోగొట్టును॥ ❀



(అనోష్తార్.)

పన్నీరుపుష్పం ఆరువరహాలయెత్తం తుంగగడ్డలు అయిదువరహా లయెత్తం అసరూక్ జటామాంజి రుమీమస్తకి లవంగం దినుసుకు మూ డువరహాలయెత్తు తాళిశపత్రి కుంకుమపువ్వు కోడికూరవిత్తులు యేల కాక్కాయలు యేలంకలు జాజికాయ జాపత్రి దినుసుకు రెండువరహాల యెత్తు పాలులోశుద్ధిచేశిన నెల్లివరుగు పలాలు యిరువదినాలుగు తేనె డెబ్బదిరెండుపలాలు సరుకులను యండబెట్టి కొట్టివస్త్రకాయముజేశి తే నెనుకాచినురుగుయెత్తివేశి పైచూర్ణమునుబోశిలేహ్యముజేశి వుంచుకొని ప్రాటకుకాలుపలంవంతున భోజనమునకు ముందైనను వెనుకైనను భు జించవలెను మరిన్ని యీయోగమందు చాతురంజబోయా లవంగపత్రి రంధ్రములేనిముత్యములు రెండువరహాలయెత్తు చేర్చవారున్నుకద్దుయి దితలమెదడు హృదయము కలీజా గుండెకాయ వీట్లకుబలమిచ్చును కిబు కాఅను వున్మాదరోగమును తీర్చును సంతోషమును కలగజేయును శరీ రమునకు మెరుగిచ్చును నోటికంపు మొదలగు వాటినిపోగొట్టి శుద్ధపరచు ను ఆకలిఅతిశయింపజేయును యిదిదేవామృతమనవచ్చును॥ ❀

(మహాజూనేపలాశిపా.)

శొంటి పిప్పళ్లు మిరియాలు లవంగపట్ట నెల్లివరుగు తానికాయ తోలు చిత్రమూలపట్ట జరావంద ముల్జరా సాలామిశ్రి అరక్కేబా బూనా మక్మేతొక్ మేషల్కూజా ముదిరినటెంకాయ దినుసుకు రెండు వరహాలయెత్తు తొక్మేబాబూనా అయిదువరహాలయెత్తు ద్రాక్షపండు ముప్పదివరహాలయెత్తు తేనె పదునెనిమిదిపలాలు సరుకులనుముందువలె కొట్టివస్త్రకాయముజేశి తేనెను ముందువలెకాచిచేర్చి అరకేబా బూనాఅను చామంతిపువ్వుముల ద్రావకముచేర్చి పదునుగా లేహ్యము చేశివుంచుకొని ప్రాటకు వకవరహాయెత్తు భుజించవలెను యిది ఆహార సంచికి బలమిచ్చును దీపనమును వృద్ధిపరచును శ్లేష్మనీరుల దించును నీరు

ను వృద్ధిజేయును నడుమునొప్పి గుండెనొప్పి కీళ్ళనొప్పి వీట్లను పోగొట్టు
ను హృదయమునకు బలమిచ్చును ధాతుపుష్టి కలుగును దంతములు బిగిం
చును ధైర్యమును వుచ్ఛాహమును కలగజేయును శరీరమునకు మెరుగు క
ల్గును మరుపును పోగొట్టును వాధీకములకు మిక్కిలి అనుకూలతపరచును
నోటి దుర్గంధమును పోగొట్టును యీఅవుషధమును అమృతమని చెప్ప
బడును యిదిగాక యీరోగమందు కుందిరుకోక్ అనునదియును నూ
వులు బాదాంపప్పు దినుసుకు ఫదివరహాలయెత్తు శుద్ధిచేసిన యినపపొ
డి అంజరా జాజికాయ జాపత్రి దినుసుకు వకవరహాయెత్తు వంతున చే
చుకొనువారున్నుకద్దు॥ ✽

(మహాజూనెపుసూరి.)

తోక్ మేకజర తొక్ మేషల్కం వుల్లి గడ్డలవిత్తులు ముళ్ళంగి విత్తులు
తొక్ మేఅల్లీయాక్ శతకుప్పి తోక్ మేజర్జీర్ హాప్పేసనూపాకిపర్ హా
వ్వాజలం హాప్పల్గుల్ పాజీతాక్ కిస్ త్రైసుల్లా శొంటి విలాలూల్ల
సాపీర్ దూదరిసురుక్ దూదరిసపేద్ బహామక్సురుక్ బహామక్సపేద్
పిప్పళ్లు యింగువ హారస్ వీట్లను సమయెత్తుగాయెత్తి చూర్ణించి యిం
దుకు మూడెత్తులు తేనెను మునుపటివలెకాచిచేచిన లేహ్యముచేశి వుం
చుకొని ప్రాతకు అరవరహాయెత్తు మొదలు వకవరహాయెత్తు వరకు భు
జించుటవల్ల అతికకాక సంబంధమువల్ల కలుగు ధాతునష్టమును పోగొ
ట్టి ధాతుపుష్టి విశేషముగా కలగజేయును దీన్ని బుప్రూపేకపీర్ అనులే
హ్యమునకు బదులుగా భుజించవలెను॥ ✽

(జవారిషె జాలినూస్.)

జటామాంజి పెద్దలవంగపట్ట సన్నలవంగపట్ట సన్నరాష్టకం ల
వంగం శొంటి పిప్పళ్లు మిరియాలు తుంగగడ్డలు సూతేపల్సాక్ అస
రూక్ కోష్టం జరాయితా కుంకుమప్రూ మవరీత్ దినుసుకు వకపలం
రుమీమస్తకీ అరపలం యిందులకు మూడెత్తులు తెల్లచకెక్కెర సరుకులను



ముందువలెచూర్ణించి వస్త్రకాయముజేశి అందుచూర్ణమునుంచి పక్వ
ముగా లేహ్యముచేశి వుంచుకొని ప్రాతకు రెండుమొదలు మూడు వర
హాలయెత్తువరకుభోజనమునకు ముందైనను వెనుకైనను భుజించుచూరా
గా యిది లోఅవయవములకు బలమిచ్చును నోటికంపు మానును గాలిని
ఖండించును మూత్రసంచి చలవవల్లకలుగు నీరతికమును నీరువిశేషముగా
దిగుటయును మాన్పును ధాతుపుష్టి కలుగును పైత్యముల సంహారించును
చలవసంబంధమగు తలనొప్పి దగ్గుల నివర్తించును మూలరోగం పాద
ములనొప్పి కాళ్లు వేళ్ళయందు గుంజడం తామరలు నీరుయందు రాళ్ళడ్డు
పడడం యివి మొదలగు నీరుదారలయందు కలుగురోగములను పోగొట్టు
ను వెంట్రుకలు తెలుపెక్కడమును ఆదరించును యిరువదివకదినం భుజిం
చవలెను॥ ✽

(జవారిషేవుత్తరీజ్.)

తీగదాళిమ్మపండులోలు పదునైదు వరహాలయెత్తు జాజికాయ
కోడికూరాకువిత్తులు లవంగం శొంటి సన్నరాష్టకం మిరియాలు దినుసు
కు అరవరహాయెత్తు కస్తూరి కాలువరత్తుయెత్తు యిందుకు మూడెత్తులు
తేనె సరుకులనుకొట్టి వస్త్రకాయముజేశి తేనెను ముందువలె కాచి లే
హ్యము పదునుగా చేశివుంచుకొని ప్రాతకు అరమొదలు వకవరహాయెత్తు
వరకు భుజించుతూరాగా ఆహారసంచికి బలమిచ్చును దీపనము అతికమ
గును నోటికంపు మానును వాసన సువాసనను కలగజేయును కడుపు
నొప్పిని పోగొట్టును॥ ✽

(జవ్రూక్రూష్.)

గసగసాలు పోస్తకాయదినుసుకు పదహైదువరహాలయెత్తుయీ
రెంటినిచేచిన నాలుగుభాగములు శుద్ధజలం విడచి వకభాగము వుండున
టుల కషాయము కాచిదించి వడిగట్టి యిందువకరతి తేనెవిడచి కాచి

ను వృద్ధిజేయును నడుమునొప్పి గుండెనొప్పి కీళ్ళనొప్పి వీట్లను పోగొట్టు ను హృదయమునకు బలమిచ్చును ధాతుపుష్టి కలుగును దంతములు బిగించును ధైర్యమును వుత్సాహమును కలగజేయును శరీరమునకు మెరుగు కల్గును మరుపును పోగొట్టును వార్ధకాదులకు మిక్కిలి అనుకూలతపరచును నోటి దుర్గంధమును పోగొట్టును యీఅవుషధమును అమృతమని చెప్పబడును యిదిగాక యీరోగమందు కుందిరుకర్క్ అనునదియును నూవులు బాదాంపప్పు దినుసుకు పదివరహాలయెత్తు శుద్ధిచేసిన యినపపాడి అంజరా జాజికాయ జాపత్రి దినుసుకు వకవరహాయెత్తు వంతున చేచుకొనువారున్ను కద్దు॥ ✽

(మహాజూనెవుస

తోక్ మేకజర్ల తోక్ మేషల్కం వుల్లిగడ్డలవిత్తులు ముల్లంగి విత్తులు తోక్ మేఅల్లీయాక్ శతకుప్పి తోక్ మేజర్జీర్ హప్పేసనూపాకిపర్ హపూవుజలం హప్పుల్గుల్ పాజీతాక్ కిన్ త్రేసుల్లూ శొంటి విలాలూల్ల సాపీర్ దూదరిసురుక్ దూదరిసపేద్ బహమక్సురుక్ బహమక్సపేద్ పిప్పళ్లు యింగువ హరస్ వీట్లను సమయెత్తుగాయెత్తి చూర్ణించి యిందుకు మూడెత్తులు తేనెను మునుపటివలెకాచిచేర్చి లేహ్యముచేశి వుంచుకొని ప్రాటకు అరవరహాయెత్తు మొదలు వకవరహాయెత్తు వరకు భుజించుటవల్ల అతికకాక సంబంధమువల్ల కలుగు ధాతునష్టమును పోగొట్టి ధాతుపుష్టి విశేషముగా కలగజేయును దీన్ని బుప్రూపేకపీర్ అనులేహ్యమునకు బదులుగా భుజించవలెను॥ ✽

(జవారిషె జాలినూస్.)

జటామాంజి పెద్దలవంగపట్ట సన్నలవంగపట్ట సన్నరాష్ట్రకం లవంగం శొంటి పిప్పళ్లు మిరియాలు తుంగగడ్డలు నూతేపల్సాక్ అసరూక్ కోష్టం జరాయితా కుంకుమపూ మవరీత్ దినుసుకు వకపలం రుమీమస్తకీ అరపలం యిందులకు మూడెత్తులు తెల్లచక్కెర సరుకులను



ముందువలెచూర్ణించి వస్త్రకాయముజేశి అందుచూర్ణమునుంచి పక్వముగా లేహ్యముచేశి వుంచుకొని ప్రాటకు రెండుమొదలు మూడు వరహాలయెత్తువరకుభోజనమునకు ముందైనను వెనుకైనను భుజించుచూరాగా యిది లోఅవయవములకు బలమిచ్చును నోటికంపు మానును గాలిని ఖండించును మూత్రసంచి చలువవల్లకలుగు నీరతికమును నీరువిశేషముగా దిగుటయును మానును ధాతుపుష్టి కలుగును పైత్యముల సంహరించును చలవసంబంధమగు తలనొప్పి దగ్గుల నివర్తించును మూలరోగం పాదములనొప్పి కాళ్లు వేళ్ళయందు గుంజడం తామరలు నీరుయందు రాళ్ళడ్డపడడం యివి మొదలగు నీరుదారలయందు కలుగురోగములను పోగొట్టును వెంట్రుకలు తెలుపెక్కడమును ఆదరించును యిరువదివకదినం భుజించవలెను॥ ✽

(జవారీషెవుత్తరీజ్.)

తీగదాళింమ్మపంపుతోలు పదునైదు వరహాలయెత్తు జాజికాయ కోడిమూరాకువిత్తులు లవంగం శొంటి సన్నరాష్ట్రకం మిరియాలు దినుసుకు అరవరహాయెత్తు కస్తూరి కాలువరత్తుయెత్తు యిందుకు మూడెత్తులు తేనె సరుకులనుకొట్టి వస్త్రకాయముజేశి తేనెను ముందువలె కాచి లేహ్యము పదునుగా చేశివుంచుకొని ప్రాటకు అరమొదలు వకవరహాయెత్తు వరకు భుజించుతూరాగా ఆహారసంచికి బలమిచ్చును దీపనము అతికముగును నోటికంపు మానును వాసన సువాసనను కలగజేయును కడుపునొప్పిని పోగొట్టును॥ ✽

(జవ్రూకహ్మిష్.)

గసగసాలు పోస్తకాయదినుసుకు పదహైదువరహాలయెత్తుయీరెంటినిచేర్చి నాలుగుభాగములు శుద్ధజలంవిడచి వకభాగము వుండునటుల కషాయము కాచిదించి వడిగట్టి యిందువకరతి తేనెవిడచి కాచి

నీరుసుండి వచ్చునపుడు బాదాంపప్పు సారవిత్తులపప్పు అతిమధురపాలు దినుసుకు అయిదువరహాలయెత్తు వీట్లను పన్నీరుచాత నూరి చేర్చి అంబలివలెకాచి దించి వుంచుకొని పూటకు వకటిముదలు రెండుతోలాలవరకు భుజించుతూరాగా యిందుచాత రొమ్మూయందుండు వ్రణములు పేగులయందుండు వుండ్లు వీట్లను మాన్పును రక్తవాతిని నిలుపును చలవను అనుసరించిన దగ్గుల పోగొట్టును॥ *

(జర్వూని.)

యెర్రముల్లంగివిత్తులు కారట్టువిత్తులు కార్పిస్ శతకుప్పి వోమం సోపు కార్పిసక్ వేరు దోసవిత్తులు మొలాంవిత్తులు దినుసుకు అయిదు వరహాలయెత్తు అక్కలకర్ర కోడికూరవిత్తులు రుమీమస్తకీ అగరుచకల దినుసుకు అయిదువరహాలయెత్తు జాపత్రి లవంగం పిప్పలిమూలం దినుసుకు మూడువరహాలయెత్తు అంబర్ వకవరహాయెత్తు వీటికి మూడుభాగములు తేనె సరుకులకొట్టి వస్త్రకాయము జేశి తేనెను ముందువలెకాచిచూర్ణమునువుంచి ముందువలె పదునుగా లేహ్యముచేశి వుంచుకొని పూటకు వకటిముదలు రెండువరహాలయెత్తువరకు భుజించవలెను॥ యిది నడుముకున్ను గుండెకాయకున్ను ఆహారసంచికిన్ని బలమిచ్చును శ్లేష్మనీరులపోగొట్టును నోటిదుర్గంధముల పోగొట్టును నోటనీరుకారుటను మాన్పును గాలిని ఖండించును మూత్రసంచిలో వుత్పత్తియగు యిసుకను పోగొట్టును యింద్రియమును వుత్పత్తిజేయును॥ *

(పంజాష్.)

కాబులికరకాయ పసుపుకరకాయ నల్లకరకాయ తానికాయ వీట్లతోలు నెల్లివగురు చిత్రమూలం జటామాంజి శొంటి మిరియాలు తుంగగడ్డలు దినుసుకు వకపలం శుద్ధిచేశినయినపపొడి పలాలు ఫది యిందులకుమూడెత్తులు తేనె సరుకులుకొట్టి వస్త్రకాయముజేశి తేనె



నుముందువలెకాచి చూర్ణమునువుంచి పదునుగాలేహ్యముచేశివుంచుకొని పూటకు వకవరహాయెత్తుముదలు రెండువరహాలయెత్తువరకు భుజించుతూరాగా యిదిగాక యినుముకాచినపొడికిబదులుగా యినుమును కాచికొట్టునపుడు రాలునటువంటి పొడినిచేర్చుటయున్నకద్దు యిది ఆహారసంచికిబలమిచ్చును మూలరోగములపోగొట్టును ధాతుపుష్టికలగజేయును శరీరమునకు మెరుగుయిచ్చును శుక్లము తీవ్రముగాబైటకివచ్చుటనునిలుపును కట్టును రక్తవృద్ధికలుగును నరములకుబలముకలుగును॥

(హప్పేఅంబర్.)

అబర్ కుంకుమపువ్వం జున్నుగడ్డ కస్తూరి లవంగం సన్నరాష్టకం సాలామిశిరి రుమీమస్తకి వీట్లనుసమయెతుగాతూచి శుద్ధజలముచాతనూరి మిరపగింజలప్రమాణము మాత్రలుజేశినీడనుయుండబెట్టి బుడ్డిలో వుంచుకొని దీన్నిభుజించుటచాతను పుక్కిట అణచివుంచుకొనుటచాతను లేపనమున్ను శుక్లస్థంబనమున్ను కలుగును రతిసలుపుపర్యంతమున్ను నోటపరిమెళము కలిగివుండును మంచిరుచిగానుండును రతిసుఖముకలుగును ఆనందమును కలగజేయును॥ *

(మరివకవిధం.)

సన్నరాష్టకం కుంకుమపువ్వు రుమీమస్తకీ కుందిరుక్కం కిచ్చిలిగడ్డలు జటామాంజి పిప్పళ్ళు లవంగపట్ట తెల్లమిరియాలు తవాలాతోకమిరియాలు జాపత్రి సోపు జాజికాయ సాలామిశిరి అనిసూన్ అసరూన్ గులేసురుక్ దినుసుకు వకవరహాయెత్తు అపిని రెండువరహాలయెత్తు జేతువార్ కస్తూరి అంబర్ దినుసుకుటాంకువకటి అపరంజిరేకులు అయిదు వెండిరేకులుఫది వీట్లనుపన్నీరులోనూరి సనగలప్రమాణముమాత్రలుజేశి నీడనుయుండబెట్టి సీసాలోవుంచుకొని వకటిభుజించినానుసరేచవడలయందు అణచుకొన్నాను లేపనమున్ను శుక్లస్థంభనమున్నుకలుగు

ను బద్ధకమున్ను కలుగును ధాతుపుష్టియున్ను కలుగును జలదోషముల పోగొట్టును॥ *

(మాప్పెజేతువార్.)

జేతువర్ మాయేషాత్రేఅరాబి లవంగం ఫూఫ్‌పాన్ దినుసుకు రెండువరహాలయెత్తు జాజికాయ సన్నరాష్ట్రకం రుమీమస్తకి సాలక్ మిసరి కిచ్చిలిగడ్డలు కార్‌పీన్ దినుసుకునాగులువరహాలయెత్తు వీట్లను పన్నీరులోనూరి సనగలప్రమాణముమాత్రలుచేశి నీడనుయెండబెట్టి వుంచుకొని మునుపటివలెనేవుపయోగించవలెను॥ *

(ముపరేదిల్‌కుషా.)

బెజ్జములేని ముత్యములు వెదురుప్ప కహరూబా గౌజుబాన్ కిలేఅర్గమని దినుసుకు రెండువరహాలయెత్తుకస్తూరి రెండువరహాలయెత్తు వీట్లనుమాడెత్తులుతేనె ముత్యములను పన్నీరులోనూరుకోవలెను సరుకులకొట్టివస్త్రకాయము జేశి తేనెనుముందువలెకాచి చూర్ణమునుచేర్చి కస్తూరినున్ను చేర్చి లేహ్యమువలెచేశి వుంచుకోవలశినది ప్రాటకు వకటింకాలు లేక రెండున్నరవరహాయెత్తువంతున భుజించుతూరాగా హృదయమునకుబలముకలుగజేయునుఅతికచలవ సత్తునుఅనుసరించిన ధాతునష్టముల పోగొట్టును కాకను అనుసరించిన వున్మాదరోగములనున్ను పోగొట్టును॥ *

(తావూల్‌కసక్.)

యెండినయేనుగపల్లేరు కాయలను పచ్చి యేనుగపల్లేరు కాయల రసమందు అయిదుమాగ్లునానబెట్టినానబెట్టి యెండబెట్టిచూర్ణించిపాలు చక్కెరచేర్చిలేహ్యము జేశిభుజించుతూరాగా శుక్లవృద్ధిధాతువృద్ధియగును॥

(మురబాలు.)

సురజాన్ ఆపిల్‌పండు కారట్టుగడ్డలు నేలతాటిగడ్డ వీట్లయే దైనను వకటిని పైతోలుచెకిి పారవైచి సూదిచాత ఆద్యంతము



పొడచి జలమందుబాగా వుడకబెట్టి వడియవేశి చక్కెరపాగుచేశి పదునుగా కాచివుంచుకొని భుజించుతూరాగా ధాతుపుష్టి కలగడముగాక వాటివాటి సుగుణముల అనేకముగా కలగజేయును॥

(కమీరేమర్వారీత్.)

పన్నీరులోనూరినముత్యాలు తోలాలు ఫది సన్నగాకత్తరించి నకోరాపట్టు నాలుగుతులాలు గులేసురుక్ కోడికూరవిత్తులు దినుసుకు తోలాలు రెండు బంగారిరేకు వెండిరేకు దినుసుకుమాషా రెండు పన్నీరు కాలుశేరు కలకండ మూడుశేర్లు కలకండనుపాగుజేశి పదునుగా వచ్చునపుడు గులేసురుక్ కోడికూరవిత్తులనుచూర్ణించి వస్త్రకాయముజేశి పైపాగులోనుంచి కలియబెట్టి పిమ్మటబంగారిరేకు వెండిరేకులను వకటోకటిగాచేశి పిమ్మటపన్నీరును కొంచముకొంచముగాచేశి ముందుపట్టునున్నచేశి పదునుతప్పక లేహ్యమువలెచేశి వుంచుకొని ప్రాటకువకటింకాలుమొదలు రెండున్నరవరహాయెత్తువరకు భుజించుతూరాగా యిందుచాత ఆత్మశక్తినిపోషించుటగాక ధాతుపుష్టి కలుగును వుష్ణరోగముల నన్నిటినిన్ని ఖండించును శరీరమునకు కాంతి కలగజేయును నరములనుదృఢము కలగజేయును బలముకలుగును ఆరోగ్యతనుబుద్ధినిన్ని విశాలపరుచును॥ *

☞ నజరీయను శారీరశాస్త్రమందు చెప్పబడియుండులో అవయవముల విధాయకములు ధాతుపరీక్షలు మూత్రపరీక్షలు మొదలగు వాటినిన్ని అమలీఅను రోగనిధానశాస్త్రములయందు పాదముమొదలు శిరోపర్యంతం చెప్పబడియుండు రోగనిధానములను చికిత్సాక్రమములను మిక్కిలి విశదముగా చెప్పబడియుండువాటిని విశేషముగా పరిశీనజేశి లోకమునందు వశించెడు ఆత్మకోట్లకు అప్పటప్పటికి సులభముగానె సంభవించెడు రుగ్మతలను పోగొట్టుకొనుటకు యీవస్తుగుణరత్నాకరము ఇమేపఃారచినారు యిందుచెప్పబడువస్తువులయందు ఆహా

రపదార్థములసదాభోజనమునకున్ను పత్యములకున్ను వుపయోగించు కొని అవుషధపదార్థముల అక్రాబాదీ అను అవుషధప్రయోగ శాస్త్రములయందు చెప్పియుండు క్రమములపద్ధతికి పలువిధములగు అవుషధములుగాచేశి భుజించిరోగముల నివర్తించుకొనుటయేగాక వైద్యశాస్త్రములయందు చెప్పబడియుండు విధినిషేధములవర్జించి పైవిధినిషేధముల అతిక్రమించక అనుష్టించువారలకు ఆయురారోగ్య పుత్రసంతాన ధనకనకవస్తువాహనాదుల యెడతెగకపొంది యిహపరలోక సుకానందమును పొందివుందురు॥ ❋

వస్తుగుణరత్నాకరము.

సమాప్తము.

యీశాస్త్రమందు వుండునటువంటి యూనానిపదార్థములను తెనుగు అర్థముతో విభజనగానున్ను వివరముగానున్ను స్పష్టముగా తెలియునట్టుగాను వ్రాయుచూవున్నాముపలయువారు రెండుమాసములకుతర్వాత జాబువ్రాశిరేని ఆపొస్తుకమును పంపబడును.

END OF
TITLE